

# సహజమార్గ పద్ధతి

–

# పరిపూర్ణత విధానం

శ్రీ రామచంద్రజీ షాజహాన్పూర్









DIVINE PERSONALITY

Lalaji Merged in Babuji

# "దైవ ఆజ్ఞ"

పూజ్య బాబూజీ మహారాజ్ "దైవ ఆజ్ఞ"

న్యూ ఢిల్లీలో ఈ ప్రాపంచిక శరీరాన్ని విడిచి (భౌతిక ముసుగు) వేయడానికి చాలా కాలం ముందు (19 ఏప్రిల్, 1983), పూజ్య బాబూజీ మహారాజ్ ఈ దివ్య ప్రకటన చేసారు, ఇలా పేర్కొన్నా రు:

నేను దైవిక నైతికతను ప్రాణహుతి ప్రసార రూపంలో అణువులన్నటి యందు వదిలివేసాను. నేను ఈ ప్రాపంచిక శరీరాన్ని విడిచిపెట్టిన క్షణం (దైవిక ప్రకాశానికి, ప్రసారనికి అడ్డంకిగా ఉన్న ఈశరీరంన్ని ), నా దైవిక పనిపై ఉన్నఅన్ని పరిమితులు మరియు బంధాలు ముగుస్తాయి. నేను నాతో ఏమీ తీసుకోకుని వెళ్ళను.

నేను దైవిక (ప్రాణాహుతి) నైతికతను ప్రాణహుతి ప్రసార రూపంలో అణువులన్నటి యందు వదిలివేసాను, దాని వాస్తవ ప్రభావం మరియు నాణ్యతకు ఎటువంటి మార్పు లేకుండా, ఇక్కడే పూర్తి వాతావరణంలో మరియు ఈ విశ్వంలోని ప్రతి మూలలలోను వ్యాపించి చేస్తాను. సంకల్పం ఏమిటంటే, ఆ దైవిక ప్రసారంలోని ప్రతి అణువులోనూ నేనే ఉంటాను మరియు ఎప్పటికీ ఉండే దైవిక (ప్రాణాహుతి) ప్రసారం ద్వారా మొత్తం మానవాళికి సేవ చేస్తూనే ఉంటాను. ఈ దైవిక ప్రసారాన్ని పొందేందుకు ***ఎవరికీ శిక్షకుడు లేదా సంస్థ అధిపతి లేదా ప్రిసెప్టర్ లేదా గైడ్ అవసరం లేదు.*** స్వచ్ఛమైన మరియు స్పష్టమైన ధోరణితో ప్రయోజనాన్ని అనుభవించగలిగే ప్రతి నిజాయితీగల మరియు నిజమైన అన్వేషకుడి ప్రయోజనం కోసం నా పని కొనసాగుతుంది.

పూజ్య బాబూజీ మహారాజ్ కూడా ఇలా ప్రకటించారు:

నేను ప్రాణాహుతి ద్వారా దైవిక శక్తిని ప్రసారం రూపంలో వాతావరణం / ప్రకృతి మొత్తంలో వ్యాప్తి చేస్తాను,

ఈ ప్రసారాన్ని (ఎవరైనా అనుభూతి చెందగల మరియు అనుభవించగల) ప్రతి ఒక్కరూ సందేహం లేకుండా అనుభూతి చెందవచ్చు మరియు పొందవచ్చు.

నిజమైన అన్వేషకుడి ప్రయోజనం కోసం (సంభావ్య పూర్తి సామర్థ్యంతో, సమర్ధవంతంగా,) సహజమార్గము యొక్క సమర్థత మరియు వివరాల గురించి ఇప్పటికే సహజమార్గమును అభ్యసిస్తున్న అభ్యసిల (నుండి మరియు వారి) ద్వారా తెలుసుకోగలుగుతారు,

యాదృచ్ఛికంగా సహజమార్గము అభ్యసించాలనుకునే కొత్త అన్వేషకులు సహజమార్గము ఇప్పటికే ఉన్న అభ్యసిల ద్వారా సహజమార్గము గురించి తెలుసుకునే అవకాశం ఉంది, ఆ అవకాశం లేకుంటే, అటువంటి కొత్త అన్వేషకులు జాగ్రత్త తీసుకోవాలి మరియు హాజరు కావాలి. నేను నేరుగా ప్రకృతి శక్తి ద్వారా, అలాంటి అన్వేషకులు ప్రాణాహుతి (దైవ కృప, ది గ్రేస్ ఆఫ్ డివైన్) ద్వారా సహజమార్గము యొక్క సామర్థ్యాన్ని అనుభవాన్ని అర్థం చేసుకోగలుగుతారు, అదే విధంగా, నవజాత శిశువు తన తల్లిని ఆ బిడ్డకు ఎవరూ పరిచయం చేయకుండా తల్లిని గుర్తిస్తుంది. నవజాత శిశువు మరియు దాని తల్లి మధ్య సంబంధం సహజంగా నిర్వచించబడిన వ్యవస్థ అయినట్లే, (సంభావ్య) కొత్త అన్వేషకుడికి ప్రకృతి శక్తి ద్వారా దైవిక (ప్రాణాహుతి) అనుభవం ఇవ్వబడుతుంది.

రామ చంద్ర

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు సంతోషంగా ప్రసాదిస్తూ నా నుండి నీవు ఏమి కోరుకుంటావో నీవు ఇష్టమైనది అడగవచ్చును.

సమర్పణ: “తన దైవమైన, తన గురుదేవుల ను ఒక వ్యక్తి బిచ్చ మడగటం లో  తప్పు లేదు! అయినా నా పవిత్ర పావన ప్రభువు సర్వము నాకు ప్రసాదించారు! మరియు ‘తన స్వీయ ఆత్మను’ నాలో లయం చేశారు. ఇప్పుడు ఇక నేను అడుగుటకు ఇంకా ఏమి మిగిలింది!”

**నేను నీపైతిని, నీవు నేను అయితివి,**

**నేను' శరీరము - నీవు ఆత్మవు అయితిమి.**

**కాని నేను గుర్తు తెలచ్చుకొనలేకపోతిని.**

**వారే నేను నీ పైతిని - నీవు నేనని గుర్తు చేసిరి.**

"జీవిగా వచ్చాను, సజీవంగా పోతున్నాను. నాకు మరణం ప్రశ్న లేదు. 'ఋతవాణి పుస్తకం' నా అస్తిత్వం శాశ్వతం".

"బంధము గురుదేవులు తో మాత్రమే నిలిచి ఉంటుంది."

మార్గదర్శక గురుదేవులు (successive representative ) కూడా అందులో కలిపి ఉంటారు".

"అన్ని బంధాలూ గురుదేవులు లోనే కలిసి ఉంటాయి"

**శ్రీ రామచంద్రజీ స్వీయ చరిత్ర నుంచి గ్రహించి అభ్యసిల గురించి కూర్చినది**

***మీ సోదర అభ్యసి***

# సహజమార్గము

నేడు నేను రాజయోగ పద్ధతియొక్క అత్యాశ్చర్యకరమైన ప్రభావమును సహజమార్గము దృష్ట్యా వివరించుచున్నాను. చాలా కొద్దిమంది మాత్రమే యీ పద్ధతియొక్కప్రభావము నెఱుంగుదురు. మానవాతీతమైన ఏకైక శక్తి నొకదానినే మన మూహించెదము. మనము దానిని గురువని కాని ధ్యేయమని కాని పిలిచెదము. (గురువునే ధ్యాన వస్తువుగా స్వీకరించు పద్ధతి నిస్సందేహముగా శక్తివంతమైనదే. కాని, ఆ గురువు నిజముగా నున్నతశ్రేణికి చెందినవాడై, అనంతమైన శక్తిలో లీనమై, పుంభావ ప్రకృతిస్వరూపుడై యున్నపుడు మాత్రమే శక్తివంతమగును. అన్యధాయైనచో అభ్యాసికి వ్యతిరేక ఫలితములు కల్గి వాని యంతిమోద్దేశ్యము నకభ్యంతరము కలుగును) మానవాతీత స్థితి లోగల ఒకానొక వ్యక్తిని మాత్రమే మనము ధ్యానించెదము. వెంటనే మిగిలిన విషయముల ప్రధానములై ఆ యాకృతికే మనము సంబంధించి యుందుము. ఆ ఏకైక వస్తువునకు మనము ప్రాధాన్యము నిచ్చెదము. ఒక కాలువ లోనికి పంపుగొట్టము ద్వారా మనము నీటిని వదలినచో నది గొట్టమునకు మొదటగల యంత్రసహాయ

మును పొందుచు దాని స్వశక్తి వలనను కొంతదూరము పోవును. అట్లే అనంతశక్తి స్వరూపుడను కాలువలోనికి ప్రారంభమున మన మనశ్శక్తియను యంత్రము నుంచి, ఆలోచనయను గొట్టముద్వారా పయనించెదము. ఆ మనశ్శక్తి వ్యక్తిగతమైన మనస్సునుండి వచ్చి మన మార్గమును శుభ్రపఱచును (సుగమము చేయును) వ్యక్తిగత మనస్సను సరియైన స్థానము నుండి ఒకానొక వస్తువును బయటికి పంపుచున్నామని తలంచెదము. శక్తివేగము దినదినమునకు పెరుగును. మన వ్యక్తిగత మనస్సుగూడ పైకి వెళ్ళుచున్నా మన్న భావముగల్గి, బలవంతమై చెడు శిక్షణ ప్రభావమును వీడనారంభించును. అది రెండు విధములగు పనులు నెరవేర్చును. వ్యక్తిగతమనస్సును శుభ్రపరచుచునే మానవ జీవిత గమ్యస్థానమును అందుబాటులోనికి తెచ్చును.

ఈ స్థితికి చేరగనే శాశ్వతోన్నత ప్రశాంత సముద్రము లోనికి దూకుట గమనించగలము. ఆ సముద్రపు కెరటముల మధ్య, శాశ్వతముగ నివసించునంతటి దృఢాభిప్రాయము కల్గగనే, యితరాధోగతి విషయము లన్నియు మటుమాయ మగుచున్నట్లనిపించును. ముందేర్పరచుకొన్న ఆలోచనము తప్ప యితరాలోచనలు రావు. తత్ఫలితముగా నీవాదరించు ప్రపంచ విషయములన్నియు, పర్వతశిఖరముననున్నవారికి లోయలోని వస్తువులవలె నల్పములై గోచరించును. ఆ యల్పవిషయములను నీ వెప్పుడాదరించవో అప్పుడే వాని యందాసక్తియు నుండదు. పోను పోను గమ్యస్థానము కంటికి స్పష్టమై, గోచరించి నీవు సరిగా సూటిగా తలంచిన విషయముతప్ప యితరమేదియు నుండదు. ప్రపంచ విషయ సంగత్వము నుండి విముక్తుడ వగుదువు. అనగా నీవు ప్రపంచములో తిరుగుచున్నను ప్రపంచవిషయముల నాదరించవని నా యభిప్రాయము. అట్టి స్వభావము కల్గియున్నంతకాలము యీస్థితియే కొంతకాలము కొనసాగును. గాఢనిద్రలో నున్న మనుష్యుడు కండూతిభావము (దురద పెట్టుట) నెట్లు సంతృప్తి పరచి ప్రవర్తించునో అట్లే కాలము గడిచిన కొలదీ నీవును స్వతంత్రుడవై ప్రపంచ కార్యములపట్ల తెలియకయే సంతృప్తి కరముగ ప్రవర్తింతువు. పాటకచేరి జరుగుచున్న ప్రాంతమునుండి చాలాదూరమున నున్నవానికి దాని శబ్దము విన్పించదు. దగ్గరలో నున్న మరియొకనికి పరధ్యానములో నున్నచో విన్పించి విన్పించనట్లుండును. అతడు సంగీతము పట్లగాక తన పవిత్ర ఆలోచనలోనే నిమగ్నుడగును. ఇట్టి మానసిక స్థితి అతడెట్లు చేకూర్చుకొనును? దీనికి సమాధానము మీద చెప్పినట్లుగ తాను ముఖ్యమని భావించిన విషయమందు నిమగ్నుడగుటయే! అప్పుడు సహజముగా నప్రధాన విషయముల ప్రభావ మతనిపై నుండదు. ఇది వైరాగ్యస్థితి. (ఈనాడు వైరాగ్యమనగా ప్రపంచ సంబంధము లేక, సన్యాసి వేషములో సాంసారిక జీవితవిధులన్నిటిని విడుచటయని మాత్రమే సామాన్యముగా భావించబడుచున్నది. ఈ విధముగ బలవంతమైన భౌతిక నిస్సంగత్వముగాని, జీవితావసర విషయములపట్ల నిర్లక్ష్య ద్వేషములను పెంపొందించుకొనుట గాని, యిట్టి మరియే యితరమైనదిగాని వైరాగ్యమనిపించుకొనదు. మన నిత్యజీవితములో మితిమీరి, ప్రపంచ విషయములపట్ల విముఖత కల్గియుండు అంతర్గత భావము మాత్రమే వైరాగ్య మనబడును. ఆ విధముగ, సామాన్యుడు కూడ, ప్రపంచ సాంసారికజీవతమును

గడుపుచు ఆస్తిపాస్తులు కల్గియు, జీవితావసర వస్తువుల ననుభవించుచునే యీ ప్రపంచ జీవితములోనే వైరాగ్యము సంపాదింపవచ్చును ప్రపంచ విషయములపట్ల కల్గియున్న అశ్రద్ధభావము ప్రస్తుత మతనికున్న పవిత్ర భగవదాలోచన తప్ప, మిగిలిన ప్రధానేతర విషయముల ప్రభావ మతని హృదయముపై పడకుండ చేయును. అభ్యాసికి తన ఆత్మలోనే తాను తన గమ్యస్థానము వెదకికొనుటయే ముఖ్యమైన విషయము. వైరాగ్యమునకై చాలామంది కష్టపడి కృషిచేయుచున్నారు. ఎంత సులభముగా నది యిట లభ్యమైనది! అతని గమ్యస్థాన దృష్టితప్ప అన్యము లేకుండుటచే విలువలేని ప్రపంచ విషయముల నన్నిటిని అతడు కోల్పోవును.

రాజయోగ ప్రాధమికాభ్యాసము వలననే నీవు వైరాగ్యమును పొందగల్గితివి. నీ వ్యక్తిగత మనస్సు, ఒక విధముగ శాశ్వతానందస్థితితో జతపర్చబడినది (బంధింపబడినది). మరొకవిధముగ చెప్పవలెనన్న నీ వ్యక్తిగత మనస్సునుండి ఆ యున్నతస్థితి వైపునకు మార్గము నేర్పరచుకొంటివి. అనంతశక్తివంతుడైన భగవంతుని ప్రశాంతత (“తమ్” స్థితి) యొక్క మృదువైన కెరటములు వ్యక్తిగత మనస్సువైపునకు ప్రవహించ నారంభించును. అందుచే కొంతకాలమునకు దానితో నేకీభవింపగలవు.

మన యూహకందని యేకైక వస్తువేది కలదో దానితో ఒక సంబంధ మేర్పరచుకొని దానినే ధ్యానించేదము. అత్యున్నత భావము మన హృదయములో నుండును. సహజముగా మన మట్టిదానిలో నొకభాగమనియో, లేక దానితో పోల్చదగిన ఏ కొద్దిపాటిదనియో అనుకొందుము. దీనినే మననము చేయుదుము. భగవంతుని తెలిసికొనుటకై తత్థానముతో మన ఆలోచన ముడిపైచి దాని సాధింపనొక మార్గమును కల్పించితిమి. దీని నభ్యసించుచుండగా, అంధకారమేఘములు విడివడి మానసిక శక్తి ప్రభావమున శూన్యమేర్పడును. ఆ శక్తి అతివేగముతో విజృభించును. తత్ఫలితముగ వ్యక్తిత్వము నశించి మనస్సు మాత్రమే నిలుచును. "చిత్" స్థితి నుండి విడివడిన భాగము వ్యక్తిగత మనస్సని (చిత్తమని) పిలువబడును. అది విడివడినదని ఏలయనుకొందుము? ఎందువల్లననగా మార్గము తప్పి వ్యవహరించుచున్న మన వ్యక్తిగత మనస్సుపై చిత్రభావము లేకుండుట వలననే! మనమనస్సు ప్రాపంచిక విషయములతో నిండి,. ఇతఃపూర్వ మేర్పడిన విషయముద్రలు మాత్రమే కల్గి, సత్యవస్తువు నెంతమాత్రమును

తెలిసికొనలేము. ఈ ప్రాపంచిక విషయముద్రలు మిక్కిలి శక్తివంతములై మన యింద్రియములపై స్వారి చేయును. పరిసర ప్రాంతములును మనస్సులో స్థానమేర్పరచు కొనును. ఇప్పుడే మనస్సులో ముఖ్యమై పవిత్రమైన భగద్భావమును జొప్పించితిమేని, ఇతఃపూర్వముగల విషయ ముద్రలు పలుచబడ నారంభించి క్రమక్రమముగ వానిబారి నుండి మనము తొలగుదుము. "చిత్" స్థితిలోని ప్రభావము కూడా అనుభవింపబడును. ఇట్లే అభ్యాసము చేయుచున్నచో వ్యక్తిగత మనస్సును, చిచ్ఛక్తివంటి దానినిగా తెలిసికొనగలము. నీవెప్పుడేవిధముగ నిశ్చయభావమును నీ మనస్సులో కల్గియుందువో, అప్పుడా మనస్సు యొక్క వ్యక్తిత్వము పోయినట్లుగా భావింపుము. సృష్ట్యారంభమున కేంద్రాధస్థానమందలి కదలిక విపరీతమై తరువాత ప్రపంచావిర్భావమునకు కారణమైనది. ఆ కదలికయే సర్వశక్తివంతుడైన భగవంతుని చిత్తమని (First or Super-mind of the Almighty) పిలువవచ్చును. మనకు పుట్టుక స్థానమదియే. దానిని ప్రథమమనస్సని పిలువవచ్చును. ఆ ప్రథమ మనస్సునకు వెనుక 'కేంద్ర" (Centre) మని పిలువబడు తమానము (State of Tam) కలదు. ఇది స్పష్టముగ "సహజ మార్గము యొక్క దశాదేశ వ్యాఖ్యానగ్రంథమున" (Commentary on the Ten Commandments of Sahaj Marg) వివరింపబడి యున్నది. నీ వ్యక్తి గత మనస్సును ప్రథమ మనస్సు యొక్క స్థితికి తీసికొని వచ్చిన, అక్కడ నుండి ప్రథమ మనస్సుపైకి దుమికే కేంద్రస్థానమైన భగవంతునిలో ప్రవేశించుయే మిగిలియుండును. అట్టిస్థితితో నేకీభవించినట్లు తెలిసికొన్నచో సత్యస్వరూపుడైన భగవంతుని తెలిసికొన్నట్లే! అందులో నీవు మున్గి తేలుచుందువు. దాని యంత మెవరికిని తెలియదు. ఆ స్థితి నీకు రాగానే ఎల్లెడల, స్వచ్ఛత, అమాయకత, ప్రశాంతత అనుభవించగలవు. నిర్విరామముగ నట్టి స్థితిలో నివసించ మొదలు పెట్టినపుడు పై మూడు స్థితులు కూడ పోయినట్లనిపించును. అనగా ఆ మూడింటి భావచ్ఛాయలు కూడా నీలో నుండవు. ఐక్యభావమచ్చట పరిపాలింపబడుచున్నది. మన ప్రాథమికాభ్యాసము వలననే దీనిని పొందవచ్చును. ఈ పద్ధతి ప్రభావమును జూచి అభ్యాసము ప్రారంభింపుము.

మనము సామాన్యముగా మానవాకారమును ధ్యానింపవలసినదిగా నొక్కి చెప్పుదుము. బహుశః విమర్శకులు దానిని ఆధ్యాత్మికానుభూతికి ఆత్మహత్యవంటి దానినిగా

పరిగణింపవచ్చును. ఆ ధ్యానింపబడు మనుష్యుడు ఒక ప్రత్యేక తరగతికి చెందినవాడై, ఆధ్యాత్మిక శిక్షణ నిచ్చుటకై నిర్గుణ పరమాత్మ (Immaterial Absolute) నుండి వచ్చిన వాడైనను లేక స్వయంకృషితో, శిక్షణ నిచ్చుటకు తగిన ఆధ్యాత్మిక పరిణతిపొందిన వాడైనను నష్టముండదు. మనము యు.పి. ఫతేఘర్ కు చెందిన సమర్ధగురు శ్రీ మహాత్మారామచంద్రజీ మహారాజుగారిని ఉదాహరణముగా తీసికొందుము. ఈయన విషయము కొలది కాలములోనే ప్రకాశితమై ప్రపంచ మా తరువాత నెల్లపుడును అతనిని గుర్తుంచుకొనును. అతడు ప్రకృతిలోనైక్యమై యున్నాడు. అట్టి గొప్ప మహాత్ముని ధ్యానించిన యెడల మనము వెదకుచున్న వస్తువు దానియంతట నదే వచ్చును. రేఖాగణిత పద్ధతిలో చెప్పవలెనన్న A,B కి సమానమై, C,A తో సమానమైన, C,B తో సమానమగును. అట్టివానిని మీరు గురువుగా నెన్నుకొన్నచో, మీ జీవితసమస్య సులువుగా పరిష్కరింపబడును నేనొక ఉదాహరణ మిచ్చెదను. అర్జునుడు కృష్ణుని "నిన్ను పూజించువారు కొందరు, భగవంతుని పూజించువారు కొందరు. ఇందులో ఎవరు గొప్ప యోగులు?" అని యడిగెను. కృష్ణభగవానుడు "స్థిర విశ్వాసముతో నన్ను పూజించువారు ఉత్తమయోగులు. సర్వవ్యాపి, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడునైన నిర్గుణ బ్రహ్మానువాసించు వారు ఎక్కువ కష్టపడడవలసి వచ్చును. ఎందువల్ల ననగా, నిజానికి ఈ మార్గము అతి కష్టము. స్వయంకృషితో నొక వ్యక్తి దినిని దాటుట దుస్సాధ్యము అని సమాధానమిడెను. మన ధ్యేయ వస్తువగు, అట్టి

మహాత్ముని ప్రేమించితిమేని, అతనికి అత్యద్భుత శక్తులుండుటచ్చె, ప్రకృతి శక్తి అతని గుండా మనకు ప్రసరించును. చెడు ప్రవర్తనచే పాడైనమన భావములు, అనుభవములు, స్వస్వరూపముల దాల్చిన పరమ పవిత్రములగును. స్వస్వరూపములనగా మొట్టమొదటగా మానవాకారమును దాల్చునప్పటి స్థితులని నా యభిప్రాయము. మన లోక వ్యవహారములు అనియతములగుటచెతను, మనస్సు శిక్షణ లేని దగుట చేతను , అట్టి ఉత్తమ ఆత్మగల మహానుభావుని శరణువేడెదము.

# ప్రామాణిక ధ్యాన పద్ధతులు

ఉదయం ధ్యానం:-

మీ హృదయంలో దైవ(దివ్య) కాంతి ఉందని ఆలోచిస్తూ ఒక గంట ధ్యానంలో కూర్చోండి. మీ మనస్సును బలవంతం చేయకుండా చాలా సరళంగా మరియు సహజంగా చేయండి. అక్కడ వెలుగు చూడకపోయినా పర్వాలేదు. కేవలం ఊహతో ప్రారంభించండి, మరియు ఏకాగ్రత కోసం ఎటువంటి ప్రయత్నాలు లేకుండా సహజమైన రీతిలో మీ దృష్టిని హృదయం వైపు మళ్లించి ఆ సమయంలో తలెత్తే ఆలోచనలను పట్టించుకోకుండా ఒకే భంగిమలో ధ్యానం చేస్తూ కూర్చోండి.

సాయంత్రం శుభ్రపరచడం:-

స్థూలత్వం, మలినాలు మొదలైన వాటితో సహా అన్ని సంక్లిష్టతలు మరియు అంధకారం పొగ లేదా ఆవిరి రూపంలో మొత్తం వ్యవస్థ నుండి వెనుక వైపు నుండి బయటకు వెళ్తున్నాయని మీకు మీరే సూచనతో అరగంట పాటు కూర్చోండి. మనం వదిలించుకోవాలనుకునే వాటిపై ధ్యానం చేయవద్దు. వాటిని కేవలం శుభ్రం చేయండి.

శుభ్రపరిచే మొదటి పద్ధతి

https://youtu.be/Dqo6xvOnzKo

శుభ్రపరిచే రెండవ పద్ధతి

https://youtu.be/cjFq8I2Hcxk

శుభ్రపరిచే మూడవ పద్ధతి

https://youtu.be/fhWGhUMotrA

3. ప్రార్థన: -

"ఓప్రభూ! మానవ జీవితమునకు నీవే యదార్థ లక్ష్యము !

మా ఆత్మోన్నతికి ప్రతిబంధకము లైన కోరికలకు

మేము ఇంకనూ బానిసలమై ఉంటిమి !

మమ్ముఆ స్థితికి చేర్చు ఏకైక స్వామివిశక్తివి నీవే !

నీ సహాయము లేనిదే నిన్నుపొందుట అసంభవము ."

రాత్రి పడుకునే ముందు, ప్రార్థన చేయండి. ప్రార్థన యొక్క సరైన మరియు అత్యంత ప్రభావవంతమైన పద్ధతి ఏమిటంటే, ప్రార్థన చేసే మానసిక స్థితిలో కూర్చుని, అదే మానసికంగా రెండు లేదా మూడు సార్లు పునరావృతం చేయడం. అప్పుడు దాని నిజమైన జ్ఞానాన్ని ధ్యానించడం ప్రారంభించండి మరియు దానిలోకి వెళ్లడానికి ప్రయత్నించండి.

గమనిక: బాబూజీ మహారాజ్ తన "దశాదేశములు పై వ్యాఖ్యానం" పుస్తకంలో ఈ పుస్తకం చాలా ఉన్నత స్పృహలో వ్రాయబడిందని పేర్కొన్నారు, ఇక్కడ వాస్తవికత (వైబ్రేషన్స్) శృతి ద్వారా మాత్రమే వెల్లడి అవుతుంది మరియు ఇది అతని కళాఖండం అని చెప్పారు. దశాదేశములు మరియు ధ్యానం యొక్క ప్రామాణిక పద్ధతులు ఇక్కడ పాఠకుల సౌలభ్యం కోసం అందుబాటులో ఉన్నాయి.

ప్రార్థన తెలుగు:

https://youtu.be/W5lkWseQ-lQ

# అభ్యాసి విధులు కర్తవ్యలు

## దశాదేశములు

### ఆదేశము 1

సూర్యోదయాత్పూర్వమే మేల్కొనుము. పూజకై ప్రత్యేకింపబడిన స్థలములో బాహ్యాభ్యంతరముల శుచివై, ఒకే భంగిమలో కూర్చొని, నిత్యము నిర్ణీత సమయలో ముఖ్యముగా సూర్యోదయమునకు ముందే పూజ యొనరింపుము.

**ఆదేశము 2**

భక్తి ప్రేమలతో నిండిన హృదయముతో, ఆధ్యాత్మికోన్నతికై ప్రార్ధనతో పూజారంభము చేయుము.

**ఆదేశము 3**

భగవత్కైవల్యమే లక్ష్యముగా నుంచుకొనుము. దీనిని సాధించువరకు విశ్రమింపకుము.

**ఆదేశము 4**

ప్రకృతి సదృశముగ నిరాడంబరత, స్వచ్ఛత నలవఱచుకొనుము.

**ఆదేశము 5**

సత్యమునే పలుకుము. బాధలన్నింటిని భగవదాశీర్వచనములుగా భావించి అవి నీ మంచి కొఱకేయని గ్రహించి కృజ్ఞత కల్గియుండుము.

**ఆదేశము 6**

ఎల్లవారిని నీ సోదరులుగా తెలిసికొనుము. అట్లే ప్రేమించుము.

**ఆదేశము 7**

ఇతరులు చేసిన యపకారములకు ప్రతీకారేచ్ఛ పూనకుము. వానిని భగవద్వరములుగా కృతజ్ఞతతో స్వీకరింపుము.

**ఆదేశము 8**

ఋజువర్తనతో పవిత్రముగా సంపాదించిన దెంతమాత్రమైనను, నిరంతర భగవద్ధ్యానముతో సంతోషముగా భుజింపుము.

**ఆదేశము 9**

ఇతరులలో పవిత్ర ప్రేమ భావముల నుదయింపజేయు రీతిగా నీ జీవిత విధానమును మలచుకొనుము.

## ఆదేశము 10

రాత్రి పరుండబోవునపుడు చేసిన తప్పులకు భగవంతుని సన్నిధీకరించుకొని పశ్చాత్తాపము నొందుము. విధేయతతో భగవంతుని క్షమాపణ వేడుము. అట్టి తప్పులు మరల చేయకుండుటకు నిశ్చయించుకొనుము.


### A- బిందువు ధ్యానము

18-10-1945:

“ప్రియ రామచంద్ర ఒక ఆలోచన అతనికి తట్టినది, వచ్చినది. మానవ మనస్సులో నెలకొని ఉండి అనవసరమైన ప్రభావాలకు అల్లిక చేయడం ఆరంభించేది ఏది ? మరియు దానిని సరి చేయడం ఎలా సాధ్యపడుతుంది. ఆ ఆలోచనకు తర్వాతనే మరో ఆలోచన అనుసరించి వచ్చింది. పతనానికి దారి తీసిన విధానమే తలక్రింధులుచేస్తే ప్రతీదీ సరి అవుతుందియని. అందుచే, ఒక మంచి సులభమైన మరియు చాల శ్రేయోదాయకమైన ఉపాయము అతని ఆలోచనలో వచ్చింది. ఈ ధ్యానము తప్పక ప్రతి మానవుడు అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. అది (ప్రతి రోజు) 15 నిమిషాల సేపు అభ్యసించాలి

ఎడమ ఛాతీ యొక్క చను మొన నుండి సరిగ్గా 2 ప్రేళ్ళు వెడల్పు లెక్కింపుము. రెండు చను మొనల మధ్య నున్న రేఖపై అచటి నుండి మూడు ప్రేళ్ళ వెడల్పు సరిగ్గా క్రిందకు కొలువుము. ఈ 'A' అనే బిందువు వద్ద లోకంలోని మహిళలు అందరూ తన సోదరీ యనే తలంపు పై ధ్యానం చేయాలి. వ్యక్తి మరియు ఈ భావననే ధ్యాన సమయంతా ఎడ తెరపిలేకుండా ఉంచు కోవాలి. ఇది సత్యమనే ధృడ విశ్వాసము కలిగి యుండాలి.

Figure 11 Points 'A' and 'B' in the Heart



ఇది చాలా చిన్న ధ్యానము. కాని చాలా సత్వర ప్రభావము కలిగి యున్నది. అది ధృడమైన పూర్ణ హృదయంతో అభ్యసించి నట్లయితే ఈ అభ్యాసం ఆరంభించి నప్పటి నుండి, దాని ప్రభావము వెంటనే రూపొందు తుంది. దాని ప్రభావము ఎన్నడూ చెదిరి పోనంత ధృడంగా ఉండాలి. ఋషి పెద్దలు చాలా సాధనలు మరియు చాలా ఉత్తమ విలువలు కలిగిన ధ్యానాలు కనుగొన్నారు. కాని ఈ చిన్న బిందువు వద్దకు ఎవ్వరూ చేరలేదని నేను పందెం కాస్తాను. అది ఎచటా లభ్యం కాలేదు. సాధ్యమైనంత సత్వరంగా ఈ ధ్యానం ఆరంభించాలి. ఎవరైతే బయట ఊళ్ళకు వెళ్ళారో వాళ్ళకు కూడా లేఖల ద్వారా తెలియ బర్చండి., వాళ్ళకు స్పష్టమగా చెప్పాలి, ఎవరైతే దీనిని అభ్యసింపరో, వారు మన బాధ్యతా రంగము నుండి, దూరంగా ఉంచ బడతారు. ఈ బిందువును ఎవరి నడవడికలో ఏలోపమున్న ఈ బిందువును ధ్యానమునకు తీసుకోవాలి.

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> తరువాత ఇంకా చెప్తూ “ఈ ధ్యానం వలన ఫలితంగా , చంచలత మాయమై వ్యక్తి యొక్క మనో ప్రవృత్తి సూటియై తగిన మంచి రూపు సంతరించు కుంటుంది. గ్రహణ శక్తి సామర్ధ్యము వృద్ధి చెందుతుంది. మరియు మనస్సు తన స్వీయ అసలు దనాన్ని తనకు తానే గుర్తిస్తుంది. మహిళలకు ఈ ధ్యానం కాస్త మార్పుతో ప్రవేశ పెట్టాలి. ఈ విధానం ఎందుకైతే కనుగొన బడిందో అది ఎక్కువ మగవారిలో ఉంటుంది. అతి చంచలత మరియు ఆధ్యాత్మికత వైపు మ్రొగ్గు చూపడంలో లోటు ఉన్న ప్రతి స్త్రీకి ఈ పద్ధతిని సూచించాలి. ఆమె తన మనస్సులో భగవత్ కృప అందరికీ అందు బాటులో ఉందని మరియు ప్రతి ఒక్కరూ ప్రతి పురుషుడుని మరియు స్త్రీని తన స్వంత సోదర, సోదరీ మణులుగా తలంచు చున్నారనియు , మరియు తాను కూడా దీనికి మినహాయింపు కాదనే భావనతో, ధృడ సంకల్పము తో ఈ బిందువు పై మాత్రమే ధ్యానం చేయాలి.

https://youtu.be/bFJ0Oqe3mWU

<u>B - బిందువు ధ్యానము</u>

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ప్రజలు సరైన దృష్టి పెట్టి అభ్యాసము చేయడం లేదు. చెప్పిన పద్ధతి చేయడం లేదు. లేకుంటే వారు గొప్ప ప్రయోజనం పొంది ఉండేవారు. ఎవరైతే ధ్యాన సాధన స్వీకరించి ఉన్నారో వారు ప్రయోజనం పొంది ఉండేవారు.

పూజ్య స్వామి వివేకానందాజీ:

హృదయం లోని B బిందువు మనస్సు యొక్క అధమ స్థితికిసింహాసనము. ఒక వ్యక్తి దీనిని శుభ్రపరచిన అతడు తన శ్రేయస్సుకై సర్వము చేసినట్లేఈ విషయములో నీవు నీ కర్తవ్యము చేస్తూనే ఉన్నావు అయినప్పటికీ కొన్ని సార్లు కొంత సహాయం అవసరమవుతుందిఈ రకమైన శిక్షణ తేలికైనది కాదు మానసిక కార్యము ఎక్కువగా అవసరం అవుతుంది ఇక్కడ అన్ని కష్టాలు ఆలోచనలుదారి చూపిస్తాయిఈ బిందువు ఎంత దూరము సహాయకారిఅభ్యాసలకుఎవరూ దీనిని ఇంతవరకూ కనుగొనలేదు దీనిని కనుగొనడం అనేదానికంటే పరిశోధన అని నేను అంటానుఆఫీసుకు వెళ్ళేటప్పుడు నీవు ఆధ్యాత్మిక జీవితంలో విజయాన్ని పొందే కీలకాన్ని నీ గౌరవనీయలైనసోదరునకు m1 చెప్పావు ఇది చాలా అత్యున్నత శిక్షణ దీనినే మొదటి మెట్టుగా నీవు ప్రవేశపెట్టినిన్ను నీవు పోగొట్టుకొన అనేది కీలకము ఇది తప్పనిసరిగా విజయాన్ని పొందే చికిత్స.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ప్రియ రామచంద్రా అలాంటి విషయాలు ఎన్నడూ ఎవరి మనస్సుకు దిగి రాలేదని నేను చెప్పగలను. నీకు ప్రపంచాన్ని వదిలి వెళ్లే లోపు ప్రతి దానిని స్పటికపు స్పష్టతతో సాధ్యమైనంత అత్యుత్తమ మేర వెల్లడి చేయుము. రహస్యములు చాతిలో భద్ర పరచ వలసిన అవసరము లేదు. కారణమేమనగా నీవు ఏవైతే నీతో తీసుకువెళ్తావో అవి ప్రపంచమునకు కోల్పోబడినట్టివే"

02-04-1947:

ధ్యానము – At 9.00 P.M.

ఒక సవరణ సవరణతో తప్పనిసరిగా నిత్య అభ్యాసముగా ప్రవేశ పెట్టబడి వలెనని నేను కాంక్షిస్తున్నాను. ధ్యానము ఈ భావనతో ఉండాలి "దివ్య ప్రేమ అభివృద్ధి చెందుతున్నది మరియు

విశ్వాసము మాష్టరు యొక్క మధ్యవర్తిత్వము ద్వారా సంస్థ సోదరుల యందు మరియు నా హృదయము యందు పెంపొందు తున్నది. అది నిజముగా సాధింపబడినది అనే ధృఢ భావనతో ధ్యానము ముగింపు బడాలి. ఈ జ్ఞానము ప్రతి ఒక్కరి చేత నూ సరిగ్గా రాత్రి 9 గంటలకు ఎవరు ఎక్కడ ఆ సమయములో ఉంటారో అక్కడే అభ్యసించాలి"

02-01-1948:

ధ్యానము ఉద్దేశ్యము

"నేను నీకు చాలా ప్రత్యేకమైన ధ్యానము చెబుతున్నాను. వ్యక్తి విసుగు చెందని ఏ రకమైన ఆసనము లోనైనా కూర్చొనాలి. నా ఉద్దేశ్యము ఆసనము సులభంగా ఉండాలి. అప్పుడు ధ్యానము: మొదటి వ్యక్తి ఇంద్రియములు పూర్తిగా క్షాళన చేయబడినవి అనియు మఱియు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములు తమ అసలు లక్షణములు పొందిన వనియు ధృఢ భావమును కలిగి ఉండాలి. వ్యక్తి ఇది సాధింపబడినదని దృఢ సంకల్పము కలిగియుండాలి. ఒక్క నిమిషము పని ఇది. పూర్తిగా క్షాళన పొంది వ్యక్తి 'అంతిమ సత్యము' యొక్క గోళము లోనికి ప్రవేశించడమే దీని ప్రయోజనం. దీని తర్వాత రెండో దశలో అన్ని పంచేంద్రియములు దృష్టి, శ్రవణం, వాక్కు, స్పర్శ, మరియు ఘ్రాణము, తమ అసలైన సారములో లయత్వం పొందినవి మరియు ఆ పరిపూర్ణ లక్షణము ఏదైతే అచట గమ్యము వద్ద ఉన్నదో మరియు గమ్యమై ఉన్నదో అవి తమ స్థానము స్వీకరించినవి మరియు వ్యక్తి అదే స్వభావపు రూపును తనలో అభివృద్ధి చేసుకున్నాడు అనే భావనను కలిగి యుండాలి.

"ఏ వ్యక్తి కైనా ప్రత్యేకంగా ఏదైనా అతిగా ఉన్నట్లైతే అది తప్పనిసరిగా క్షాళన కై తీసుకోవాలి. ఎప్పుడు జ్ఞానము అయిపోతుందో వ్యక్తి అదే భావన లేవాలి. అంటే అవసరమైన దశ సందేహాతీతంగా స్థిరపడచ బడినది. విధానమును బ్రహ్మాండ మండలము వరకు చేరిన వ్యక్తి స్వీకరింపవచ్చును. ఈ దిగాజారిపోయిన సమయాల్లో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని

భవిష్యత్తు కోసం మరొక విషయం గమనించాలి. అవసరం కనుక చెబుతున్నాను, ప్రజలచే కనుగొనబడిన లేక కనుగొనబడబోయేవి శ్రేయోదాయకం కాదు! ఏ ధ్యానమైతే వ్యవస్థాపక పరిశోధకుని చేత సరి చూడబడిందో మరియు ఏదైతే 'పై నుండి' అంతర్ వాణులు కలిగి యున్న తరహాకు చెందినదో ఆ ధ్యానము మాత్రమే ఖచ్చితమైనది.

https://youtu.be/Dubpm6OuWEY

[15-01-1946:

<u>ప్రత్యేక పద్ధతులు (3-పాయింట్):</u>

"విధానము:

హృదయం లో దివ్య జ్యోతి ఉందనే భావన ధృడంగా ఏర్పరచుకోవాలి; మరియు ఆజ్యోతిలో ఓ అంశను బ్రహ్మ రంధ్రము వరకూ పైకి లాగాలి మరియు 'ఓం' ని ఉచ్చరించాలి. మరియు చివరగా ఆ జ్యోతిని నాభి బిందువు వద్ద ఒక కుదుపు ఇస్తున్నందని భావించి 'సత్' యని ఉఛ్ఛరించాలి. ఇది మూడు పార్శ్వములుగా మూడు మూలల లో పునరుద్ధరించే పవిత్ర “ఓం తత్ సత్” సాధనా పద్ధతిలో మొదటి స్థాయి;."

https://youtu.be/Y7w7pg3QtPE

<u>చిత్రపటము:</u>




[10-06-1945:

"రెండవ దశలో ఊహించిన హృదయంలోని దివ్యజ్యోతిని పైపాలో ¾ వ వంతుకు తగ్గించి, అప్పుడు పైకి లాగడం మరియు క్రిందకు తేవడం, పైన చెప్పిన పద్ధతి ప్రకారం విభిన్న స్థితుల వద్ద పదాలను ఉచ్చరించడం పునఃపునః (మరలమరల) చేయాలి. అపుడు దాని తృతీయ దశ వస్తుంది. అలా పద్ధతి ప్రకారం చేసిన ట్లయితే మంచి సాధకులలో అత్యుత్తమైన వారు కూడా దానిని తట్టు కోవడము చాలా కష్టము. ఈ అభ్యాస దశలో తగ్గింప బడిన దివ్య జ్యోతిని జ్యోతియనే భావన మాత్రమే ఉండేంత మేర శూన్యము చేసు కోగల్గితే మరియు పూర్వపు దశల్లో వలె పైకి తీసుకు వెళ్ళడం, క్రిందకు దింపడం ఉంటుంది. మరియు చివరకు నాల్గవ దశను వినుము. మూడవ దశలో ఊరక భావించింది. మరియు అభ్యసించినది, దివ్యజ్యోతి గూర్చి, ఏదైతే ఉన్నదో అది కూడా లేకుండా పోవాలి. ; మరియు అప్పుడు, ఏమి మిగిలి ఉంటే దానిని పైకి లాగడం మరియు క్రిందకు తేవడం అదే మార్గంలో చేయాలి. దీనిని భావనలోనికి తీసుకోవడం అనేది వదిలి వేయుము. దాని యొక్క సరియైన అవగాహన కూడా కష్టమే. మరియు ఎవరైతే యీ దశ వరకు వచ్చారో, వస్తారో వారు దానిని అసలు చేయడం ఎందుకు ! ప్రయోగంగా చేయడం అనేది వేరే సంగతి."

<u>పూజ్య స్వామి వివేకానందాజీ:</u>

"నీ కొత్త పరిశోధన ఇక్కడకు వస్తున్నది. ప్రకృతి ఇప్పుడు నీలో ఆడుతున్నది. సామాన్యంగా ప్రజలు ఆమెతో ఆడుతారు. ఈ భావన ఎవరికీ తెలియదు ఇది నీ గురుదేవులచే కనిపెట్ట బడిన కొత్త విషయం. ప్రపంచ సృష్టి ప్రారంభం నుండి ఆయన వంటి పరిశోధకులు ఎవ్వరూ లేరు మరియు ఇది నీతో వెళ్లిపోతుంది. శ్రీకృష్ణ భగవానుని కాలమునుండి ఎవరికీ ఈ విధమైన సామర్థ్యము లేదు ఇది నీ కై భద్ర పరచబడినది.

10-06-1945:

ఛాయాచిత్ర పూజ- మానుకోవాలి:-

సూచనలు: నా ఆసనము వద్ద నా ఫోటోను ఉంచ వలదు. ప్రజలు నన్ను ఫోటో దిగమని అప్పట్లో మొహమాట పెట్టారు. ఇప్పుడేమో ఫోటోలు పూజించడం ఆరంభమైనది.

03-07-1944:

సాధన కోసం అభివృద్ధి చేయవలసిన వైఖరులు

మర్యాదలు

నేను ఉదయము స్నానం చేస్తున్నప్పుడు, పూజ్యులైన నా గురుదేవులు లాలాజీగారిని కొంతైనా నేను తప్పక అనుకరించాలనే ఆలోచన నాకు కలిగింది. "నీకు తెలియకుండానే నా అంతర్గతస్థితిని అనుకరించినావు. మరెవరికీ ఈ సామర్థ్యము లేదు" అని లాలాజీగారు తెలిపిరి. ఒక ఆలోచన వచ్చింది: "ఫతేగర్‌లోని సమాధి వద్ద పాడటం నిషేధించబడింది. ఈ సూచనను పాటించవలెనా? ఆదేశించబడినది: ఎప్పుడైన ఒక ప్రదేశమును దర్శించినప్పుడు అచటి యజమానిగాని, అధికారిగాని నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పైనను, ఒప్పైనను పాటించవలెను, ఈ నిబంధనలు నీ సత్సంగ్‌లో పాటించవలసిన అవసరం లేదు, నీ ఉన్నత స్థితి అభివ్యక్తమైనపుడు ప్రజలంతా నిన్ను అంగీకరించవలసి వస్తుంది, నీ స్థితియే స్వయముగా వారిని ఒప్పుకునేటట్లు చేస్తుంది. నీవు ప్రవేశపెట్టిన ఆలోచనల మేరకు సత్సంగీయులు(అభ్యాసిలు) సాధన చేయుదురు.

11-05-1944:

జీవనశైలి: -

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: నీవు ఎప్పుడూ నీజీవిత విధానాన్ని నన్ను ఉదాహరణల గడపాలి. ఏ వ్యక్తి నైనా కోపగించే టప్పుడు నీ హృదయం అందులో నిమగ్నమవ్వకుండా చూడు, ఎందుకంటే అలా జరిగితే నేను అతని నాశనము తెచ్చేందుకు బద్ధుడనై ఉంటాను. ఆందోళన చెందవద్దు ఎవరైనా వేలకొలది శాపనార్థాలు నిందలు నీపై వేయని, నీవు దానిని సహించుము. దీని

అర్థము ఎవరైనా నిన్ను నిందిస్తే నీవు తిరిగి అతనిని నిందించకు అవసరమైతే త్రిప్పి కొట్టవచ్చును. కానీ ఎన్నడు నీ హృదయంలో అతడి గూర్చి చెడుగా తలంపును కోరుకొన రాదు. భూకామందుగా సంబంధించిన వ్యవహారములలో నీవు నీ స్వీయ విధానం అనుసరించుము. అక్కడ ఈ నియమము వర్తింపదు. అయినా కొంత మేర అదుపు కలిగి యుండుము. కోర్టులలో కేసులు వేయవచ్చును. తీర్పు(ఉత్తరువు) పొందవచ్చును. సందర్భం వచ్చినదంటే ఆయుధాలతో సంఘర్షణకు దిగినా హాని లేదు, అన్ని పరిస్థితులలోనూ నేను నీతోనే ఉంటాను. మోసగించబడిన అమాయకుడికి రక్షణ ఇవ్వడం నీ కర్తవ్యం. అవసరమైన వేళ నీవు శిక్షించిన అందులో తప్పులేదు.

20-05-1944:

<u>నొప్పి – పట్ల వైఖరి</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు చెప్పినది (సమర్పణ):</u> "నొప్పి చాలా బాధగా ఉంది. ఇది దైవ సంకల్పమే అయితే నేను చెప్పేదేమీ లేదు. నేను సంతోషిస్తాను. కానీ ఇది రోగమే అయితే చాలా భరింపరానిదిగా ఉన్నది.

<u>జవాబు:</u> ఇది జబ్బు కాదు. ఇది మిగిలిపోయిన ముద్ర మాత్రమే. నీవు దీనిని భరించాలి. నేను కూడా ఈ బాధను భరిస్తున్నాను. నేను దానిని చివర్లో భరించాను. నీవు దానిని ప్రారంభంలో అనుభవిస్తున్నావు. మందులు తీసుకోవడం కొనసాగింపుము.

05-06-1944:

<u>జీవితంలో-సూత్రాలు: -</u>

సూచనలు: "ప్రజలు మూర్తీభవించిన సంక్లిష్టతలవలె అవుతున్నారు. అన్నిటికన్నా ముందుగా వారిని ఒకే ఆలోచనకు తీసుకు రాబడాలి. అది గురుదేవులు గురించి. వారు ఏ ఇతర వ్యక్తీ గురించి ఆలోచన నిమగ్నం చేయరాదని హెచ్చరిక చేయాలి. నీవు కూడా వారికి ఈ విషయంలో సాయం చేయాలి. భావ పరిపక్వత అనేది నీ బాధ్యత. ఒకవేళ ఎవరైనా దానికి వ్యతిరేకంగా ఉంటే అతడిని మరో దారి చూసుకోమని చెప్పాలి. ఇది సంస్థ కు పునాదిగా ఉండాలి".

"ఈ వ్యక్తులందరికీ నీ తోటి సూటియైన సంబంధము ఉంటుంది. నీవు అనుమతిస్తే తప్ప ఎవరూ నీ పని లో జోక్యం చేసుకోలేరు. ఈ పని పరిపూర్ణంగా చేయబడితే ఇంకా వృద్ధి చేయవచ్చును లేక అందులో పరిపూర్ణత పొందారనే నమ్మకం ధృడపరచబడినట్లు చేయవచ్చును. నిరుపయోగమైన సంభాషణలు విడనాడాలి. మూర్ఖపు ప్రలాపనలు విడనాడాలి. ఊహ్ లోకాల్లో ఊరేగే పుస్తకాలు చదవడం మానివేయాలి. 'ఆయన్ని' తప్ప మరెవ్వరి ప్రేమతోను హృదయం ఆర్ద్రతో చూడరాదు. స్నేహమనే పిచ్చి వదలి వేయాలి. భగవంతు ఒక్కడినే మిత్రునిగా స్వీకరిచాలి. 'దివ్య ప్రేమ' భరితమైన మత గ్రంధాలు చదువ వచ్చును. కష్టమూ గాడమూ ఐన తత్వ శాస్త్రాన్ని చదువ వలసిన అవసరము లేదు. పరస్పర ప్రవర్తన సోదర సంబంధమై ఉండాలి. (ఒకరి ఎడల ఒకరికి సానుభూతి, కష్ట సమయాలలో సాయం చేయడం మొదలగునవి) సత్ప్రవర్తన ఈ విధానంలో ముఖ్యసారము. ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను పాటించాలి. తెల్లవారుజామునే లేవడం, ధ్యానం చేయడం, ప్రార్ధనలు చేయడం, ఇంటి విధులను సక్రమంగా నిర్వహించడం వంటి స్పష్టమైన మంచి ప్రవర్తన సూత్రాలకు కట్టుబడి ఉండటం ప్రతి ఒక్కరిపై విధిగా ఉంటుంది.

13-07-1944:

జీవించడం:

పూజ్య శ్రీకృష్ణుడు భగవాడు:(ఆధ్యాత్మిక క్రమశిక్షణ యొక్క కొత్త వ్యవస్థ క్రింద జీవించే సూత్రాల గురించి): "జీవిత సూత్రాలు చాలా సరళంగా ఉండాలి. నిజం మాట్లాడే అలవాటు చాలా సరళంగా ఉండాలి. నిజం మాట్లాడే అలవాటు పెంచుకోవాలి. (పనికిరాని) శ్రవణ-దృశ్య ఆనందాలకు దూరంగా ఉండటం. పిల్లల పట్ల ఆప్యాయత. పెద్దల పట్ల గౌరవం. తల్లిదండ్రులకు సేవ. నిజాయితీగా జీవించడం. మంచి ఉద్దేశ్యంతో మిగిలిపోయింది. వేరొకరికి చెందినదానిపై అత్యాశ కలిగి ఉండకుడదు. ఇతరులను బెదిరించే వైఖరిని అవలంబించడం మానుకోవడం. చల్లగా, ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించవలెను. ఒకరి హృదయానికి గాయం కలిగించే ఉపన్యాసాలపై నిగ్రహం. ఇన్ని (సూత్రాలు) ఉన్నప్పటికీ, శత్రువు ముఖంపై కత్తి దూయడం నిషేధించబడలేదు, అయితే ఇది (కత్తిని తీయడం) ఎవరికైనా (తనతో సహ్) రక్షణ కోసం అని గుర్తుంచుకోవాలి. . ప్రార్ధన మరియు

పూజ (సంధ్య) ప్రతిరోజూ రెండుసార్లు చేయాలి. మారిన సమయాల దృష్ట్యా, నేను సంధ్యను మూడోసారి ఆదేశించలేదు. గాయత్రి తప్పనిసరి. ఇవి సాధారణ సూత్రాలు, ప్రతి ఒక్కరూ గమనించాలి.

19-10-1944:

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> పైన పేర్కొనబడిన నియమాలు పూజ్య శ్రీకృష్ణుడు భగవాడుచే నిర్దేశింపబడినవి, సాధనకు సంబంధించినవి. దైవాన్ని ఒకే ఒక్కడిగా భావించవలెను. నిరుపయోగమైన పూజా విధానాలు వదిలి వేయాలి. మత దురభిమానాన్ని తిరస్కరించాలి. దైవం మాత్రమే పూజకి అర్హుడు. అందుచే దైవం ఒక్కడు మాత్రమే ఆరాధింపబడాలి. గురువు గౌరవింపబడాలి ఇతరులకు ప్రయోజనకరములైన సూత్రములను అనుసరింపబడాలి. జీవితం ఎంత సరళంగా చేసుకోవాలంటే దానిని చూడగానే ప్రజలలో సద్భావన ముద్ర వేయాలి. నేను ఎల్లప్పుడూ ఇప్పటికి కూడా విగ్రహారాధనకు వ్యతిరేకుడడను. దాని స్థూలత్వం హృదయాన్ని చెడగొడుతుంది. దీక్ష సమయంలో దీని ప్రభావానికై ప్రతిజ్ఞ తీసుకోవాలి. అంతేకాకుండా కూడా ఈ నియమాలన్నీ సత్ప్రవర్తనకు చెందినవి, అవసరము. విగ్రహారాధన కఠినంగా నిషేధంపబడాలి. న

21-10-1944:

<u>ప్రాథమిక సూత్రాలు:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> సహజమార్గం విధానములో జిజ్ఞాసువులు అనుసరింపవలసిన మౌలిక సూత్రములు పూజ్య లాలాజీ నిర్దేశించారు.

1) ఒకటి మన రంగములో గట్టి ప్రాముఖ్యత విశ్వాసముపై నిలిచి ఉన్నది. అదే ప్రథమ సోపానము. దానిని పరిపక్వత పరిపక్వము చేయుట ప్రతి సాధకుని కర్తవ్యము. ఇది లేకుండా సరియైన ప్రయోజనము పొందబడదు.

2) ఈ ప్రత్యేక విధానం తనకు శ్రేయస్సు చేకూర్చుతుందా లేదా అని ప్రతి సాధకుడు మొదట హృదయంలో నిశ్చయించుకోవాలి. మరియు ఇది అతనికి అనుభవం ద్వారా రుజువు అవుతుంది.

అప్పుడు విశ్వాసాన్ని పరిపక్వం చేయడానికి దృష్టి కేంద్రీకృత మవుతుంది మరియు తన మార్గదర్శకుని యొక్క ఆజ్ఞలకు అనుగుణంగా నడుచు కొనుట కర్తవ్యంగా తలంపవలెను.

3) అభ్యాసులకు ఒక విషయం అవగాహన చేయబడాలి. వారికి చేయబడేది సమ్మోహనం కాదు. అది ప్రాణాహుతి ద్వారా 'అంతిమ సత్యము' నకు అనుసంధించేసే విధానము అని మరియు ఈ నూతన విధానంలో అదియే ప్రముఖ విషయము. సాధకుడు తన హృదయంలోబాగా నిశ్చయించుకుని మార్గదర్శి యెడల నమ్మకముతో వచ్చేంత వరకూ అతడు/ఆమెని ఆరంభించ అవసరము లేదు.

4) సత్ప్రవర్తన ప్రముఖ విషయం. మరియు బ్రహ్మచర్యము శీలము కూడా ఖచ్చితముగా అవసరమే. ఇది భక్తి మార్గము మరియు దానితో పాటు ఏమైనా పొందనీయండి.

24-10-1944:

<u>ఆరోగ్యం మరియు ఆత్మగౌరవం:</u>

<u>సూచనలు :</u> నేను చేసినట్లుగా నీవు అర్హత లేని వ్యక్తులతో సంస్థను నింప వలదు. నీవు నీ ఆరోగ్యం గూర్చి శ్రద్ధ వహింపుము. నీవు మున్ముందు ఇంకా పని కలిగి ఉన్నావు ఔషధాలు మాత్రమే పూర్తిగా సహాయము చేయవు. కాళ్లల్లో కూడా కదలిక ఉండాలి. నీవు ఉదయం షికారుకి వెళ్ళలేక పోతే సాయంత్రం వెళ్లాలి. నీవు చాలా సమయం వృధా చేస్తున్నావు. విద్యా సంబంధమైన సామర్థ్యాన్ని వృద్ధి చేసు కోవాల్సిన అవసరముంది.

<u>సమర్పణ:</u> కొంత అనారోగ్యం వలన మరికొంత బద్దకం వలన నేను సరిగా పని చేయలేక పోతున్నాను. ఈ విషయంలో నాది మాత్రమే తప్పు.

<u>జవాబు:</u> అది నా తప్పు నీ తప్పులన్నీ సమానంగా నా తప్పులే అవుతాయి. నాకు బాధగా వున్నది. బాధను అనుభూతి పొందాను. వేళకు భోజనం చేయుము. సమయం చిక్కితే విశ్రాంతి తీసుకో. పాలు నీకు మంచివి. నెయ్యి  నీకు అంతగా మంచిది కాదు. నీవు మనసులో రెండు విషయాలు గుర్తుంచుకోవాలి –

<u>1 ఆరోగ్యము 2 ఆత్మ గౌరవం.</u>

<u>సమర్పణ:</u> ఆత్మ గౌరవం అంటే మాటకు నేను అర్థం చేసుకున్నది ఇతరులు ఏది చేస్తే మనకు ఇష్టం ఉండదో అది మనం ఇతరులకు చేయరాదు.

<u>జవాబు:</u> ఇది అంతా సత్య-యుగానికి అన్వయిస్తుంది. దాని అర్థం తను ముక్తసరిగా ఉండటం ఎవరికి ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, అంటే చర్చకు సుదీర్ఘమైన అవకాశం ఇవ్వకపోవడం; ఒకరి ఇంటి రహస్యాలను అందరికీ బహిర్గతం చేయకపోవడం; తనను తాను బలహీనుడిగా తలచక పోవడం; ఇతరులు నీపట్ల అసభ్యంగా మారేలా ఏదైనా మాట్లాడకూడదు- ఇదంతా ఆత్మగౌరవానికి నిర్వచనం.

15-07-1944:

<u>సరైన సాంగత్యం - ఒక అవసరం</u>

“దుష్ట సాంగత్యం గూర్చి ఇంతకు ముందే నీవు చెప్పావు. నిద్రించేటప్పుడు నేడు తబలా ధ్వని వినబడి నట్లుగా! అది నిజంగా ఒక ముద్రయే! దానిని నేను నిర్మలీకరణ చేశాను. ఇక్కడ నీవు సాంగత్యం యొక్క ప్రభావం చూశావు. దాని గూర్చి కనీసం ఊహ కూడా కలుగని వారి గూర్చి ఏమని నేను చెప్పను? చాలామంది విషయంలో మంచి చెడు సాంగత్యముల ఎడల అసలు విచక్షణ కూడా లేదు. సూక్ష్మంగా పరిశీలిస్తే మన ఉద్దేశ్యానికి వ్యతిరేకంగా ఉండేది ఏది అయినా అది హానికరం! నీవు వెళ్లిన చోట (A..) వద్ద వాతావరణం చాలా చెడ్డగా ఉంది. ప్రతి కణము ఇంద్రియ శక్తిచే ప్రభావితమై చెడగొట్టబడిఉన్నది. ఇది నీవు గమనించినంత త్వరగా మరొక వ్యక్తి ఎవరు సంస్కార ముద్రలను గుర్తింపలేరని నేను గట్టిగా చెప్పగలను. మరొక విషయం నీవు ఆ ముద్రలకు గురి కాకుండా దానిని నిర్మూలిస్తావు. సాధ్యమైనంత వరకూ చెడు సాంగత్యము నకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. నిస్సహాయత అనేది వేరే సంగతి. నిజానికి అట్టి స్థలాలకు వెళ్ళడానికి నీకు నిషేధము లేదు. ఎందుకంటే నీ శక్తి వాతావరణం నుండి ముద్రలను నిర్మూలిస్తుంది. కానీ ఇతరులకు అది ఎంత హానికరమో ఆలోచించు. వారు ఈ ఉదాహరణ అనుసరిస్తే నీవు పెద్ద మార్కెట్ కు వెళ్లేదారిలో నేను నిన్ను కావాలని ఆ దారిగుండా వెళ్ళేటట్లు చేశాను. ఆ స్థలం యొక్క వాతావరణము చాలా ఘోరంగా ఉంది. దానిని నేను క్షాళన చేయించాలని ఇష్ట పడ్డాను. నీతోనే ఉన్న

ఇతరులు వారు ఆరంభకులు. వారికి నేను ఏ మాత్రము ఈ ఆజ్ఞ జారీచేయను. దీని అర్థము ప్రతివారు చెడు సాంగత్యం వదిలిపేయడానికి జాగ్రత్త వహించాలి."

23-08-1944:

స్నేహం-ప్రేమ బంధం:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "స్నేహ చిహ్నానికి ఎవ్వరికీ మినహాయింపు లేదు. అతడు సన్నిహిత బంధువు అయినా లేక ప్రియులైనా సరే! ప్రేమ బంధమునకు పేరుయే మిత్రత్వము. సన్నిహితంగా దృష్టి కలిగి చూస్తే శతృత్వం కూడా ఓవిధమైన బంధమే ! ఒక వ్యక్తి యొక్క సమస్యను అది కూడా పరిష్కరిస్తుంది. వ్యక్తి దాని యొక్క తగిన చిహ్నాన్ని పూర్తి మేర దానిని మోసుకు వెళ్ళ గలిగితే !"

31-05-1945:

ఆత్మ గౌరవం:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ఈ ప్రపంచంలో ప్రతీ వారికీ కొన్ని విషయాలు అవసరము. మానవుడు ఆ న్యాయ సూత్రాలు అనుసరింపక పోతే అతడు, ఆమె ''మానవుడని'' పేర్కొన బడే అర్హత కలిగి యుండరు. ఒకవేళ ఎవరైనా నన్ను దైవంగా ఉండడానికి ఇష్ట పడతారా అని అడిగితే, నేను మానవుడిగా ఉండాలనే మ్రొగ్గు చూపుతానని మాత్రమే చెపుతాను. దేవుళ్ళు ఒక వాచీలో స్ప్రింగువలె చుట్ట బడిన దశలో ఉంటారు. వారు ఆస్ప్రింగు యొక్క చుట్లు ఉన్నంత వరకూ పని చేస్తూనే ఉంటారు. ఆ స్ప్రింగు చుట్లు అయిపోగానే వారు తమ హోదాను కోల్పోతారు. ఇప్పుడు ఈ చుట్లు చాలా దీర్ఘకాలం నుండి ప్రభావం లేకుండా ఉన్నాయి. అందుచే వారు నిర్వహణా సామర్ధ్యము లేకుండా (లూజుగా) వదులుగా పని చేస్తున్నారు. అందుకే వారు కోరిన ఫలితాలను సృజింప లేకున్నారు. అగ్నికి సమర్పించిన ఆహుతులు వృధా అవుతున్నాయి. పంటలు సరిగ్గా పండటం లేదు. ఇలాంటివి ఎన్నో సంభవిస్తున్నాయి. ఎంతయని నిర్దేశింపను! సృష్టి సమయంలో మానవునికి ఇవ్వబడిన చుట్లు ఇప్పటికీ నిలిచే ఉన్నాయి. మరియూ దానినీ కోల్పోవడము సాధ్యము కాదు. ఇది చివరి వరకూ అలాగే ఉంటుంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే మనం మన కర్తవ్యం పూరించడం ఎలా ?

(మన మానవులపై ప్రసాదింప బడిన దానికి కృతజ్ఞతగా). మానవ గడియారం ఖచ్చితమైన సమయం చుపించేట్లు ఈ చుట్లను క్రమబద్ధీకరణ చేయడం ఎట్లా ? దీనికి పెద్దలు పూర్వము నుండి చెప్పిన నివారణ ఉపాయములు ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే మానవ ప్రమాణ స్థాయి యొక్క స్థిరీకరణ నిశ్చయమవు తుంది. ఇవి దైనందిన కార్యక్రమం, సత్ప్రవర్తన, మితభావము మొదలగునవి. దాని సారంశము  తులనాత్మక జీవనము. ఇప్పుడు ప్రతిదానిని ఆ మౌలిక సూత్రములకు అనుగుణంగా సరి చేయుటకు ఏమి చేయాలి ? దీనికై బాహ్యంగా పరిశీలించే ప్రవర్తన మంచిది.  ఉదాహరణకు ఉదయం పెందలకడే లేవడం, శరీరకపరిశుభ్రత, నిర్ణీత వేళల్లో భోజనం మరియు ప్రజలతో మరియు పరిసరాలతో మామూలు సంభంధాలు శ్రేయోదాయకం. ఇవి ప్రాధమిక విషయాలు. ఇవి మొదట సాధించాలి. అప్పుడు వ్యక్తి ముందుకు అడుగు వేయాలి. యువకులు ఈ రోజుల్లో సామాన్యంగా ఈ విషయాల్లో అలవాట్లకు వెనుక బడుతున్నారు. మరియు ఇది ఒక పెద్ద లోపము. ఈ అలవాట్లు సాధించిన పిమ్మట దైనందిక మామూలు జీవితంలో వ్యక్తి గృహ సంబంధిత వ్యవహారాలో కొన్ని నిర్ధిష్టమైన సూత్రాలు గమనిస్తూ నిమగ్నమవ్వాలి. వ్యక్తి తన జీవన భ్రుతి సంపాదించడంతో బాటు ఇతరులకు శ్రేయస్సు కూడా చేకుర్చాలి. కాని వ్యక్తి ఈ విషయాల్లో అనవసర ఆందోళన సంక్లిష్టత పడరాదు. ప్రతి పనిలో దైవ స్మరణ ఉండాలి. ఇతరులతో ప్రవర్తించేట ప్పుడు., సమానత్వం ప్రతి బింబించాలి. దాని అర్ధము ఫలానా వ్యక్తి తనకు అప్పగించిన పని నిర్వహణలో ఏ లోటు లేకుండా చేయడమని భావించాలి. వ్యక్తి యొక్క ప్రతి చిన్న మరియు ప్రవర్తనలో ప్రేమ ఉట్టి పడుతూ ఉండాలి. పరస్పర సేవాభావము, ప్రతి వారి కర్తవ్యముగా భావించాలి. ఆయా వ్యక్తుల విషయాల్లో వారి ప్రాముఖ్యము, స్థితులను బట్టి తన ధర్మము వ్యక్తి నిర్వహించాలి. దుష్ట కార్యములకు సంబంధిచిన ఆలోచనలు వ్యక్తి హృదయము నుండి ఆవిరై పోవాలి. ప్రతి వారిని దైవ సృష్టిగా భావించి 'ఆయనను' మాత్రమే సర్వానికి గురువుగా తలంచాలి. ప్రతివారినీ ఈ దృ ష్టితో గౌరవించాలి. ఇది ప్రతివారికీ ఆతడు తన పవిత్ర సంస్థకు చెందినా లేకున్నా భేదము లేకుండా నిర్వర్తించాలి. సామాన్యంగా ఈ జీవన సూత్రాలు ప్రతి వారి ఎడల  నిర్వర్తింప బడాలి.

19-10-1945:

<u>శ్రద్ధ:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> నీ చేత అభివృద్ధి చేయబడిన నీతి శాస్త్రములు హృదయం ఆత్మల ద్వారా పరిశీలించబడిన ప్రతి సమస్యను పరిష్కరింప సామర్థ్యము కలది. కొన్ని చిన్నపైన సామాన్య విషయాలు ఇంకా మిగిలే ఉంటాయి. నీకు మరియు నీ ఆధ్యాత్మిక సంస్థకు చెందిన సోదరులకు సంబంధించినవి అగుటచే నీకై నీవు వాటిని చెప్పలేనివి చాలా విషయాలు ఉంటాయి. ఏది ఏమైనా సంస్కృతి ప్రతి చోటను అవసరమే దానికి నీకై నీవు కొన్ని విషయాలను స్థిరపరచి ఎవరికైనా అప్పగిస్తే అతడే ప్రజలకు ఆయా కాలములలో చెబుతూ ఉంటాడు. ఇది పూర్తిగా మాష్టరు ఎడల గౌరవానికి సంబంధితమైన ఆధారపడి ఉంటాయి. ప్రతి వారు మార్చకుండా, ఒకే ఆసనంలో కూర్చుని ఉండాలి. అతడు తన మాష్టరు ముందుగానే లేక పూజనీయులైన పెద్దవారి ముందుగానే కూర్చుని ఉన్నప్పుడు ప్రత్యేకించి సత్సంగ సమయంలో ప్రతి వారు ప్రతి వారు ఏమి ఆజ్ఞ ఉంటుందా అని శ్రద్ధగా నిరీక్షింపవలెను. మరొక అవశ్యకమైన విషయమేమంటే వ్యక్తి సహచర శిష్యులను సరిగ్గా తన సోదరుల వలే భావించి వారితో అలాగే మెలగవలెను. సహచర తోటి సోదరులు నిరాశలో ఉన్నప్పుడు నిజాయితీతో కూడిన ప్రయత్నము చేయాలి. మాష్టరుకు చేయడానికి ఏదైతో తగినదిగా ఉంటుందో అలాగే తోటి సోదరులకు సేవ చేసే విషయంలోనూ ఉండాలి. సాధ్యమైనంతవరకు విచారముగా ఉండరాదు. విచార సందర్భం ఇంకా ఉండే ఉన్నట్లయితే అది అలా ఉండటం దైవము లేక గురు సంకల్ప ప్రవాహముగా స్వీకరించి ఓర్పు కృతజ్ఞతలతో భరించాలి. ఇది ఊరటను కలిగిస్తుది. దైవ దూషణ సంభాషణ వినుట నష్ట భరితం. ఏదైనా సమావేశంలో అలాంటి సంభాషణలో జరుగుతూ ఉంటే ఏవైతే నిజంగా వినతగనివో అప్పుడు వ్యక్తి ఆ సమావేశానికి దూరంగా వెళ్ళి పోవడం మంచిది. గౌరవ నీయుడైన మార్గదర్శకునిగా ప్రతి వారి ఎడల సమదృష్టి అవసరం. కృపా వర్షము ఒకరు మరొకరు అని భేదము లేకుండా కొనసాగ వలెను. ఆయన బాధలు తనపైన వేసుకుని ప్రతివారికి ఆధ్యాత్మిక ప్రాపంచిక మార్గము రెండింటి లోనూ సేవ చేయాలి. ఈ విషయంలో సంస్థ సోదరులు ఒకరికి మరొకరు ఏమి చేయవలెనో అదియే గురుదేవులకు కూడా వర్తిస్తుంది. మరో మాటల్లో చెప్పాలంటే గురుదేవుల తను సంస్థ సోదరుల కంటే ఏ విషయంలోనూ గొప్పవాడినని తనకు తాను భావింపరాదు. ఎవరైతే మార్గదర్శకుడో అది నిజమైన అర్థంలో ఈ ప్రత్యేక దశలోనే ఉంటాడు. ఎవరైనా వ్యక్తి ఉత్తమ లేక మంచి సూత్రమునకు వచ్చి యుంటే అది తక్షణమే మార్గదర్శి

యొక్క దృష్టికి తీసుకు రావలెను. ప్రేమ మాత్రమే సర్వమును పరిపూర్ణతకు తెస్తుంది. ఇది తనకు తానే నిర్వహింప బడేందుకు పైకి వచ్చునట్లుగా సంభవిస్తుంది. అందరూ ఈ సూత్రము ద్వారా అల్లిక చేయబడాలి పూలదండ లోని దారము వలె"

02-01-1948:

<u>సోమరితనం - ఒక అవరోధం</u>

ఒక లోపము ఉన్నది. ప్రతివారు బద్ధకముతో ఉంటున్నారు. ప్రేమ ఉన్నది సందేహము లేదు. కానీ బద్ధకము ఏ పనీ చేయనీయడము లేదు.

ఎంత పెద్ద జబ్బు!

02-01-1948:

<u>సహనం:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ఏ మానవుడూ కష్టాల (దుఃఖాల) నుండి తప్పించుకోలేదు: ఇది ప్రతి ఒక్కరికీ ఎక్కువ లేదా తక్కువ. ఇది మానవ లక్షణం: భగవంతుని నుండి ఏ ఆరాధకుడూ మినహాయించబడిలేడు. ఏమైనప్పటికీ, ఎంచుకున్న పెద్దల (ఋషుల) హృదయం, ప్రశాంతంగా యుండగలవు: ఇది సాధారణంగా మానవులకు మరియు ప్రత్యేకంగా ప్రసాదించిన వారికి మధ్య "ప్రత్యేకమైన లక్షణం"గా ఉంటుంది. ఇబ్బందులను భరించండి. ఒక లోపం ఖచ్చితంగా ఉంది: ఒక మనుష్యుని (జ్ఞాని = మనిషి) యొక్క హృదయ వేదన ప్రభావము కలిగించకుండ యుండదు., (ప్రాపంచిక) కష్టాల నుండి (మరియు విపత్తుల నుండి) విముక్తి కోసం ప్రజలు చాలా తరచుగా అరణ్యాలకు దారి తీస్తారు. మన సంస్థలో, ఇవి కేవలం కఠోర సాధన తపస్సులు గృహములోనే కూర్చొనుము మరియు సహించుము. నీ ఇంటిలో నీ హృదయాన్ని వాస్తవమైన రీతిలో కొనుగోలు చేయువారు ఎవరూ లేకుండిరి. . నిన్ను ఎవరు చూచినప్పటికి, అన్యుడుగానే భావించారు: ఇది (నీ) ఇంటి యొక్క స్థితి. అందరూ అదుపు తప్పుచున్నారు. విచిత్రం ఏమనగా ఏ మాతృమూర్తి ఒడిలో నీవు పెరిగితివో, ఆమె నిన్ను ఇంతవరకు అర్థం చేసుకోలేకపోయింది. ఎవరి చేతిలోనైతే ఈ ప్రపంచము మరియు పరలోకము కూడా కలదో, అటువంటి సంతానము మహోన్నత భాగ్యముతోనే

లభిస్తుంది. ఈ కష్టాలు ఏవైతే యున్నవో అవి అందరికి ఉన్నవి. ఏ యోగి కూడా వీటి నుండి విముక్తుడై లేడు.

29-05-1948:

విశ్వాసం (శ్రద్ధ):

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: ప్రజలు విశ్వాసం పొందేందుకు ప్రోత్సహింప బడాలి. తమను తాము తీర్చిదిద్దుకుని అభివృద్ధి చెందాలి. బ్రహ్మ విద్యను అన్ని వైపులా విస్తరింపజేయడం మరియు బోధించడంలో నిమగ్నం కావాలి. అత్యున్నత సమర్థులైన పెద్దల నుండి అత్యుత్తమ ఆదర్శాలు గమనికలుగా నిరంతరం వస్తున్నాయి . అవన్నీ ఆకళింపు చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఆ స్థితులు అన్ని అదరిలోనూ మొదటగా తనలో వృద్ధి చేసుకోవడానికి ప్రయత్నించాలి. వేలాది పూర్వ జన్మలు గడచి పోయాయి. ఇంక ఏ మాత్రము ఇప్పుడు జారి పోనీకూడదు. ముక్తి అనేది ఏ మాత్రమూ కష్టము కాదు. అంటి పెట్టుకుని ఉండే భావం ఉంటే చాలు. ప్రియ రామ చంద్రను అడుగుము. అతడు ఎంత సులభంగా తన ప్రయోజనాన్ని పొందాడో! ఆతను అనుసరించిన విధానములు నిరుపమానమైనవీ మరియు అవి అతని స్వంత పరిశోధనలే అతడు ఒక్కొక్కటిగా ప్రవేశపెడుతున్నారు. ఇవన్ని ఇప్పటివరకూ ఎవ్వరూ వాడనివి, కొత్తగా ఆవిష్కరించ బడినవి. ఈ విధానాలన్నీ వ్రాసుకుని ప్రజలకు ఆచరించడానికి చెప్పాలి. ఇవన్నీ చాలు చాలా తేలికైనవి. నా సాన్నిధ్యము నుండి దూరంగా ఉన్నా అతడు ఎన్నడూ నా భావం నుండి దూరంగా లేడు మరియు కలిసి ఉన్నప్పుడు కూడా అతడు స్మరణ నుండి విడివడి లేడు. ఆఖరికి అతడు ఈ సాధన చేస్తున్నదెవరు అనే భావనే కూడా కోల్పోయాడు. ఆనందము అతడు అనుభూతి చెందినది అవగాహనకు ఏమీ రాదు. అసలు  సారవంతమైన విధానము ఏమిటి ? సర్వ విషయాలు కలిపి ఒక్క దానిలోనికి ఐక్యము అయిపోయాయి.

02-04-1946:

ప్రకృతిని అనుసరించండం

రామచంద్ర చే కనుగొనబడి, లాలాజీ మహారాజ్ మెరుగులు దిద్దబడిన ఒక పద్ధతి.

విధానము :

“వ్యక్తిగతమైన వ్యవస్థ బాహ్యగానూ మరియు అంతర్గత మైన చెడు భావనలు లేకుండగనూ, పరిశుభ్రముగానూ ఉండాలి. మనో ప్రవృత్తి శాశ్వతంగా పరిశుభ్రంగానూ ఉండాలి. మరియు హృదయం భారము, విచారముల నుండి శాశ్వతంగా స్వేఛ్ఛగా ఉండడానికి ప్రయత్నం చేయాలి. ఇది అభ్యాసము వలన అభివృద్ధి చెందుతుంది. పై నుండి పడే నీటి ప్రవాహము మార్గము శుభ్రముగా ఉన్నంతవరకూ ఎలా పావనముగా సరళముగా ప్రహిస్తుందో అలాంటి ఉదాహరణ అభ్యాసి తీసుకుని, తన స్థితిని పావనముగా ఉంచుకుని, మెలగవలెనని అర్ధము...ఇదియే ముఖ్య సూత్రము. వ్యక్తి అలాంటి స్థితిని సృజించు కొన్నట్లయితే, అంతిమ మూలము నుండి, ఆరంభ మైనట్టిదియైన అది తిన్నగా ఉంటుంది. ఇది మరో మాటలలో చెప్పాలంటే ప్రకృతిని లేక దివ్య దశను అనుకరించడము మరియు దానితో ఒక సంబంధము సాధిచడమే !”

10-11-1945:

క్రమశిక్షణ:

"విధానము: వ్యక్తి తనలో తాను సాధ్యమైనంత మేరకు చొచ్చుకొని పోవాలి. వ్యక్తి తన స్వీయ లోపాలను గుర్తించాలి. మరియు వీటిని ఒకటొకటిగా తీసి పేయాలి. ఎక్కడే క్కడ కష్టము ఎదురవుతుందో అచట, గురుదేవులు, సహాయం అర్ధింప బడాలి.

17-5-1945

సత్సంఘీలకు- విధులు

పూజ్య స్వామి వివేకానందాజీ:

సంస్థ కార్యపు వ్యవహారములు గట్టి పునాది పై కొనసాగించడానికి నీవు ఊహ లోకాల్లో తేలియాడుతున్నావు. కానీ మేము ఏమీ నిర్దేశింప పోతున్నామో అవి కాగితములపైన మాత్రమే ఉండి పోతాయేమోనని భయపడుతున్నాను. నీ సంస్థల్లో ఉన్నత పదవుల్లోఉన్నవారు మొదట తాము ఇతరులు అనుసరించినట్లు ఆదర్శవంతులుగా నిలవాలి.

శ్రీ రామచంద్ర మిషన్ సోదర సభ్యులందరికీ సామాన్య విధులు.

1. ఉదయం తొందరగా మేల్కొని ప్రకృతి నియమాలు అనుసరించుట.

2. అలవాట్లలో సరళత, భోజనము మొదలగు వాటిలో మితముగా ఉండుము.

3. పవిత్రంగా ఉదారంగా ఉండుట

4. పలుకులు భావనలు మరియు చర్యలలో సత్య-సంధత

5. తమ స్వంత పిల్లలపై చూపేటట్లు ప్రతీవారి పైసానుభూతి.

6. తానున్న పరిసరాలలో సహచరులకు సేవా భావము కలిగి ఉండుట.

7. యావత్ ప్రపంచమూ ఒకే కుటుంబము వర్గముగా తలచి ప్రతీవారికి హక్కు ఉన్నదని భావించాలి.

8. మహోన్నత ప్రభువుకి, గురుదేవులకు ఆయన సంస్థకు విశ్వాసపాత్రులై ఉండుట.

9. పూజకై రెండుపూటలా నిమిత సమయానికి అంకితం చేయటం.

10. సంస్థ యొక్క ప్రతి అభ్యర్థి రాత్రి పడుకునేముందు సంస్థ విజయానికి ప్రకృతి నియమాలు మరియుసంస్థ నియమాలు అనుసరింప కలిగే దృఢచిత్తమునకై తప్పక ప్రార్థన సమర్పించాలి ఇది చాలా ప్రముఖమైన విషయము.

ఇది ప్రతివారికి చిన్నయినా, పెద్దయినా బద్ధులై ఉండాలి. ప్రత్యేకమైన వారి విషయంలో మినహాయింపు ఉంది. వారు వారికి ఇవ్వబడిన ఆదేశములకు కట్టుబడి ఉండాలి.

23-08-1945:

<u>దినచర్య యొక్క ముఖ్యోద్దేశము</u>

ఆధ్యాత్మిక దినచర్యయొక్క ముఖ్యోద్దేశము అభ్యాసి తన ఆధ్యాత్మిక స్థితి యందు అవధాన చిత్తుడైయుండుటయే. ఎందువల నగా అతను ఆ స్థితి ని గురించిన అనుభవమును వ్రాయ వలసియుండును. కావున అభ్యాసి తన స్థితి యందు అవధానము కలిగియుండి నట్లయున అతని అనుభవశక్తి వృద్ధి చెందును. ఎందువలన అనగా అతని అవధానమును ఒకచోట కేంద్రీకృతము

చేయును గావున కేంద్రీకరణము లేక ఏకాగ్రత దివ్య జ్ఞానోదయమునకు దైవ సాధనము. ఏకాగ్రత లేనిదే ధ్యానము నిరుపయోగమని ప్రజలు తలంతురు. ఏకాగ్రత వలన భగవంతుని పొందలేరు, అని నేను దృడముగ చెప్పగలను. ఏకాగ్రతలో నీ దృష్టిని ఒకే బిందువు మీద నిలిపెదవు. అచ్చట నిరీక్షణ ఉండదు. ( అనగా ఒపికతో దేని గురించి ఎదురుచూడవు) వేచియుండవు. కాని, నీవు ధ్యానములో ఒకదాని కొరకు వేచియుందువు. ఎదురుచూచుచుందువు. అది భగవంతుడు. ఈ వేచియుండుట లేక ఎదురుచూచుటలోని అవిరామ ప్రయత్నము వలన తనంతటదే ఒక విధమైన ఆకర్షణను కలుగజేయును. 1928

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>: సంస్థ యొక్క ప్రతి సభ్యుడు దినచర్య వ్రాయడం పాటించాలి. అందులో మార్గదర్శక సూత్రాలు స్వామీజీచే ఆదేశించబడినవి వ్రాసుకుని వ్యక్తి అప్పుడప్పుడు దానిని క్షుణ్ణంగా చదివి తన లోటు పాట్లను తొలగించు కోవాలి. ఆ దినచర్యలో వ్యక్తి తన లోపాలను వ్రాసు కోవాలి. మరియు ఇకనూ ఏమేమి మిగిలి ఉన్నవో వ్రాయాలి."

23-08-1945:

<u>మార్గదర్శకుని అనుసరించడం</u>

“మృదుత్వం పెంచుకోవాలంటే పద్ధతి ఏమంటే ధోరణిలో ఎంతో విధేయత తెచ్చుకుని ప్రేమ సానుభూతి ఎంతో నింపుకుని ఎవరి హృదయం గాయ పడనీయని మనస్తత్వం కలిగి యుండి పలుకులు కూడా ఎవరి హృదయాన్ని కనిష్ఠ కనీసంగా కూడా గాయ పరచకుండా ఉండాలి. మదన్ మోహన్ లాల్ కనుక ఇది చేస్తే నన్ను అనుకరణ చేసినట్లే! అది ప్రతి వారి విధి. ఇది మార్గదర్శకుని అనుసరించడం అని పిలవబడుతుంది. ఇది నా ప్రత్యేక మార్గం ఎవ్వరూ అనుసరింపలేదు.”

“నేను అయినప్పటికీ నిన్ను ఈ విషయంలో అనుకరించేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇది కఠినత్వము ఎగిరిపోయేట్లు చేస్తుంది. నా పరిపూర్ణ దారిద్ర్యపు లక్షణాన్ని నీవు ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. అందుకే చాలా తరచుగా నీవు గందరగోళంలో పడతావు. ఈ విషయం ఇలా ఉంటుంది. ‘ఆయన’ (గురుదేవులు) సాన్నిధ్యంలో నేను ఒక బానిస సేవకుని వలే ఉండేవాడను. నన్ను నేను గుర్తింపు లేని వానిగా తలంచే వాడిని. బాహ్య ఆకర్షణల గూర్చి నేను పట్టించుకునే వాడిని కాదు.”

“నా సర్వ ఆస్తి పాస్తులు నా గృహం అన్నీ ఆయనవి మాత్రమే అనుకొని ఏ పరిస్థితుల్లోనైనా ఆనందంగా ఉండేవాడిని. నీవు కూడా దైవం ఏది ప్రసాదించినా ఆయనది మాత్రమేనని తలంచి ఎప్పుడూ కృతజ్ఞతా భావంతో ఉండుము. శివాజీ ఉదాహరణ ఉన్నది. అతని గురుదేవుల సమర్ధ గురు రామదాసు బిక్ష అడిగితే దానికి బదులుగా సర్వాన్ని – భోగ-భాగ్యాలు సింహాసనం కిరీటం ఆయనకు సమర్పించి ఆ తర్వాత వాటి నన్నింటినీ ఆయనకు చెందిన వాటిగానే తలంచాడు!”

“ఈ ఉదాహరణ ప్రశంసార్హనీయం మరియు నేను చెప్పే ఉదాహరణకు అర్ధానికి చాలా ఖచ్చితమైనది. ఇది చెప్పడంలో నా ఉద్దేశ్యం నీవు అంతయు లాలాజీకి చెందినది మాత్రమే అని అరుస్తూ ప్రకటించు కోవాలని కాదు. ఈ అనుభూతి ఉండాలి. నిజమైన వైరాగ్య ధోరణి ఉండాలి. ఇది అత్యన్నత వైరాగ్య రూపము. నీవు ఆందోళన పడవలదు. ఈ స్థితి సరిగ్గా ఇలాంటిదే. ఈ సానుభూతిని నీలో ఇప్పటికే ఉన్నది. దాని ఔన్నత్యము చుట్టూ ఉండే పొదలు ముళ్ళు వలన కనిపించదు. ఈ విషయం నేను నేడు నీకు చెప్పినది మొత్తము శిక్షణ యొక్క ‘సారాంశం’ మరియు చాలా ఉన్నతమైనది. ఎవరైనా దీనిని నిజంగా అనుసరింప వచ్చును. అతడు తప్పక ఆధ్యాత్మికత ప్రసాదించే చాలా అత్యంత సూక్ష్మమైన దానిని ఆనందిస్తాడు!”

“దీనికి అత్యుత్తమ మార్గం ఒకటి: ప్రతి మంచిని దైవానికి చెందినదని భావించి చెడు ప్రవర్తన కు దూరంగా ఉండటమే! నేను ఇది నీడైరీకి బదులుగా చెప్పాను. ఈ అభ్యాసమే సరిపోతుంది. దీనిని ఏదో ఓ సామాన్యమైనదిగా తలంప వలదు. నీ డైరీలో ఆ వాక్యాలను సంక్షిప్తము చేయుము. మొత్తం ఉత్తరం నకలు చేయడం ఉత్తమం.”

05-09-1944:

<u>స్థితిని విధనం (తెలుసు కోవడం)</u>

“ఒక ధ్యానాభ్యాసం చాలా ప్రయోజనకారి. అతడు పక్క పైన గానీ మరేదైనా గానే తన వీపు పై పడుకొని అలాగే కొంత సేపు ఎఱుకతో ఉండాలి. కానీ ఏమీ కదలరాదు. అప్పుడు అతడు ఇలా సూచన ఇచ్చుకోవాలి ‘తన మార్గదర్శకునిచేత అంతవరకూ జాగృతం చేయబడిన ఆధ్యాత్మిక బిందువులన్నీ వికసిస్తున్నాయి మరియు మార్గదర్శకుని శక్తి అన్నింటి నుండి

చొచ్చుకుపోతున్నదని దృఢ భావన కలిగి ఉండాలి. ఈ అభ్యాసం చేస్తూ ఎప్పుడు తుల్యావస్థ వృద్ధి చెందుతుందో అప్పుడు అతడు అదే భావనతో ఉండి అలా పడుకొని ఉండాలి. ఇది చాలా ప్రయోజనకారి అని ఋజువు అవుతుంది."

28-11-1944:

<u>ప్రార్థన చేసే విధానం:</u>

నేను అతనికై (ప్రయోజనంకై) M1 ఒక సులభమైన సూత్రం చెప్తున్నాను. దానిని అతడు ఒక నిర్ణీత సమయంలో ప్రతీ రోజు చేయాలి. అదిప్రార్థన. అతని లోపాలు భావనల రూపంలో అతనికి గోచరించే వాటిని దైవం ముందుంచి, వాటిని తొలగించమని ప్రార్థించాలి. మామూలు సాధన దీనితో పాటిస్తూండాలి. చల్లని వస్తువైన గంధం నుండి అగ్ని జనించుట లేదా ? ఎండు కలప ఉష్ణ విధానము ద్వారా సూటిగా (తిన్నగా) చేయబడుట లేదా ? అతడు ఇతరులు తనవైపు ఆకర్షింప బడేట్లుగా తనను తాను తీర్చిదిద్దు కోవాలి. ఈ విషయంలో ఇంకేమి కావాలన్నా అతడు నన్ను సంప్రదించ వచ్చును. నేను బదులిస్తాను. ఈ విషయము అతని శిష్యుల లోనికి కూడా ప్రాకుతుందేమోనని నేను భయపడు తున్నాను. ఈ విషయంలో నేను ప్రత్యేకంగా హెచ్చరిస్తున్నాను మరియు ఆదేశిస్తున్నాను. ఒట్టి ఆధ్యాత్మికత మాత్రమే సరిపోదు. దానిని చాలాకొలది మంది మాత్రమే అవగాహన చేసుకోగలరు. సామాన్యంగా ప్రజలు బాహ్య వ్యక్తీకరణ బట్టే అంతరంగమును కనుగొంటారు. భాషణములో ఆకర్షణ, సూక్ష్మమైన ఒంపులు, సొంపులు ఉండాలి. ఇది నేను వారి కోసము చెపుతున్నాను. ఒక వ్యక్తికి ఆధ్యాత్మికంగా ఏలోటూ లేక పోయినప్పటికీ, దాని వ్యక్తీకరణ తగిన స్థాయిలో లేక పోయినట్లయితే నేను అతడిని సంపూర్ణుడని పేర్కొనను. తన ప్రయోజనము నెరవేర్చు కొనడ మనేది వేరే విషయము.

అయినప్పటికీ ఇప్పుడు నేను రెండో విషయములోనికి వస్తున్నాను. ఒకవ్యక్తి తన ప్రయోజనము నెరవేర్చుకొని, ఇతరులను తీర్చిదిద్దే సామర్థ్యము తాను తీర్చిదిద్దు కోకపోతే నేను ఆవ్యక్తిని స్వార్థపరుడు అనడానికి సిద్ధము. ఈ పలుకులు బహుశా చాలా కఠినంగా అని పించవచ్చు.

కాని ఇవి మాత్రమే అత్యుత్తమ మాధుర్యం కలిగి యున్నవి. అతడు వీటిని స్వీకరించడానికి సంసిద్ధుడైతే నేను M1కి ఇచ్చిన ఈ నిర్దేశం నీచేత కూడా వ్రాయబడాలి. మరియూ ఇది తరచుగా ఎక్కువ సందర్భాలలో చదువ బడాలి. దాని స్మరణ అది తాజాగా ఉంచబడటానికై!

04-02-1945:

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> “నేను నిన్ను ప్రపంచం నుండి దూరంగా ఉండమని అడగటం లేదు. కానీ దైవం తో నివసించమని మాత్రమే కోరుతున్నాను. ఏ పనిచేసినా ఆయనతోనే ఉండమని చెబుతున్నాను. ప్రసిద్ధ పర్షియన్ కవిత.. ఎవరైనా ఒకవేళ అలాంటి దశ తనలో తెచ్చుకున్నట్లుయిన దాని అర్థము అతడు లేక ఆమె ప్రార్థన యొక్క అసలు దశ లోనే ఉంటున్నారు. అన్ని వేళల్లో ఆయనవైపు కేంద్రీకృతము కావడమంటే వ్యక్తి తన ‘గురుదేవులు’ ను ‘గురుదేవులు’గా తనను తాను ఆయన వాడిగా అంటే బానిసగా తలంచినట్లే! ఆ విధంగా సేవకత్వ సంబంధము స్థిర పడుతుంది. ఆ వ్యక్తి దైవాన్ని దైవముగా అవగాహన చేసుకొని సేవకత్వ నియమానికి చెంత విచ్చేసినట్లే! ఈ దశకు అందరూ చేరగలరా ? అవును. కానీ ఎంతో అలవాటు అయిన తరువాతనే ఎవరైతే ఈ దశకు చేరతారో వారు ప్రార్థనా రంగములో ఉంటారు. అతనికి ఏ విషయమైనా వినమ్రంగా తన గురుదేవులకు నివేదించే హక్కు ఉంటుంది. ప్రార్థనా సమయంలో ప్రతి వారు ఈ వినమ్ర ముద్ర లోనికి రావాలి. అప్పుడు మాత్రమే ప్రార్థన సమ్మతించ బడుతుంది. వ్యక్తి తన యొక్క పరిధిని గురుదేవులు యొక్క పరిధి లోనికి తీసుకొని వచ్చే ఈ సంబంధమే ప్రేమ ! ఒక్కసారి కలుపబడితే దానిని మరల ఎన్నటికీ ఏ విధంగాను త్రెంప లేనట్టి సూత్రము ఇది. గమ్యము సుదూరంలో ఉంది. ఇది ప్రతి వారికి తెలుసు. కానీ దానిని సులభము చేసేది స్మరణయే. ప్రేయసి యొక్క స్మరణయే ప్రియుని ఆయన సామీప్యానికి తెస్తుంది. ఈ సంబంధపు పరిమితుల్లో ఉండే ప్రేమకు తగినట్లుగా ఆవైపు పురోగతి ఉంటుంది. మనము ఈ సంబంధాన్ని మనతో తెచ్చాము. దీనిని అభివృద్ధి చేయడమే మన కర్తవ్యముగా మిగిలి ఉంటుంది. అంటే మనం ఆయన దగ్గరకు ఎంత మేరకు వెళ్ల గలుగు తున్నాము అంతగా ఇది అభివృద్ధి చెందుతుందని నీవు అనవచ్చును. ఇది భక్తులకు చెందిన ప్రార్థనా స్థితి అయి ఉన్నది మరియు అది భక్తి ప్రేమల ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతుంది. ఇది పరమాత్మ-అంతిమ సత్యం వరకు మనలను చేర్చే నిచ్చెన. ఇలా ఒక దానితో

ఒకటి కలిపి ఉన్న ఎన్ని నిచ్చెనలు జత చేస్తే అవన్నీ జనం ఆయనను చేరుటకు సహాయపడటానికి అని ఎవరికి తెలుసు? అన్ని గమ్యాలు దీనిలో మాత్రమే ఉన్నాయి. ప్రార్ధనకు నిర్దిష్టమైన సమయం అనేది స్థిరపరచే పని లేదు. పైన పేర్కొన్న భావన ఎప్పుడు ఉంటుందో అప్పుడు ప్రార్ధన ఆరంభించవచ్చును. మరియు ఒకవేళ ఆ ధోరణి లేకుంటే అది సృష్టించుకోవాలి. ప్రార్ధన ఎప్పుడూ ఎవరైతే నిజమైన మాష్టరు మరియు గురుదేవులు అని పిలవ బడటానికి అర్హుడో ఆ గురుదేవులకు అర్పించాలి!! తన అత్యున్నత గురుదేవులకి (Supreme Master) కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా ప్రాపంచిక విషయాల గూర్చి ప్రార్ధించుట మూర్ఖత్వము మరియు పరిపక్వ జ్ఞానములో లోటు మాత్రమే అయినప్పటికీ గురుదేవులచే ఆదేశించబడిన ప్రార్ధన చేయడమనేది సరే అది మంచిది. ఇది అత్యున్నతమైన మానవ సంస్కృతి క్రిందకి వస్తుంది మరియు ఆయనను మన గురుదేవులుగా సమ్మతించి హృదయ పూర్వకంగా ఆయన పై ఆధార పడి ఆయనకు శరణాగతి చెందడాన్ని ఇది సూచిస్తుంది."

"ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది ఇతరుల శ్రేయస్సుకై ఎలాంటి ప్రార్ధనా విధానం అనుసరింప బడాలి? సమాధానం ఏమంటే ఎవరైతే ప్రయోజనం పొంద పడాలో వారు వ్యక్తి తాను ప్రార్ధనా సమయంలో ఏ దశ కైతే వస్తున్నాడో అదియే దశ సృష్టింపబడేట్లు తీసుకొని రావాలి. ఇది సాధించడం ఎలా ? సర్వపాలకుని సామ్రాజ్యము ముందు మనమంతా వినమ్ర సేవకులం. చిన్న భిక్షగాళ్లమనే భావన మరియు అందరం ఆయన వైపుకు కేంద్రీకృతులము. మన వినమ్ర హోదాతోనే అయి ఉన్నాడు అనే భావన వారందరిపై ముద్ర వేయాలి. అతడు తన సర్వస్వమూ తన గురుదేవు ముందు సమర్పణ చేయాలి మరియు ఆయన సంకల్ప తరంగానికి తలవంచాలి. మరియు ఆయన అసలు రూపమునే అనుసరించి అన్ని వైపుల నుండి సంకోచించుకుని ఈ ప్రపంచమంతా అంధకార శిథిలమయం వలె భావించి గురుదేవుల వైపుకి కేంద్రీకరింప బడి ఉండాలి. ఆయన స్మరణలోనే అన్ని స్మరణలు ఇమిడేటట్లు మరియు తనలోని ప్రతి అణువణువు ఆ ఒక్క స్మరణతోనే ఉండిపోయట్లు చూసుకోవాలి ! ఇదియే పరి పూర్ణ లయము (Perfect Merging (Fana-E-Mutlaq) అని పిలువబడుతుంది. ఒక మానవుడు ఈ దశను తనలో సృష్టించుకొంటే నేను ఆ వ్యక్తిని నఖశిఖ పర్యంతము ప్రార్ధనా స్వరూపముగా స్వీకరించాలని అర్థం చేసుకున్నాను. మరియు

అలాంటి వ్యక్తి యొక్క ప్రతి ఆలోచనా గురుదేవుల సంకల్ప తరంగాల వలె ఖచ్చితంగా ఉంటుంది. ఏది జరిగినా గురుదేవుల సంకల్ప తరంగము ద్వారా జరుగుతుంది. అందుకే ఆ సంకల్ప తరంగము పైననే ఆధారపడి ఉంటారు. హిందీ కవిత.

“అలాంటి వ్యక్తి ఎన్నడూ “దివ్య అధిపత్యానికి” వ్యతిరేక భావనగా కేంద్రీకరింపబడడు. గురుదేవులు ఆదేశం ఏదైె ఉంటుందో దానినే కోరుకుంటాడు. ప్రజలు ఇలాంటి ప్రార్థనను సమర్పించుటకు సిద్ధం కావాలి. ఎవరైనా ఇది పరిపూర్ణము చేసుకున్నా లేక ఈ దశలో స్థిరపడినా అప్పుడు ఆయన స్మరణ తప్ప ఇంక మిగిలింది ఏమిటి నాకు తెలుపుము ? మరియు అది ఏ విధమైన స్మరణ ? అది ఏవిధమైన స్మరణ అంటే అటువంటిది ఎన్నడూ జరగదు !!! ఎంతో మది పెద్ద పెద్ద వాళ్ళు దీనికై పరితపించి పరితపించి వెళ్ళిపోయారు ! కాని కనీసం తీరాన్ని కూడా చేరలేదు. “కేవలం పరితపించడం మాత్రం మిగిలిపోయింది !”

12-01-1946:

<u>మాటలాడే విధానం</u>

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము M1 ఉద్దేశించి “సంభాషణా శైలి నా వలె ఉండాలి. ధ్వనిలో హెచ్చు తగ్గులు లేకుండా ఉండాలి. ఇంకా చెప్పాలంటే సృష్టి ఆరంభము నుండి సమంగా ప్రవహిస్తున్న దివ్యప్రహపు రీతిలో ఉండాలి. నేను దానినే అనుసరించాను. దాని ప్రయోజనాలు లెక్కలేనన్ని., వర్ణనాతీతము. ఇది ఒక తత్త్వము. ఎపుడు భాషణా ప్రవాహము ‘సత్ – తత్త్వము’ తో సమన్వయంతో కొనసాగుతుందో అపుడు (సత్యానికి, భాషణకు) మధ్య బాంధవ్య దశ వృద్ధి చెంది, దాని ద్వారా దివ్యమార్గము, అభివృద్ధి చెందే ఆరంభము దానంతట అదే అవుతుంది. ఇది ప్రభావితం చేసేట్లుగా ఫలవంత మౌతుంది. ఏదైతే మాట్లాడ బడుతుందో అది శ్రోతల హృదయాల్లో హత్తుకు పోబడుతుంది. మరో మాటల్లో ఓ విధమైన బాంధవ్యము సత్య-ప్రవాహముతో నెల కొంటుంది. మరియు ఎపుడైతే బాంధవ్యము స్పృజింపబడిందో అపుడు ప్రభావము ఉండి తీరాలి. ఎవరైనా దీనిని అనుకరిస్తే అపుడు ఏది చెప్ప బడాలో, సరియైనదో ఆపలుకులే ఉపన్యాసములో ప్రవాహములా వస్తాయి. ఈ విషయము నా చరితములో కూడా వ్రాయ బడుతుంది. ఈ నైపుణ్యం అనేది స్వరంలో హెచ్చు తగ్గుల స్థాయిని తగ్గించడానికి మొదటిగా ఉంటుంది. సంభాషించే టప్పుడు

ప్రయత్నించడంలో ఈ ప్రవాహము 'తత్' తో బాంధవ్యము సాధించేంత వరకూ వృద్ధి పొందుతూ ఉంటుంది. సరిగ్గా కావలసినంత మేర వరకూ. , దేనినైతే (ఆవేశం) పదును అని కూడా అందురో, మొట్టమొదట దానిని దూరం చేయుటకు ప్రయత్నించవలయును. అది బాగా స్థూలత్వం, కొంత మిగిలి ఉండటం ఈ విషయములో అది ఏమాత్రమూ రానీయ రాదు. నేను చెప్పేదాని అర్ధ మేమంటే, సంభాషణా ప్రవాహము దానితో ఏ విధమైన భారమూ మోసుకొని పోరాదు. దీనికి ఉదాహరణ వాయు ప్రసరణలు, ఇది చాలకష్టము . అయినా స్థిరమైన , కృషి ధైర్యము, గురుదేవులు, కృప కూడా వాటితో, ప్రతీదీ సాధించడం సాధ్యమే ! ఒక పర్షియను కవిత "ఎక్కడా – కష్టము లేదు, సౌలభ్యము రాకుండా ఏదీ కూడా ఉండదు. అది మానవుణ్ణి నిరాశ పడకుండా, ఉపయోగ పడుతుంది."

07-03-1945:

## ఆధ్యాత్మిక శిక్షణ:

### తెలుసుకొని విదానం:

ఒక వ్యాసము: (పూజ్యగౌరవనీయులైన గురుదేవులు చే నిర్దేశించబడినది)

ప్రపంచము చిన్న నల్లని అణువులను కలిగి ఉన్నది. కానీ వాటిల్లో చిరుమెరుపు కూడా ఉన్నది. అనగా మాయ పురుష కలసి మెలసి సృష్టి ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఉన్నవి.

దూరదృష్టి గల వివేకవంతులు 'దివ్య పథము' పై అభివృద్ధి కొరకు కాంక్ష కలవారు అణువుల్లోని కాంతి కలిగిన భాగమును దృష్టిలో పెట్టుకుని మేలు పొందారు. దీనికి వ్యతిరేకముగా ప్రాపంచిక మరియు వ్యర్థపనులు చేసేవారు చీకటి గోళముతో స్పర్శ పొంది అంధకారపు ప్రభావమును సమ్మతించుకొని తమలో నఖశిఖపర్యంతం చిక్కుముడులు కారణమయ్యేట్లు చేసుకుని క్రమేపీ ఘనీభవించేట్టి స్థితికి చేరుకున్నారు.

వ్యక్తి తన భావాలకు అనుగుణంగా తనలో ఆ ముద్రలను ఇలా స్వీకరించి శక్తిని తగినంతగా గ్రహించి నెమ్మదిగా మాయా ముద్రలు అతన్ని పూర్తిగా క్రమ్మివేసి అదుపు లోనికి తీసుకొనేంతగా చీకటిలో మునిగిపోతాడు.

ఇప్పుడు ఈ కణాలు వ్యక్తిలో పోగుపడినట్టివి అనువైన వాతావరణం పొంది వృద్ధి చెందుతాయి. ఈ పదార్థము ఆ వ్యక్తి శరీరం లోని కణములను చెడగొట్టి మెదడులోని పలుచని పొర పై ప్రసరిస్తుంది. ఎప్పుడు ఈ ప్రభావము ఆరంభమవుతుందో అప్పుడు మెదడులో గల మేధా బీజము ప్రభావము చెంది ప్రతిబింబాలు ముద్రింపబడటం జరుగుతుంది. ఎప్పుడు ఇది తగినంత గాడంగా అవుతాయో అప్పుడు ఈ విధానానికి గురైన వ్యక్తి అలవాటుతనం చేత బాహ్య ప్రభావములను వేగంగా పొంది ఈ విషయాలతో సంస్కారములు ఏర్పరచు కుంటాడు. ఇప్పుడు ఈ విషయాలు లోనికి కొనసాగితే సరియైన సాంగత్యము లభించకపోతే ఈ భావాలను అడ్డు కొనలేక వ్యక్తి స్థితి ఇంకా వేగంగా దిగజారి చెడు నుండి పరమ చెడ్డవాడిగా అవుతాడు. ఒక వేళ అదృష్టవశాత్తూ వ్యక్తి అత్యంత సమర్థుడైన 'పరిపూర్ణ గురుదేవుల' ను పొందితే తాను పొందిన గ్రుడ్డిచీకటి దశలో ఆయన ప్రాణాహుతి ద్వారా తేజస్సును పొందడం ఆరంభిస్తాడు. అప్పుడు సాధకుని భావన ఆరంభం నుండి ఇప్పటివరకూ అవిరామంగా చీకటి శక్తిని పొందిన వాడు కాంతిని పొందడం ఆరంభిస్తాడు. అతని భావన చీకటిగా బదులు కాంతివంత మవుతుంది. అంటే ఎవరైతే మొదటినుండి చీకటిని తనలోనికి ఆకర్షించుకున్న వాడు అదే పద్ధతిలో దివ్య వెలుగును తన లోనికి ప్రవేశించడం ఆరంభిస్తాడు. అలా క్రమక్రమంగా వ్యక్తి యొక్క అభివృద్ధి ప్రభావితమవుతుంది. అతను లక్ష్యాన్ని చేరుకుంటాడు. దాని అర్థం అతను చీకటి నుండి దివ్య వెలుగు వైపు పయనించడం ఆరంభిస్తాడు. అప్పుడు అతని స్వయం శక్తి యే అతనికి క్రమేపీ ఈ ప్రక్రియలో పనిచేస్తుంది.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు ఇంకా కొనసాగిస్తూ: "ఇది ప్రకృతి రహస్యము నీకు వివరింపబడినది. ఎందుకంటే నీవు హానికరమైన విషయాలు వదిలి వేసి ప్రయోజనకరమైనవి అనుసరిస్తారని. ఈ వ్యాసము నా పుస్తకములో కూడా వ్రాయాలి తద్వారా నా జీవితం తర్వాత కూడా నేను ఆదేశం ఎలా కొనసాగించానో ప్రజలకు తెలుస్తుంది. ఈ వ్యాసంలో మొదటి కొద్ది మాటలు నావి. కానీ మిగతా మొత్తం విషయాలు అతనివి అనగా రామచంద్రవి. సామాన్య వ్యక్తులకు వాడిన

మాటలను పూజ్య గురుదేవులను గౌరవంగా సంబోధించేటప్పుడు వాడరాదు మరియు ఆయన్ని ఆ హోదా వ్యక్తిగా తలంపునూ రాదు. అలాంటి అవగాహన గల వ్యక్తి గురు పశువు అని తెలియజేస్తుంది."

23-08-1944:

ముద్రలు - ఆపివేయడం:

సూచనలు : "శిష్యుని కారణశరీరం గురువులో కలిసిపోయేలా చేయబడింది. గురువు ఇలా చేసిన తరువాత, శిష్యునిలో ముద్రలు (సంస్కారాలు) ఏర్పడటం ఆగిపోతుంది, స్థితి యొక్క పథకము గోచరించినది. (పరిస్థితి యొక్క ప్రణాళిక వీక్షించడానికి వచ్చింది). పిండ దేశమునకు కారణము బ్రహ్మాండ దేశము. బ్రహ్మాండ దేశ భావనకు కారణము పరబ్రహ్మాండ దేశము. అచ్చట ఏది సంభవిస్తుందో అది బ్రహ్మాండ మండలమునకు అక్కడి నుండి అది పిండదేశమునకు అప్పుడు అది బాధ లేక ఆనందముగా అనుభూతి అవుతుంది. అంటే దీనిని ఏదైతే శారీరక బాధ లేక ఆనందముగా కనబడుతుందో అది పర బ్రహ్మాండ మండలంలో ప్రారంభము అవుతుందని చెప్పవచ్చును.

పైన ఇప్పుడు చెప్పినది చాలా సూక్ష్మమైనది. ఇప్పుడు నీ మనస్సు అదుపునకు అతీతంగా ఉన్నది. నీవు ఎప్పుడు తాపీగా ఉంటావో అప్పుడు నేను ఇంకా వివరిస్తూ వివరంగా చెప్పాను.

16-07-1944:

ముద్రలు - ఫలితలు:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "మనిషి యొక్క ప్రతి కర్మయూ కారణ దేహముతో స్పర్శ నెలకొని ఉన్న మనసుపై ఒక ముద్రను వదులుతుంది. ఎప్పుడు వ్యక్తి ఒక చోట మరణించి మరొకచోట పునర్జన్మ ఎత్తుతున్నాడో అప్పుడు ఆ ముద్రలు అలాగే నిలిచి ఉండి అలాగే అతనితో తిసుకు పోబడతాయి.

ఒకవేళ ఈ ప్రస్తుత జన్మలో వ్యక్తి సత్కర్మలు ఆచరించకపోతే గతజన్మలో గడించిన ముద్రలు తమ భోగాన్ని ఆరంభిస్తాయి. అనగా సరియైన వాతావరణం పొంది ఆనందించడమే లేక బాధ పడటం జరుగుతుంది. వర్తమాన జీవితంలో చేసే పనులలో చాలావాటికి బహుమతిగా లేక శిక్షను వెంటనే పొందుతాడు. కొద్ది మాత్రము ముందు రాబోయే భోగానికి తిసుకు పోబడతాయి. ఈ పరంపర కట్టు ఇలా సృష్టి యొక్క ప్రళయం వరకూ కొనసాగుతూనే ఉంటుంది. ముద్రల భోగము ఒకదాని తరువాత మరొకటి వస్తూనే ఉంటాయి మరియు ఈ పరంపర త్రెంచబడకుండా కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడు ప్రశ్న తలెత్తుతుంది ? అది ముగింపుకు వచ్చేవరకు ఈ భోగము ఎలా ముగింపునకు తీసుకు రాబడుతుంది అని ? ఈ ప్రయోజనం అత్యుత్తమమైనది తనను తాను ఎవరికైనా సమర్పించుకొని ముద్రల భోగం గూర్చి పట్టించుకొనక పోవడమే. ప్రకృతిలో పద్దుల పుస్తకము ఎదీ ఉండదు. వ్యక్తి తన అదృష్టాన్ని తానే నిర్మించుకుంటాడు మరియు తన ముద్రల భోగ రూపాన్ని తానే సృష్టించుకుంటాడు.

మరియొక ప్రశ్న కు పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నేను ఇప్పటికే ఈ ప్రశ్నకు సమాధానం ఇచ్చి ఉన్నాను. అది ముద్రల భోగము స్థితి రూపొందేది ఎప్పుడు?? దానికి అనుకూల వాతావరణం ఎప్పుడు వస్తుందో అప్పుడు. దీనికి చక్రవడ్డి-బారువడ్డీ సమస్య లేనేలేదు. అందులో మూడవ లేక నాలుగవ స్థాన సాక్షాత్కారం లేదు. ప్రతిదీ మొలకెత్తేది పెరిగేది వేడిమి వలననే! ఇది అవగాహనకు వస్తే చాలు. అది సత్-తత్వము ఎడల మనకు గల ప్రేమ వేడిమికి, ప్రేమాగ్ని ఎంతమేర ఇవి స్పర్శ కలిగి ఉంటాయో అంతగా ముద్రలభోగస్థితిపరిపక్వం చెందుతుంది మరియు జిజ్ఞాసువు యొక్క భోగపుశక్తి వాటిని మోసుకెళ్లే స్థితిని అడ్డగిస్తుంది. మన సంస్థలో వర్తమాన కర్మల ముద్రల ఏర్పడుట 'యధార్థ రూపంలో ప్రేమ 'సత్-తత్త్వము' ఎడల వృద్ధి చెందితే ఆపివేయబడుతుంది. ఇహ గత కర్మల భోగము మాత్రమే మిగిలి ఉంటుంది. ఇది తత్వము మరియు వివరింప పడగలిగినది అయినప్పటికీ పేజీలు పేజీలు వ్రాయబడిన అవసరము, మరియు ఏ వ్యక్తి మధ్యవర్తిత్వం ద్వారా ఈ విషయాలన్నీ అవతరింపబడ తాయో ఆ వ్యక్తి యొక్క మనస్సు అంత దీర్ఘకాలం నిరంతరంగా ప్రకటితమయ్యే వాటి గూర్చి పనిచేయజాలదు. అంతేకాక ఇవన్నీ గ్రహించవలసిన అవసరం కూడా లేదు. నేను ఎన్నో విషయాలు అవగాహన, కొద్ది మాటల్లో తెచ్చాను.

14-10-1944: pg. 21-22

2.పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము: “ఈ కాలంలో విషయాలు ఎలా గడుస్తున్నవంటే, హాని జరుగకుండా బయట పడుట కష్టంగా ఉంది. నిజమైన మానవుడు ఎవరంటే సర్వజనుల మధ్య అనుపమ వ్యక్తిగా జీవింప గలిగే వాడు. వాతావరణము మానవ ముద్రల ప్రభావము ఎంత మేరకు తీసుకున్నదంటే ప్రజల భావనలు కలుషితం కాకుండా ఉండలేక పోతున్నాయి. ఇది మన స్వీయ లోపము. మన సంకల్పము ఎంతగా బలహీన మైనదంటే సహకార భావనయే కనబడుటలేదు. దీనికి కారణము ప్రజలు తమ వెర్రి ఆలోచలనలతో ఆనందాన్ని పొందుతున్నారు. ఎవ్వరూ కూడా ఒకపని పూర్తి అయిన తరువాత ఇంకొక పని చేపట్టుట లేదు. (రెండు మూడు పనులు ఒకేసారు చేయాలనే తాపత్రయం). ఒకే సమయంలో ఎన్నో ఆలోచనలతో హృదయం చాంచల్యత పొందుతున్నది. లేక పోతే ఒకే ఆలోచన ఎంతో ఒత్తిడితో హృదయానికి ఎంతో భారమౌతున్నది. ఈ జబ్బు పోవాలంటే దైవకార్యము ఏదో ఒకటి అంతటి గాఢమైన సంబంధముతో స్వీకరించి అదే కార్యసాధనను మోక్షమునకు పరికరంగా వృద్ధి చేసుకోవాలి. ఈ బోధనయే మనరంగములో ప్రతీవానికీ ప్రవేశపెట్ట బడుతుంది. ఈ విధానాన్ని ఎవరైతే చేపడతారో వారు చాలామేర విజయవంతులవుతారు. దానిని ఎలా అయినా అనుసరింపవచ్చును. ఆ విషయములో ఏ మాత్రం హానీలేదు. ముఖ్యమైన విషయము ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొనుటే. ప్రతీ వారూ అనుసరింప వలసిన మరొక ముఖ్యమైన విషయము. వ్యక్తి ప్రేమ, భక్తికి ఎంతగా మొగ్గు చూపాలంటే అదియే ప్రముఖ మైనదనే భావన ఉండాలి. ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది. ఇది ఎలా తీసుకురావాలి అనే భావన ? సమాధానము భగవత్స్వరూపాన్ని అసలైన వ్యక్తి రూపంలో ఊహించాలి. ఎవరి నైతే మనము పరిపూర్ణ వ్యక్తిగా తలంచు తామో ఆయనలో మరియు ఆయనను ప్రేమించడం ఆరంభించాలి. ఇప్పటికీ ఒక విషయము మిగిలిపోతుంది. ఈ అనుబంధ భావన వైఖరి(సెంటిమెంట్) ఎలా జనిస్తుంది. ? దానికి జవాబు సత్-ప్రవర్తనయే! సమస్య ఇప్పటికీ పరిష్కారము కాదు. ఇది ఇంకా ఆలోచన ఇస్తుంది. ఈ శీలవర్తనము ఎలావృద్ధి చేసుకోవాలి ? జవాబు : ప్రార్థించుట మరియు ఇతరుల ఎడల గౌరవ మర్యాదలు చూపించే అలవాటు కలిగి ఉండుట. మరో ప్రశ్న ఉదయిస్తుంది. ఆ దశకు మనము ఎలా చేరుకుంటాము ?

జవాబు: సత్సాంగత్యము , భక్తుల, ఋషి పెద్దల చరితలు చదవడం మరియు వినడం ! "

22-02-1945:

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "కారణము నిర్మితము కాగానే ఆకృతి దానికి తగినట్లుగా రూపొందటం సృజింప బడినది. ఎప్పుడు దేహము ప్రాప్తించినది ? అందులో ఏ ఏ కర్మలు జరిగాయో అవి కారణ దేహములో ముద్రలు వదలినవి. దేహము వెనుక వదలి వేయ బడినది. ఎప్పుడు కాలము ఆసన్నమైనదో అప్పుడు. ఇప్పుడు దేహము చేత ఏదైతే నిర్మింపబదినదో అది తరువాత జన్మకు కారణంగా రూపొందినది. ఇప్పుడు ఏవే కర్మలు నిర్వహింప బడినవో ఆ జన్మ ద్వారా ఆయా కర్మలు ఉన్నంత వరకూ మరియు ముద్రింప బడిన ముద్రలు తమ వంతు వచ్చినంత వరకూ ఆది కారణమును పోషించినవి. ఈ పరంపర తెగిపోకుండా కొనసాగుతున్నది. మనం ఎన్ని కారణ దేహములను రూపొందించామో ఎవరికి తెలుసు ? ఎక్కడి నుండి అయితే ఈ పరంపర ఉనికి లోనికి వచ్చిందో అది ఒక మౌలిక కారణము కూడా ! ఇదియే ఆరంభమును తెచ్చుటకు కారణమని చెప్పవచ్చును. "

31-01-1947:

అక్కడ ఒక రహస్యమున్నది. ఎప్పుడు వ్యక్తి నిస్వార్థంగా శిక్షణను ఇస్తాడో అప్పుడు మాత్రమే ప్రభావముంటుంది. ఇది నిజాయితీ(ఖులూస్) అని తెలియ బడుతుంది. నేను నా దేహత్యాగము చేసిన వెంటనే నీవు కలరా పొందావు. నీ విరేచనాల రూపంలో లక్షణాలు ఇంకా ముందుగానే పొడ సూపాయి. దానికి కారణం ఏమంటే నేను ఒక్కసారిగా నిన్ను శక్తితో నింపాను. అందుచే గడ్డ కట్టుకుని ఉన్న సంస్కారాలు మురికి పరిశుభ్రం కావడం ఆరంభమైనది. ఆ బదిలీ అయిన శక్తికి తావు ఇవ్వడానికై ఇది అవసరము. ఈ అనారోగ్య సమయంలో నేను నీ చెంత ఉన్నది నిజమే మరియు నీవు బాధ పడకుండా ఆ భయంకర వ్యాధి నుండి పూర్తిగా బయటడేట్లు చేశాను. ఆ సమయంలో నీకు మార్ఫింగ్ ఇంజక్షను ఇవ్వరాదు. అది భౌతికమైన మత్తును కలగచేస్తుంది. అది క్షాళనా కార్యక్రమంపై తన ప్రభావాన్ని చూపించింది. మరియు నీవు స్వస్థత పొందడాన్ని ఆలస్యం చేసింది. లేకుంటే శక్తి త్వరగా జీర్ణం అయి ఉండేది. నీవు ఈ స్థితి గూర్చి నీ దినచర్య లో వ్రాశావు. నీ మార్గదర్శకుని భౌతిక పతనం తరువాత నీవు అపారమైన శక్తి ని అనుభూతి చెందావు అని.

"నేను నీ సంస్కారాల దగ్ధం మరియు భోగము స్వప్నాలలోకూడా చేశాను! మరియు వాటి రూప ధారణ చాలా ముందుగానే అంతమైంది. నీ విషయంలో నేను వాటి భోగము మనిద్దరం కలిసి అనుభవించేటట్లు తరచుగా చేసేవాడిని. నామ మాత్రంగా ఈ ముద్రలు మిగిలి ఉన్నవి.  అది నీ జీవితము కొనసాగేట్టు చేయుటకు మరియు నీవు నీ భౌతిక దేహము వదల కుండా ఉండేందుకు కొన్ని అడ్డంకులు కూడ ప్రవేశపెట్టబడినవి. నీవు ఉన్న బిందువు వద్దకు ఎవరైనా సరే నిర్మలత్వం పొందకుండా చేరలేరు. ఇది నా పరిశోధన. నీవు స్థిర పడిన చోటకు ఒక వ్యక్తి ఎలా చేరడం ? ముద్రలకు వ్యతిరేకముగా అడ్డంకులను సృష్టించుట వలన. ఈ విషయం ప్రజల అవగాహనకు అతీతంగానే మిగిలిపోయి ఉంటుంది. ఇది ఒక నూతన విషయం. దృశ్యం గోచరించింది ముద్రలు మేఘమాలికల వలే ఈదు లాడుతున్నట్టు గా ఒక పరిమితిలో నీ ముందున్నది. ఈ స్థితియొక్క పథకము ఆ పరిమితి చెల్లాచెదురు అయితే తక్షణమే నీవు నీ దేహాన్ని వదిలి పయనం చేస్తావు. ఇది చాల సూక్ష్మమైన విషయం దీని అవగాహనకు ప్రజలకు ఏ మాత్రమూ సమర్ధత కలిగి ఉండరు. ఇప్పుడు నీవు నీ యొక్క కొన్ని ముద్రలు భోగానికి గురికాకుండా ఇప్పటికీ ఎలా నెలకొని ఉన్నది నీవు గమనించావు. అవి ప్రాణశక్తితో కూడి ఉన్నాయి. పథకము కనిపించినది. ముద్రలలోంచి ఒక విద్యుత్తు లాంటి ప్రవాహము చొచ్చుకొని పోతున్నది వాటి అస్థిత్వము నిలబడేందుకు అవి వెల్లడైనది. ఎప్పుడు ఈ అంతర్ వాహక శక్తి అంతమవుతుందో అప్పుడు ఈ ముద్రలభోగము పరిసమాప్తమవుతుంది. మరియు నీవు "అత్యున్నత అస్థిత్వము" వైపుకు యాత్ర కొనసాగిస్తావు.

14-08-1944:

## పద్ధతులు మరియు సాంకేతికతలు

### శిక్షకుడి విధులు

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ప్రతి వారికి ఒక పని అప్పగింప బడవలెను  మరియు వారు దానికి బాధ్యులు గా ఉండాలని నేను ఇష్ట పడుతున్నాను మరియు వారి హృదయాలు కూడా వారిని

ఆ పనుల ఎడల బాధ్యులుగా పట్టి ఉంచాలి. నా ఉద్దేశ్యం ఏమంటే ప్రతి వారు బాధ్యతను అనుభూతి చెందేది తన స్వీయ హృదయం చేతనే !

నూతన తరము వారే ఉత్సాహముతో పని చేయ గలుగుతారు. ముఖ్యమైన పనులు మరియు సమర్థులైన వారికి దైవ కార్యములు అప్పగించబడాలి. అలాంటి వ్యక్తులకు పనిని ప్రత్యేక మొగ్గు చూపించే అప్పగించాలి. వారు ఇతర ముఖ్యమైన పనిలో కూడా నిమగ్నమై ఉండవచ్చును. అయ్యో మీరు సంఖ్యలో కొద్దిమందే! అయినప్పటికీ కూడా మీలో భేద భావములు దాట బడలేదు! భగవంతుడు క్షమించు గాక అలాంటి విషయం భావి తరములలో ఎన్నడూ పొడసూప కూడదు. నా పరిధిలోని శిష్యులు ఇప్పటికే చెడిపోయారు. నేను చేసిన పొరపాట్లు వెలుగులోనికి వచ్చాయి. నా సహాధ్యాయులకు మరియు శిష్యులకు నేను చూపించిన సానుభూతులు బాగా బదులు తీర్చాయి.  ప్రజలు సంఖ్యలో కొద్దిమందే ఉన్ననూ మీరు అందరూ కలిసి మెలిసి ఉండే నిర్వహించలేని మరియు పూర్తి చేయలేని పని ఉండదని నేను హామీ ఇస్తున్నాను. సహాయము అంతేకాక దైవసహాయము మీతో ఉన్నది. దృఢ నిర్ణయమే కావాల్సినది. అదియే చైతన్యమును సృజిస్తుంది. మరియు దివ్య సాయము పనిచేయడం ఆరంభ మవుతుంది. ఎంతయో కార్యనిర్వహణల నుండి తీసి వేయడం జరిగింది. దైవం క్షమించు గాక మిగిలిన వారిలో కూడా మరల తీసి వేయబడడం జరగకుండ గాక! ఒక వ్యక్తి బాధ్యత తో భారము పొంది ఉంటే చిత్రమేమంటే మొదటి వ్యక్తి ఆ బాధ్యత నెరవేర్చునట్లుగా అతనికి ఆ బాధ్యత అప్పగించిన వ్యక్తి కూడా దానిని చూడాలి మరియు ఏదో ఒకటి చేయాలి. ఒక రాజు ఎవరైనా అధికారి యొక్క హక్కులు తీసి వేస్తే అది ఆ అధికారి యొక్క మరియు రాజు యొక్క ఆధిపత్యము మరియు మొత్తం వ్యవస్థ మరియు ఏర్పాటు పతనాన్ని  కూడా సూచిస్తుంది. అందుకే ప్రకృతి తాను ఎవరికైతే బాధ్యత ప్రసాదించినదో అతనికి తగు సహాయకులను ఏర్పరచి కార్యము పరిపూర్ణముగా చేయడంలో అపజయ మొందదు. ప్రతి పరిస్థితుల్లోనూ పనికి సంబంధించి అందరి సహకారముతో నిర్వహించబడి మరియు ఏ వ్యక్తి అయితే 'అంతిమ దశ' (Ultimate State - Permanent Base – DHUR) ను పొందాడో అతని సహాయం కోసం అర్థించుట ఉత్తమమని నేను భావిస్తున్నాను. నేను భావి తరముల నా శిష్యరికం

వరుసలోని వారికి ఒక గమనికను వదులుతున్నాను. అది పెద్ద అక్షరములతో వ్రాయబడి ప్రముఖముగా చూప బడ్డవలెను.

ఏ వ్యక్తిని కూడా అర్హుడు చేయబడకుండా ఉన్నత దశలకు తేబడ రాదు. ఉన్నత దశలకు తేవలెనని ఏ వ్యక్తిని గూర్చి అనుకున్నట్లయితే మార్గదర్శకుడు మరియు శిష్యుడు కూడా శ్రమకు బద్ధులైఉండాలి!

30-06-1947:

<u>శిక్షకుని కి ఇతర విధులు:</u>

<u>శిక్షకుని కి విధులు:</u>

1. ఇతరులకు శిక్షణ ఒసంగుట ఎలా ఉండాలంటే వారిని తన స్వంత సోదరులుగా భావించాలి.

2. సోదరాప్రేమా సానుభూతీ శిష్యుల పట్ల ఉండాలి. నీ గురుదేవులు పూజ్య లాలాజీ సాహెబు ఈ విషయంలో గట్టిగా అనుసరించాలి.

3. సంభాషణా శైలి విధేయత మృదుత్వము కలిగి ఉండాలి. తన తోనే మాట్లాడుతున్నట్లుగా నిశ్చల నది ప్రవాహం వలె పలుకులు కొనసాగాలి.

4. అందరూ భగవంతుని సృష్టి, కావున వారిని హృదయపూర్వకంగా గౌరవించి మరియు ప్రేమించవలయును.

5. సత్సంగ సమయంలో వ్యర్థ భాషణలు అనుమతించ బడరాదు.

23-08-1945:

<u>సత్సంగులో పాటలు పాడటం:</u>

"నా సత్సంగులో పాటలు పాడటం ఆరంభించండి; కాని గాయకులు లేక వాద్యకారులకు లేక కవ్వాలి గాయకుల కై పంపించాల్సిన అవసరంలేదు – ఈ ప్రయోజనం కై ఏ వ్యక్తి అయితే ప్రాణాహుతిని

ఇవ్వగలడో అతడు మాత్రమే గానం చేయాలి. సామాన్యంగా సత్సంగులో పాల్గొన్న వారంతా పాడరాదు. ప్రాణాహుతి నిచ్చే వ్యక్తి అవసరమని భావిస్తే మరియు సమావేశంలోని సాధకుల మనస్సులో ఏకాగ్రత లోపించి నట్లయితే, అపుడు అతడు ఒకరు లేక ఇద్దరు, వ్యక్తులు ఎవరైతే ప్రత్యేకం గా ప్రేమ పొర్లి ఉంటారో వారిని గానం చేయమని అడగవచ్చును. కాని ఇది ప్రతి సందర్భములోనూ కాదు. ప్రాణాహుతి ప్రసార సామర్ధ్యము గల వ్యక్తులే ఈ విషయంలో ముఖ్యులు, సమావేశం మరియు సమాధి వద్ద, అది నీదే కాని లేక నాది అయినా, వేశ్యలను ఎన్నండూ పిలువ బడరాదు గానం చేయడానికై. ఈ ముందు జాగ్రత్త చర్య ఖచ్చితంగా గమనించాలి

25-02-1945:

సూక్ష్మం దేహాన్ని సహాయంగా - పని చేసే సాంకేతికత

తమ సూక్ష్మం దేహాన్ని సహాయంగా పనిచేయించ డానికి ఉపయోగించే టప్పుడు, అది సరిగా పనిచేయడం లేదు. ప్రాణాహుతి అవసరం ఇంకా ఉంటూనే ఉంది. ఇప్పుడు ఈ లోటు సరిచేయ బడినది. నైపుణ్య శైలి ఏమంటే సూక్ష్మ దేహాన్ని బయటకు తీయగానే దానిని జీవత్వంతో ప్రభావితం చేయాలి. చైతన్యం వెంటనే అనుభూతి చెంద వచ్చును. అప్పుడు అది చేతిలో ఉన్న పనిని పూర్తి చేస్తుంది. ప్రత్యేక పనికై మరి కాస్త ప్రత్యేక శక్తిని ఇవ్వాలి.

18-03-1945:

ధైర్యం:

ప్రజలకు ధైర్యం గూర్చి పూర్తిగా తప్పుడు అభిప్రాయం ఉన్నది. మనస్సు యొక్క నిబ్బరాన్నే ప్రజలు ధైర్యంగా భావిస్తున్నారు. మనస్సు ఎంత మేరకు తొలగింప బడాలంటే వ్యక్తి తనకు తాను నిరాశా పూరితుడవ్వాలి. అప్పుడు ఈ ప్రార్ధన లేక ధైర్యము ఆదేశము లేక ఆజ్ఞ యొక్క వ్యవస్థతో కలిసి ప్రసాదింప బడుతుంది. ఎవరి చేతిలోనైనా ఒక వ్యక్తి గొప్ప హానిని పొంది పగతీర్చుకోవడానికి తగిన ధైర్యము మనసులో లేక హృదయములో లేకపోతే పరిపూర్ణంగా బాధపడతాడు. తాను బలహీనుడనని మరియు నిస్సహాయుడునని మరియు అట్టి నిస్సహాయ స్థితిలో నిశ్శబ్దంగా కూర్చుంటాడు. అలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క నిరాశాపూరిత స్థితిలోని మనసులో ఏ ఆలోచన వచ్చినా అది దృఢమైన సత్య స్థితిగా రూపు దిద్దు కుంటుంది. ఇదే గనక మామూలు

భావనలో ఉండే ధైర్య స్థితిలో తన హోదా స్థితి గతుల విషయంలో సమానత్వపు వాసనలు ఇంకా మిగిలే ఉంటాయి. ఇది సేవాభావంతో కల వినమ్రత మరియు ఆయనకు చెందిన వాడినని దానికి వ్యతిరేకం. మనసులో ఉద్రేకము పెరిగింది(మరిగినదంటే) స్వీయ ప్రాముఖ్యత జోక్యం చేసుకుంటుంది. కానీ నీవు ఎవరికీ హాని లేక అవమానం చేసే విషయంలో కేంద్రీకరింపరాదు. సామాన్య ప్రజలకు నేను మరొక పద్ధతి చెబుతున్నాను. మనస్సును జోక్యము చేయడం నుండి వారు విడినాడాలి. వారికి ఇదియే ధైర్యం. నా ఉద్దేశము వారు అవును లేక కాదు అనే భావనను వదిలివేయాలి. ఇది ప్రతి వారికి అర్థమయ్యే విషయమే కాదు. మరియు దీనిని ఎవరూ ఇష్టపడరు. ఇది సామాన్యంగా చెప్పేది.

24-07-1944:

శిక్షణలో రంగులు-ఉపయోగాలు:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ప్రియ రామచంద్ర మరొక చాలా ప్రభావితమైన పరిశోధన తెచ్చాడు. పాశ్చాత్యులు పదార్థమును నాశనానికి దృష్టి పెట్టారు. వారు సామాన్యమైన మంచికి చేసిన దానిలో కూడా ఉన్నది. అతడు ఎలాంటి పరిశోధన చేశాడంటే అది భౌతిక శక్తి తన ప్రభావాన్ని ఆధ్యాత్మికతపై చూపించినట్లు. అతడు ఈ విషయంలో ఇంకా ఎక్కువగా ఆలోచించడనికి నేను అనుజ్ఞ ఇస్తున్నాను.

ఈ పరిశోధనలో విద్యుత్తు కాంతిని గాజు పలక ద్వారా పోనిస్తే వివిధ వర్ణముల సృష్టించి వాటినివిభిన్న ఆధ్యాత్మిక ప్రాంతములలో ఉన్న దానిని బట్టి నిర్దిష్ట సాధకుని పై ప్రసరింపజేయాలి. నేను ఒక చేర్పు చేస్తున్నాను. సాధకునిపై ప్రభావము యొక్క బలము విద్యుత్తు యొక్క బలమునకు అనుగుణంగా ఉంటుంది. గాజు పలక ద్వారా ప్రసరింప పడిన వర్ణ తేజము. బ్రహ్మాండ మండలమునకు చిక్కటి బూడిద వర్ణము తగినది. పసిమి తో కూడిన తెలుపు పరబ్రహ్మాండానికి తగినది. పిండదేశానికి తగిన వర్ణము ఎర్రటి గులాబీ. ఎవరికైనా చెడుప్రవర్తన ఉంటే సరియైన రంగు తేజము తో పాటు అలాంటి ప్రాణాహుతిని ఇవ్వడం వలన మంచి ప్రభావం ఉంటుంది. సరిగ్గా ఇదే శిక్షణ శ్రీ కృష్ణుని నుండి పూజ్యనీయ మహమ్మదు ప్రవక్త గారిచే పొందబడినది. నైతిక వర్తన తో పాటు చాలా సూక్ష్మగ్రాహకత్వం స్వార్థాతీతమైనట్టిది. శ్రీకృష్ణభగవానునిచే ఇదియే కూర్పు

చేయబడినది. ప్రభు రాముని విషయంలో సత్ప్రవర్తనకు ప్రాముఖ్యము ఇవ్వబడింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. నీవు వినాశనాన్ని ప్రవేశపెట్టాలి.

14-10-1944:

శుభ్ర పరచడము -మనస్సు యొక్క లోపాలను తొలగించడం కోసం

మొదటి-విధానము:

హృదయంలో మనో స్థితి అనవసరమైన తపనతో కొట్టు మిట్టాడు తుంది. మనస్సును 'అంతిమ సత్యం' యొక్క అంతర్భాగ మేనని స్వీకరించాలి. ఎట్లాగంటే ఆ రెండూన్నూ అనగా మనస్సూ మరియూ 'అంతిమ సత్యం' ఏక వర్ణము లైనవిగా భావించాలి. ఇచట 'వర్ణము' అనడంలో నా ఉద్దేశ్యము ఎరుపు, పసుపు, నలుపు మొదలగునవి కాదు. అంతిమ సత్యం జ్యోతియని వర్ణింప బడినది కనుక, మనస్సు కూడా అదియే అంతిమం యొక్క అంశగా ఉంటుంది. అదియే రూపంలో నున్న మనో మోమును అంతిమ సత్యం వైపు మరల్చి, అదే అంతిమ సత్యం లో నిమగ్న మైపోవాలి. మనో మోము బాహ్యం వైపు నుండి లాగబడి 'తత్' వైపుకు లాగ బడాలి; మరియు ఈ ప్రాణాహుతి సిట్టింగు సమయమంతా ఎవ్వరైనా అభ్యాసికి నిల్పి ఉంచాలి.ఇది మనస్సు యొక్క అన్ని లోటు పాట్లను తొలగిస్తుంది. "

రెండవ-విధానం:

సర్వబింధువులు మరియు పద్మములు ఒకదాని తరువాత ఒకటి తీసుకుని, మరియు వాటిలో ఉన్నట్టి స్థితిని క్షాళన చేసి భూమాస్థితిలో ఏకత్వం, పొందేట్లుగా చేయాలి. ఎంతగా అంటే అంతిమం యే ఆ రూపులో లేక స్థితిలో తనకు తానే జాగృతమైనదా అన్నంతగా ! అప్పుడు నేను ఇప్పటికే చెప్పినట్లు, మొదటి విధానంలో ఆ ఏకత్వ దశను, భూమ వైపునకు లాగవలెను. అనగా లయం చేయవలెను. "

"ఎంత సూక్ష్మ మైన విజ్ఞాన విషయం ఇది. ఎప్పుడైతే, స్వల్ప వస్తువు పెద్ద వస్తువు చేత అన్ని వైపుల నుండీ నొక్కబడితే లేక అందులో ముంచ బడితే పెద్ద వస్తువు దాని పరిధిలో అన్ని వైపులా చుట్టు ముడుతుంది. ఒక వేళ చిన్న వస్తువు పెద్ద వస్తువు చేత అన్నివైపులా ఎక్కువ కాలము

నొక్కబడితే, ఈ చిన్న  వస్తువు ఆ పెద్ద వస్తువు లో అంశ కనుక ఆ రెండు వస్తువులు ఒకే ఒక్క వస్తువుగా లయ మౌతాయి. ఎప్పుడు అన్ని చక్రాలూ ఈ నూతన విధానం ద్వారా దాటబడుతాయో అనగా అన్ని చక్రాలూ అంతిమ సత్యంతో ఏకత్వ స్థితికి కొని రాబడతాయో అప్పుడు ఆ మొత్తం స్థితి, అంతిమ సత్యం లో మునిగి పోతుంది. ఈ అభ్యాసము సాధకుని పై తగినంత కాలము కొనసాగింప బడుతే, ఎందరో పెక్కు సుగుణవంతులు, ఉత్తములైన వారి సౌభాగ్యమునకు, కష్ట సాధ్యమైనట్టియు, తమ స్వీయ సాధనచే సంవత్సరాలు కొలదియు సాధన చేసినా లభ్యము కానట్టి దానిని సాఫల్య పొందుటకు ఇదియే పద్ధతి. ఈ మొదటి విధానం ద్వారా మనస్సు యొక్క తపన అంత మౌతుంది. ఈ విధానం చాలా కష్టము మరియు అందరి వలన అభ్యసింప బడగలిగేది కాదు. ఎవరికైతే దైవం సంబంధము అనుగ్రహిస్తాడో అతడు దానిని నిర్వహిస్తాడు. నేను వ్రాయడానికై ఒక రహస్యాన్ని చెబుతున్నాను. దైవంలో పరిపూర్ణ లయత్వం (ఫానా ఫిల్లా) పొందడానికి ఇదియే విధానము ."

15-5-1945

<u>బంధాలు -స్థాపన</u>

బంధము గురుదేవులు తో మాత్రమే నిలిచి ఉంటుంది. మార్గదర్శక గురుదేవులు కూడా అందులో కలిపి ఉంటారు.

ప్రశ్న: " గురుదేవులుకు ముందున్న పెద్దవారి బంధాలు కూడా తీసుకోవాలా!?"

జవాబు: "అన్ని బంధాలూ గురుదేవులు తోనే కలిసి ఉంటాయి."

25-05-1944:

<u>బంధము - గురువు తో</u>

"మొట్టమొదట శిష్యుని యొక్క బంధము అతని స్వీయ గురువు మరియు అత్యున్నత పరిపాలకునికి స్థిరపరచ బడుతుంది. అపుడు శిష్యుడు హృదయము నుండి (మేధస్సు మెదడు) చిత్    కు సంబంధము మొదట స్థిర పరచ బడుతుంది. దాని తర్వాత హృదయం నుండి మనస్సు

ద్వారా అత్త్యున్నత పరిపాలకునకు సంబంధము స్థిర పరచబడాలి. మరియు ఇది సూక్ష్మము – (తేలిక)– శక్తి తో ప్రసాదింపబడాలి"...

“ఇది మాత్రమే భవిష్యత్తులో విధానమై ఉంటుంది. మరియు ఈ పరిశోధన ప్రియ రామచంద్రకు సంబంధించినదిగా నమోదు చేయబడి ఉంటుంది. ఇది స్థితికి సంబంధించినది. ఇలాంటివి అతని నుండి వస్తున్నవి”.

11-02-1945:

<u>అభ్యాసి స్థితిని తెలుసుకొనుటకై</u>

“ఒక వ్యక్తి యొక్క స్థితిని తెలుసుకొనుటకై విధానము: అతనిలో ఉన్న స్థితి ఏదో అది బయటికి వ్యక్తం కావాలి అనే భావనతో అతనికి కాస్త ప్రాణాహుతిని ఇవ్వాలి. ఇది చేసిన తరువాత అతని పై దృష్టి పెట్టుకోవాలి మరియు తన నుండి అతనికి ప్రవాహము ఎంత సూక్ష్మంగా వెడుతున్నదో గమనించాలి. అయినప్పటికీ ఎవరైతే ప్రసారం చేస్తున్నారో అతడు తాను ఎవరికి ప్రసారం చేస్తున్నాడో ఆ వ్యక్తి యొక్క ప్రతి స్థితి గూర్చి గ్రహించగలిగే సామర్థ్యం ఉండటం అవసరం. మరొక ఉత్తమ విధానం కూడా ఉన్నది. ఇది ప్రత్యేక వ్యక్తులు ఉపయోగించేది. ప్రియ రామచంద్ర దీనిని చాలా తరచుగా చెప్తుంటాడు. అతని స్థితిని వ్యాప్తి చేయించుట. తద్వారా ఆ స్థితి వెంటనే జ్ఞానాన్ని కలిగిస్తుంది. మదన్ మహల్ ప్రశ్నకు జవాబుగా నేను చెప్పిన దాని గూర్చి ఆలోచించమని నేను ప్రియ రామచంద్రను ఆదేశిస్తున్నాను. దీని కంటే అతడు ఇంకా ఉత్తమమైనది ఏదైనా ఆలోచించటం సాధ్యమవుతుంది.”

<u>సమర్పణ:</u> “మరొక విధానం అవకాశం ఉన్నది. అదియే పరిపూర్ణమూ లేక మొత్తం కాకపోవచ్చు. అవతల వ్యక్తి యొక్క శక్తివంతమైన సూక్ష్మతను తన పైకి ప్రభావయుతంగా రప్పించుకొనుట.”

“ఆనందంతో చూడు ప్రియ రామచంద్ర మరొక పరిశోధన ఎంత వేగంగా తెచ్చాడో! దీని కంటే ఉత్తమమైనది ఏదీ లేదు!! కానీ తప్పక ఈ విషయంలో అవసరమైనది దానిని చూసే దృష్టి సామర్థ్యం నా చే అతనిపై ప్రసాదింపబడినట్టిది కలిగి ఉండాలి. ఈ విధానము చనిపోయిన వ్యక్తిని సర్జను శరీరం

లోని అన్ని లోని గ్రంథులు భాగాలను బయటకు తీసి మరణానికి అసలు కారణాన్ని కనుగొని పోస్టుమార్టం చేయడం లాంటిది.”

“అలాగే సాధకుని స్థితి గమనించడానికై హృదయ బిందువు ద్వారా ప్రాణాహుతి చే దానిని బయటకు తీసి శూన్యం లో దానిని విస్తృత పరచి దానిని గమనించడం ద్వారా  జరుగుతుంది. దాని తరువాత సూక్ష్మంగా పరిశీలించాలి. ఏ అణువులు ఆ స్థితిలో ఇంకా స్థూలంగా ఉన్నాయి ? ఏవి సూక్ష్మత్వం పొంది స్థితిని వెదజల్లుతున్నవో. స్థితి యొక్క ప్రభావాన్ని వెదజల్లే సామర్థ్యమున్న అణువులు సూక్ష్మత యొక్క జాగృత దశ పొందిన వానిగా తలంచవచ్చును. ఇదే పద్ధతి బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములలో ఉపయోగపడుతుంది. రామచంద్ర యొక్క ఆధ్యాత్మిక అణువుల సిద్ధాంతము అద్భుతమైనది మరియు చాలా ప్రభావితమైనట్టిది. ఈ కోణము  వైపుకు ఎవరి దృష్టి పడలేదు మరియు ఎవ్వరూ ఎప్పుడూ దీనిని వినియోగింప లేదు. నీవు నన్ను అడిగినట్లయితే ఇది మొత్తం ఆధ్యాత్మిక శిక్షణ యొక్క పూర్ణత్వం. దీని ద్వారా తక్షణమే కోరిన ఫలితము పొందపడుతుంది. దీని ద్వారా దైవం వరకు పయనము చేయవచ్చు! ఇది సరళ మైన ఒకవిధానం!!

“నేను రామచంద్రను తన మేధస్సును పదునయిదిగా చేసుకోమని ప్రశ్నించాను - అతడు దానిని నూతన పారిభాషక పదాల్లో జవాబిచ్చాడు.”

22-09-1944:

<u>“శరీర కోరికల అదుపు”</u>

సూచనలు : “శరీర కోరికల మొత్తం నాభి వద్ద నివసిస్తుంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దానిని క్రిందకు దించి (లాగి) అవతరించేటట్లు చేయవచ్చును. తరువాత మరల సంకల్పముచే పైకి తీసుకుపోవాలి. ఒకవేళ మార్గంలో అటూ ఇటూ తిరుగుతూ కొంత అతిగా పొందినట్లయితే అప్పుడు అది నాభి ద్వారా ఆవిరి చేయబడాలి. ఇది సామాన్యులకు ఇవ్వరాదు. లేకపోతే సుఖపు మత్తు ఈ

శక్తిని పరిమితికి అతీతంగా రావడం జరుగుతుంది అప్పుడు దానిని నిర్వహించడం లేక అదుపు చేయడం కష్టమవుతుంది. అదుపు విషయంలో సామర్థ్యము గొప్పగా కలిగియున్న వారి వలననే ఇది చేయబడాలి. నేను నీకు ఇది ఎందుకు చెప్పానంటే నీవు దానిని దాదాపు తుడిచి పెట్టేశావు. ఈ విషయంలో సరైన అంచనా వేయవలసిన అవసరం ఉన్నది. అలా అవసరమైనంత మేరకే తీయ గలగాలి. అందువలన నేను ఇది ప్రత్యేక వ్యక్తుల ఉపయోగం కోసం మాత్రమే చెపుతున్నాను. మన పరిధిలో దీనికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఈ బిందువుకు ఇవ్వడం లేదు. అనవసరమైన వికాసము ఈ బిందువుకు ఇచ్చే అవకాశమును వదులుటకై ఈ శక్తి యొక్క వినియోగము గూర్చి ఎవరికైతే సంపూర్ణ ప్రావీణ్యము వృద్ధి చెందినదో మరియు ఎవరి విషయంలో అయితే ఈ బిందువు సరి పడునంత నిర్మలత పొందినదో ఆ వ్యక్తి మాత్రమే ఈ బిందువు విషయంలో సరిగా నిర్వహింప గలడు. దృవ-పథము పొందిన వ్యక్తి ఈ ప్రయోజనానికి ప్రాముఖ్యము కలవాడు. ఎందుకంటే అతడు ఈ బిందువుపై నైపుణ్యాన్ని సంపాదిస్తాడు. దీని అర్థం అతడు ముందు జాగ్రత్తలు చేసుకోడనికాదు."

18-07-1944:

<u>ఉత్తర్వు కొనసాగింది:</u> ఎప్పుడు మానవుడు దైవస్మరణ లో నిమగ్న మవుతాడో ఆ ప్రవాహం దేనికైతే నేను నీ అవగాహనకై ఆ పేరు పెట్టానో అది తల క్రిందులు చేయబడి తన మూలమునకు - అసలును చేరుతుంది. అప్పుడు ఆ ప్రభావం రెండవ ప్రవాహ మార్గంలో దిగివస్తుంది. చెడు ప్రవాహపు దారిలో అనగా ఇంద్రియత్వపు ప్రవాహపు దారిలో అలా ఇంద్రియలోలత నిర్మలత్వం పొంది తన మామూలు ఆకర్షణ పదునును కోల్పోతుంది. మన విధానములో ఇంద్రియత్వము అన్నింటి కన్నా చివరన పరిపూర్ణత పొందుతుంది.

18-07-1944:

<u>"ఇంద్రియ నిగ్రహము"</u>

రక రకాల ప్రయోజనాలకై వివిధ విభిన్న పద్ధతులు ఉన్నాయి. ఇంద్రియ గణనీయ నిగ్రహము అనే పద్ధతి నా అభ్యాసము నుండి చెబుతున్నాను. ఇక్కడ ఆలోచనల పైకి ఎగసి పడుతున్నాయి. అవి ఒకరి 'లో' లీనం చేయాలి. ఒకరిలో అంటే ఒకరి ఆత్మలో. ఎప్పుడు ఆలోచనలు ఎగసి పడితే అప్పుడు వాటి పునాదిని 'స్వ' – (oneself) లో లయం చేయబడాలి. దీని ఫలితము ఎంత చక్కగా

ఉంటుంది అంటే ప్రజలు ఎంతో అబ్బుర పడతారు. సామాన్యంగా ఉపయోగించవలసిన పద్ధతి: తనను తాను గురుదేవులు గా తీసుకోవాలి అప్పుడు అందులో ఆయనలో (తత్) విలీనం చేయాలి. గురుదేవులు లో విశ్వాసం లేని వ్యక్తి ఈ విధానము నుండి మేలును పొందలేడు.

24-07-1944:

ముద్రల ప్రభావాలు (ఇతరుల)

"దాని జ్ఞానము ఇలా తెలుసుకోవచ్చును. ఎవరికైనా ప్రాణాహుతి ప్రసారం చేసిన తరువాత వెంటనే అపరిశుభ్రత అనుభూతి చెందినా లేక ఒక విధమైన చెడు భావన మనసుకు వచ్చినా అది ఆనందానికి వ్యతిరేకంగా ఉంటే ప్రాణాహుతి ప్రసారం సామాన్యంగా జరిగితే అప్పుడు ఇది సిట్టింగ్ తీసుకున్న వ్యక్తి యొక్క సంస్కారాల ప్రభావం అని అవగాహన చేసుకోవచ్చు.

15-09-1944:

సాధన వ్యవస్థలో పరిచయం:

ప్రాణాహుతిని ఇచ్చే సందర్భం వచ్చి నప్పుడు. అతడు తనకు బదులుగా నేనే (లాలాజీ) కూర్చుని ప్రాణాహుతిని ఇస్తున్నారని తలంచాలి. ఇది ఇప్పుడే ప్రవేశ పెట్టబడినది. నిర్వహణా ఏర్పాటుగా. క్రొత్త వారి విషయం ఎప్పుడైనా తీసుకున్నప్పుడు, నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననియు మరియు ఆ నూతన సాధకుడు (జిజ్ఞాసువు) యొక్క హృదయం ప్రక్షాళన చేయబడు తున్నదనియు తలంచాలి. క్రొత్త వ్యక్తికి రెండు లేక మూడు రోజులు, వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వబడాలి. దాని తరువాత అందరితో పాటు తీసుకొనవచ్చును. అన్ని సమయాల్లోనూ నేనే ప్రాణాహుతిని ఇస్తున్నాననే భావనను ప్రయోగించాలి. ఒకవేళ మాలిన్యము లేక స్థూలత్వము, తనలో అనుభూతి చెంది నట్లయితే, అతడు ఒంటరిగా కూర్చొని, అతని పై ప్రాణాహుతి ప్రవాహము వర్షిస్తుందనియు, మరియు అతని స్థూలత్వం వీపు వైపు నుండి, ఆవిరి, లేక పొగరూపంలో క్షాళన, చేయ బడుతున్నదని, భావించాలి.

24-5-1945

గ్రంథులు - చక్రలు దాటుట

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "వాటి పై అదుపు పొందకుండా కుండా కొన్ని చక్రాలను దాటను అని ఎవరు చెప్పారు ? ఈ వైజ్ఞానిక శాస్త్రము స్థూలము నుండి చాలా వేరైనట్టిది. మరియు ఏ దశ అయితే సృష్టి ఆరంభము కాక పూర్వము ఉన్నదో దానికి చెంది నట్టిది ! ఏదైతే విశ్వసృష్టికి కారణమో కి కారణమో మరియు భౌతిక రూప ధారణ కలిగి ఉన్నదో ఆ అసలైన భావన ఇది. ఇది ఎలాంటి శక్తి అనగా తన ప్రభావమును కలిగించుటలో అపజయ మెరుగదు. అన్ని భూతములూ ఎవైతో విభిన్న దేహములు ఏర్పడేట్లు చేసినవో అవి అందులో ఉన్నాయి. ఈ భూతములు పంచ తత్వములుగా విభజించినట్లయితే అప్పుడు ప్రతీదీ విశ్వ సృష్టి కి కారణమైన ఒక్కో శక్తి ని అంశగా తీసుకుటుది. ఆరంభించడానికి మొదట్లో ఏమి ఉంది ? ప్రతి అశకూ దాని ప్రత్యేక శక్తి కలిగి ఉన్నది మరియు దాని స్వంత ప్రత్యేకతను కలిగి ఉండుటతో బాటు అన్ని పంచ శక్తులూ అందులో కలిగి ఉన్నది. ప్రతి భూతములోనూ అన్ని పంచ శక్తులూ కలిసి పని చేస్తాయి. దానికి ప్రత్యేకత కలిగిన శక్తి మాత్రమే లేక మరియు దానికి చెందిన ప్రత్యేకత ప్రాధాన్యత వహిస్తుంది. అలా ప్రతి అంశకూ పంచ ఉప అంశలు కలిగి ఉన్నాయి. మరియు ఇవన్నియు కలిసి 25 (ఇరవై ఐదు) గా పూర్తి సంఖ్య తో వస్తుంది. ఈ మిశ్రమపు యొక్క కలయిక యే భౌతిక జీవపు సారముగా కలిగి ఉంటుంది. దీని నివాసము పిండ లేక సుగ్రా గోళములో వ్యక్తి యొక్క యోగ వ్యవస్థ లో నెలకొని ఉంటుంది. ఇది పిండ దేశపు దశ మరియు దాని మరియు దాని సూక్ష్మ సారము బ్రహ్మాండము వరకూ ఉంటుంది. మరింత ఉన్నత సూక్ష్మ సారముగా బ్రహ్మాండ దేశములో ఏ దైతే మిగిలి ఉంటుందో అది పర బ్రహ్మాండ మండలము వరకూ మరియు ముందు ముందు ఉంటుంది. అందువల్ల ఈ విషయం సూక్ష్మ తరంగా వృద్ధియై మరింత సూక్ష్మతరమై మరియు చివరకు పరిపూర్ణ సూక్ష్మ మై లేక చక్కనిదై ఋతములో కోల్పోబడుతుంది. ఇప్పుడు శక్తులకు సంబంధించిన ప్రశ్న ఉదయిస్తుంది. ఒక పద్మములో ఉన్న శక్తి 2,3,4 మరియు 5 పద్మములలో కూడా ఉంటుంది. అప్పుడు భిన్నత్వము ఎక్కడ ఉంటుంది ? అధః దిగువున ఉన్న లేక మొదట్లో ఉన్న వాటి కంటే ఊర్ధ్వ ఎగువన ఉన్నటువంటి లేక తరువాత లేక అతీతముగా ఉన్నటువంటి పద్మములలో శక్తి మరింత సూక్ష్మంగాను మరియు శ్రేష్టం గాను ఉంటుంది. ఉన్నత యౌగిక భాగానికి ఎవరైతే దానికి పుర్వపు

భాగములను పూర్తి చేస్తారో వారే చేరెదరు లేక దాని అవసరము కలిగిన వారే చేరెదరు అని నీవు చెప్పవచ్చును.

"స్వచ్ఛతకు వ్యతిరేకంగా స్వచ్ఛతను రుద్దితే, స్వచ్ఛత (ఖులూస్) మాత్రమే వస్తుంది. ఆ భాగం (ప్లెక్సస్ = ప్రాంతం) ఒక్కటే పెరుగుతుంది, స్వచ్ఛత (రుద్దవలసినది) దానికి చెందుతుంది. అలాగే, అధికారాలు ఉంటే, ఆ అబద్ధం అందులో నిక్షిప్తమై ఉంది, పనిలో పెట్టండి, ఫలితం ఉండదని భరోసా ఇవ్వండి!ప్రకృతి వాటిని పనిలో పెట్టినప్పుడు, ఆశించిన ప్రభావం ఉంది: అంతకు ముందు అది తప్ప ఏమీ జరగలేదు. సూక్ష్మమైన లేదా మంచి విషయం ఎక్కువ విస్తరణను కలిగి ఉంటుంది.విస్తరణ ద్వారా బిందువు పెరుగుదల ఆకారాన్ని సృష్టిస్తుంది (అంతరిక్షంలో). ఈ విధంగా తీసుకోండి: మీరు ఈ స్థానానికి చేరుకుంటారు; ఆపై అదే రూపాలు (కేటగిరీలు = వస్తువుల ఆకారాలు) ప్రవహిస్తాయో లేదో చూడండి మీ వ్యక్తిత్వం, సంపూర్ణత్వం నుండి మొత్తం బయటకు ప్రవహించింది.వాస్తవానికి ఈ ప్రవాహాలలో తనను తాను కలుపుకోవాలి!దీనిని శక్తిగా పేర్కొనలేమా?వీటన్నిటి యొక్క మొత్తం మరియు పదార్థం ఒక్క జన్మ సురక్షితమైనది మాత్రమే. వచ్చే (జీవితం) మరియు వెళ్ళే (మరణం) చక్రం నుండి ఒకరి విడుదల!"

06-02-1947:

<u>అధో-ఆత్మ ప్రక్షాళన</u>

<u>ఉత్తర్వు</u>: “ప్రజలు నీ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతారు. నీ స్వభావమూ నా స్వభావాన్ని పోలి ఉంది. అందుకని, నీలో నా గుర్తింపు చొచ్చుకుపోతుందనే వాస్తవంపై నమ్మకం ఉంటుంది.. ఉత్తర ప్రత్యుత్తరాలు పెరుగుతాయి. మరియు బదులివ్వడం అనేది సరియైనదే. నీ సద్గుణాలు అవీ ఇప్పటికీ నీకు స్పష్టం కాలేదు. నిన్న నీకు వివరించినట్లు నీకు అప్పగించబడిన పని జీతం బత్తెం లేని నిరుపయోగమైన కష్టమని తలంప వద్దు. (గమనిక : ఇది 1-7-'44లో 'లోయర్ సెల్ఫ్ శుద్ధి' (తజ్కియా-ఇ-నఫ్సాకి సంబంధించిన అంశాన్ని సూచిస్తుంది). ఇలా అసంకల్పిత, అనాలోచిత ఇంద్రియముల ఉత్తేజిత చర్యల ద్వారా ప్రాపంచిక కోరికలు తీర్చుకున్నంత కాలమూ అధో-ఆత్మ ప్రక్షాళన పరిపూర్ణంగా జరగలేదని అర్థము. అలా అధో-ఆత్మ ప్రక్షాళన సాధించినప్పుడు వ్యక్తి కలయిక మొదలగు ప్రాపంచిక మైన వాటి నుండి ఆనందము పొందడు. కానీ పని

నిర్వహింపబడుతుంది. అది జీతం బత్తెం లేని నిరుపయోగమైన పని వలె. దాని పరిధిలో ఈ సూత్రం సరియైనదే.

02-07-1944:

<u>సౌఖ్యమునకు అవల అసౌఖ్యము</u>

సౌఖ్యమునకు అవలయిన్నది అసౌఖ్యము. ఏకరీతి స్థితి కి భంగము కలిగినప్పుడు మనిషికి దాని ఎరుక తెలియును. సౌఖ్యమున్నంత వరకు చికాకు తెలియదు. మనము ధ్యానము సహాయముతో పొందిన స్థితి మనము మరల వెనుకకు మరలునట్లు చేయును(Repulse) మనసు యిక్క స్వభావములు, బయటికి పోవుచున్నప్పుడు అది సౌఖ్యస్థితిని తాకినట్లయిన దానికి వ్యతిరేకమైన స్థితి (అసౌఖ్యము) సంభవించును. అందువలన మనము బయటకు పోవుచున్న మనో ప్రవృత్తులను కూడా కొంత శాంత పర్చుటకు ప్రయత్నించవలయును. యిప్పుడు చికాకు గురించి నీకు కొంత చెప్పెదను. ఏదో విధముగ మనిషి చికాకుస్థితి లోసౌఖ్యమును అనుభవించగలిగి నట్లయిన అప్పుడు బయటికి పోవుచున్న మనో ప్రవృత్తులను అతను సౌఖ్యపరిధి లోనికి ప్రవేశింపనీయదు.

11-7-1928

<u>జీవ మరణ స్థితి' -విధానము</u>

<u>ప్రశ్న:</u> ఒక వ్యక్తి లో తలెత్తే భావన తక్షణమే గురుదేవులకు స్పృశించాలి – అంటే విధానము ఏమిటి.

<u>"జవాబు:</u> "ఇది గురుదేవులతో ఎంతో సాన్నిహిత సంబంధము నెలకొల్పుకుంటే సాధింప వచ్చును. ఈ విధానం వ్యక్తి తనను తాను ఆటుపోటులు పూర్తిగా అంతరించేటంతటి ప్రశాంతత నేర్చుకోవడంలో ఉంటుంది. ఇది అభ్యాసానికి సంబంధించి నటువంటిది. మరియు అది దానిద్వారానే అవగాహన చేసుకోబడుతుంది. ఇది 'మరణ స్థితి' యని తెలియబడుతుంది. నిజ అర్థంలో ఇది మాత్రమే 'జీవన్ముక్తి స్థితి' యని; (మరణించిన వ్యక్తి వంటిదిగా అయినప్పుడు). ఈ స్థితి ఎవరిలోనూ అభివృద్ధి చెందలేదు. మరియు నేను దానిని గూర్చి నా హృదయములో తపనతో (ఎవరిలోనైనా అది చూడాలని) వెళ్ళి పోయాను. దానిని చేరే ముందు అధ్యాత్మిక ఆనందము ఉన్నప్పటికీ నిజానికి

అది దాని తర్వాతే ఉంటుంది. నేను ఈ స్థితిలో జనన సమయం నుండీ ఉన్నాను. మరియు ప్రియరామచంద్ర విషయము కూడా అంతే ! (అదియే) ఇప్పుడు ప్రశ్న ఉదయిస్తుంది – అది – ఎలా ఇది సాధించాలి సాధన సంక్షిప్తంగా ఇది. "సామన్యంగా నెల కొనియున్న వ్యక్తి యొక్క బాహ్య వ్యక్తీకరణ నుండి వ్యక్తి తనను తాను క్షాళన చేసుకోవాలి. ఇది ఆ అంతిమానికి సహాయకారి అవుతుంది. ప్రియ M1 ఇది చాలా గొప్పవిషయం. ఇది పరిపూర్ణ లయత్వం అని కూడా తెలియ బడుతుంది. దీని తరువాత ఇక చేయవలసినది లేక అభ్యాసించాల్సినది ఉండదు. 'ఆయన వాడి' గా ఉండట మనేది ఒక కర్తవ్యము! మరియూ నా జీవిత మంతయూ నేను అలాగే ఉన్నాను. మీరు కూడా ఎన్నాడూ దానిని వదల వద్దు. ఎప్పుడూ ఆయన వారిగానే తలచండి. మీ హోదా ఎంత ఉన్నతం అయినప్పటికీనీ.. ప్రియ రామచంద్ర యొక్క నిరీక్షణ ఈ స్థితినుండియే ప్రారంభమైంది. దీని వరకూ (పూర్వము సాధించనది) అతడు జన్మతః వచ్చింది. ఎవరికీ దీనిని చూసే సామర్థ్యము లేదు. ఈ అంచనాను దృష్టిలో పెట్టుకొని అతనికి శిక్షణ ఇవ్వడానికి. నా అవగాహనకు కూడా ఈ విషయము తరువాతి కాలంలో సంభవించింది. "

06-03-1945

<u>గురుదేవులు రూపంపై ధ్యానం:</u>

ఈ విధానము గురు శిష్యులిద్దరూ కలిసి ఉపయోగపడుతుంది ఈ విధానము ఏమి ఆశిస్తున్నట్టు అభ్యర్థి ఎవరైనా తన హృదయంలో గురుదేవులు రూపాన్ని ధ్యానించమని చెప్పబడితే అతడు తాను ఏ పెద్దనైతే ధ్యానానికి స్వీకరిస్తున్నాడో ఆయనభూమతో అనుసంధింపబడి ఉన్నాడనే భావన కలిగి ఉండాలని ఆదేశించబడింది. ధ్యానము ఈధృఢ భావనతో ఆరంభము చేయాలి. ఈభావన ఒక్కసారి మనస్సుకు తెచ్చి గురుదేవులు రూపంపై ధ్యానం చేసే ముందుగా మరియు సాధనలోనిమగ్నమయితే అదింకా ఉత్తమం. ఒకవేళ సాధకుడు జ్యోతిపై ధ్యానం చేయాలని ఆదేశించబడిన ధృఢ భావనకు తీసుకొని జ్యోతి భూమ దివ్యశక్తి నుండి వచ్చే జ్యోతియని భావించలి.

10-12-1944:

<u>రూపంపై ధ్యానం</u> - <u>హెచ్చరిక</u> ఎవరు సంస్థను నిర్వహించాలో వారు తాము ఎలా ఇతరులను తీర్చి దిద్దాలనుకుంటున్నారో అలా తమను తాము నమూనాగా నిర్మించుకోవాలి. ఉదాహరణకు ఒక వ్యక్తీ

తానూ మధుర పదార్థాలు బాగా తింటూ అలవాటు పడి ఇతరులను అలాతీపి పదార్థాలను తినకుండా చూడడం. అలాంటి వ్యక్తీ మొదట తాను తీపి వస్తువులను మానివేసి అప్పుడు ఇతరులు తినకుండా ఉండేట్లు ఉద్దేశ్యం కలిగించాలి. నా జీవిత మంతా ఇదే నా సాధన ! నేను ఇతరులు ఏమి అభ్యసించవలేనని కోరుకున్నానో వాటిని మొదట నేను అభ్యసించే వాడిని. ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు అడుగులు వేయవలయును. ఒక విషయం విలువైనది ఉంది గుర్తుంచుకోవడానికి ఏ లోపమైన అది బహిరంగంగా కాని లేక రహస్యంగా కాని శిక్షకునిలో ఉన్నట్లయితే అది చాలా దూరం పోతుంది. మరియు ఎవరైతే తన మార్గదర్శి రూపం పై ధ్యానం చేస్తారో ఆ సాధకునిలో త్వరగా చొచ్చుకొని పోతుంది. అదియే కారణము గురువు రూపం పై ధ్యానం చేయడానికి. ఆ గురువు స్థితి సమతుల్య స్థితికి వచ్చి ఉండాలి. మరియు ఆధ్యాత్మిక రంగములో నిషేధింపబడిన లోపములు బాగా లేని వారై ఉండాలి. అలాగే నైతిక సూక్ష్మత్వం కలిగిన వ్యక్తి అయి ఉండాలి. ఈ రూపం పై ధ్యానం అనేది ప్రతీ వారికీ చెప్పరాదని నా ఉద్దేశ్యము. ఆ స్థితిని చేరే వరకూ ఆ శిక్షణ ఇచ్చే శిక్షకుడు ఇది ఉపయోగింప రాదు. అందుకే ప్రతి శిక్షకుడు తనను తానూ తీర్చి దిద్దు కోవాలి. తనకు తాను ఎలాంటి స్థితిని నిర్మించుకొనాలనగా తన రూపంపై అతని శిష్యుడు ధ్యానం చేయగల స్థితికి తాను చేరుకోవాలి !"

02-02-1945:

<u>శిక్షణా విధానము</u>

<u>నూతన శిక్షణా విధానము:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు :</u>

"అప్పుడే నేను నీకు ప్రాణాహుతిని ఇచ్చాను. "అప్పుడే నేను మరియు నీవు స్థితితో పాటు స్పందనలను కూడా అనుభవం చెందావు. ఇది 'నిజమైన శక్తి'. ఈ శక్తికి సంబంధించిన కణాలను ఒక జిజ్ఞాసువు లోనికి వృద్ధి చేయవచ్చును.

నేను చేసిన వాకబు దృష్ట్యా .

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ఈ పద్ధతిని ఏ వ్యక్తి అయితే బ్రహ్మాండ మండలం(కుబ్రా) దాటాడో అతనిపై ప్రయోగించాలి. ఆ పై అతని పర-బ్రహ్మాండ మండలములోని(ఉలియా) దశకు శక్తిని ఇచ్చుట అభిలాషనీయమని తలంపుము. ఆ హోదా కంటే దిగువన ఉన్న వ్యక్తికి ఈ నైపుణ్యాన్ని ప్రయోగించుట తప్పు. నేను ఇది నీ అనుభవానికి ఆరంభము నుండి తీసుకొచ్చాను. ఇది పర బ్రహ్మాండ ప్రాంతమునకు మాత్రమే! దానికి ఆవల మరొక విధానము ఉన్నది. అది బ్రహ్మాండములో చొచ్చుకొని పోయిన కణములు వీటికంటే తక్కువ తేజం కలవి. పిండ దేశానికి చెందిన ఐదు ఆనంద స్థితులకు వేరే విధానపు శిక్షణ అవసరం. అది కూడా నేను నీకు ఇప్పుడు అనుభవానికి తెస్తున్నాను. వివరించడం కష్టం. ఇవి ప్రయోగ పూర్వకంగా మాత్రమే అవగాహనకు తీసుకురావచ్చు.

నీవు సూచనలుగా వీటిని నోట్సుగా వ్రాయము.

1. హృదయము (ఖల్బ): హృదయ బిందువు వద్ద చొచ్చుకొని పోయిన కణములు కాస్త చీకటిని కలిగి ఉంటాయి వాటిల్లో. కానీ అది స్థూలత్వం కాదు. స్థూలత్వం ఉంటే అవి అప్పుడు భౌతిక అణువులు అయి ఉంటాయి

2. ఆత్మ (రూహ్): ఇచ్చట ఈ కణముల బాహ్య పొర మాత్రము రాలి పోతుంది.

3. అగ్ని (సిర్రా): ఇచట ఉండే కణములు ఎలా ఉంటాయంటే వేడి మరియు తేజస్సు ఓ పెద్ద ప్రకాశిత అగ్ని అంశం నుండి లాగ బడినట్లుగా. ఒకవేళ ఈ బిందువు చురుకుగా ఉండాలని కోరుకుంటే ప్రకాశత్వం ఉండడానికి అనుమతించ బడుతుంది. అనగా తీసి వేయబడదు లేక అది స్పృశిం పబడదు.

4. జలము (ఖఫీ): ఈ బిందువు వద్ద పైన చెప్పబడిన అగ్ని భూతము మార్పు చెంది ఊరకే అగ్ని యొక్క ఊహను మాత్రమే ఇస్తుంది దానిని మాటల్లో వ్యక్తం చేయలేం.

5.వాయువు (ఆఖ్ఫా): కంఠ చక్రం అని కూడా పిలవబడుతుంది. ఇక్కడ కణములు ఒక విధమైన విద్యుత్తేజపు నీలి వర్ణం కలిగి ఉంటాయి. ఇంతవరకు వరకు మాత్రమే చెప్పవచ్చును.

(సూఫీ వాఙ్మయము లో ఉపయోగించే అరబిక్ పదాలను ఇక్కడ బ్రాకెట్లలో ఇవ్వబడినవి. ఇహ చివరి మూడు బిందువుల విషయం లో నైతే కేవలం రహస్య లేక మార్మిక స్వభావమును మాత్రమే సూటిగా తీసుకొనవలయును)

04-09-1944:

<u>గురుదేవులలో నిజమైన విలీనం</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ప్రతి ఒక్కరూ నా లాంటి సమతుల్య స్థితిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలి. అప్పుడు ఏ రహస్యం ఉండదు. ఇందులో లోపం ఉన్నంత మేరకు దీని వల్ల లోపం ఉంటుంది. ఇది ఒక్కటే నిజమైన విలీనం. దాన్ని సాధించడానికి చాలా సాధన అవసరం."

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు</u>: "అంతిమ సత్యంలో లయమయ్యే విధానం సరళం మరియు సులభం. అది చక్కగా  కనుగొనబడింది. ఒక విధానం తన గురువులో లయం కావడం. రెండవది 'అంతిమ సత్యం' తో సూటిగా సంబంధ మేర్పరుచు కొని, మరియు లయం కావాడం. 'అంతిమ సత్యం' లో సూటిగా లయ మయ్యే విధానంలో వ్యక్తి తలంపు ద్వారా విస్తృత మొనర్చుకుని, అనుభూతి మరియు తన వ్యాపకతను సర్వత్రా ఉన్నట్లు నమ్మగల్గాలి – అనగా మొత్తము, భూగోళము మరియు వాతావరణములో తన వ్యాపకతను అనుభవింప గలిగి ఉండాలి. ఈ అభ్యాసం ఇంకా మెరుగు పరచి తన స్వీయ విస్తారత మరియు వ్యాపకత భూగోళము మరియు వాతావరణములో ఒక్కటిగా, సమానంగా అనుభవం పొందడం ఆరంభం కావాలి; మరియు తనను తాను కోల్పోవుతున్నట్లు అనుభూతి ఆరంభం అవుతుంది పైకి ; మరియు క్రమేపి అప్పుడు ఈ తలంపు కూడా కరిగి పోతుంది. గురుదేవులతో లయత్వం కై ప్రయ త్నించాలియని నేను అభిప్రాయ పడుతున్నాను. అందుచే సాధింపబడింది నిలిచి ఉంటుంది మరియు కొన సాగుతుంది. 'అంతిమ సత్యం' తో సూటియైన లయత్వం చాలా (సూక్ష్మమైనది) మరియు ఉత్తమమైనది కాని దానికి ఉదాహరణ ఇప్పటి వరకూ కబీరు మాత్రమే ! అతని లోని ఈసామర్థ్యం 'దివ్యవరం'; మరియు మొట్ట

మొదటి రోజు నుండి, అతనిలో ఉన్నది మరియు తరువాత అది వికసించినది. నా స్వీయ పూజ్య గురుదేవులు దానిని, తన స్వీయ గురుదేవుల లో పూర్తి లయం అయిన తరువాత స్వీకరించారు. ఈ సాధన అత్యున్నత దశకు అధిగ మించిన తరువాత దానంతట అదే వస్తుంది."

27-8-1945:

<u>పద్మము లేక ఆ చక్రమములో ఉత్కృష్టత:</u>

<u>పూజ్యగౌరవనీయులైనగురుదేవులు:</u> నాకు చెందిన శిక్షకులకు, (ప్రిసెప్టర్లకు) ఈ విధానము ఈయ బడుటకు నేను ఇష్ట పడుతున్నాను.

<u>విధానము:</u> ఏద్వైతే పరిగణన లోనికి తీసుకోవాలో ఆ చక్రానికి ప్రాణాహుతి ఆ వైపుకు కొనసాగించాలి మరియు అది సామర్ధ్యమునకు తగినంతగా తెరువబడాలి. ఇది అందరికి, ప్రతి వారికి తెలుసు. సరే అవశ్యకతగా మిగిలినది ఏమంటే ఏద్వైతే ఆ చక్రాన్ని తనంత తానుగా వికసింప జేసి ఆ వైపుగా అభివృద్ధి చేస్తుందో ఆ పదార్థాన్ని వ్యక్తి తన సంకల్పముతో చక్రములో అలాంటి చైతన్యమును సృష్టింపగలుగుట. చెప్పేదే మనగా ఆయా నిర్దిష్టమైన పద్మము లేక ఆ చక్రమములో ఎలాంటి శక్తి సృష్టింపబలి అంటే అది వికసింపజేస్తూ తన ధైర్యము ప్రయత్నం ద్వారా కోరిన ఫలితాన్ని ఇవ్వగలగాలి ఆ వైపుగా. ఈ విషయం అనుభూతి ద్వారా బాగా గ్రహించబడుతుంది. ఈ విధానం ప్రతి చక్రము పైనను ప్రయోగింపబడి వచ్చును. ఎప్పుడు ఆ ఒక్క చక్రమనే తీసుకోవాలి అనుకుంటామో అప్పుడు మరియు ఇది చాలా గొప్ప ప్రయోజనాలను నెరవేరుస్తుంది. ఈ విధానము వ్యక్తిగతంగా మార్గదర్సకుని వద్దకు రావడమునకు తక్కువ సమయమే కలిగి ఉంటాడో అతనికి బాగా ప్రయోజనకారి."

3-2-1946

<u>బిందువులు, చక్రాలను(పద్మాలను) ద్వారా యాత్ర</u>

1. యాత్ర ద్వారా: మొదటి విధానం మార్గదర్శి సాధకుడిని కొన్ని దశలు కొంత మేర దాటించి, మధ్యలో ఉన్న గమ్యాలను చాయా మార్గంగా పయనించేట్లు చేసిన తరువాత సాధకుడు తనకు తానే

స్వయం కృషితో తన బిందువులు, చక్రాలను(పద్మాలను) వికసింప చేసుకొనే ఉపాయం. దీని కోసం రెండు ఉపాయాల ఉన్నాయి. అతడు రెండవ దానికి ప్రాముఖ్యత నిచ్చాడు. నేను కూడా దానికే ప్రాముఖ్య మిస్తున్నాను.

మొదటి-ఉపాయం: వ్యక్తికి అతనికి మెదడు నుండి నిరంతరం హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం. నేను కాని ప్రియ రామచంద్ర కాని ఈ విధానము పై మొగ్గము. ఎందుకంటే అవసరమైన దాని కంటే ప్రాణాహుతి ప్రసరించే అవకాశము మెండుగా ఉంది. అయినప్పటికీ ఈ ఉపాయం ఉన్నది మరియు అది సరియైనదే !

"రెండవ సాధన: వ్యక్తి యొక్క సూక్ష్మ దేహము ముందు ఉన్నదని తలచి ఆ సూక్ష్మ దేహపు హృదయానికి ప్రాణాహుతిని ఇవ్వడం.... వ్యక్తి దీనిని చేస్తూ ఉంటే అభివృద్ధి చక్కగా కొన సాగుతుంది. ఈ ఉపాయంలోనే ద్వితీయ శాఖ ఇలా ఉంటుంది. ఇది అందరి వలన  కాదు. దీనికి చాలా సంస్కారి మరియు సునిశిత వ్యక్తి అవసరము. ఈ పద్ధతిలో వ్యక్తి తన స్వీయ సూక్ష్మ దేహానికి ప్రసారం చేయాలి.  లయత్వం పొందే వరకు మరియు తర్వాత. అందులో శాశ్వతంగా జీవించే స్థితి ఉద్భవిస్తుంది. ఈ స్థితిలో ప్రాణాహుతి కై తర్వాత బిందువును, అనగా ఆత్మ బిందువును తీసుకోవాలి. ఎప్పుడు ఈ బిందువు వద్ద లయత్వం పొంది, అందులో శాశ్వతంగా నెలవు సాధించామో, అపుడు తర్వాత బిందువు పైన అగ్నిని తీసుకోవాలి. అలాగే తరువాత జల, వాయు బిందువులపై కూడా పద్ధతి ఇలాగే కొన సాగించాలి. దీని వలన ప్రయోజనం మంచి విశద రీతిలో యాత్ర కొనసాగుతుంది. అపుడు మొత్తం పిండదేశాన్ని జాగృతం చేసి అపుడు ఈ పూర్ణ దశను బ్రహ్మాండ మండలం అని పిలవబడే మెదడుకు బలవంతంగా సంబంధం మొనర్చాలి.  అపుడు ఇదే పద్ధతి, వ్యక్తి యొక్క స్థితిని విస్తృత మొనర్చుటకై ఇక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. ఎపుడు ఇక్కడ కూడా లయత్వ, శాశ్వత నెలవు (సాయుజ్యత) సాధింపబడుతుందో అపుడు ఈ దశ తర్వాత ఉన్నత మండలానికి తీసుకుని పోవాలి. అనగా పరబ్రహ్మాండ మండలానికి మరియు అక్కడ నుండి వ్యక్తి యొక్క స్వీయ సూక్ష్మ దేహానికి ప్రాణాహుతిని ఇవ్వాలి. అక్కడ కూడా లయత్వం లో లయత్వం సాయుజ్యత (బాకా) మొదలయిందో అపుడు ఇంకా ఉన్నత మండలానికి తోసుకొని వెళ్ళాలి. ఇదే సాధనతో. దానికి ఆవల

ఆలోచన(భావన) పని చేయదు. మరియు శక్తి యుతమైన మార్గదర్శి - అవసరము. నేను ఈ విధానము మన సంస్థలో నెలకొల్పాలని కోరుతున్నాను."

12-02-1945:

<u>ఆత్మమీద ధ్యానము</u>

నేను ఆత్మమీద ధ్యానము చేయు, చివరిదశలో ఉన్నప్పుడు కలలో మా గురువుగారు కేవలం ఆత్మమీదనే ధ్యానము చేయమని చెప్పిరి. దానికి పద్ధతి కూడా వివరించిరి. అది యీ క్రింద నీయబడునది. ప్రక్క మీద తిన్నగా పరుండి కదలికలేకుండా కొంతసేపు ఆత్మమీద ధ్యానము చేయుము.

నేను ఆ విధముగ ఒకనెల రోజుల పూర్తిగా చేసితిని. దానికి వీలైనంత ఎక్కువ కాలము వినియోగించుటకు ఉద్యోగమునకు ఆ నెలరోజులు సెలవు పెట్టితిని. అది అంతయు మా గురువుగారి అనుగ్రహము వలననే. కేవలము మా గురువుగారి వలన మాత్రమే యీ పద్ధతి అంతయు దానంతటదే నా మనసులోనికి వచ్చినది. ప్రతి దశ, దాని తరువాత దశకు అవసరమైన కీలకమును (రహస్యమును) తెలిపెడిది.

1924

<u>గురువులతో అనుసంధానము</u>

<u>సూచనలు:</u> "ప్రజలు మూర్తీభవించిన సంక్లిష్టతలవలె అవుతున్నారు. అన్నిటికన్నా ముందుగా వారిని ఒకే ఆలోచనకు తీసుకు రాబడాలి. అది గురుదేవులు గురించి. వారు ఏ ఇతర వ్యక్తీ గురించి ఆలోచన నిమగ్నం చేయరాదని హెచ్చరిక చేయాలి. నీవు కూడా వారికి ఈ విషయంలో సాయం చేయాలి. భావ పరిపక్వత అనేది నీ బాధ్యత. ఒకవేళ ఎవరైనా దానికి వ్యతిరేకంగా ఉంటే అతడిని మరో దారి చూసుకోమని చెప్పాలి. ఇది సంస్థ కు పునాదిగా ఉండాలి".

13-07-1944:

గమనింపదగినది జరిగితే వ్యక్తి వెంటనే గురుదేవులు యొక్క దిశాత్మక సహసంబంధం (orientationనియుత) 'అభౌతిక మధ్యవర్తిత్వము' వైపు కేంద్రీకరింపబడాలి.

26-10-1944:

“ఈ కాలములో శిష్యుల సంఖ్య గురువుల సంఖ్య వలె కనబడుతున్నది. అనగా ఒక వ్యక్తి తన ఇష్టం వచ్చిన మంది శిష్యులను కలిగి యుండ వచ్చును. మరియు గురువులు కూడా చౌకగానే దొరుకుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయము పతన కాలాన్ని సూచిస్తున్నది. శిష్యుడు నిజానికి ఎవరైతే గురువు అడుగుజాడలలో నడుస్తాడో అతడు గురువు యొక్క ఆలోచన ఏదైనా సరే శిష్యుని మనస్సుకు తట్టాలి మరియు గురువు యొక్క సంకల్పము ఏది అయి ఉంటుందో శిష్యుడు దానినే అనుభూతి చెందాలి. అంతర్గత సమన్వయం గురువుతో కలిగి ఉండటమే ప్రధాన విషయం. ఇది సత్సంగము ద్వారానే సాధించబడుతుంది మరియు ఇది మాత్రమే ఆ వైపుకు వస్తుంది, అనగా గమ్యాన్ని జేరడానికి సహాయకరమని ఋజువు జేస్తుంది. ఏకైక దృష్టితో ఉండట మనేది గురువుతో సంబంధాన్ని వృద్ధి చేస్తుంది. నా ఉద్దేశ్యము గాఢ సంబంధము అభివృద్ధి అవుతుంది. విశ్వాసము నమ్మకము ఉంటే ఒక విధానము ఉంది. దానిని పొందుటకై భక్తితో కూడిన మహానీయుల యొక్క సహాయము తీసుకోవాలి.

02-02-1946

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "అందరికీ అత్యున్నతమైన ఆధ్యాత్మిక శిక్షణ ఇవ్వాలని నేను ఇష్టపడతాను; కానీ ప్రజలు ప్రాపంచిక చిక్కులను వదిలించుకోరు. సందేహం లేదు, నేను నేనే, కాని అభ్యాసీ యొక్క శ్రద్ధ ఈ (ఈశ్వరుని) వైపు మళ్ళవలయునుగా! ఒకవేళ వదలలేకున్నచో, కనీసము వాటి నుండి ముఖం త్రిప్పుటకైనా మనస్సు కోరుకొనవలయును. ఏదో కొంత చేయవలయును. ఎంత సులభమైన విషయము. కష్టముల నుండి దృష్టిని దూరం కావించవలయును మరియు తన బంధాన్ని ఇటు (భగవంతుని) వైపు మళ్ళించవలయును. ఇంత కంటే సులభమైన పద్ధతి ఎచ్చట కూడా లభించదు. ఇచ్చట బాధ్యత గురువుపై ఆధారపడియుంది. శిష్యుడు స్వేచ్ఛగా ఉండును. కేవలము దృఢవిశ్వాసము యొక్క లోపం యుంచరాదు, మరియు అతని (గురువు)తో చివరివరకు అంటి పెట్టుకుని యుండవలయును. ప్రతి పనిలో అతడు (గురువు) చేర్చబడియున్నట్లుగా భావించవలయును. మరియు ఆజ్ఞా పాలనను చేస్తున్నట్లు భావించవలయును. తనంతకు తాను కేవలమాతనిపై వదలి వేయు ప్రయత్నము

చేయవలయును. తమకు ధనం అవసరమైనప్పుడు జనులు ధనవంతుడైన వ్యక్తితో స్నేహమునకై ప్రయత్నము చేయుదురు. అతన్ని సంతోషంగా ఉంచుటకు అన్ని రకాల ప్రయత్నాలు అవలంబించుదురు మరియు ఎప్పుడైతే (అతను) సంతోషించునో అతనికి అత్యంతోన్నత సేవలు చేయుటకు జనులు సిద్ధంగా యుందురు; ఎందుకనగా తనతో (అతని) సహవాస సంబంధము (పరిచయము) ఎప్పుడైనా ఏ రీతిగా వృద్ధిచెందగలదనగా, ప్రతి అవసరమైన విషయము పూర్తికాబడుతూ యుండగలదు. ఈ ఉద్దేశ్యము కొరకై ఏ రీతిలో ఇతరుల కొరకై జాగురూకతతో పనిని నిర్వర్తించెదరో చెప్పండి. భగవంతుని విషయంగా కూడ ఒకవేళ ఎవరేని ఇలా చేసినచో మరియు అతనిని సంతోషపరచగలిగినచో, ఏమి ధనికుని వద్దలేని ఆ భగవత్ కృప దిగి రాకుండ యుండడమనునది సంభవమవగలదా?,

04-04-1948:

<u>గురువుతో సంబంధం:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ఆధ్యాత్మికత లో ఉన్నత అభివృద్ధిని కాంక్షించే ఏ వ్యక్తికి అయినా పూజ్య రాధాజీ సూచించిన విధానం తప్ప మరొకటి లేదు మరియు అవసరమైన స్థితి ద్వారానే మన రంగంలో ఎవరైనా అభివృద్ధి చెందారు. ఇది నా ఉదాహరణను కూడా చేర్చి ఉంది. దీనిని నేను తన విధానంలో ప్రవేశ పెట్టిన మొదటగా ప్రజలు తమ గురుదేవులు ఎడల తన అనుభూతిని తండ్రిగానో, ప్రియునిగానో, గురువుగాను లేక మిత్రునిగానో వృద్ధి చేసుకొనిమ్ము. అనుభూతి అనడంలో నా ఉద్దేశ్యము శిష్యుడు తన లో గురుదేవులు యెడల 'ప్రేమ' స్థిరపరచుకొని బాంధవ్యం పెంచుకోవడం అని. అప్పుడు వారు ఆయన్ను అనుసరించవచ్చు. అత్యుత్తమ బాంధవ్యము మరి నీవు నాతో నెలకొల్పుకున్నావు అది. ఏది ఏమైనప్పటికీ వ్యక్తికి గురుదేవులు ఎడల గల మన ప్రవృత్తిని బట్టి మొగ్గు చూపుతుంది. పూజ్య రాధాజీ బాంధవ్యాన్ని మరో రూపంలో స్వీకరించింది. నేను కూడా దానికి ఉదాహరణ అయనప్పటికీ ప్రతివారికి ఈ బాంధవ్యాన్ని నొక్కి చెప్పరాదు. కొందరిలో దీని వైపు మొగ్గు చూపించ లేక పోయే స్థితి ఉండవచ్చు. అటువంటి వారి విషయంలో ఈ ఉపాయం ఉపయోగకరంగా ఉండదు. ఇది గొప్ప హృదయం గల వ్యక్తి యొక్క పని. ఇది అందరూ చిల్లర వ్యక్తులతో పంచుకున వలసినది కాదు. చాలా అరుదైన వారు మాత్రమే దానిని

అనుసరిస్తారు. ఇది సత్సంగంలో ప్రముఖముగా చెప్పబడ వచ్చును. అనుసరించవలసిన రూపము ఏదైనా కావచ్చును."

01-12-1944:

పూర్తి లొంగుబాటు- పద్ధతి

ఇప్పుడు వ్యక్తి ఒక స్థితి నుండి మరొక స్థితికి కదులుతున్నప్పుడు అచట ఒక విధమైన చైతన్య రహిత అనుభవాన్ని పొందుతాడు. దీనిని ఇలా ఉపమానంలా అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి నదికి ఈవల ఒడ్డున నిలబడి ఉన్నాడు ఆవల ఒడ్డున చేరడానికి నదిని దాటాల్సి ఉన్నది. అతడు చేయవలసిన మొట్టమొదటి పని నదిని దాటడానికి ఒక పడవను చూసుకోవాలి. అప్పుడు అతడు దానిపై కూర్చుంటాడు. అతడు ఇప్పుడు కూర్చున్నంత సేపూ అంతకు ముందు ఈవలి ఒడ్డుకు పరిగెత్తుకు వచ్చినప్పటి కదలికను ఇప్పుడు అనుభూతి చెందడు. ఇది మధ్యంతర స్థితి అని కూడా చెప్పబడుతుంది. ప్రతి అడుగులోనూ అభివృద్ధి పధంలో మన విధానంలో ఉంటుంది. కొంత మంది ప్రజలు ఈ మధ్యంతర స్థితిని నదిని తక్షణమే దాటి వేస్తారు. వారికి దానినిగూర్చి తెలియదు. కొంతమంది సమయం ఎక్కువ తీసుకుంటారు. ఎలాగైతేనేమి విశ్వాసం ధృఢంగా ఉంటే ప్రేమ రోజురోజుకు పెరుగుతుంటే అందరూ గమ్యాన్ని ఏదో ఒకరోజు చేరతారు. పరిపక్వతలో లోటు అక్కడ సంభవించేది ఇక్కడ ఉండే దానికి అనుగుణంగా ఉంటుంది. ఈ విధానంలో లెక్కలేనన్ని సూక్ష్మ బిందువులు ఉన్నాయి మరియు నేను హామీకూడా ఇస్తాను నిజమైన అన్వేషకులకు ఏదైతే ఎదురవుతుందో అదంతా ఆశాజనకంగా ఉంటుంది. గురుదేవుల ఎడల వ్యక్తికి ఉన్న ప్రేమ విశ్వాసములకు తగినట్లుగా అభివృద్ధి ఉంటుంది. దశలు కూడా దీనికి అనుగుణంగా ఉంటాయి. ఒక వ్యక్తి 'ఏ' అనే బిందువు నుండి 'బి' అనే బిందువుకు చేరినప్పుడు తనలో ఏది వృద్ధి చేసుకోవడో మరొక వ్యక్తి 'ఏ' నుండి 'బి' కి పయనించేటప్పుడు పొందవచ్చును.

బాహ్య పరంగా చూస్తే ఇద్దరూ ఆ బిందువును చేరినట్లే అవుతుంది. కానీ వారి స్థితులలో తారతమ్యం వారి భావన మరియు ప్రేమాధిక్యత లేక లోటుకు తగ్గట్టుగా ఉంటుంది. మాష్టరు తన విధిని వారిద్దరు విషయంలో సమంగా వర్తించారు. మరియు వారిని గమ్యానికి తెచ్చారు. కానీ శిష్యుడు తన ఆత్మ నిగ్రహం మరియు విధి నిర్వహణలోని లోపము వలన బాధ అనుభవించాడు. అందరూ ఈ

సూత్రములకు సంబంధించి తమను తాము గణించు కోవచ్చును మరియు తమ దర్శనం తమలో ఉన్న ప్రేమ విశ్వాసము ఆత్మ నిగ్రహములకు అనుగుణంగా అంచనా వేసుకోవచ్చును.

ఈ విషయాలు నేను ఈరోజు స్పష్టంగా చెప్పాను. ఎందుకంటే ప్రజలు రాబోయే కాలంలో తమ గురుదేవులును వ్యతిరేకించకుండా ఉండుటకై అన్నిటి కంటే ఉత్తమమైనది నేను ఈరోజు చెబుతున్నాను. ఒక వ్యక్తి అన్నింటినీ తన గురుదేవులకే వదిలి వేయడం. ఇది అత్యుత్తమ పద్ధతి. విశ్వాసం, ప్రేమ అన్నీ ఆయనలో కోల్పోవడమే! అంతే కాక జిజ్ఞాసువు తాను ఏం చేస్తున్నాడో ఎఱుక లేకుండా ఉండాలి. దీని అర్థం అతని పరిపూర్ణ విధేయత. దీనిని సంపూర్ణ శరణాగతి అంటారు. అచట గురుదేవుల యెడల ఫిర్యాదు లేదు మరియు తన అభివృద్ధి గూర్చి ఆలోచన లేదు. గురుదేవులు తాను ఇష్టపడితే అచటకు తీసుకువెళ్ళవచ్చును. అతనికి దేనిని గూర్చి చింత లేదు. మరొక విధానం కూడా ఉన్నది. పైన పేర్కొన్న అత్యుత్తమ విధానం కంటే కాస్త దిగువ స్థాయికి చెందినది. ప్రతీది అది మంచి కానీ లేక చెడు కాని ఏదైనా రానిమ్ము. గురుదేవులు నుండే అది వస్తున్నదనే భావన కలిగి ఉండటం.

02-09-1944:

<u>ఔత్సాహికుల నాణ్యత - శిక్షకులకు ఒక హెచ్చరిక:</u>

<u>సూచనలు:</u> " తగు స్థాయికి కంటే తక్కువ ఉన్న ఎల్లయ్య, దానయ్య, పుల్లయ్య (టామ్స్, డిక్స్ మరియు హ్యారీలు) ల తో మన సంస్థ (సత్సంగు) నింపబడటం నాకు ఇష్టం లేదు.

<u>సమర్పణ:</u> అనుమతి పొందిన ప్రిసెప్టర్లు తెలియకుండా అలా చేస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు చేయకుండా వారికి కొంత వెలుగు ఇస్తే బావుంటుందేమో!

<u>జవాబు:</u> ఈ ప్రశిక్షకుని అనుమతి కలిగి యుండి అలాంటి పొరపాట్లు తమ తెలివి తేటలు ఉపయోగించ కుండా తమ ఉత్సాహముతో అలా చేస్తుంటారు. అటువంటప్పుడు వారు కొత్త వ్యక్తులను సత్సంగంలో తీసు కొనుటకు ముందు నిన్ను సంప్రదించడం బాగుంటుందని నేను తలుస్తున్నాను. ఈ విషయంలో మదన్ మోహన్ లాల్ ఒక్కడికే మినహాయింపు.

11-07-1944:

ఇతరుల కోసం ప్రసార సాంకేతికతలు “ఎవరైనా ఒక వ్యక్తి వచ్చి ప్రాణాహుతికి కూర్చొని తన గమ్యమును చేరుకోవాలని ఆశిస్తాడో అతనికై కూడా ఓ విధానము ఉన్నది. ఈ విధానము సన్యాసులు చేస్తే మంచిది. విధానము ఇలా ఉంటుంది. ఉపవాసము మూడు రోజులు ఉండాలి. పూర్తిగా ఆహారం మానివేయాలి. నీరు మాత్రం తీసుకోవచ్చు. అవసరానికి తగినట్లు ఉప్పు, సోడా కొంత మేరకు వాడ వచ్చును. సువాసనలు, సెంట్లు సాధ్యమైనంత వరకు వాడరాదు. ఈ మూడు రోజులూ కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత వ్యక్తి శవాసనంలో పరుండాలి. ఒక ధృడ సంకల్పము చేసుకోవాలి --- 'భూమ' యొక్క స్థితి తన మెదడుతో సంబంధము కలిగి యుండి., అది తన హృదయం ప్రశాంత స్థితిలో దిగుచున్నదని సాధ్యమైనంత వరకూ ఈ ధ్యానము మూడు రోజులు చేయాలి. దాని తరువాత ఈ అభ్యాసము ఉదయము మరియు సాయంకాలము మరియు పెక్కుసార్లు (రాత్రింబగళ్ళు) మూడు నెలల పాటు చేయాలి. పవిత్ర భావనలు ఉండేట్లుగా ప్రయత్నించాలి. మూడు నెలల తరువాత మరల మూడు రోజులు వీలైతే వారం రోజులు ఉపవాసం చేయాలి. మరియు శవాసనంలో ధృడ సంకల్పము చేయాలి. హృదయం ఇప్పటికే నిండి పోయింది. మరియు ఇప్పుడు అదే దశ. భూమ యొక్క ప్రకాశము ఆత్మ బిందువు లోనికి చొచ్చుకొని పోతున్నదని. ఎపుడు ఈ రెండు (హృదయం,ఆత్మ) సరియైనవో. అపుడు మూడు నెలల తరువాత మరల ఉపవాసము ఉండాలి. కనీసం మూడు రోజులు, ఎక్కువగా ఉండగల్గితే వారం రోజులు, ధృఢ కాయులైతే 15 రోజులు అవసరం. ఇదే ధృడ సంకల్పము. అగ్ని, ఆపైన 4, 5 బిందువులవద్ద కూడా చేయాలి. 5 వ బింధువు వద్ద అయితే ఉపవాసం 21 రోజులు ఉందాలి. అయినప్పటికి ధ్యానం ప్రతి రోజు హృదయం వద్ద-నే చేయాలి. ధృడ సంకల్పము తో ఆ రోజు వరకూ, తపస్సు, సాధనతో ఏ ఏ బిందువులు నిండి నాయో అవన్నీ ఉపవాస దీక్ష రోజు వరకూ బిందువు నిండినవి యనియు, దివ్య ప్రకాశము, వర్షించుచున్నది భావన కలిగి ఉండాలి.

“ఎప్పుడు పిండదేశము ఈ విధానము వలన పరిపూర్ణత్వము పొందుతుందో, అపుడు ఆ వ్యక్తి బ్రహ్మాండ దేశము పై దృష్టి పెట్టవచ్చును. కాని అది భిన్నత్వమైనట్టిది. ఆ పద్ధతి శక్తి నంతటిని, పిండదేశపు, లాగివేసి, ఆ పై తన పిండ మనస్సును, బ్రహ్మాండ మానసంలో నెలకొల్పాలి మరియు

అక్కడనుండి నేరుగా శక్తిని పొందాలి. అపుడు ఈ విధానం ఆ పైదశలకు.... అనగా బ్రహ్మాండాతీత మరియు ఇంకా ఇంకా అలా  ముందుకు చేయవచ్చును."

ఇది వేరే పద్ధతి. తనకు తానుగా మరియు ఇది పై విధానంలో పిండదేశమును పరిపూర్ణము చేసుకున్న తరువాత చేర్చవచ్చును. ఈ విధానం బ్రహ్మాండ మానసంలో అనంత శబ్దాన్ని స్పందింప చేయునట్లుగా ధృడ సంకల్పం చేయడం మరియు ఆ ప్రతి ధ్వని హృదయంలోనికి పంపించడం. ఈ భావన ఏది ఏమైనా ఒక దాని తరువాత ఒకటిగా స్వల్ప వ్యవ ధుల్లో చేయాలి. శక్తి సృష్టింపబడిన దానికి అనుగుణంగా భావన చేయాలి. ఏ బింధువు వద్ద అయిననూ దాని ప్రతిధ్వనిని ప్రవేశపెడితే అనంత శబ్దం వెంఠనే జాగ్రుత మవ్వడం ఆరంభమవుతుంది. అయినప్పటికీ నేను ఈ విధానాన్ని నిషేధిస్తున్నాను. (శాశ్వత శబ్దం – అనంతవాణి స్పందన గూర్చి). సామాన్యంగా సరియైన బ్రహ్మాచర్యం స్థిర పడేవరకూ".

12-02-1945:

<u>పురోగతికి సాంకేతికత</u>

ఎప్పుడు ఒక వ్యక్తిని పిండదేశము నుండి బ్రహ్మాండ మునకు తీసుకు వెళ్ళాల్సి ఉంటుందో, అప్పుడు, లయత్వ స్మృతి-ప్రవాహాన్ని, (సూరత్) పిండ దేశము నుండి బ్రాహ్మాండములోనికి తెచ్చుకుటకు బదులుగా,  బ్రహ్మాడ మండలములోనే ఆ ప్రవాహాన్ని సృజించాలి. మరియు ఈ లయత్వ స్మృతి-ప్రవాహాలు రెండింటినీ ప్రక్క ప్రక్కనే వృద్ధి చెందేట్లు, వీలుకల్పించాలి మరియు ఇంకా మున్ముందుకు వెళ్ళాలి భావన యొక్క ఒక అంచు పిండ దేశములో ఉంచి, ఆవలి అంచు బ్రహ్మాండ మండలము వైపునకు కేంద్రీ కరించాలి. పిండ మండలము వైపునకు కేంద్రీక రించ బడిన అంచునుండి, ప్రవాహములు, పిండ దేశపు, పంచ సూక్ష్మ బిందువులపై, ప్రసరింప చేయాలి. దీని ప్రయోజనం పిండ దేశము పరిపూర్ణ  దశకు తీసుకు రాబడటము, మరియు బ్రహ్మాండము తెరువబడేట్లు చేయడము. ; మరియు రెండు మండలాలకు, ధృఢత్వము, ప్రక్క ప్రక్క – చేకూర్చడము. ఇదే విధానము ముందున్న బిందువులు మరియు మండలాలకు, ఒసంగవచ్చును.

22-5-1945

యాత్ర-శిక్షణ పద్ధతులు

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు శిక్షణా-పద్ధతులు:

1."అలాంటి కఠిన (శ్రమకరమైన విధానపు ఆధ్యాత్మిక శిక్షణను పొందుటకు సంసిద్ధులయ్యే ధైర్యము ఎవరికైన ఉన్నదా? అవసరమైన షరతులు ఏవంటే 25 సంవత్సురములు) బ్రహ్మంచర్యము కఠినంగా పాటించాలి. మరియు ధృడ శరీరము వృద్ధి చెందించు కోవాలి. అప్పుడు వ్యక్తి గృహస్థునిగా జీవితం గడపాలి. సంతానం పొందిన పిదప,  భార్యా భర్తల బాంధవ్యము కొంతకాలము, ప్రామాణిక గ్రంధాల నియమాలకు తగ్గట్లు నిర్వహింపబడవలెను. ఈ కాలములో కూడ అభ్యాసాలు మరియు ధ్యానము మొదలగునవి కొనసాగించాలి.  కాని ఆరోగ్యం (భౌతిక, మానసిక) ప్రతి మెట్టులోనూ సంరక్షింప బడాలి. 40 సంవత్సరలు వరకు దివ్య సాన్నిధ్యపు, విజ్ఞాన శాస్త్రము, మరియు వ్యవస్థ లో నిపుణిడిగా అగుటకై, అధిక కృషి సల్పాలి. 41 వ సంవత్సరపు ప్రారంభములో గృహస్థునిగా పరి త్యాగము చేసి మార్గదర్శి చెంతనే నివసించడం, ఆరంభించాలి. మరియు ఈ బాంధవ్యము. తప్ప మరేదీ నిలిచి ఉండ రాదు. నేను అనుకున్న విధంగా ఇప్పుడు ప్రియ రామచంద్ర కనుగొన్నట్టి, మరియు తలచినట్టి, శిక్షణ ప్రారంభము కావాలి.

ఆ పద్ధతి ఇది : “వ్యక్తి తనలోని ప్రతి యొక గ్రంధిమీద పూర్తి బలంతో పనిచేసి అనంతత్వంలోని శక్తి ఆయా గ్రంధుల్లోని కణ కణంలోను నిండిపోయేట్లు చూడవలెను. దానికి అనేక సంవత్సరాలు పడుతుంది. అణువణువు వేర్వేరుగా తీసుకొని పూర్తిగా శుద్ది చేయవలెను. ఇదేపని ప్రతి గ్రంధి (లేక చక్రము)లోనూ చేయవలెను. పిండ స్థానంలోని చక్రాలన్నీ శుద్ధి అయిన తర్వాత బ్రహ్మండ పరిధిలోని చక్రాల విషయం చేపట్టవలెను. తరువాత పర బ్రహ్మండమండలం చేరి పై విధంగానే ప్రతి బిందువును శుద్ధిచేయవలెను. ఈ స్థితి కూడ పూర్తిఅయిన తర్వాత శరీరంలోని అణువణువును తీసుకొని ప్రతి చోట పై చెప్పినంత శ్రమను పడవలసి వున్నది. శరీరపు కణాలన్నీ శుద్ధి చేయబడిన తర్వాత, వాటిలో ఒకేవిధమైన వైఖరిని ఏర్పరచవలెను. అంటే ఆ పాదమస్తకము అవన్నీ ఒకే వైఖరిని ప్రదర్శించవలెను. ఇది పూర్తి అయిన తర్వాత అనంతత్వము (Ultimate)తో దీనిని పూర్తిగా అనుసంధిం చవలెను. ఒకరి జీవితంలో ఈ పద్ధతి అనుసరిస్తే, జీవిత కాలమంతా ఒకే ఒక

వ్యక్తి ని తయారుచేయడానికి వీలుపడుతుంది. కాని ఆ విధముగా తయారైన వ్యక్తికి సమానులెవరూ వుండరు.

19-06-1945:

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "నిర్దిష్టమైన బిందువులు మరియు ప్రాంతములకు ప్రాణాహుతి చాలా తరచుగా ఉపయోగించబడుతుంది. మరియు ప్రయోజనాన్ని తెస్తుంది ఒక పద్ధతిగా నింపబడుతుంది మరియు సరియైన దారిలో ఉంటున్నది. ప్రయోజనములు కూడా. సాధింప పడుతున్నాయి మరియు ఏది భావిస్తున్నామో అది నిర్వహింపబడుతున్నది. పెద్దలు నిరంతరము విజయం పొందారు. మరియు కోరిన గమ్యాన్ని చేరారు. ఈ ఆధ్యాత్మిక విద్యకు సంబంధించి నిరంతరము పరిశోధనలు మరియు కనుగొనడములు జరిగాయి. అయినప్పటికీ ఎందుకు మనం చాలా అత్యున్నత వ్యవస్థ ను చూసామో దానిని ఎందుకు మన ఆధ్యాత్మిక శిక్షణ కై అనుసరించి ఎన్నో సంవత్సరాల సమయాన్ని రక్షించుకో కూడదు. !?

"మనం హృదయ బిందువు నుండి మొదలు పెడతాము. హృదయము యొక్క శిక్షణ ప్రత్యేకంగా ప్రియ రామచంద్ర కు వెల్లడి చేయబడినది. ఈ విభాగము గూర్చి అవగాహన చేసుకోవడానికి ప్రజలు అతని నుండి స్పష్టీకరణలు పొందవచ్చు. ఈ విషయం లో మరిన్ని ప్రకటితములు రాబోతున్నాయి. అవి తగిన సమయం లో వెలుగులోకి వస్తాయి. ఇప్పుడు నేను ఈ విషయం ఇక్కడ వదలి ఉప ప్రధాన విషయానికి వస్తాను. దానిని ప్రియ రామ చంద్ర ఇప్పుడే బహిర్గతం చేసాడు. ప్రజలు దానిని ఆదేసింప బడినట్లుగా అభ్యసించాలి. నేను దానిని సంక్షిప్తంగా ప్రస్తావిస్తాను. ప్రకృతి మానసము యొక్క కార్య నిర్వహరణ లో ఖాళ గా ఏ స్థలమూ ఉండదు. ఎవరు ఎక్కడ ఉన్నారో అతడు ఆమె ఆ పరిధిలో పనిచేసి తీరాలి. ఒక వేల అది మెరుగు పడితే దాని యొక్క మొత్తము క్షేత్రము క్షాళన అవుతుంది. అందువలన మన గమ్యము లేక అంతిమ ప్రయోజనము కల్గిన శక్తి తో ఆ మనస్సులో చొచ్చుకొని పోయే దృష్టిని పెట్టినట్లయితే అది ఉత్తమము. అప్పటికే చెడిపోయినట్టి ఆక్షేత్రమును కుడా దీనితో అత్యుత్తమం గా క్షాళన చేయుట మొదట పని. ఈ విధానము బాగా తగినట్టిదియని నేను భావిస్తున్నాను. ప్రతి పద్మము లోనూ ఈ స్థితియే నెలకొని యుంటుంది. మరియు ఈ శిక్షణా విధానమే ప్రతీ చోటా ప్రయోగించాలి. లేక పొతే వ్యక్తి హృదయానికి మాత్రమే ప్రాణాహుతిని ఇవ్వడం

కొనసాగించ వచ్చును. అక్కడి నుండి అన్ని బిందువులూ తేజస్సును పొందుతాయి. అయినప్పటికీ ఈ విషయం లో నిస్సందేహముగా నెమ్మది యైన అభివృద్ధి యనే సమస్య ఉంటుంది. లేకుంటే హృదయాన్ని కొంత దశ కు తీసుకొని వచ్చి ఇతర బిందువులు మొదలగునవి ఏవైతే అసలు సారాన్ని కల్గి ఉంటాయో వాటిని ఒక దాని తరువాత ఒకటిగా తీసుకొనవచ్చును."

08-04-1947:

<u>సమతుల్య (అదే) పరిస్థితి – సాంకేతికత:</u>

ఆ విధానంలో ప్రకృని సర్వవేళలా పరిశీలించడంలో ఉంటుంది. ప్రకృతి యొక్క సరళత మరియు సౌరభము.  ప్రకృతి యొక్క ఏకత్వపు అంచనాను రూపొందించు కొని దానిని శాశ్వతంగా దృష్టిలో ఉంచు కోవాలి. అదియే దశ అంతరంగములో మరియు బాహ్యములో ఆవృతమైనట్లుగా నెలపై ఉన్నట్లుగా, భావించాలి. వ్యక్తి సర్వకాలమూ ఇదే తలంపుతో ఉండాలి. కాని ఈ అత్యుత్తమ సౌశీల్యము, బలంచే పొందేది కాదు. దైవ కృప ప్రసాదింప బడక పోతే సాధ్యమయ్యేది కాదు. (పర్షియను కవిత). 'ధృవ' స్థితికి అతీతంగా వెళ్ళిన వారికే నేను ఇది అభ్యసింపుటకు అనుజ్ఞ ఇస్తున్నాను. ఈ విధానము ప్రియ రామచంద్ర చే కనుగొన బడినది, మరియు ఇది పరిపూర్ణంగా ఖచ్చిత మైనది. భేదమేమంటే అతడు ఒక్క విషయంతోనే ముందుకు సాగి పోయాడు. దానిని వెనుకనే వదిలి వేయాల్సి వచ్చే సమయం సాధించే వరకూ అతడు ఎన్నడూ దానిని వదల లేదు. సర్వమూ దాని వలలనే సాధింప బడింది. ఎవరికైతే దానిని గూర్చి ఇష్టత ఉన్నదో వారు దానిని అభ్యసింప వచ్చును. నేను ఈ విషయాన్నే అనగా సంపూర్ణ-శరణాగతిని స్వీకరించుటను, నిషేధింపను. ప్రయోజనం ఏమిటంటే లక్ష్యము చేరబడవలెను – ఏ విధంగా ప్రాప్తించి నప్పటికినీ. రెండు విధానములు సరియైనవే!"

23-06-1945:

<u>ప్రత్యేక ప్రసార సాంకేతికతలు:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "నీవు ఆరంభించిన విజ్ఞానము  శాస్త్రమును ముగింపుము. మరియు ఆపై ముందుకు సాగిపొమ్ము.  'భూమ' క్షోభకు వెనుక నున్నట్టి దశలో ఎవరైనా వ్యక్తి

తనను తాను లయంచేసుకొని అప్పుడు, ప్రాణాహుతిని ప్రసారం చేస్తే ప్రభావము భయంకరంగా ఉంటుంది. అయినప్పటికినీ ఈ విధానము ప్రతి వారి వల్లనూ ప్రయోగింప బడలేదు.

పూజ్య గురుదేవులు: నీవు మొదలిడిన శాస్త్రాన్ని (సైన్స్) పూర్తి చేయుము, అప్పుడు ముందుకు వెళ్ళుము. మూలము యొక్క క్షోభ వెనుక యున్న స్థితిలో నీకు నీవుగా లయమొంది ప్రాణాహుతినిచ్చినచో, అత్యద్భుతమైన ప్రభావముండును. కాని ఈ పద్ధతి ప్రతి వారు చేయలేరు.) రామచంద్ర ఇప్పుడే ఈ విధానానికి మరింత మెరుగు పరచే ప్రభావము కలుగ చేసాడు. మానవునిలో ఉన్నట్టి క్షోభలో నిమగ్నమై యున్న అణువుల అంధకారమును మొదట తీసివేయాలి. దాని పై ప్రకాశతము దానిని ఓ రకమైన పదార్ధమని పేర్కొన వచ్చును.. దానిని కూడా తీసి వేయవలెను. కాని నిర్మాణపు ఆకృతిని అన్ని వేళలా భద్రంగా ఉంచాలి. మూడవ దశ మరింత ఉత్తమ మైనట్టిది. చెప్పుకో దగినట్టిది. ఇప్పుడే అతని భావనకు తట్టింది. ఆ విధానములో ఉన్నదే మంటే ప్రకాశపు భావాన్ని కూడా ఏదైతే అణువుల్లో పరిణామ క్రమంలో గ్రాహింపబడి ఉన్నదో దానిని తొలగించ వలెను. ఇప్పుడు అచట పవిత్రత ఉన్నది. ఆ బిందువునకు ఋషులు మరియు యోగులే చేరుకున్నారు. ఎన్నో ఏండ్లు పూజలు ప్రార్ధనలు అభ్యసించి నప్పటికీ ఆ బిందువు ఇంకనూ సుదూరంగానే ఉంటుంన్నది. ఈ విధానము ద్వారా సాధకుడు., చేరుటకు కష్ట సాధ్యమైన ఆ స్థలములో తన మొదటి అడుగును వేయ గల్గుతాడు. వేదాలలో పురాణాల్లో ఏ శ్లోకాలైతే ప్రశంసించ బడ్డవో మరియు ఊర్ధ్వ గమనానికి విలువైనవిగా వర్ణింప బడ్డాయో అవి మొట్ట మొదట ప్రాణాహుతిలోనే స్పష్ట మౌతాయి. ఆ బిందువు ఏమిటి ? ఇస్లాంలోని అత్యున్నత కృపను పొందిన సూఫీ యోగులు., దానిని పవిత్రత మరియు పుణ్యమండలమని పేరిడిరి. (ఆలం-ఏ-ఖుద్సా). మరియు మన స్వీయ (హిందూ) గ్రంధాలలో ఇది అవ్యక్త గతి లేక మాయా రహిత దశ యని తెలియ జేయ బడినది. ఈ విధానాలు ప్రయోగింప బడితే మాయా గ్రంధులు చెదిరి పోవుట ఆరంభ మౌతుంది. యాత్ర ఆరంభానికై,ఇప్పటి వరకూ ఈ విధానం ఎవ్వరి భావనకు తట్టలేదు. ఇది అన్ని కష్టాలు కరిగి పోయేట్లు చేస్తుంది. మరియు శిష్యుడు ఎంతో శ్రమను తగ్గించుకో గలుగు తాడు. ఈ విధానం నిరంతర సాధనగా చేపట్టితే నా భాగ్యానికి ప్రాప్తించిన స్థితి సులభంగా సాధింప బడుతుంది.

ప్రత్యేక-ఆదేశము: మూడవ దశకు చెందిన ప్రాణాహుతిని తరువాత దశలో ప్రవేశ పెట్ట బడవలెను. మొదటి దాని గురించి సామాన్య మైన అనుజ్ఞ ఉంది. మరియు రెండవ దాని గురించి, ప్రత్యేక మైన వారికి మాత్రమే అనుమతించ బడింది.

ఆజ్ఞ: ఈ రోజుల్లో మనస్సు చాలా అవిశ్రాంతంగా ఉంటున్నది. మరియు దానికి అను గుణంగానే వాతావరణము ఏర్పరచ బడి ఉంటుంన్నది. అందుచే చిత్త వృత్తులు శాంతిని పొందలేకున్నవి. అందువల్ల నేను ఎవరైతే సమర్ధులో నా వారసులలో (ఆధ్యాత్మిక-సంతానం) వారిని మొట్టమొదట ఈ చిత్తవృత్తులపై అదుపును అభ్యసించమని ఆదేశిస్తున్నాను. సామాన్యంగా ఎవరికైతే ఏ ఏ బిందువుల వద్ద ఎంత బలాన్ని ఉపయోగించాలో లేక ఈ విధాల ద్వారా ఏఏ అభ్యాసాలు చేయాలో ఈ అవగాహన తగినంత లేనివారు. వారిని నేను హృదయపు సూక్ష్మ ఔన్నత్యాన్ని స్వీకరింపమని అడుగు తున్నాను. కాని ప్రతి బిందువునూ క్షాళన చేస్తుండ వలెను, ఇప్పటివలె."

12-5-1945

ఆచార ధోరణులు – వదిలించుకోవటం

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "సాధనా ప్రారంభ దినం నుండీ, మాయ నుండి, విడివడుటకు ఏదైనా ఒక విధానం కనుగొనవలెనని, ప్రియ రామచందర్ చాలా ఆతురతతో ఉన్నాడు. తన చేరిక మేర అతడు ఎంతో ఈదులాడాడు. చివరకు సర్వారాధకుడు అతనికి సహాయం చేశాడు మరియు సమస్య పరిష్కరిపబడింది.

ఏదో ఒక బిందువును కుడి పాదపు బొటన వ్రేలిలో స్థిర పరచుకొని, దాని పై దృష్టిని నిలిపి ధ్యానించాలి. దైవం సర్వజ్ఞాని మరియు సర్వవ్యాపకుడు. ఈ దశ అక్కడ నిత్యమై ఉండాలి. సంపూర్ణ మహాప్రళయ సమయంలో కూడా, అది (THAT - తత్) ఇప్పుడు ఎలా ఉన్నదో అలా పరివేష్టించి ఉంటుంది. సృష్ట్యాది కాలము వచ్చి నప్పుడు, అందులో సరైన సమయములో స్వరూపాలు రూపొందినవి. మానవునిలో వ్యాపించిన దైవపు విధానం ఒక వింతైన మార్గంలో సంభవించినది, అవగాహనకు కష్ట మైనట్టిదియును అది. అవగాహన కోసం మెదడునే 'అసలు అంతిమ సత్యం' అని భావింప వచ్చును. అచటి నుండియే తేజం లేక శక్తి పూర్తి జీవిపై కేంద్రీకరింప బడినది. దాని

అంచులేక ముగింపు నిజ మార్గంలో చెప్పాలంటే, ఊహాతీతము, ఎందుకంటే అది అపరిమితమైనది. అర్థం చేసుకోవడానికి మరియు వింతమార్గంలో మానవప్రాణిలో నివసించిన విధానంలో అది పాదపు చిట్టచివరి అంచులో (THAT - తత్) దాని చివరి ముగింపు ఉన్నదని చెప్ప వచ్చును. మరియు రహస్య మైనది ఏమంటే శరీరంలోని ఈ పాదపు బొటన వ్రేలికి (శిరోపరి భాగములో) అత్యున్నత మైన భాగము ఒకే ఒక్కటియై ఉన్నది, మేధస్సు కలుషితానికి అతీతంగా. అందుచే ఈ బిందువుపై కేంద్రీ కృత దృష్టి పెట్టడమంటే, వ్యక్తి తన ఆది బిందువుపై ఏకీకృత మైనట్లే ! మరియు ఈ సాధన వాంఛా ఫలమును ప్రాప్తింప జేస్తుంది. అదియే సమస్యా పరిష్కారానికి ఆరంభం. ఎవరైతే తమ పాదాలపై తమకై తాము సాంప్ర దాయ బద్ధులై చెల్లా చెదురై పోయారో, వారు ఈ సాధన చేయవలెనని నేను ఆదేశిస్తున్నాను. వాంఛా ఫలప్రాప్తి అవగాహన చేసుకున్న వారు ఆశ్చర్యపోతారు. కాని సామాన్యంగా సంఘము దీనిని ప్రశంసింపలేదు. ఎందుకంటే ఇది వారి అవగాహనకు అతీత మైనది. ఎందుకంటే ఇది వారు చదివిన, నేర్చిన సర్వనియమాలకు, సూత్రాలకు అతీతమైనట్టిది. నిజం చెప్పాలంటే రామచంద్ర అసలి-యత్ యదార్థమును (REALITY - Threadbare) ను వ్యక్తం చేసాడు. M2 దీనికి దృష్టి పెట్టి తన తన స్థితి గూర్చి, వ్రాయాలి. నేను ఇంతకు ముందు, విధించిన మూడు నెలల పాటు సాధన, పూజల నిషేధాన్ని రద్దు చేస్తున్నాను. ఎవరైనా ఈ సాధన ఆరంభించాలంటే వ్యక్తి తన మార్గదర్శిని, సంప్రదించాలి. ఎందుకంటే సర్వమూ అతడు అత్యుత్తమంగా అవగాహన చేసుకొని ఉంటాడు."

15-08-1945:

<u>తృష్ణ తొలగింపు కోసం:</u>

ఎవరికైనా ఏదైనా తినుబండారం పై ప్రత్యేక ఇష్టత ఉంటే అప్పుడు దాని సారము అనగా ఇష్టమైన రుచి సారము కిందకు నాలుకను స్పృశించేట్లుగా తీసుకు రావచ్చును. అది ఆ వ్యక్తిలో గ్రహింపకలిగేట్లు చేయవచ్చును. ఇలా ఎక్కువ సార్లు మరల మరల చేస్తే ఆ వ్యక్తి నుండి ఆ ఇష్టత తొలగించ బడుతుంది.

05-11-1944:

## బలహీనత

“మాయ మరియు పురుషుల కలయిక కల్గిన బిందువు ఒకటి ఉన్నది. ఇది మాయ(NATURE) యొక్క అంతిమ దశ మరియు పురుష(GOD) యొక్క ఆరంభ బిందువు. ఈ రెండింటి కలయిక వలన ఒక బలాన్విత శక్తి సృజింప బడుతుంది. దానిని సుడిగుండపు దశయని పిలువ వచ్చును. దానిలో దానిలో ఉన్న బలమును దృష్టిలో పెట్టుకొని. అత్యంత బలహీన సమయంలో, అందువలన, వ్యక్తి యొక్క భావనకు ఆ సుడి గుండపు రూపులో నున్న శక్తితో స్పర్సను తెచ్చు కోవలెను. మరియు ఆ వ్యక్తి యొక్క దేహములోనికి వచ్చే దాని మార్గమును తెరువ వచ్చును. ఆ శక్తి యొక్క స్పర్స తో కూడిన భావనను తీసుకు వచ్చే టప్పుడు., సుడి గుండపు దశను, స్థితిని (నిశ్చలంగానే) భావించాలి. అలా వ్యక్తి యొక్క వ్యవస్థ లో దాని ప్రతి ధ్వని లేకుండా చూసుకోవాలి. అయినప్పటికీ దీని అభ్యాసము ప్రతీ వారి ఉపయోగార్ధము కాదు. ఈ బిందువు వరకూ చేరిన వారు మాయ లేక ప్రకృతికి అతీతంగా వెళ్ళిన వారు మాత్రమే దీనిని అభ్యసించ వచ్చును. ఏది ఏమైనా కొంత ప్రయోజనం ప్రతీ వారు పొంద వచ్చును. దైవత్వస్థితి (పుణ్య) మండలములో ప్రవేశించిన వ్యక్తి దీనిని చక్కగా అభ్యసింప గల్గుతాడు. ఈ అభ్యాసీకి ఒకటి లేక రెండు నిమిషాలు అర్పించ వచ్చును.

31-05-1945:

## పనిలేకుండా ఉండటం

"ఆవిధానము: ఇంతకు ముందే నేను మాయ పురుషులు కలిసే చోట ఉండే సుడిగుండపు దశ గూర్చి మాట్లాడాను. ఆ బిందువుకు కాస్త దిగువుగా భావం స్థిరంగా నిలిపి మరియు ఆ స్థూలపు స్థితి వ్యక్తి యొక్క దేహములో విస్తరిస్తున్నది మరియు సోమరితనం ఆవిరై పోతున్నది అని తలంచాలి. దీనికై గట్టి శ్రమ అవసరము. ముందు చెప్పాబోయే పరిశోధనకు ఒకటి లేక రెండు

నిమిషాలు అవసర మౌతుంది. ఈ విధానము ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవచ్చును. ఎవరైతే ఈ మండలం వరకూ చేరలేదో వారు, తన భావన ఆ స్థలం యొక్క స్పర్శ కలిగి యుండి, తన శరీరంలోనికి ఆ ప్రవాహములు., శక్తి ఆకర్షిస్తున్నదని తలంపు కల్గియుండాలి. ఇదీ విధానము. సోమరితనాన్ని వదుల్చు కోవడానికే ఈప్రయత్నము. మరియు అది వచ్చినట్లైన, ఈ విధానము ప్రయోగింప వచ్చును. ఎవరిలో నైతే ఈ సోమరితనపు జబ్బు వృద్ధి చెంది మరియు తగ్గడం లేదో, వారు ఈ విధానము నిరంతరం కొన సాగించాలి. దీనిని అభ్యసించడానికి ప్రతివారికీ అనుజ్ఞ ఉంది."

31-05-1945:

<u>చీజీకటిసోమరితనాన్ని</u>

సోమరితనాన్నితొలగించుటకై మరొక విధానం కనుగొన్నాడు, అది సులభము మరియు ప్రతివారు అభ్యసించ గలిగేది. అది ఇలా ఉంటుంది. ప్రతి వారి వెనుక ఉన్నటు వంటి, ప్రత్యేక శక్తి ద్వారా, వ్యక్తి తన స్వీయ మోముపై ప్రాణాహుతిని ప్రసరింపజేయాలి. కనులు సంరంక్షింప బడవలెను. మరియు ఆ నిర్దిష్ట శక్తి మోముకి కృపా స్థితిని తీసుకు వస్తున్నదని భావనను తీసుకోవాలి. ఇది ప్రయో జనాన్ని కొని తెస్తుంది."

12-06-1945:

<u>లోపాలు</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u>

“ఏవి వదిలించుకోవాలని కుంటున్నావు వాటిని అలా తొలగించు కొనుటకు చికిత్స ఏమంటే ‘శక్తి భాండాగారము రామచంద్ర (ఆధ్యాత్మిక వారసునివైపు నుండి) అటువంటి శక్తిని లాగవలయును. శక్తి భాండాగారము నుండి లాగ బడిన ఈ శక్తి తొలగించవలసిన దాని పై ప్రవహిస్తూ మొండిగా వృద్ధి చెందిన దేదో అది దాని కదే ప్రభావమును కోల్పోవుతున్నదని ధృఢ భావన చేయాలి. అవశ్యకమైన క్షాళన కోసం ప్రయోజనం కొరకు తగిన ప్రవాహము శక్తి గృహము నుండి వచ్చు చున్నది మరియు అవాంఛితమైన ప్రభావము పూర్తిగా తొలగించబడినది అనే భావన చేయాలి. క్షాళన అనేది

అత్యవసరమైన విషయం ఎందుకంటే అసలు వస్తువు మురికికి కల్మషానికి శక్తిని ప్రసాదిచకుండా చూసుకోవాలి

03-03-1946:

<u>ప్రత్యేక పద్ధతులు – వ్యాధులలో ఉపశమనం కోసం ప్రార్ధన</u>

ఎవరైనా రోగికి ప్రయోజనం చేకూరాలంటే ప్రార్ధనా పరంగా రాగి, ఇత్తడి, శ్వేత లోహం (హిందీ లో ఫూల్ అంటారు) మిశ్రమముతో చేయబడిన పళ్ళెంలో నిండుగా నీరు పోసి ఆ నీటిలో రోగి యొక్క మోము స్పష్టంగా కనబడేట్లు చేసి అప్పుడు అతని ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించాలి. అయినప్పటికీ రోగి యొక్క అంతిమ దశలో రోగనివారణకు ప్రార్ధన ఉపయోగపడదు. అతనికి అతని చెడు కర్మలను జీవితకాలంలో చేసినవి క్షమించమని ప్రార్ధన చేయాలి. ఈ పద్ధతి క్షయ వ్యాధిగ్రస్తుల విషయంలో కఠినంగా నిషేధింపబడినది. అయినా ప్రార్ధన సమర్పించాలంటే అది భావనను ప్రార్ధన నుండి వేరుచేసి చేయాలి. దీర్ఘకాలం రోగములకు ప్రార్ధన కర్తవ్య పరంగా విడిగా చేయాలి. అక్కడ నీరు పెట్టాల్సిన అవసరం లేదు.

12-09-1944:

<u>Cleaning method:</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> అనారోగ్యము తీసి వేయడానికి ఎంత చక్కటి విధానం కనుగొన బడింది. (రామచంద్రచే) ఆ విధానము ఇలా ఉంది. రోగి యొక్క సూక్ష్మ శరీరాన్ని అతని స్థూలదేహం నుండి విడదీయాలి. మరియు రోగి యొక్క రోగాన్ని ఆ సూక్ష్మం దేహంలో పెట్టాలి. ఆ వ్యక్తిని ఎంతకాలం రోగం నుండి విముక్తునిగా ఉంచదలచు కున్నామో అంతవరకూ సూక్ష్మం దేహం అతనిలో ప్రవేశ పెట్టరాదు.రోగమును ఆ సూక్ష్మ దేహములో ఉంచి ఆరోగాన్ని క్షాళన చేసిన తరువాత. అపుడు సూక్ష్మం దేహాన్ని తిరిగి స్థూల దేహంలో ప్రవేశ పెట్టాలి. ఇది ఏదైనా ప్రత్యేక అవసరం కలిగితేనే ఆ సమయంలో మాత్రమే వినియోగించాలి. ఈ విధానం దీర్ఘ కాలం ప్రయోగించాల్సి వస్తే సూక్ష్మ దేహాన్ని ఒక భావనా చక్రం లో పరిమితం చేయాలి. ఆ రోగికి ఇవ్వదలచు కున్నప్పుడు ఆ చక్రాన్ని ధ్వంసం చేయాలి.

21-03-1945:

## తాయెత్తుల ఉపయోగం

భౌతిక ప్రయోజనాలకై రాత్రి కొన్ని తాయెత్తుల గూర్చి తెలిపారు:

"ఎవరైనా మానసిక ఆందోళన వల్లగాని లేక అనారోగ్యముచే తపనతో ఉన్నా కానీ, లేక పీడకలలతో బాధ పడటం కానీ, లేక తెలియని కారణంతో అపస్మారకంగా, ఏడ్చే పిల్లల ఏడ్పులకు లేక బీదరికపు క్లిష్ట పరిస్థితులకు, గాని లేక నిరుద్యోగానికి గానికి కూడా, ప్రియ రామచంద్ర పేరిట తాయెత్తును, ఇవ్వ వచ్చును."

"యుద్ధ రంగములో ఎవ్వరినైనా రక్షించాలను కొన్నా లేక తల్లి గర్భం లో పిండము సురక్షితంగా ఉండాలన్నా, లేక పసిబిడ్డ, చనిపోవుటచే ప్రసవం తరువాత, వచ్చే జబ్బులకూ, పూజ్య శ్రీకృష్ణభగవానుని పేరు మీదుగా తాయెత్తును, ఇవ్వ వచ్చును. ఎవ్వరైనా తల్లికి మాటి మాటికి గర్భ శ్రావములు అవుతుంటే ఆమె తాను గర్భవతిగా ఉన్నప్పుడు ఇదియే తాయెత్తును మెడలో ధరింపవలెను, వచ్చును. ప్రసవం తరువాత ఆ తాయెత్తునే పసిబిడ్డ మెడలో ధరింప-జేయాలి."

"తాయెత్తులకై హిందీ భాషకే (మాటలకే) ప్రాముఖ్య మివ్వాలి. తాయెత్తుల విషయంలో ఒక జాగ్రాత్తను, గమనించాలి. తాయెత్తులు కాలి క్రింద పడి నలుగ రాదు. ఏదైనా నదీ ప్రవాహానికి దానిని, సమర్పిస్తే మంచిది.

ఏదైనా అంటు వ్యాధులు వస్తే నన్ను గుర్తుంచు కోవచ్చు; కాని మనస్సులో ఒకటి గుర్తుంచు కోవాలి. నా పేరు, స్వామి వివేకానందజీ తో బాటు, వెళుతుంది."

ప్రతి - తాయెత్తు, 'ఓం' అనే అక్షరంతో ప్రారంభం కావాలి. నేను ఎవ్వరికైతే అనుజ్ఞ ఇచ్చానో వారుగానీ లేక ఎవ్వరైనా నా ద్వారా అనుమతి ఇచ్చినా గాని వారు మాత్రమే వీటిని ప్రసాదించాలి. ఈ తాయెత్తులన్నీ ప్రజలకు తెలియ జేయబడాలి. ప్రజలు వాటి ప్రయోజనం పొందేట్లుగా ! 'ప్రజలు' అనడంలో నా ఉద్దేశ్యం మంచివారు మరియు దైవ భక్తులుయని. ఈ విషయంలో ఇది కూడా అవసరమైన-షరతు. " పూజ్య శ్రీ కృష్ణ భగవానులు: నా పేరు శ్రీ రాధా జీ పేరు తో వెళుతుంది.

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ఇప్పటి వరకూ భౌతికత్వమే ఉంది. దీనికి ఆవల ఆధ్యామిక రంగము ఉన్నది. ప్రాధమిక ఆధ్యాత్మిక విధానము మరియు ఎక్కువగా అభివృద్ధి చెందిన విధానము, ఏదైతే బ్రహ్మాండ మండలమునకు దిగువ నున్న, బిందువులన్నీ పూర్తిగా జాగృతమైనట్టి, సాధకులు, ఉపయోగిస్తారు (అవి ఇప్పటికే నీకు తెలుప బడినవి, 29-05-1945వి 30-05-1945:

అలసట అధిగమించడానికి పద్ధతి

ఏదైనా యాత్ర వల్ల బాగా అలసట చెందినట్లు అనుభూతి చెందితే మరియు శక్తిలో లోటు కనిపిస్తే నీవు వెంటనే శరీరపు అణువులను తరచూ వాటిని బ్రహ్మాండ శక్తిలో లయం చేయుము. ఇది ఒకటి లేక రెండు నిమిషాల కంటే ఎక్కువ పట్టదు. ఈ విధానము అనుసరించడంలో ఏదైనా పొరపాటు జరిగితే నేను చెబుతాను. ఏదైనా దైవము క్షమించు గాక అనారోగ్యం సంభవిస్తే నేను వెంటనే చికిత్స చేస్తాను. జలం సిద్ధంగా ఉంచుము. అది కాకుండా నీకై నీవే చేయగలిగినది నేను సూచిస్తున్నాను.

వ్యాధులు:

ఏదైనా ఇబ్బంది జీర్ణవ్యవస్థలో వచ్చినా లేక విరేచనాలు పట్టుకుని దైవం క్షమించుగాక అప్పుడు సూర్యుని గూర్చి దృఢ సంకల్పము చేసి నీవు నీడలో ఉన్నప్పటికీ ఎరుపు వర్ణము కిరణాలు నీ జీర్ణ వ్యవస్థకు తీసి కోనుము మరియు ఈ విధానమును 5 నిమిషములు చేయవచ్చును. అంతకంటే ఎక్కువ దీనిని సాధన చేస్తే వేడిమిని అనుభూతి చెందుతారు. దైవము నీకు నివారించు గాక ఒక వేళ దగ్గు జలుబు లాంటివి వస్తే అప్పుడు నీవు నీలి-ఊదా వర్ణపు కిరణాలను సూర్యుని నుండి నీ ఛాతి లోనికి తీసి కోనుము. ఈ సాధన 10 నిమిషములు చేయవచ్చును. శరీరంలోఎక్కువ అలసట ఉన్నట్లనిపిస్తే నా అంతట నేనే దానిని తొలగిస్తాను. కానీ నీకు నీవే దానిని తొలగించుకోవాలంటే దానికి పద్ధతి ఏమంటే బ్రహ్మాండమండల నుండి చాలా మృదువైన జల్లులు మీ శరీరంలోని ప్రతి అణువు పైన వర్షించి నీలో తాజాదనాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నది అనే దృఢ సంకల్పం చేయాలి. ఎక్కువ దూరం నడవాల్సిన అవసరం వస్తే భూమి వెనుకకు వెళ్ళుతుంది మరియు నీ అడుగులు ముందుకు వస్తున్నాయనే భావన దృఢంగా చేయాలి. ఇది దూరాన్ని తగ్గిస్తుంది. ఈ భావనఎంత దృఢంగా ఉన్నత దశలో చేస్తావో అంత త్వరగా నీవు ఆ దూరం చేరగలుగుతావు. ఇవి

అద్భుత సిద్ధులు మరియు సామాన్యంగా మామూలు ఆదేశాలకు ఇవి – అద్భుతాలు నిషేధింప బడినవి.

24-11-1944:

<u>ఇంద్రియత్వం - నియంత్రణ</u>

“ఇంద్రియ లోలత్వము. (హదీస్-ఎ-నఫ్సా). ఇది ఒక వ్యక్తి తనకు తాను సాలెగూటిలోని సాలె పురుగు వలే బంధింపబడి కుదుపు ఇస్తే తప్ప ఆ దారాలు త్రెంప బడకుండా ఉండే  స్థితి కలవానికి అన్వయింప బడుతుంది.”

“దీనిని నివారించు కోవడానికి పద్ధతి: “ఎప్పుడైతే ఇంద్రియ లాలస పనిచేయడం ప్రారంభిస్తుందో అప్పుడు సర్వ వ్యాపకతా భావన పై నిమగ్నం చేయడం లోనే ఉన్నది. ఇక్కడ ఆలోచన అనేది వ్యక్తి తన జీవితంలో అన్నింటిలోనూ ఏదైతే అత్యుత్తమంగా భావించిన లక్ష్యము యొక్క  ఏకైక భావనను విస్తరింప చేస్తున్నాడో దానిని. దానిని క్షాళన చేసే విధానము ప్రాణాహుతి ద్వారా ఆ తంత్రులను చేధించడంలో ఉంది. ఇది వ్యక్తి తనకు తానుగా కూడా ఉపయోగించవచ్చును. మహానుభావులు కూడా దీనికి బలైపోయారు. దీనిని వదిలించు కోవడానికి మరొక సాధనం ఉన్నది. అది ఈ దారాలను తన మార్గదర్శకునిలో విలీనం చేయడం.  ఇది చాలా శక్తివంతమైన చికిత్స. ఇది కొంతకాలం క్రిందట నేను వినియోగించాను. నా జీవిత కాలంలో నేను ఒకే ఒక్కసారి  ఈ ఫిర్యాదు చేశాను. ఈ తంత్రులను లయం చేయడానికి సాధనం వాటిని తీసుకుని తన మార్గదర్శకుని తో అనుసంధానం కలిగేట్లు చేయడం. ఈ చికిత్స ఎవరికీ తెలియదు. ఇది నా స్వీయ పరిశోధన.”

16-08-1944:

మొదట కావాల్సిన వ్యక్తిని ఎంతో క్షాళన చేయబడాలి. విభిన్న విధానముల ద్వారా తగినంతగా చక్కగా క్షాళన చేయబడిన తరువాత మొత్తము దశ ఆత్మకు ఆవలగా పరిపూర్ణ పవిత్రత పొందేట్లు, చొచ్చుకు పోయే ప్రభావమును ఇచ్చేట్లుగా ప్రాణాహుతి ని ప్రవేశ పెట్టబడాలి. ఎప్పుడు నీ ఆధ్యాత్మిక గురువు యొక్క సంకల్పము ఆ నిర్మల ప్రాణాహుతి క్షేత్రమును క్షాళన మొనర్చింది అని హామీ ఇస్తుందో అప్పుడు ఆ కావలసిన వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక శక్తిని క్షోభిత మొనర్చి శుద్ధమొనర్చ బడిన దశల ఖాళీలను  నింపవలెను. ఈ అభ్యాసము అప్పుడప్పుడు ప్రయోగిస్తూ ఉండవలెను.

ఎందుకంటే మానవ నైజం ఎప్పుడూ ఏదో ఒక దానిలో నిమగ్నమై ఉంటుంది. మరియు దీని ఫలితము భగవానునికి పుర్తిగా అనుసంధానింపబడక పోతే ఏదో ఒక లోటుగానీ మరేదో మానవ నైజముచే సృజింప బడుతుంది."

26-05-1947:

మానసిక బలం

నివారణ: “పిండ మనస్సు బ్రహ్మాండ మనస్సులో లయము పొందితే మానసిక బలంలో పెరుగుదల ఉంటుంది. నీకు అది అవసరం లేనప్పటికీ నీ భావనకు వెనుక శక్తి ఉన్నది.

10-07-1944:

స్త్రీలకు శిక్షణ:

మహిళలకు శిక్షణ ఇచ్చే ఉత్తమ విధానము మొదటిగా వారిని తమ ఎదురుగా ఆసీనుడయ్యేట్లు కాకుండా పక్క వైపు కూర్చునే ఆసనం వేయుట మంచిది. తెర ఉంటే ఉపయోగకరము. ఆరంభమయ్యేటప్పుడు ఒక భావన ఒకసారి చేయాలి. దైవము ప్రకృతిని కూడా సృష్టించాడు. మరియు అందులో నెలకొని ఉన్న అణువులు ‘భూమ’ గా మార్పు చెందుతున్నాయి. అప్పుడు ప్రాణాహుతి ప్రారంభించాలి. ప్రసారము చాలా ప్రశాంతంగా తేలికగా మరియు సుగంధ భరితమైన ఉండాలి. ఆమె పురుషుని వలె ఎక్కువ కాలము హృదయ బిందువు వద్ద ఉంచబడరాదు. కానీ దీని అర్థము అవసరమైనంత కాలము మొదట బిందువు యాత్ర పూర్తి అయ్యేవరకు ఆమెను అచ్చట ఉంచరాదని కాదు. ఆమె శిక్షణకు అనుజ్ఞ అవగానే ఆమెను ఆత్మ బిందువు వద్దకు ఆలస్యం లేకుండా తీసుకు రావాలి. పదునైన ప్రాణాహుతి ఎన్నడూ ఇవ్వరాదు. ఏ దశలోనైనా ఈ సంగతిని గుర్తుంచుకోవాలి. స్త్రీకి ప్రాణాహుతి ఇచ్చేటప్పుడు వారికి గృహస్థ ధర్మములు, భర్త ఉన్నట్లయితే అతణ్ణి ప్రేమించడం మొదలు విషయాలను పాఠములుగా చెప్పవలెను. విధవ స్త్రీ అయితే దైవం ఎడల ప్రేమ పెంచుకోమని ఆదేశము ఇవ్వాలి. విశ్వాసం ధృఢంగా ఉండి శిక్షకుడు కూడా చాలా దృఢమైన వాడు మరియు ఉన్నత సామర్థ్యము ఉన్నవాడైతే ఆమె ‘మార్గదర్శకుని’ యొక్క ఆత్మనే దైవ స్వరూపంగా భావించి దానిని ధ్యానింపవచ్చును. ఏ విషయంలోనూ గురుదేవులు రూపం పై ధ్యానమును ఉపదేశించరాదు. ఆమె అది అనుసరించడానికి అనుజ్ఞ ఇవ్వరాదు. అది

నిషేధింపబడిన కూడా ఆమె భర్తను కలిగి ఉన్నట్లయితే ఈ సాధనను చేయవచ్చును. అది అనుమతింపగల విషయమే. ఆధ్యాత్మిక మార్గదర్శకుడు కూడా ఆమె పిచ్చగా తన యెడల ప్రేమలో పడకుండా ముందు జాగ్రత్త వహించాలి. అందుకు వారికి శిక్షణ చాలా కష్టము. అందు వలననే ప్రకృతి వారికి ఈ విషయాల్లో ఎంత వరకు అవసరమో దానికి అతీతంగా భాగము ఇవ్వడం లేదు. ఈ సాధన అవివాహిత బాలికలకు చాలా ప్రత్యేక సందర్భములలో తప్ప ఇవ్వరాదు. వారి విషయంలో ప్రార్ధన మరియు సరళమైన పూజా విధానము చెప్పుటలో తప్పులేదు. నా అవగాహనలో అవివాహితులైన బాలికలను 'శ్రీకృష్ణ భగవానుని' భక్తురాలిగా చేస్తే మంచిది. కాని వారి మనసులో శ్రీ కృష్ణ భగవానుడు ఎంతో పూజ్యనీయుడు మరియు అత్యంత పవిత్రమూర్తి అనే దృఢమైన భావన కలిగి ఉండాలి.

25-11-1944:

స్త్రీల కోసం (ఆధ్యాత్మిక) సాధన విధానం: ప్రతి స్త్రీ, వివాహి అయినా, కన్య లేదా వితంతువు అయినా, ఆమె అంతటా (మరియు ప్రతిదీ) వ్యాపించి ఉన్నదానిపై ధ్యానం చేస్తుందనే దృఢమైన భావన (ఆలోచన) కలిగి ఉండాలి.

13-04-1948:

<u>రక్తార్పణం చేసే వేట కుక్కల సిద్ధాంతం</u>

రక్తార్పణం చేసే వేట కుక్కల సిద్ధాంతానికి చెందినది. కణములలో ఉన్న ఆధ్యాత్మిక అణువులను, అధ్యామిక ఉధృతిని ఆడ్డుకొనే ఇతర పదార్ధాలను, మ్రింగి వేసేటంతటి పదునును కలుగ చేయడంలోనూ అలా ఆధ్యాత్మిక భూతమును తేజోవంతమును చేయడంలోనూ, ఉన్నది, ఈవిధానం. ఇది చాలా మంచి పద్ధతి మరియు ఆధ్యాత్మికతలో ప్రత్యేకించి నట్టిది. ప్రతి బిందువు వద్ద దానిని విడిగా, ప్రభావితంగా పెట్టవచ్చును. ఈ ప్రభావ పూరిత ఆయుధం వల్ల ప్రతి చక్రము, సరి చేయబడుతుంది ఇది పూర్తిగా స్వీయ ఛాలకమైన కార్యము. ఈ విధానములో వ్యక్తి తన సంకల్పము, లేక ఆధ్యాత్మిక శక్తి ద్వారా తన తలంపు యొక్క కణాలను ప్రవేశ పెట్టి, అవి అడ్డువచ్చే విషయాలను తొలగించప్రేయడమో లేక లోపాలను తమలోనికి తీసుకునే సామర్ధ్యాన్ని పొందగలిగేట్లు చేయాలి. వ్యవస్థలలో లేక కణములలో ప్రవేశ పెట్టే ఆలోచనా కణములు, అంత మేర

సామర్థ్యం కలిగి యుండేట్లుగా ఉండాలి. లోపాలను లేక అడ్డంకి అంశాలులను, తమలోనికి తీసుకోవడం వలన తమను తాము రూపం కోల్పోయేట్లు కాకుండా ఉండేంత ఉన్నత శక్తిగల అణువులను అప్పుడప్పుడు బలపూరితములను చేయడంగాని లేక మాటిమాటికి వాటిని బలపచర్చ వలసిన అవసరంలేనంత పదునుగా మొట్టమొదటిగా ప్రవేశ పెట్టడం చేస్తే ఇంకా ఉత్తమం. నేను ఏమైన అప్పుడప్పుడు బలం పెంపొందించే విధానమే ఉత్తమమని తలుస్తున్నాను.!"

04-08-1945:

ఏకైక సారాంశం (తత్త్వ)

నిన్న (నోట్స్ గా) వ్రాయబడిన ప్రాణాహుతి విధానము గూర్చి, ప్రకృతి సూత్రాలను దృష్టిలో పెట్టుకొని మరింత విశద పరుస్తున్నాను.  నిరంతర పరిభ్రమణ చైతన్యముతో ఘనత్వము (స్థూలత) పొందిన అణువుల వైపుగా పరిపూర్ణ రూపములో నున్న భూమాను కేంద్రీకరించడంలోఉన్నది ఆ విధానం. అయినప్పటికీ అణువుల యొక్క ఆకృతి నిలిపే ఉంచాలి. పూర్తిగా తుడిచి పెట్టరాదు. ఇచట ఒక హెచ్చరిక ఉన్నది. ఈ విధమైన ప్రాణాహుతి, త్వర-త్వరగా, వరుసగా ఇవ్వరాదు, మరియు దానిని పొందే అర్హత ప్రతి ఎల్లయ్య, పుల్లయ్యలకు ఉండదు. నేను ఈ విధానాన్ని "సర్వసారము" అని తెలుపు తున్నాను."

11-05-1945

సంకల్ప శక్తిని ధృడ పరచుకోవడం

" ఒక వ్యక్తి యొక్క సంకల్ప శక్తిని ఏ సాధన లేక ధ్యానము లేకుండా ఏ విధంగా ధృడ పరచుకోవాలి? జవాబు-ఏమిటంటే: ఏదైనా ఒక పనిని ప్రముఖం గా ప్రధాన మైనదిగా తీసుకుని, మిగతా పనులు రెండవ దానిగా, మూడవ దానిగా తలచడం. అయినా ఈ సమస్య ఇంకా తీరలేదు. వ్యక్తి ఇలా సంభవించేటట్లు ఆరంభించడం, మరియు ఆ అలవాటు అభివృద్ధి అయ్యేటట్లు ప్రభావితం కావటంఎట్లా ఈ ప్రశ్నకు బదులు ఏమనగా వ్యక్తి మొదటగా సంకల్పబలం వృద్ధి చెందాలనే ధృడ నిశ్చయము తీసుకోవాలి. అపుడు అతనీ పనిని చేపట్టాలి.  ఫలితము దీనికి ఏమనగా ప్రియ రామచంద్ర పూర్వం సూచించిన కారణ అస్థిత్వపు తత్త్వరీత్యా ఒక ముద్ర అక్కడ ఏర్పడుతుంది. మరియు ఈ దృష్టితో చేసిన పని సహాయకారి అవుతుంది. కారణ దేహములో దాని ముద్ర గీచేది

ఎలా అనే అనే ప్రస్న ఉదయిస్తుంది. సమాధానం దృష్టి యొక్క ఏకాగ్రత. సమస్య ఇంకా తీరలేదు. ఏకాగ్రదృష్టి ఎలా రూపొందుతుంది. ? దీనికి ప్రత్యుత్తరం వ్యక్తి మొదట ఏకాగ్ర దృష్టి ఉన్నదనే భావన స్వీకరించడం. ఇది కల్పనయని పిలవ బడుతుంది. దీనినే ప్రియ రామచంద్ర తరచుగా '' గురుదేవులు రూపం పై ధ్యానం చేయడంలో అనుకరించేవాడు/అనుసరించేవాడు. మరియు అది అతని పరిశోధన. కల్పనా విధానము అనేది ఏది జరుగబడాలో అదేభావన ధృడంగా ఉంచుకోవడం మరియు విజయం చేకూర్చుకోవడం; మరియు దానికి వ్యతిరేక భావన సృజింపబడరాదు. ఈ సాధన ఏ ప్రాపంచిక పనులలో నైనా ప్రయోగింపవచ్చును. అది సరియైన దైతే ! "

22-02-1945:

<u>ప్రాణాహుతి</u> <u>(దైవశక్తిని) ఉపయోగించుట</u>

ప్రాణాహుతి అనగా మానవ పరిణమమునకు దైవశక్తిని ఉపయోగించుట. మేధావుల ప్రకారముగ మానవుడు ఒక సాంఘీక జంతువు. అనగా మనిషిలో జంతుత్వమున్నదని అర్థము. ఆ పరిణామ క్రమములో సాంఘీక జంతువు, జంతువుకు అతీతముగను, అతీతజంతువు నుండి మనిషిగను , మనిషి నుండి మనిషి వెనుక ఉన్న మనిషిగను మార్పు చెందును. ఇది ప్రాణాహుతి వలన సంభవించు మానవ పరిణామ క్రమము. మనసు యొక్క స్వభావములు మార్పు చెందును. ప్రతి విషయమును అతను, సక్రమమైన పద్ధతిలో చేయనారంభించును. అతని శక్తులను సరియైన విధముగ ఉపయోగించుట నేర్చుకొనును. మనను సుశిక్షితమై చివరగా దైవత్వమును పొందును.ప్రాణాహుతి అటువంటి గొప్ప ఫలితము ఇచ్చును. యీ లక్ష్యము సాధించుటకే యీ ప్రాణాహుతి సాధనము ను ఉపయోగింతుము. ప్రాణాహుతి వలన ప్రతి పరిణామ దశలోను దైవత్వము తొంగి చూచును. చివరగా దైవముగ మారుటలో ( దైవత్వమును పొందుటలో) అంతమొందును.

5-7-1928

<u>శిక్షణ విధానం</u>

నూతన విధానం ఎలా ఉంది ? మొట్ట మొదట పిండ దేశమందలి బిందువులు సంకల్పబలంతో నిర్మలీ కరణ చేయబడాలి. అప్పుడు అభ్యాసి ఎంత మేర తీసుకువెళ్ళాలో అంతవరకు బిందువులు,

ప్రాంతములు బ్రహ్మాండ మండలానికి చెందినవి నిర్మలీ కరణ చేయ బడాలి. దాని తరువాత సహజ విధంగా పిండ మండలం వికసింప చేయబడాలి. అలాగే ముందు బిందువులు బ్రహ్మాండం మరియు దానికి ఆవలి వాటిని కూడా సహజ విధంగా వికసింపచేయాలి. ఒకే సమయంలో రెండింటి పైనా కేంద్రీకరిస్తే పిండ దేశపు మరియు తదుపరి దశలు పరిపూర్ణత్వం పక్కపక్కనే పొందుతాయి. ఈ విధానానికి తప్పక బ్రహ్మచర్యము అవసరం మరియు మెదడు తగినంత దృఢంగా ఉండాలి.

రెండవ పద్ధతి ఏమంటే అభ్యాసి యొక్క హృదయము మెదడుల దృఢత్వపుస్థితికి అనుగుణముగా బిందువులను వికసింప చేయడం. కానీ ఈ అంచనా ప్రతి వ్యక్తిలోనూ ఉండదు. అందుకే ప్రతి వారు ఈ విధానాన్ని ఉపయోగించి ఆరంభింపలేరు. అది అతనికి అంటే రామచంద్రకు మాత్రమే చెల్లుతుంది.

26-10-1944:

<u>మేల్కొలుపు విధానం</u>

<u>పూజ్య గురుదేవులు:</u> "ఇచట అద్భుత పరిశోధన ఉన్నది. హృదయానికి ప్రతి బిందువు తోను అనుసంధానం ఉంది. అది అత్యున్నత బిందువు (ధుర) వరకు తీసుకు పోయే ద్వారము. ఈ భావనను దృష్టిలో పెట్టుకుని ప్రియ రామచంద్ర ఒక అద్భుత పరిశోధన తెచ్చాడు. అన్ని కష్టాలు ఇప్పుడు చాలా సులభం చేయబడ్డాయి. పతనానికి అవకాశం ఇప్పుడు సన్నగిల్లింది. అడ్డంకులు ఆకర్షణలు పట్టుకుని తొలగించ బడ్డాయి.

<u>విధానం ఇది:</u> హృదయానికి ప్రాణాహుతి ప్రసారం చేసేటప్పుడు బ్రహ్మాండ మరియు పరబ్రహ్మాండ ప్రాంతములు కూడా జాగృతం అవుతున్నాయి అనే భావన చేయాలి. హృదయపు అత్యున్నత పరిమితి వరకు ఇది చేరుతుంది. ఏ బిందువు లేక మండలపు సూక్ష్మత్వాన్ని భావనలో తీసుకున్నామో అది చిగురిస్తుంది. మరియు మార్గము స్పష్టమవుతుంది. ఉదాహరణకు బ్రహ్మాండ మండలము తెరువబడ వలననే భావన తీసుకుంటే భావన ఆ పరిమితి వరకు చేరుతుంది. దానికి క్రింద ఉన్న అన్ని బిందువులపై తేజస్సు ప్రసరింపచేస్తుంది మరియు ఇది ఎప్పుడూ మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రతి శిక్షకుడు ప్రధమ పేజీలో వ్రాయవలసిన విధానము ఇది. ఈ విధానం

అభ్యాసీని ఉన్నత బిందువు వరకు తీసుకు వెళుతుంది. మరియు దానికి ముందు ఉన్న విధానం నా పరిశోధన. రహస్యంగా ఉంచబడింది. రామచంద్ర దానిని అవగాహన చేసుకున్నాడు. కాని నేను దానిని పరిపూర్ణంగా వెల్లడి కావడానికి సమ్మతింపలేదు. ఎందుకంటే అతడు దానిని అందరికి వ్యక్తం చేయకుండా ఉండటానికి. అది ప్రతి బిందువు పూర్తిగా వికసించడానికి ఉపయోగపడే విధానము. దానిని ఉపయోగించే వ్యక్తి ఒక నిశ్చయమైన భావన చేయాలి. తన హృదయంలో స్థిర బిందువు ఆవల జాగృతం జరగకుండా చూడాలి. శిక్షకుని చేరిక పరిమితి వరకు అది సాయం చేస్తుంది. రామచంద్ర ఎలా 'కూర్చ' పడ్డాడో అదంతా  నా కార్యమే కాకుండా అతని కృషి కూడా ఉన్నది. నాకు ఒక ప్రత్యేకత - సామర్థ్యం ఉన్నది. నేను పనిని పూర్తిచేయుటకు జాగృదావస్థ నుండి స్వప్న అవస్థకు వరకు తీసుకు వెళ్లే వాడిని. జాగ్రదావస్థలో నేను పూర్తి చేయలేని దానిని స్వప్నావస్థలో ముగించే వాడిని.

30-10-1944:

<u>నియంత్రణ పద్ధతి</u>

ప్రియ రామచంద్ర నాకు ఒక విధానము సూచించాడు. అది ఎంతో సూక్ష్మం గా ఉంది. అది ప్రాణాహుతి లో హెచ్చు తగ్గుల వల్ల ఉత్పన్నమయ్యే పెక్కు సమస్యలకు పరిష్కారం తెచ్చినది. ధృవ అధిపతికి లేక అత్యుత్తమ దశ పొందిన వ్యక్తి జిజ్ఞాసి సామర్థ్యము కంటే ఎక్కువగా ప్రసాదింపబడిన ప్రాణాహుతి రామచంద్రకు బదిలీ అవ్వాలనే భావన చేసుకోవాలి. మరియు అది, సరిగ్గా ప్రసాదించబడినది, సాధకునికి కొద్దికొద్దిగా చొప్పున మొత్తం ఇముడ్చు కోవడం అవుతున్నది మరియు గ్రహింప బడుతున్నది. ఈ రెండు భావనలు కలిసి మెలిసి ఉండాలి. ప్రతి ధ్రువుడు సునిశితత్వం పెంచు కోవడానికి ప్రయత్నించాలి.

01-11-1944:

<u>ప్రాణాహుతిని హృదయ బిందువునుండి</u>

ఏదైనా ఒక నిర్దిష్టమైన బిందువును నిర్మలీకరణ చేయాలంటే ప్రాణాహుతి ని ఆ బిందువు నుండి ఇవ్వాలి. సాధకుని ఏ దశ నుండి అయినా దాటించాలను కుంటే ప్రాణాహుతిని హృదయ బిందువునుండి ఇవ్వాలి.

17-09-1944:

<u>శిక్షణ-పద్ధతి"</u>

ఎప్పుడైతే ఒకవ్యక్తి ప్రశిక్షకుని ముందు ప్రాణాహుతికై కూర్చుంటాడో, అతడు మొదట సాధకుని హృదయాన్ని నిర్మలీకరణ చేయాలి. అపుడు అన్ని బిందువులూ కాస్తంత నిర్మలీకరణ చేయబడాలి. సాధనకు అడ్డంకులు కల్గించే భౌతిక లోపాలు తొలగింపబడాలి. నా ఉద్దేశ్యము బిందువులన్నీ పూర్ణంగా వికసింపబడేంత వరకూ నిర్మలీకరణ చేయాలని కాదు. కాని మార్గములో అడ్డు వచ్చే దుమ్ము, ధూళి తోలగించుటయే ! దాని తరువాత సాధకుని యొక్క మెదడు యొక్క సూక్ష్మ ప్రవాహము, అతని హృదయానికి మళ్ళింప చేసి మరియు ఈ ప్రవాహము, కొంత మేర పవిత్ర మొనర్చి., తరువాత సాధకుని కారణదేహమునకు, అనుసంధింప చేయాలి. అప్పుడు శిక్షకుడు తాను సాధకునిలో ఏమి చొప్పింప చేయదలచాడో దానిని బీజ రూపంలో అభ్యాసీ కారణ దేహములోనికి ప్రవేశ పెట్టాలి. మరియు కారణ దేహపు అరలు సరియైన విధంగా, గాఢంగా (లోతుగా) తయారు చేయాలి. (బీజరూపంలో ప్రవేశ పెట్టినవి ఉండేట్లుగా) ప్రభావము కారణ దేహము నుండి వృద్ధి చెందుతుంది. అందుచే కారణ దేహములో ఏదైతే బీజ రూపంలో ఉంటుందో అది అనుభవింపవలసిన భోగ రూపంగా అవతరిస్తుంది (దిగివస్తుంది). కాని నేను మరల ఇద చెప్తున్నాను.ఇదిసామాన్య మైన వ్యక్తికి సాధ్యమయ్యే పని కాదు."

<u>ప్రతిఘటన పద్ధతి – దుష్ప్రభావాలు</u>

"ఈ విధానానికి వ్యతిరేక విధానము కూడా ఉంది. పైన చెప్పిన విధానాన్ని ఎవరైనా సిగ్గు, ఎగ్గులు లేకుండా లేక ఇంద్రియ సంబంధిత లోభంతో లేక తాను ఇతరులతో పూజింప బడవలెనని అనుసరిస్తే ఈ సాధనా ప్రభావము తొలగింపబడ వచ్చును. ప్రతికూల విధానము ఇలా ఉంటుంది. (చెడకొట్టబడిన) సాధకుని కారణ దేహము బ్రహ్మాండ మండలపు కారణ దేహమునకు

అనుసంధింపబడాలి. బ్రహ్మాండ మండలమునకు ఉన్న మార్గాన్ని శుభ్ర పరచిన తరువాత సూక్ష్మ-బ్రహ్మాండ లోకములో ఆ నిర్ధిష్టమైన లోటు తీసి   వేయవలసినదిగా పథకము వేయాలి. సంబంధిత వ్యక్తి చేరిక బ్రహ్మాండము వరకూ ఉంటే ప్రతికూల చర్యకు ఇంకా ఉన్నత స్థాయిని తీసుకోవాలి. ప్రతీ వారికీ అంత వరకూ చేరిక ఉండదు."

10-02-1945:

<u>వ్యక్తిత్వం మెరుగుపరచుకోవడం కోసం</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ఈ విధానంలో ఇతర వ్యక్తి యొక్క సూక్ష్మ దేహం, వ్యక్తి తన భావనలో తీసుకోవాలి; మరియు దేహపు కణములు నిలిచి ఉండేట్లు చూడాలి. భావనలోనికి తీసుకోవడం అనడంలో నా ఉద్దేశ్యం ప్రాణాహుతి ప్రసారం చేయడం జిజ్ఞాసువులో ఏమేమి నైతిక లక్షణములు శిక్షకుడు ప్రవేశ పెట్టాలను కుంటాడో అవి అతనిలో ప్రవేశ పెట్టాలి. ఇది ఏమైనప్పటికి మొదట సిట్టింగులోనే ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించ రాదు. అంతరంగం నుండి, అది చేయుటకై ప్రకాశం పొందిన తరువాతనే చేయ బడాలి.

08-6-1945:

<u>అనుసంధానము పద్ధతి - ఉత్తమ ఫలితాల కోసం</u>

<u>"విధానం ఇలా ఉంది:</u> ఏ వ్యక్తి కైతే అత్యుత్తమ, అసమాంతర శిక్షణ ఇవ్వబడాలని ఉంటుందో ఆ వ్యక్తి యొక్క అనుసంధానము తన స్వీయ హృదయంతో స్థిర పరచు కోవాలి; తన స్వీయ భావనా అనుసంధానముతో కూడిన దానిని అసలు భాండాగారములో మునక వేయించాలి. ఒకవేళ ఉన్నతర స్థితి తీసుకురావాలని ఆశిస్తే ఆవ్యక్తితో స్థిర పర్చబడిన తన స్వీయ అనుసంధానమును, తన స్వీయ హృదయంపై లాగుకుని మరియు ఆ విషయం యొక్క సూత్రం అచట అడుగు పెట్టేట్లు చేయాలి.  అలా అసలు కృప యొక్క ఊట ఎవరి సూత్రము అక్కడకు తేబడిందో ఊరుతూ (స్రవిచడం) ఉంటుంది. మరియు అసలు కృప యొక్క ప్రయోజనం నిరంతరం లభ్య మౌతుంటుంది. ప్రియ రామచంద్రా, నీవు ఈ విధానాన్ని మరింత మెరుగు పరచడానికి, ప్రయత్నింపుము. "

10-6-1945:

యాత్రా విధానం

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: '' రామచంద్ర ఈ విధానమును మెరుగు పర్చాడు., మరియు అది చిన్న విషయమే – ఎచట గురుదేవుల దశ నెలకొని ఉన్నదో అక్కడ సూత్రమును స్థిర పరచి ఉంచాలి. ఇచట గురుదేవులు అంటే నేను కాదు ఎవరైతే ఈ విధానం ఉపయోగిస్తున్నారో వారని! నాకై నేనే ఈ విషయం గూర్చి ఎఱుకలో ఉన్నాను. మరియు నేను ఈ విధానం ప్రియ రామచంద్ర విషయంలో ఉపయోగించాను. అప్పుడు , అతడు నాకు వ్రాసాడు. తన దినచర్య గురుదేవులు ప్రవాహం తన హృదయంపై 24 గంటలు వస్తున్నది. ఈ చిట్ట చివరి విధానం సామాన్యంగా నిషేధింప బడాలి. ఈ విధానం వినియోగించే వ్యక్తి నాచేత ధృవ పరచుకోవాల్సి ఉంటుంది. అతడు మరింత మెరుగు పరచాడు దీనిని. ఏదైనా పద్మములు జాగృతం చేయాలన్నా లేక కృపతో నింపబడాలన్నా తన స్వీయ భావనా ప్రవాహమును ఏ వ్యక్తి పైన అయితే ఈ విధానం ప్రయోగింప బడుతుందో ఆ వ్యక్తి యొక్క భావనా ప్రవాహంతో కలిపి , ఆ నిర్ధిష్ట మైన పద్మంపై తీసుకు రావాలి. మరియు అపుడు అతడిని అచట వదలాలి. తన స్వీయ భావన వెనుకు తీసుకు రావాలి. ''

10-06-1945:

కొత్తగా చేరే వారికి

ప్రశ్న: కొత్తగా చేరే వారికి ప్రాణాహుతి ఎలా ఇవ్వాలి.

జవాబు: "సముద్ర కెరటం వలె ఒకేసారి కాకుండా, హృదయముపై ఒక బిందువును గుర్తించుకొని ప్రాణాహుతి ధారను సున్నితంగా ప్రసరింపచేయవలెను. ప్రాణాహుతి ధారను అవసరమునకు తగు రీతిగా పెంచవలెను".

22-05-1944:

మినహాయించే విధానం:

ఎవరి నుండి ప్రాణాహుతిని పొందడం ఇష్టం లేదో ఆ వ్యక్తిని కలవ కుండా ఉండటమే మంచిది. ఒకవేళ నీవు స్వయంగా ఫలానా వక్తికి ప్రాణహుతి స్వికరింకుడ చేయలి అంటే అది ఊహాత్మక గోడ వలన సాధించబడుతుంది.

06-06-1944:

<u>ప్రాణాహుతి నిర్వహణలో పెద్ద సముహమునకు</u>

నిర్వహణలో పెద్ద సముహమునకు (గుంపునకు) ప్రాణాహుతి నివ్వడంలో ఎంతటి సులభ విధానము కనిపెట్టబడినది' అందరి మనస్సులు త్రాళ్లవలె లాగి ఒక్క స్థానంలోనే స్థిరపరచాలి. ఈ స్థానమున దృఢ సంకల్పముతో ప్రాణాహుతి నిలిస్తే చాలా మంది ప్రజల మనస్సులు నిలుపుదల దశకు వచ్చినట్టు చూడవచ్చును. మరియు వారిలో ఎవరు ఈ ప్రభావము నుండి మినహాయింపు పొందుట అసాధ్యము. స్థిరపరచ బడ్డ బిందువు వద్ద వ్యక్తి తన స్వీయ ధృడ సంకల్ప బలము తో, ఏక దృష్టితో ఎంత పదునుగా ప్రాణాహుతిని ఇస్తాడో అంత ప్రభావం చురుకుగా ఉంటుంది. ఇది ఈ ప్రాణాహుతిలో మొదటి దశ. ఇప్పుడు రెండవ భాగము మొదలవుతుంది. వినండి ! ఈ మనస్సులు ఏవైతే తాళ్ల వల్లే పైకి లాగబడి ఒక స్థానంలో స్థిర పరచబడినవో అవి పైకి కనబడిన పెద్ద సమూహములోని వారి ఆలోచనలపై సూక్ష్మ ప్రభావం ఉంటుంది. ఈ ప్రవాహము ఉన్నతమైన ప్రవాహమునకు కలుపబడి మరియు ఆ బంధము అనంతములో కోల్పోయినట్లయిన మరియు అక్కడి నుండి శక్తిని కేంద్రీకరించితే అప్పుడు ప్రాణాహుతి నిచ్చే వ్యక్తి అదుపు ఉన్న వాడు అయితే మనస్సులు ధ్వంసము అయ్యే ప్రమాదము ఉంది. ఈ విధానమును ప్రయోగించగలిగే ఆవకాశము ఉన్నట్లయితే వ్యక్తి ఎవరైతే పర్యవేక్షకుని చేత అలాంటిది శక్తి ప్రసాదింపబడి ఉంటారో అతడు లేక ఆమె తన హోదా మరియు సంకల్పమును పూర్తి బలముతో కేంద్రీకరించడం నుండి దూరంగా ఉండాలి. అది అవసరమైనంత మేర ఉపయోగించాలి.

03-01-1946:

<u>నిశితత్త్వం- అభివృద్ధి</u>

ఎప్పుడు ఒక వ్యక్తి యొక్క నిశితత్త్వం, అభివృద్ధి చేయవలెననే కోర్కె కలిగిందో, అప్పుడు మొదటగా ఒక మినుకు మినుకు నక్షత్రం ఆ వ్యక్తి హృదయంలో ప్రవేశ పెట్టబడినదనే ధృఢ భావన, స్థిర పరచుకోవాలి. మరియు ఆ నక్షత్రం యొక్క ప్రకాశ తత్త్వం, పొందేంతగా దాని సునిశిత తేజస్సును తన స్వీయ సంకల్పంచే ఉత్తేజ పరచాలి. అప్పుడు ఆ తేజస్సును ఆ వ్యక్తి హృదయంతా విస్తరింప చేయాలి. మరియు ఆ నక్షత్రం యొక్క సంబంధం, మెదడుతో వ్యవస్థీ కరింప చేయాలి. కొద్ది రోజులు

ఇది అప్పుడప్పుడు చేస్తుండాలి., అది శాశ్వత రూపు దాల్చే వరకు. అది ఇంకా పదునెక్కాలి (షార్ప్) అని తలంచితే, నక్షత్రం బదులు సూర్యుణ్ణి స్థిర భావన చేయాలి. ఏదేమైన ప్పటికినీ నేను దీనిని, కొన్ని ప్రత్యేక సందర్భాలలో తప్ప అనుమతించను. అదీ ఎవరైతే నాతో గాని ఋషి పెద్దలతో గానీ ఎంతో గాఢంగా సంబంధం నెలకొల్పుకుని ఉండి, ఈ విషయంలో వెలుగు ప్రసరింప చేయుట, మరియు అనుజ్ఞ ఒసంగుట, మొదలగు వాటిని పొందగలిగే వ్యక్తికే దీనిని, అంచనా వేయగలిగే శక్తి ఉంటుంది. ఈ స్థితి అవతార పురుషులకు, మాత్రమే లభ్యము. అందుచే అది సామాన్యంగా కఠినంగానిషేధింపబడినది. చంద్రుని యొక్క భావన ఎన్నడూ స్థిర పరచు కోరాదు. అది వేడిని తగ్గించి మందకొండి తనాన్ని సృజిస్తుంది. ఎక్కువ ముందు జాగ్రత్త మరియు ఖచ్చిత మైన, అంచనా వేయటం అవసరం, సూర్య భావన స్థిర పరచు కోవదానికి కూడా. నా నుండి అనుజ్ఞ పొదితేతప్ప ఈ సాధనలు వేటినైనా ఉపయోగించుటను, నేను కఠినంగా నిషేధిస్తున్నాను. ఈ సాధనకు (తారకు) అవసరమైన ప్రత్యేక విషయం ఏమంటే, ఈ అభ్యాసం ప్రయోగించే వ్యక్తి యొక్క ఇంద్రియ తత్వములు, నిద్రాణిత దశకు వచ్చి యుండాలి. మరియు ఈ సంధర్భానికి బాగా తగినట్టి వ్యక్తి ఎవరంటే ఈ దశలో శాశ్వత తత్త్వం సాధించిన వ్యక్తి. మరియు ఎప్పుడు భావన చేసినా కూడా అతనికి ఇంద్రియ తత్వములు లేనట్లుగా ఉండాలి. మరియు ఏ విధమైన అనుభవమూ తలెత్తరాదు. ఇతరుల విషయంలో చాలా ప్రత్యేక వ్యక్తులు, ఏ వ్యవధి కాలంలో నైనా సరే, తను ఇంద్రియతత్వములను, నిద్రాణిత మొనర్చిన వారు ఈ విధానం ఇతరులపై ప్రయోగింప వచ్చును. కాని వారు అది ఆ వ్యవధిలోనే చేయాలి. అప్పాటికీ కూడా నేను ఈ విధానం వినియోగించడం నిషేధించాను.

09-05-1945:

<u>ఇంద్రియాలు – నియంత్రణ</u>

ఈ నూతన రకము అయిన ప్రాణాహుతి ఇది. ఎవరికైతే ప్రాణాహుతి ఇవ్వబడుతుందో అతని ఇంద్రియాలపై తను కోల్పోయిన ఇంద్రియ ప్రవృత్తిని కేంద్రీ కరించడంలోఉంది. అయినప్పటికీ ఈ నూతన కౌశల్యాన్ని ప్రయోగించే ముందుగా, ఎవరికి ప్రాణాహుతిని ఇస్తున్నారో అతని ఇంద్రియ

ప్రవృత్తులు క్షాళన చేయ బడాలి. ఈ పద్ధతిని అమలులో పెట్టవలయును మరియు ప్రియ రామచంద్ర దీనికి పరిశోధకునిగా భావింపవలెను."

05-05-1945:

ప్రత్యేక ప్రసార సాంకేతికతలు:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: మూలము యొక్క క్షోభ వెనుక యున్న స్థితిలో నీకు నీవుగా లయమొంది ప్రాణాహుతినిచ్చినచో, అత్యద్భుతమైన ప్రభావముండును. కాని ఈ పద్ధతి ప్రతి వారు చేయలేరు.) రామచంద్ర ఇప్పుడే ఈ విధానానికి మరింత మెరుగు పరచే ప్రభావము కలుగ చేసాడు. మానవునిలో ఉన్నట్టి క్షోభలో నిమగ్నమై యున్న అణువుల అంధకారమును మొదట తీసివేయాలి. దాని పై ప్రకాశతము దానిని ఓ రకమైన పదార్ధమని పేర్కొన వచ్చును.. దానిని కూడా తీసి వేయవలెను. కాని నిర్మాణపు ఆకృతిని అన్ని వేళలా భద్రంగా ఉంచాలి. మూడవ దశ మరింత ఉత్తమ మైనట్టిది. చెప్పుకో దగినట్టిది. ఇప్పుడే అతని భావనకు తట్టింది. ఆ విధానములో ఉన్నదేమంటే ప్రకాశపు భావాన్ని కూడా ఏదైతే అణువుల్లో పరిణామ క్రమంలో గ్రాహింపబడి ఉన్నదో దానిని తొలగించ వలెను. ఇప్పుడు అచట పవిత్రత ఉన్నది. ఆ బిందువునకు ఋషులు మరియు యోగులే చేరుకున్నారు. ఎన్నో ఏండ్లు పూజలు ప్రార్ధనలు అభ్యసించి నప్పటికీ ఆ బిందువు ఇంకనూ సుదూరంగానే ఉంటున్నది. ఈ విధానము ద్వారా సాధకుడు., చేరుటకు కష్ట సాధ్యమైన ఆ స్థలములో తన మొదటి అడుగును వేయ గల్గుతాడు. వేదాలలో పురాణాల్లో ఏ శ్లోకాలైతే ప్రశంసించ బడ్డవో మరియు ఊర్ధ్వ గమనానికి విలువైనవిగా వర్ణింప బడ్డాయో అవి మొట్ట మొదట ప్రాణాహుతిలోనే స్పష్ట మౌతాయి. ఆ బిందువు ఏమిటి ? ఇస్లాంలోని అత్యున్నత కృపను పొందిన సూఫీ యోగులు., దానిని పవిత్రత మరియు పుణ్యమండలమని పేరిడిరి. (ఆలం-ఏ-ఖుద్సా). మరియు మన స్వీయ (హిందూ) గ్రంధాలలో ఇది అవ్యక్త గతి లేక మాయా రహిత దశ యని తెలియ జేయ బడినది. ఈ విధానాలు ప్రయోగింప బడితే మాయా గ్రంధులు చెదిరి పోవుట ఆరంభ మౌతుంది. యాత్ర ఆరంభానికై,ఇప్పటి వరకూ ఈ విధానం ఎవ్వరి భావనకు తట్టలేదు. ఇది అన్ని కష్టాలు కరిగి పోయేట్లు చేస్తుంది. మరియు శిష్యుడు ఎంతో శ్రమను తగ్గించుకో గలుగు తాడు. ఈ విధానం నిరంతర సాధనగా చేపట్టితే నా భాగ్యానికి ప్రాప్తించిన స్థితి సులభంగా సాధింప బడుతుంది.

ప్రత్యేక-ఆదేశము: మూడవ దశకు చెందిన ప్రాణాహుతిని తరువాత దశలో ప్రవేశ పెట్ట బడవలెను. మొదటి దాని గురించి సామాన్య మైన అనుజ్ఞ ఉంది. మరియు రెండవ దాని గురించి, ప్రత్యేక మైన వారికి మాత్రమే అనుమతించ బడింది.

ఆజ్ఞ:

ఈ రోజుల్లో మనస్సు చాలా అవిశ్రాంతంగా ఉంటున్నది. మరియు దానికి అను గుణంగానే వాతావరణము ఏర్పరచ బడి ఉంటుంన్నది. అందుచే చిత్త వృత్తులు శాంతిని పొందలేకున్నవి. అందువల్ల నేను ఎవరైతే సమర్ధులో నా వారసులలో (ఆధ్యాత్మిక-సంతానం) వారిని మొట్టమొదట ఈ చిత్తవృత్తులపై అదుపును అభ్యసించమని ఆదేశిస్తున్నాను. సామాన్యంగా ఎవరికైతే ఏ ఏ బిందువుల వద్ద ఎంత బలాన్ని ఉపయోగించాలో లేక ఈ విధాల ద్వారా ఏఏ అభ్యాసాలు చేయాలో ఈ అవగాహన తగినంత లేనివారు. వారిని నేను హృదయపు సూక్ష్మ ఔన్నత్యాన్ని స్వీకరింపమని అడుగు తున్నాను. కాని ప్రతి బిందువునూ క్షాళన చేస్తుండ వలెను, ఇప్పటివలె."

12-5-1945

సార్వత్రిక ప్రేమ-అభివృద్ధి

"ఎచ్చట అన్ని అస్థిత్వాలు నాస్తి(noon-entities) అవుతాయో మరియు ఏకత్వమే-ఏకత్వమై ఉన్నట్లు కనబడుతుందో అచ్చట విశ్వప్రేమ ఉంటుంది. ఎప్పుడు ఈ స్థితి వృద్ధి చెందుతుందో అప్పుడు మరియు ఒక వ్యక్తి దానిని ఉత్తేజపరచాలనుకుంటే అప్పుడు అతడు తనను అందులో కలుపుకొని దానిని తనకు అప్పుడు ఆపాదించు కోవాలి లేక దానిని అనుసరించాలి. దీనికి ముందు ఎవరైనా ఆ స్థితిని ఉత్తేజ పరచడం చేస్తే, ఉదాహరణకు అతడు పదిమంది పై ప్రేమ సృష్టించుకొంటే 20 మంది మిగిలి ఉంటారు. ఇంతకు ముందు ఉన్న స్థితికి పదును పెట్టాలనుకుంటే వ్యక్తి తనను కలుపుకొని ఉన్న స్థితిని ప్రేమ మరియు ప్రేమ పూర్వకమైనదిగా మాత్రమే తలంచాలి.

30-06-1944:

గంగా - జమున విధానము

రామచంద్ర ప్రియతమునిచే  ఒక విధమైన నూతన ప్రాణాహుతి విధానము ఆరంభమవుతుందని అది గంగా-జముని అని పిలవబడుతుంది. అనగా నా యొక్క మరియు శ్రీకృష్ణ భగవానుని ప్రాణాహుతి యొక్క మిళితము.

[లాలాజీ సాహెబు గంగా తీర వాసి, ఫతేఘర్, ఉత్తర ప్రదేశ్.   -  శ్రీ కృష్ణ భగవానులు యమునా తీరవాసి, మధుర. అందుచే వారి 'సమ్మిళిత-శక్తి - గంగా-జముని' అని 'ఆ పవిత్ర నామం' తీసుకోబడినది]

25-10-1944:

గంగా జముని ప్రాణాహుతి అని పేర్కొనడం లో నా ఉద్దేశ్యము రెండు మూలకములూ మిళితముగా వెళుతున్న వనియూ లేక నీవు 'నా మరియు ఆయన - శ్రీ కృష్ణ ప్రభువు ప్రవాహములు' మిళితమై ఉంటాయి అని అనవచ్చు. ప్రపంచమంతయు నీతో తేజ మయం అవుతుంది. దాని ప్రశంస ప్రజలను నీ భౌతిక దేహత్యాగం తర్వాత చేరుతుంది."

29-10-1944:

ఆధ్యాత్మిక పరిస్థితులు, బిందువు మరియు స్పష్టీకరణలు

అజప:

నేను ఎస్.ఎస్.ఎల్.సి. మెట్రిక్ పరీక్షలలో ఉత్తీర్ణుడైన తరువాత నేను ధ్యానమును నిజమైన విధముగ ప్రారంభించితిని. ఆరు మాసముల తరువాత ధ్యానములో నా హృదయము ప్రశాంతమైన దివ్యతేజస్సుతో నిండిపోవుట గమనించితిని. మరియు ఒక తేజోవృక్షము దాని శాఖోపశాఖల నుండి, దాని ఆకుల నుండి కూడా తేజస్సును వెదజల్లుచుండెను. నేను సాధనను కొనసాగించుచుంటిని. మరొక ఆరు మాసముల తరువాత నా హృదయములో ఒక విచిత్రమైన విషయము కనుగొంటిని నా హృదయము "ఓమ్" ను జపించుచుండేను.దీనిని మనము"అజప" అనెదము. అది ఏ విధముగ ప్రారంభమగును? గురువు తన దివ్యశక్తితో దానిని ప్రవేశపెట్టినట్లయిన

అదివెంటనే ప్రారంభమగును. అది అభ్యాసికి అతని అంతట అతనికి వదిలివేసినట్లయిన అది ప్రారంభమగునప్పుడు అతని హృదయమునకు ఒకటి రెండు మార్లు ఒక కుదుపును (అదురుపాటు) యిచ్చును. అది శరీరమంతటప్రతి అణువునందును ప్రారంభమగును. దానిని "అనాహత"అనెదము.

1922,

శాంతి, సంతృప్తి మరియు అశాంతి:

నేను మా గురువు గారు దగ్గరకు వెళ్ళేటప్పటికి ఆయన దగ్గరకు ప్రజలు సాక్షాత్కారము కొరకే వచ్చెడివారు. యిప్పుడు నా దగ్గరకు వచ్చేవారిలో చాలామందికి మనశ్శాంతి మాత్రమే కావలెను. కాల ప్రభావము ఆ విధమైన మార్పును తీసుకువచ్చినది (కాలము ఆవిధముగ మారిపోయినది) అశాంతి ఎల్లెడల అలుముకొనియున్నది. ప్రతి ఒక్కరు మనశ్శాంతి కే ఆరాటపడుచున్నారు. కాని యిక్కడ ఉన్న చిక్కు అంతా ప్రశాంతత అనగా ఏమిటో ఎవరికి తెలియదు. ఒకరు ప్రతిదినము భగవంతుని ఆరాధించుచూ, ఒక రోజు ఆరాధించక పోయినట్లయిన అతనిలో అశాంతి బయలుదేరును. అతని ఆరాధనకు ఆటంకము కలగకపోయినట్లయిన అతనికి సంతృప్తి కలుగును. ప్రజలు సంతృప్తి నే శాంతి అనుకొందురు. అందువలన వారికి శాంతి లేదు. కేవలము సంతృప్తియే. వాస్తవముగ అశాంతి,శాంతి నుండి లేక విరామ స్థితి నుండి వచ్చును. అది దైవత్వములోనికి దాని మార్గమును తొలగికొనిపోవును. శాంతి అను పదార్థము మనకు కావలెను. దానికి అశాంతి అనెడు ఆయుధమును (సాధనమును- పనిముట్టును) ఉపయోగింతుము.అశాంతి నుండి మనము పొందునది శాంతి.అశాంతిదైవత్వము వైపు పురోగమించునట్లు చేయును. ప్రశాంత స్థితి నిద్రాణము (నిద్రకు సంబంధించినది) సంతృప్తి స్థితి చైతన్యము. ప్రశాంతత దాని అంతిమ స్థితి యందు అది శాంతి కాని శాంతి, మరియు సంతృప్తి దాని చివరి దశయందు, స్థూలము భారము, శాంతి భగవంతుని నిశ్శబ్దత వైపు ను తాకును, సంతృప్తి భగవంతుని చైతన్యము వైపు తాకును. నీవు నిజమైన స్థితిని పొందవలెనన్న చైతన్యము ఉండవలెను. సంతృప్తి మానవుని సృష్టి. శాంతి భగవంతుని సృష్టి.

5-4-1928

<u>కామ, క్రోధ, లోభ, మోహము:</u>

భావోద్రేకపు ప్రభావము కొంత చూపినది మిగిలిన స్థితి యధాప్రకారముగానే యుండినది. మనిషి కి ఉద్రేకము కంటే ముఖ్యమైనది మరొకటి ఉండదు. అన్ని మత గ్రంధములలోను యీ ఉద్రేకములను అనేక విధములుగ తెలుపబడినది. దాని అసలు రూపము మరొకటి. శక్తి యొక్క మొదటి కుదుపు ఉద్రేకము. సృష్టికి అవసరమగు సర్వశక్తులతోను అది గర్భితమైయున్నది. అది అత్యున్నతమైన సూక్ష్మబుద్ధి నుండి వచ్చినది. (అవగాహన, వివేకము, మేధ) ఎందువలననగా అది దైవ సంకల్పమునకు చైతన్యము నిచ్చు అంశము. అది మన వంతుకు కూడా వచ్చినది. కాని దాని చక్కదనమును మనము కోల్పోతిమి. ఎందువలననగా దానిని "నేను" వివిధ కోణములలో నుండి చూచితిని. సూక్ష్మబుద్ధి  యొక్క చరమ స్థితికి, ఉద్రేకమునకు యీ రెండింటికి కేంద్రము ఒకటే. దానిని ఎవరు ఏ విధముగును నాశనము చేయలేడు(తుడిచిపెట్టలేరు) ఎందువలననగా అది కార్యోన్ముఖతను ప్రేరేపించును. అది మనిషికి అవసరము. మనిషి బలముతో ఆధ్యాత్మికత వైపు త్రోయబడక పోయినట్లయిన అతను ఆధ్యాత్మిక జీవితములో ప్రవేశింపలేడు.

6-4-1928

కోపము- ఉద్రేకము(కామ-క్రోధములు) దైవ నిర్మితములు, లోభమోహములు మానన నిర్మితములు(లోభము- దురాశ, తనది కాని దాని యందు ప్రగాఢ వాంఛ, మోహము- అనవసర వ్యామోహము) దైవసృష్టి ని ఎవరూ నాశనము చేయలేరు. కాని మనము వాటి ఉధృతమును తగ్గించగలము. నీ సృష్టి ని మాత్రము నీవు నాశనము గావింపుము.  కేంద్రము యొక్క పరిసరముల నుండి శక్తి దిగివచ్చినపుడు అది సృష్టి కార్యమునకు  తోడ్పడినది. సర్వత్ర అపసవ్య చలనముల కారణముగ పదార్థమేర్పడినది. ఆ చలనములు సెకనుకు మూడు లక్షలకు తక్కువ కాకుండా ఉండినది. ఆ చలనములు  అంత ఉధృతము బలమైనవి కాపోయినట్లయిన పదార్థము ఏర్పడి యుండెడిదికాదు. ఆ చలనములు కొంత పదార్థమును ఏర్పరచినవి. ఆ విధముగ ఏర్పడిన పదార్థమే సర్వ సృష్టికి ఆధారమైనది. అచ్చట చలనమున్నది. ఆ చలనము లోపల కూడా చలనమున్నది. యీ చలనములోని చలనములు పరస్పర విరుద్ధములైన ఫలితములను సంభవింపజేసినవి. అది చాలా  ఉధృతమైన చలనము . ఆ ఉధృత చలనము కొంత శక్తిని

సృష్టించినది. ఆ శక్తి చివరకు క్రోధావేశముగ మారినది. ఇవన్నియు మనవంతుకు కూడా వచ్చినవి. విశ్వము యొక్క సంగ్రహ సారాంశమే మానవుడు. చలనములలోని చలనముల వలన పదార్థమేర్పడగా, ఆచలనముల ఉధృత చలనముల వలన జనించిన శక్తి, పదార్థ సంబంధమైన శక్తి ఏర్పడినది. సంకల్పము ఆ పదార్థ సంబంధమైన శక్తి యొక్క లోతులను తాకినప్పుడు ఒక విధమైన చికాకును కలిగించును. ఆ శక్తి తో వినోదించుటకు ప్రయత్నించునపుడు అతను చికాకును అనుభవించును. నిలకడలేని చలనము(unbalanced movement) స్థూలము, మాంద్యము, నిరుత్సాహము అయిన భార స్థితి కి కారణమైనది. ఆ సమత్వసమతుల స్థితికి భంగము కలుగపోయినట్లయిన సృష్టి ఉండెడిది కాదు. ప్రతి ప్రగతికి, అటు పోటులు (ఎగుడు- దిగుడులు) తప్పనిసరి.

9-4-1928

ప్రశ్న: ఆధ్యాత్మికతకు విషం ఏది ?

జవాబు:-క్రోధం.

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> దాని మరింత వివరిస్తూ "క్రోధం వలన ఏ ప్రభావము, వస్తున్నది వ్యవస్థ భారత్వము, పొందుతుంది. మరియు ఒత్తిడి సృజింప బడుతుంది. ఫలితంగా ఆధ్యాత్మికపు నిర్మల (ఫ్రీ) మరియు అత్యంత సూక్ష్మ ప్రవాహం, వ్యవస్థలోనికి చొచ్చుకొని పయనించుటకు, వీచుటకు అవకాశం ఉండదు. మరియు భావం దాని భారము నుండి, విడివడదు. ఇప్పుడు, ప్రశ్న వ్యక్తి ఈ క్రోధం నుండి, విముక్తి పొందటం ఎలా అనేది ?? దానికి నివారణ ఇక్కడ ఉంది. వ్యక్తి తనను తాను గురుదేవులకు వినమృడిగానూ, సేవకుడిగానూ భావించాలి. ఇది నమ్మకము మరియు వ్యక్తి ఆ వినమ్రత మరియు సేవకత్వపు వర్ణము, తన పూర్తి వ్యవస్థలోని ప్రతి గ్రంధిలోనూ చొచ్చుకుని పోయేట్లు అభ్యసించాలి, అనుభూతి చెందాలి. ప్రతి చోట ఈ క్రోధము పై అదుపు ప్రశంసింపబడింది. దుర్వాస మహర్షి, ప్రభు శ్రీ కృష్ణుని అతిధిగా ఉండి, పూర్తి ఆనందంగా వెనుకకు వెళ్ళినట్లు, చెప్ప బడిన సందర్భం విలుపైనట్టిది కాదా ?? ప్రతి చోట శాంత హృదయం ప్రశంసలను పొందింది. మరియు ఆధ్యాత్మిక రంగములో అలాంటి హృదయం అవసరము. ఈ

హృదయం ఎంత సుకుమారమూ మరియు కోమలమూ మరియూ తేలికైనది అనగా చిన్న గాలి తెమ్మెర లోని ప్రవాహ మార్పు కూడా దానిని కదల్చుతుంది ."

06-09-1945:

"జ్ఞానము"

ప్రగాఢమైన ప్రశాంత స్థితి యొక్క అనుభవము కలిగెను. రోజంతయు చాలా సూక్ష్మమైన స్థితి నెలకొనియుండెను. చనిపోవుచున్న స్థితి అనుభవము కంటే బలమైనప్పుడు అది అన్ని గ్రంధులలోను ప్రారంభమగును. అనగా అభ్యాసి తన అస్థిత్వమును (వ్యక్తిత్వమును) పూర్తిగ కోల్పోయి కేంద్ర స్థితిలో సంపూర్ణముగ లీనమైపోయినట్లు దీనియర్థము.

ప్రగాఢ ప్రశాంత స్థితిని బహుశః "జ్ఞానము" అను మాటతో వివరించవచ్చు. మనము "జ్ఞానము" అను మాట ను ఉచ్చరించునపుడు 'జ్ఞ' 'న' శబ్ధ ప్రవాహము మూలాక్షరము నుండి బయలుదేరి చివరి అక్షరము దగ్గర ఆగిపోయినట్లు మనకు తెలుపును. మూలమున ఏదైతే ఉన్నదో, అంత్యమున కూడా అదియే ఉండవలయునని మనకు తెలుపును. నీవు పరమాత్మ (కేవలతత్వము) జ్ఞానముతో సంబంధము కలిగియున్నప్పుడు వేర్వేరు పరిస్థితుల కనుగుణముగ సత్యతత్వము ప్రదర్శితమగును. అందువలన జ్ఞానమనగా ఒక వస్తువు అది ఏమిటి? అందులో ఏమున్నది? ఆ ఉన్నది ఏమిటి? అని తెలిసికొన గోరుటకుద్ధేశింపబడినదే జ్ఞానము కాదు. దైవస్థితిని కలిగియున్నప్పుడు (దైవమును కలిగియున్నపుడు) నిజ యదార్థమును తెలుపును (True Reality) అది నిజయదార్థము యొక్క ప్రభావము వలన సృష్టింపబడిన చలనముల యొక్క ఒకానొక నృత్యము అందులో వివిధ దశలు కలవు. వాటిని "అనంతయాత్ర" పుస్తకములో వివరించితిని. క్లుప్తముగా జ్ఞాన మనగా తెలుసుకొనుట కాదు. అనుభవించుట. ఇది జ్ఞానము, చైతన్యము ఒకటియే అయినప్పుడు సంభవించు స్థితి (ఒక్కటే ఐనప్పుడు) దైవము ఆయన పరిధి లో ప్రదర్శించిన దానినే మనము మన పరిధిలో ఆయన శక్తి తో ప్రదర్శింతుము.

నిజము చెప్పవలెనన్న దాని శిఖరగ్ర స్థితిలో అది ప్రళయము. ప్రళయకాలమందు ఒక్క భగవంతుడు తప్ప మరేమి మిగులదు. భగవంతుడు ఆయన పరిధి లో ఆయన కేవలము మనము

మన పరిధిలో మనము కేవలము. ఆయన కేవలము ఆయన పరిపూర్ణ సమగ్ర కేవలతత్వము జ్ఞానము ఉపరితమున కదలాడును(Swims). యదార్ధము ఆధారము నందు పనిచేయును(at the base) అందువలన యదార్ధమే ఏకైక జ్ఞానము. అందువలన మనము యదార్ధమును పొందునపుడు దాని ఎరుక మనకు కలుగును. యదార్ధము యదార్ధతత్వము ఐనప్పుడు (Real becomes Reality) జ్ఞానము నొసంగును. బయట కూడా యదార్ధమే అయినప్పుడు అదియే జ్ఞానము.

14.4.1928

<u>సూరత్ (పరిస్థితి):</u>

సంవత్సరముల సాధన తరువాత ధ్యానము గంభీరమైనప్పుడు ఆలోచన ఊర్ధ్వముఖముగ ప్రయాణించుచున్నప్పుడు " నా అంతట నేనే శక్తిని" అని భావించుచు ఒకానొక దశను చేరుకొనును. అది సురత్ దివ్య దృశ్యములతో తటస్థ పడినప్పుడు సంభవించును. అది దాని స్వభావము ను వీడి దైవ స్వభావమును సంతరించు కొనును. అచ్చట సాధకుడు "నేనేబ్రహ్మాను" అని భావంచుట ప్రారంభించును. సురత్ కు అర్థము చెప్పెదను. ఆలోచన అత్మతో సంబంధమేర్పడినప్పుడు మూడవది ఒక కాంతి కణము(Spark ) వెలువడును. ఇది సురత్ అనబడును. ఇది ఉన్నత స్థితులను చేర్చును. (అత్యంతఉన్నత స్థితులను ) . ఆలోచనలు వెనుకబడిపోవును. దైవ పరిధిలో ఆలోచన లకు తావులేదు.

కొంతకాలము తరువాత సురత్ ముందుకు సాగిన తరువాత దైవ లక్షణములను సంభవించజేయును. నేను అనునది తుడిచి పేయబడినది. అందువలన సాధకుడు సహజముగనే మరికొంత ముందుకు సాగును. ప్రతి ఒక్క అడుగు పురోగమనము మరికొంత అధికపు దైవత్వమును గొని వచ్చును. అందువలన అతని ఆలోచనలో దైవత్వమే మెలగుచుండును. అప్పుడు దైవము యొక్క గొప్పతనమును అనుభవించుట ప్రారంభమగును. అతని మనసుకూడ అందులకు శిక్షణ పొందినది. అచ్చట అతను "సర్వము ఆయన నుండియే" అను భావమును పెంపొందించు కొనును. దానికి ఒక అడుగు వెనుకకు పేసిన భగవంతుని లక్షణములో ఒక భాగమైన "అంతయు బ్రహ్మమే" అనునది తెలుపబడును. యిది తాను యదార్ధముతో నిండిపోవుట, దాని

ఆవల స్థితికి మధ్యస్థమైనదాని ప్రభావము. అంతయు భగవంతుని నుండియే అను అనుభవమును పొందును.

ఈ దశలన్నియు పూర్తి అయిన పిమ్మట సాధకుడు ముందు చెప్పబడిన వాటన్నిటికి అతీతమైన వాడిని అని భవించును. ఆ విధముగ బ్రహ్మ యొక్క నిజస్థితి, తన యొక్క నిజస్థితి తెలుసుకొనుట ప్రారంభించును. అన్నిటిని అధిగమించి వాటికి అతీతముగ వెళ్ళుట అనునది నిశ్శబ్ధము. అప్పుడు నిశ్శబ్ధము కూడ నిశ్శబ్ధమగును.

4-8-1928

<u>చెవిటి మూగస్థితి</u>

<u>చెవిటి మూగస్థితి</u> : నీ స్వీయ స్వభావములో నీవు వినోదించుచున్నావు. (నీలో నీవే ఆనందించున్నావు) నీ మూలమును నీవు స్పృశించుచున్నావు. ( నీ రహస్యముతో నీకు సంబంధమేర్పడినదని అర్ధము) నీ ఇంద్రియములకు నీవు పూర్తిగ దూరమైతివి (యింద్రియాతీతుడవు) ఇది సాధకుడు తన పరిమిత పరిధులను అధిగమించునపుడు సంభవించుస్థితి. యిది శాశ్వతమైన స్థితి కాదు. దీని కంటే అది చాలా ఉన్నతమైన స్థితి. అది మార్పులేని స్థితి. అది మన స్వాతంత్ర్య పురోగమనము లో మోక్ష గమనములో) సంభవించును. ఇది సర్వ కార్యకలాపముల అంతము.

Dec. 1928,

భక్తి :

ఆలోచన అనునది యధార్థమునకు త్రుప్పు (పొర) . పదములకు (మాటలకు) మూలము ఆలోచనయే. ఆలోచనలు పవిత్రమైనపైన, మాటలు కూడా పవిత్రము ప్రభావము కలవి యగును.

భక్తి : ఏమి చేయుచున్నది, ఎందుకు చేయుచున్నది. ఏ మాత్రము ఎరుక లేకుండా పరమాత్మ వెల్లువలో తల మునకలగుట భక్తి (Lashing in the wave of Divine). తన ఎరుక తనకు తెలియకుండుట దాని ప్రయత్నము. ఏ మాత్రము ఎరుక లోనికి రాకుండ ఉండునది, అత్యంత ఉన్నత శ్రేణికి చెందిన భక్తి.

14-1-1929,

అహంకారము

అహంకారము ప్రస్తుత పూర్వకవులందరి వలనను నిందింపబడినది. అహంకారము సర్వ కాలముల యందు చైతన్యము చలనము చేకూర్చును. నీవు ఒక పనిని చేయుట కవసర మైన శక్తి నీకున్నదని అహంకారము గుర్తు చేయును. కాని అహంకారము ఆత్మ సంబంధమైన దానిగ భావించుటకు బదులు శరీర సంబంధమైన దానిగ భావించెదము(నేను , శరీరము అని భావించెదము). నేను అత్మకు సంబంధించినదని భావించము) . నేను అనునది (అహంకారము) దైవసృష్టి దానిని నీవు నాశనము చేయలేవు. నీవు దానిని మార్పు చేయవలెను

ఒక వ్యక్తి విపరీతమైన ధనమును కలిగి, దానికి అతను గర్వించుచున్నాడనిఅనుకొనుము. అతను ఏమీ పాపము చేయలేదు. అతని గర్వభావము ఎవరికి హాని కలిగించదు.దాని ఫలితము అతని వివేకము మందగించును.

1929,

సంవేదన

ఒక సాధకుడు తన మోక్ష మార్గములో త్రికుటిని చేరినప్పుడు అటువంటి పరిస్థితులు సంభవంచును. అక్కడికి చేరిన తరువాత అభ్యాసికి కలిగిన అనుభవములు : సూర్యుడు ప్రకాశించుచున్నప్పుడు కూడా చీకటి ఆవరించియుండుట అనుభవము కలుగును. [27-2-1929,

అనాహత్:

అనాహత్: అది దివ్య గోళముల గానము (గోళముల గీత) విశ్వములో శాశ్వతమైన శబ్ధమొకటి కలదు. అది ఎవరికి వినబడదు. అది కేవలము దైవానుగ్రహము వలన అంతర అనుభవశక్తిని పొందిన వారికే అది వినబడును. అదియే అనహత్ అజపము.

మనము హృదయము మీద ధ్యానము చేయుదుము. ధ్యానములో మనము సహజముగనే అంతరాంత రాళములలోనికి లోలోతుగ సహజ స్పందనము ‘ఓమ్’ వినపడు వరకు పోయెదము.

అది సాధకుడు ఊర్ధ్వమును -- పై దానిని స్పృశించు చున్నాడను దానికి సూచన. చివరకు అది తన సహజ స్వభావమును అవగతము చేయును. హృదయములో అజప అనుభవము కలిగినప్పుడు అది శరీరమంతయు వ్యాపించును. గ్రంథుల వద్ద దాని ప్రత్యేక ప్రభావము చూపును. అది నఖశిఖ పర్యంతము శరీర నిర్మాణము నందంతయు దాని అనుభవము కలుగును. అనహత్ నిజముగా సాధకుడు తన యాత్రలో త్రికుటిలో ప్రవేశించినపుడు అతని గురువు ఆయన శక్తి తో ప్రబల విధముగ అతనిని నింపినట్లయిన అది ప్రారంభమగును. సాధకుడు త్రికుటిలో ప్రవేశించినప్పటికి అనహత్ ప్రారంభము కాక పోయినట్లయిన దానిని ప్రారంభించుట గురువు యొక్క విధి. త్రికుటిలో ప్రవేశించుట అనహత్ ప్రారంభగుటకు

పరిపక్వ సమయము (తగిన సమయము) అనహత్ ను అంతకు పూర్వమే ప్రారంభించవచ్చును. కాని అది గురువే నిర్ణయించవలెను.

3-11-1929,

షాట్-ఎ-ఖాదిర్- మహారాత్రి

షాట్-ఎ-ఖాదిర్ దీనిని భాషాపరంగా అనువదించ వలెనన్న మహారాత్రియని అనువదించవలెను. రమ్జాన్ సమయములో ఇది వచ్చును. యీ రాత్రి భగవంతుడిని స్మరించినట్లయిన సహస్ర రాత్రులు భగవంతుడిని స్మరించిన ఫలితము వచ్చును. యీ మాటను, ఉర్దూ, పర్షియన్ భాషలలో ఆధ్యాత్మికపరంగా , ఉపయోగింతురు.

4-2-1930,

"సమాధి"

మేధావులు సమాధికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చిరి. అది సర్వ కార్యకలాపముల లక్ష్యమని కూడా కొందరు పేర్కొనిరి. వారు సత్యతత్వమును గమనించలేదు. మనము "సత్యము" అని పలికిన ప్రవాహము సున్నితము, మృదువుగ ఉండును. కాని మనము "సమాధి" అని పలికిన "ధి అను దానిలో ఒత్తిడి ఉన్నది. అనగా ఆ మాటలోనే హెచ్చు తగ్గులు, ఎగుడు దిగుడులు ఉన్నవి. ప్రకృతిలో హెచ్చు తగ్గులులేవు. ఈదుట మునుగుట అనునవి వేర్వేరు విషయములు. నదిలో ఈదుట మనకు

తెలుసు. నేలమీద ఈదుట మనము మొదట నేర్చు కొనవలెను. ఆ తరువాత మునుగుట, నీవు సమాధి స్థితిలో నీటిలో మునగవలెనన్న 'ధీ'లో నున్న హెచ్చు తగ్గులు నీవు పూర్తిగా మునుగుటకు వీలు పడనీయదు. నా పద్ధతిలో సమాధి అను మాటకు అర్ధమిచ్చెదను. దానిని యీ విధముగా చెప్పగలను. "సమ+ఆధి" సమ అనగా సమతులము - సమస్థితి (Balanced) "ఆది" మొదట ఉన్న అనగా మొదట ఆదిలో ఉన్న పరిస్థితి. ఆ పరిస్థితి మనము యిక్కడికి మొట్ట మొదటి సారిగ వచ్చినపుడు అని అర్ధము. యిప్పుడు దానిని ఉపయోగించుటకు మనము "ఆధి" అను మాటను "సమ" అను మాటకు అతికించవలయును. మనము యీ విషయమును కూడా మన ప్రయత్నమునకు లాభదాయకముగ చేసితిమి. అందువలన "ఆధి" "సమ" స్థితికి పోవుటకు సాధన మగును (Instrument)

ఇప్పుడు నా అనుభవమును తెలిపెదను. అది మనిషి తిమ్మరెక్కిన స్థితిలో మేల్కొనుట. వంటిది. యీ తిమ్మిరి స్థితి తెరవెనుకనుండును మరియు కార్యక్రమము నిరాటంకముగ కొనసాగును. మరొక మాటలో అది స్పృహలేని స్థితిలో స్పృహ యిట్టి స్థితిలో ఉండిన వ్యక్తి దైవకార్యమును తన స్వీయ కార్యమును (ప్రాపంచిక వ్యవహారమును) అత్యంత చాక చక్యముగ నిర్వర్తించగలడు. నా అభిప్రాయములో యీ స్థితి కొరకు దేవతలు కూడా ఆరాటపడెదరు. కాని అది మానవుల వంతుకు మాత్రమే దక్కును దానికి పైన ఏమి ఉన్నది, దానిని కేవలము మౌనము మాత్రమే వర్ణించగలదు. దాని తరువాత ఒకటి ఉన్నది. దానికి నేను మౌనము (నిశ్శబ్దము Silence) అను మాటను ఉపయోగించిన్లట్లయిన అది "సత్యవస్తువు" నకు అపచారము అగును (ధూషణ). ఆకలిలో మరణించుట దైవత్వము కాదు.

24-3-1931

<u>గురువులో పూర్తి శోషణం</u>

మా గురువు గారు మహా సమాధిలోనికి వెళ్ళిరి. 1931 ఆగష్టు 15 ఉదయము నాలోపల, బయట, సర్వమూ ఒక అత్యంత ఉధృతమైన శక్తిని మా గురువు గారు నాకు అనుగ్రహించిరి (ప్రసాదించిరి) మా గురువుగారు ౧౯౩౧ ఆగష్టు ౧౪ రాత్రి మహా సమాధిలోనికి వెళ్ళిరి. (మహా సమాధిలో ప్రవేశించిరి) కాని ఆ విషయము అప్పటికి యింకనూ నాకు తెలియదు

(తెలుపబడలేదు) యిది సమర్ధులైన యోగులు తమ శక్తిని బదిలీ చేయుటకు (యితరులకు అప్పగించుటకు) సామన్యముగా అనుసరించు పద్ధతి. యీ ప్రక్రియ నిజముగ మా గురువుగారు నాలో లయము పొందుటయే ( లీనమగుట).

సాయంత్రము నా ఉద్యోగము నుండి యింటికి తిరిగి వచ్చుసరికి మా సోదరి (బాంధవ్యముద్వారా Cousin) మా గురువు గారు పరమపదించిన విచారకర వార్తను తెలిపినది. అది నాకు భయంకరమైన గుండె పగిలిపోవునంతగ తల్లడిల్లిపోవునట్లు చేసినది. నాలో ఆ విపరీత ఘాతము యొక్క ముద్ర సంవత్సరముల తరబడి నిలిచిపోయినది అది యిప్పుడు కొంచెము తక్కువగ యింకనూ ఉన్నది. నా సంతాపము తెలియజేయుటకు వెళ్ళుటకు ఉద్యోగము నుండి సెలవు తీసుకొంటిని నాకు విరేచనములు పట్టుకున్నవి. సెలవు కాలమంతా ఆ వ్యాధితోనే గడిచిపోయినది. దానిని చివరకు కలరా అని తేల్చిరి. ఆ తరువాత ఆ విరేచనములు కొన్ని నెలలు పాటు కొనసాగినవి. కలరా నుండి కోలుకున్న తరువాత ఒక రోజు ఆయనను ఉదయము ౭ గంటలకు కలలో చూచితిని. "విరేచనముల పరిస్థితి ఎట్లు ఉన్నది?" అని నన్ను ఆయన ప్రశ్నించిరి. "అది యింకనూ కొనసాగుచున్నదని" జవాబిచ్చితిని. అల్లోపతి వైద్యమును నిలిపివేయమని ఆయన చెప్పిరి. ఆరోజుననే దానిని నిలిపివేసితిని. ఆ తరువాతనే "ఆధ్యాత్మిక స్థితి ఎట్లు ఉన్నది?" అని ప్రశ్నించిరి. "అది మీకే బాగుగ తెలియును" అని జవాబిచ్చితిని. అది ఆయన బాధ్యత అని ఉద్దేశ్యము. "అటులనా?" "అవును ప్రభూ!" అప్పుడు ఆయన నాకు ఒక ప్రాణాహుతి కుదుపును యిచ్చిరి (jerk) అప్పుడు నా శరీర మంతయు నఖశిఖపర్యంతము ఆధ్యాత్మిక శక్తితో నింపి వేయుటకు సిద్ధముగానున్నది. గుండెలో విపరీతమైన బాధకలిగినది. మూడవ కుదుపు యిచ్చి యుండినట్లయిన నా జీవితము పరిసమాప్తి అయి ఉండేది.(అంతమొంది-యుండెడిది) యీ ఉద్దేశ్యముతోనే (యిందు కొరకే యీ కోరికతోనే) పూర్వపు ఋషులు సంవత్సరముల కొలది అడవులలో ప్రాయశ్చితామునుభవించెడివారు. వారు ఆధ్యాత్మిక దైవీ పీఠము మీద వారి సర్వస్వమూ త్యాగము చేయుచుండిరి. అందువలన ఆయనను ప్రాణాహుతిని నిలిపివేయమని కోరుట నాకు సబబు కాదు.(మర్యాదకాదు) దీనికొరకే నేను అప్పుడు మా గురువుగారి చెంతచేరినది. దానినిప్పుడు నేను మూల్యము లేకుండగానే (ఊరకనే) పొందుచున్నాను. కాని నేను

దానిని మరొక విధముగ వ్యక్తము చేసితిని. "ఓ ప్రభూ నేను మరణించిననూ లక్ష్య పెట్టను. " ఇది వినగానే ఆయన కలవరము చెంది (ఉలికిపడి) ప్రాణాహుతిని నిలిపివేసెను.

యిప్పుడు ఆ ప్రాణాహుతి ప్రభావమును. యిచ్చుట వివరించెదను. చాలా రోజులపాటు ఆయన నా శరీరపు ప్రతి రంధ్రములోను ప్రతి అణువులోను నివసించి యుండుట నేను అనుభవించితిని (కనుగొంటిని)అది కొతకాలము సాగినది. యిది చాలా అత్యున్నతమైన వృద్ధి చెందిన ఆధ్యాత్మిక స్థితి. దాని కొరకు యోగులు ఎంతో ఆరాటపడెదరు(తీవ్రముగ కోరుకొందురు) అది గురువుగారిలో పరిపూర్ణమైన నిమగ్నతను (లయమును) సూచించును.

15-8-1931,

ధ్యాన సమయములో నా అంతరానుభవములో మరొక మార్పు ఏమన, భగవంతుడి భావము పోయి ఆ స్థానములో మా గురువుగారి ఏకైక భావము చోటు చేసుకొనినది.

నాకు సంబంధించినంతవరకు నాకు మా గురువుగారు తప్ప మరి వేరు భగవంతుడు లేదు. యీ క్రింది మాటలలో మా గురువుగారు ఆయన శరీరము వదలిన తరువాత కలలో చెప్పిన స్థితిని చేరువరకు సర్వయితర విషయములను ప్రక్కకు పెట్టి నేను దానితో కొనసాగితిని. "నేను నీవైతిని నీవు నేనయితిని" ఇప్పుడు నేను, నీవు వేర్వురు అని ఎవరూ చెప్పలేరు.

15-8-1931,

<u>“జీవన్మృతుడు”</u>

<u>మరణము</u> : నా “రాజయోగ ప్రభావము గ్రంధములో “జీవన్మృతుడు”అను మాటను ఉపయోగించితిని. సాధకుడు లయ స్థితిలో లయమైనప్పుడు వచ్చుస్థితి యిది. (ఫణాయే ఫనాశా) యీ స్థితులను వ్యతిరేక మార్గములో బాగుగ వ్యక్తము చేయవచ్చును. లోకాచార పద్ధతిలో (ప్రాపంచిక) నా అభిప్రాయ మిచ్చెదను. గత సంస్కారములు చాల ఉధృతమైనప్పుడు ప్రకృతి సంస్కారముల అనుభవముల నుండి విశ్రాంతి కలిగించుటకు మరణమును సంభవింప చేయును. అందు వలన మానవుడు తరువాత జన్మలో కర్మ ఫలితములను అనుభవించుటకు కొత్త రూపముతో నూతనముగ ఉండును. ఇప్పుడు జీవితపు ఆధ్యాత్మిక ప్రమాణములకు వచ్చేదము

యిక్కడ మరణమనగా మనస్సు యొక్క విసకృతస్థితి (సర్వము మరచిపోవుట జ్ఞప్తిలేక జ్ఞానము లేని స్థితి) అచ్చట ఉన్న ప్రతి విషయమును నిరాకరించును. అది ఏ విధముగ జరుగును అనే విషయము నేను నా పద్ధతిలో చెప్పుచున్నాను. మనస్సు యొక్క స్వభావము - దానిలోనికి వచ్చు ప్రతి విషయమును అది బయటికి త్రోసి వేయును. అందువలననే మనిషి ఎల్లప్పుడు ఆలోచనల తోపిడికి గురియగును. ఆలోచనలు అనునవి గాలిలోని దుమ్ము లాంటివి. అవి గాలిలో ఎగురునే గాని భవనములను నిర్మించలేవు. ఎందు వలననగా వాటిలో శక్తి లేదు. వాటికి నీవు శక్తి యిచ్చి నట్లయిన అవి చెదపుట్టవలె బలవంతమగును. ప్రతి వ్యక్తికి ఒక జీవితములోని జీవితమనగా అది చివరగా దాని సారాంశములో లయము పొందునది. (జీవితములోని జీవితము యొక్క సారాంశముతో లయము పొందుట).

మనకు వయసు పెరుగు కొలది మన విశ్రాంతిని ఊయలలోనే మరచి పోవుదుము. అదే విధముగ మనము ఆధ్యాతికములో కూడ ఉన్నత స్థితులకు పురోగమించు నపుడు మనమొక నూతన విశ్రాంతి పూరితమగు స్థితిలో ప్రవేశింతుము. ఆ స్థితిని మనము ఊహించలేము ఎందువలననగా విశ్రాంతిభావము అచ్చట ఉన్నది. మరియు మనకు విశ్రాంతి భావము మనసులోనికి రాగానే మనకు మంచము, దిండు గుర్తుకు వచ్చును. అది యించు మించు కృత్రిమమైన దగును. కృత్రిమత అనునది మనము పరస్పర విరుద్ధ భావములు (అనగా - అవును - కాదు - ధన - ఋణాత్మక భావములు)ల నుండి విముక్తి పొందినపుడు మాత్రమే తొలగి పోవును. (వైదొలగును) వ్యతిరేక భావమందు (negative) నీవు కొంత కోల్పోవుదువు. అనుకూల భావమందు (positive) నీవుకొంత పొందుదువు. అందువలన కోల్పోవుట, పొందుట అనునవి ఉన్నంత కాలమునీవు మాయతో అనుసంధింపబడియున్నావు. (ఐక్యమయి ఉన్నావు).

మనము విరామ స్థితిని, అవిరామ స్థితిగను, అవిరామస్థితిని, విరామ స్థితిగను పేరిడప్పుడు మనము అవిరామ స్థితిలో ఉన్నప్పుడు మనము విశ్రాంతిలో అనగా విరామ స్థితిలో ఉన్నాము అని చెప్పెదము. కాని దీని కొరకు ప్రతి ఒక్కరు విరామ, అవిరామముల రెండింటిని చవి చూడవలయును. ఇది నిజముగ ఆలోచన యొక్క గంభీరత(లోతు) మీద ఆధారపడియుండును. ప్రతి ఆలోచన యొక్క ఆధారము చివరకు సత్యతత్వమే. మన కోరికలన్నిటికి శక్తిని యిచ్చునది ఆ

సత్యతత్వమే. మనము శక్తిని గురించి మాత్రమే ప్రధానముగ ఆలోచించెదము కాని ఆ శక్తికిఆధారమును గురించి ఆలోచించము. యిదియే అసలు విచారకరమైన విషయము. అందువలన మనము మంచిపనుల కన్న చెడు పనులనే ఎక్కువ చేయుదుము . నిజమైన శీలము దైవత్వములోనే ఏర్పడును.(saintliness) దుఃఖము సగము నివారణ అయిపోవును. నిజమైన దుఃఖము మనము దుఃఖించనిదే (మనము దేని గురించి దుఃఖించమో అదియే నిజమైన దుఃఖము - అనగా మనము నిజముగ దుఃఖించవలసినది - భగవంతుని చేరుకొనుట కొరకు).

హిందూ దేశము యొక్క ఆధ్యాత్మిక చరిత్ర మనకు చెప్పు విషయము- హిందూ దేశములోని ఋషులు ప్రపంచములోని దుఃఖముల నన్నింటిని తమకే ప్రసాదించమని భగవంతుని ప్రార్ధించిరి. అందువలన మిగిలిన మానవాళి దుఃఖము నుండి విముక్తులగుదురు. సాధారణముగ ప్రజలు ఆధ్యాత్మిక పద్దతులను దుఃఖముల నుండి విముక్తి పొందుటకు అవలంబింతురు. ఋషులు వారు ఆనందించుటకుకాక, వారి వలన యితరులు ఆనందమును పొందవలెను అని నా అభిప్రాయము. మూలమందు దుఃఖము శాంతి రెండూ ఒకటే (బాధ, ఆనందము, మూలమందు ఒకటే) నేను విదేశములకు వెళ్ళినపుడు నాకు చాలా ఆశ్చర్యమును కలిగించిన విషయము ఏమంటే అక్కడి ప్రజలు శాంతి కొరకు ప్రాకులాడుచున్నారు (Hankering after piece)వారికి శాంతి ముందున్నది తెలుసును కాని శాంతికి తరువాత ఏమున్నదో తెలిసికొనుటకు ప్రయత్నించరు. ఎవరైన దీని వివరణ గురించి అడిగి నట్లయితే శాంతి కాని శాంతి నిజమైన శాంతి యని నిర్భయముగ చెప్పగలను అది దైవమునకు దగ్గరగ ఉండునది. శాంతి తరువాత యదార్ధము - సత్యతత్వము. అది ఎంతో ప్రియము తనలో నిన్ను యిముడ్చుకొన గలిగినది. మనము ఊయలతో ప్రారంభింతుము. సమాధితో విశ్రమింతుము (grace) యిది మానవ జీవిత సమగ్ర చిత్రము.

1942లో మా పూజ్యగురువుల కల వచ్చినది. అందులో ఆయన చెప్పినది ప్రజలు ధనము కొరకు ప్రాకులాడెదరు. వారు నన్ను ఆధారముగ తీసుకొననిచో వారు ఏమి చేయలేరు. మా గురువు గారు ఒక ధ్యాన పద్దతిని వివరించిరి. యీ విధమైన ధ్యానమును శరీరము యొక్క ఎరుక పూర్తిగా పోయిన తరువాత, ఆత్మ ఎరుక ప్రారంభమైన పిమ్మట మాత్రమే చేయవలెను. యీ విధమైన ధ్యానమును ఆత్మ అనే భావనను తొలగించుట ద్వారా పనిచేయును ఈ ఆత్మ భావము కూడా

తప్పని సరిగ తొలగిపోవుట మంచిది. అది మన మంచి కొరకే. అది అవసరము. ఆధ్యాత్మిక చరిత్రలో (మొదటి సారిగ శరీరభావము ఆత్మ భావము రెండూ తొలగి పోవలెనని) నా అనుభవమునకు వచ్చినది. ఆ తరువాత ఎరుక యొక్క ఎరుక కూడ వీడ్కోలు చెప్పవలయును. యీ భావము “రాజయోగ ప్రభావములో” నేను వ్యక్తము చేసితిని. భౌతిక శాస్త్ర ప్రపంచము నా అభిప్రాయముతో ఏకీభవించక పోవచ్చు. ఎందువలననగా యిది పదార్థమునకు అతీతము, శాస్త్రము దానిని విశదీకరించలేదు. నిజమైన మనఃశాస్త్రము మనలకు ఆవలనే, సత్యతత్వము దానికి అతీతము యింకను ఆవలనే.

ప్రజలు దీనిని సాధారణముగ అస్పష్టమైన, (సందేహాత్మకమైన) సందేశము అని అందురు. అందులో నూతనత్వమున్నది కాని పుష్కలత లేదు. (richness) వారికి ధనమున్నపుడు వారు ధనవంతులు. వారికి ధనము లేనప్పుడు వారుపేదవారు. ఇదియే అసలు సందేహాస్పదమైన అస్పష్ట ద్వందార్ధ విషయము. ఎందువలననగా యీ రెండింటికి నిజమైన సంబంధము వారికి అర్థము కాదు. రెండూ ఒకే ఒక తల్లి నుండి వచ్చినవి. అందువలన యీ రెండింటి కంటే తల్లి ముఖ్యము.

28-11-1932,

<u>మార్పు ప్రకృతి యొక్క  సార్వత్రిక ధర్మము</u>

ప్రకృతి యొక్క  సార్వత్రిక ధర్మము ప్రకారముగ మార్పు తప్పనిసరి. మనము యీ రోజు చూచినది. రేపు మరొకటిగ ఉండును బేధము చాల స్వల్పము కావచ్చు. రాత్రి తరువాత పగలు వచ్చును. ప్రతి మార్పు ఏదో ఒక ఫలితము నిచ్చును. మార్పే కనుక లేకపోయినట్లయిన ప్రాధమిక సూత్రమే లేదు. ప్రాధమిక సూత్రమే లేకుంటే (సమగ్ర, సంపూర్ణ, స్వతంత్ర) మూలతత్వమే లేదు. మార్పు యొక్క విధానము ద్వారానే ప్రపంచములోని ప్రతి విషయము ఫలితమును యిచ్చును. ఒక కవి యీ విధముగ చెప్పెను..

భూమ్యాకాశములు రెండూ ఉండిన.

అణువు తప్పక ప్రకాశించి తీరును.

నిజముగ విప్లవము (సమగ్ర పరిణామము-మౌలికమైన మార్పు) సర్వతోముఖమైన అభివృద్ధికి మూల కారణము. ఒక ఉద్యమము పెరుగుదలకు అవకాశమిచ్చును. పెరుగుదల వలన ఉద్యమము నిలిచిపోవును.

18-9-44

***<u>బిందువు వద్ద లయ అవస్థ స్థితి</u>***

మొదటి బిందువు వద్ద (హృదయ)

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "హృదయ బిందువు వద్ద లయ అవస్థ అనేది తనను తాను కోల్పోయే స్థితి నిరంతరం ఉండిపోవాలి, మనసులో భావనలు వస్తున్నప్పటికీ. లోనికి వచ్చే ఆలోచనలు ఎడల విముఖత ఉంటుంది. లయత్వం లేక తనను తాను కోల్పోవడం అనేది వివిధ రూపాల్లో ఉంటుంది. ప్రతి స్థితిలోనూ అది ఉంటుంది. కానీ ఒకదానికి మరొకదానికి భేదము ఉంటుంది. స్వీయ మరపు తనను తాను కోల్పోవడం యొక్క మొదటి రూపము హృదయ-క్షిప్తము(heart resolution) అని పిలవబడుతుంది. వ్యక్తిత్వములోని అనాలోచిత అసంకల్పిత భాగములోని కోరికల పోరాటము ఆపివేయబడుతుంది. ఇది సాధారణ జీవితంలో నిమ్న ప్రవృత్తుల వలన కలిగే భారము నుండి విముక్తి కలుగగా వచ్చే స్థితి."

01-07-1944

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "నీవు ఏమి ఆశ్చర్యకరమైన భావన రూపొందించావు?!! నీ హృదయపు యాత్ర ఇప్పటికే ముగించ బడినది. మొదటి ఆనంద స్థితి యొక్క దశ ఆదర్శ ఏకాగ్రత చిత్తాన్ని కలిగి ఉంటుంది. రెండవ దశ శాశ్వత సన్నిధానం. లక్ష్య వస్తువు ముందు ఉండటం అనగా జీవిత పరమార్థం లేక గమ్యము అనగా భగవానుడు లేక దైవ సాక్షాత్కారము. ఇది సాధారణ ఆనందము కాదు. మూడవ దశ దీని సూక్ష్మ సారం. దీని తర్వాత యాత్ర మొదలై ఎన్నో విషయాలు వెల్లడి చేయబడటం జరుగుతుంది. దీని కంటే అతీతమైనది అనుభవ పూర్వకంగా తెలుసుకోవలసిందే కాని అనుభూతి పూర్వకంగా కాదు. అంతే కాక దానిని మాటల ద్వారా వ్యక్తీకరించడం సాధ్యపడదు !

21-07-1944:

ఆత్మ బిందువు వద్ద:

ఆత్మ బిందుపైన రెండవ బిందువు వద్ద పైన చెప్పబడిన వన్నియు భావనా రూపంలో సూక్ష్మంగా ఊహ్ మాత్రంగా ఉంటాయి. అనుభూతి పరమైన ఉత్సాహము వదిలి వేయబడుతుంది. సర్వత్రా ఓ విధమైన తేలిక స్థితి అనుభూత మవుతుంది. చురుకుదనాన్ని ఇష్టపడే ప్రవృత్తి వృద్ధి చెందుతుంది. ఆకర్షణీయం వైపు మొగ్గు మాయ మవుతుంది. సరళత నెలకొనడం ఆరంభమ వుతుంది. ఎంత అని చెప్పను వర్ణించను. ఇది అంతా అనుభూతికి చెందినది.

21-07-1944:

వినమ్రత స్థితి

పూజ్యగౌరవనీయులైన ఆదేశము కొనసాగింది: వినమ్రత నీవు అనుసరించేది ధృవాధిపతి కి అతీతమైనది. అట్టి వినమ్రత స్థితి సృష్టించబడటంలో ధైర్యం ఆత్మవిశ్వాసం కొంత సన్నగిల్లుతుంది. అయినా నిస్సందేహముగా వ్యక్తి ఆ స్థితికి వచ్చి తీరాలి. మన సహచరులలో నీతో పోల్చుటకై దివ్య రహస్యములు వెల్లడి చేయబడే దశ వరకు ఎవ్వరూ ప్రసాదింపబడినవారు లేరు.

నీవు ఏ పని అయితే నాకు సమర్పిస్తావో దానికి నేను బాధ్యుడినయి ఉంటాను. ( పూజ్యగౌరవనీయులైన లాలాజీ)

23-06-1944:

ఆధ్యాత్మికతలో నిరాశ

“గమ్యానికి చేరవలసిన జిజ్ఞాసువులు తరచుగా ఎదుర్కొనే విషయం మరొకటి ఉంది. వారు ఒక విధమైన నిరాశ, నిస్పృహను అనుభూతి చెందుతారు. ఈ దశలో తరచుగా ప్రజలు తరచుగా తమ సాధనా ధ్యానమునకు వీడ్కోలు చెబుతారు. దీనికి గురువు యొక్క రూపం పైన ధ్యానించుట నిగ్గుతేల్చిన చికిత్స. మన వర్గంలో ఈ దశకు వచ్చినప్పుడు ప్రజలు చాలా వరకు సాధన వదిలేస్తారు. ఎప్పుడు హృదయపు స్థితి వృద్ధి చెందుతూ ఉండి సత్- తత్వపు స్థితి ప్రభావము దానిలోనికి అవతరణ ఆరంభమవుతుందో అప్పుడు ఈ దశ సృష్టింప బడుతుంది. సూక్ష్మత పెంపొందడం ఆరంభమవుతుంది. మత్తు వెనుకంజ వేయడం ప్రారంభమవుతుంది. ఎప్పుడు ఈ స్థితి

మొదలవుతుందో అప్పుడు అందులో ఆనందమయ ఉత్సాహం పెంపొందించాలి. అప్పుడు జిజ్ఞాసువు ఈ లోపాన్ని అనుభూతి చెందడు. నిజానికి ఇది లోటు కాదు. ఎప్పుడు ఈ దశ వృద్ధి చెందడం ఆరంభ మవుతుందో అప్పుడు దాదాపు ప్రజలు నా మోమును చూసే సహనాన్ని కూడా కోల్పోవడం జరుగుతుంది. ఎవరు నీవద్దకు శిక్షణకై వస్తారో ప్రాణాహుతి నీనుండి పొందుతారో వారు ఈ దశ లోనికి అడుగు పెట్టాలి కానీ ఫిర్యాదు చేయడం ఆరంభించేంత అభివృద్ధి చెందక దానికే నిన్ను తృణీకరించడం చేయకుండా ఉండేందుకు నేను నీకు ఆశీస్సులు అందజేస్తున్నాను. ఈ దశలో నీలో ఉన్నది పథకం గోచరించింది. కానీ నీవు ఎన్నడూ ఫిర్యాదును వృద్ధి చేసుకోలేదు. నిజానికి ఏం వ్యక్తులలో అయితే ఆధ్యాత్మిక ప్రవృత్తులు తగినంత చురుకుదనాన్ని ప్రసాదింపబడి ఉండరో మరియు ఆకర్షణీయమైన మోహాలతో మరియు రెండవ స్థాయి భావనలు కలిగి తిరుగాడుతున్నారో వారిలో ఈ ఫిర్యాదు వృద్ధి చెందుతుంది. సరియైన ఆధ్యాత్మిక ప్రవృత్తి ప్రసాదింపబడిన వ్యక్తులలో అలౌకిక అనుభూతుల ఎడల అంతర్గత ఇష్టత తగు సూక్ష్మత వృద్ధి చెందుతుంది. సూక్ష్మదశలు పెరుగుతూ ఉంటే అంత మేరయు మరియు అతడు ప్రస్తుత దశ కన్నా అంతకు ముందున్న దశ ఎన్నో రెట్లు స్థూలమైనదని గ్రహిస్తాడు. నీవు ప్రతి దశలోనూ సరిగ్గా దీనిసే అనుభవించావు. అంతేకాక చివరికి మరెవరి నుండి ప్రాణాహుతి పొందడానికి ఇష్టం లేనంత మేర దశను పొందావు. మర్యాదకు సిట్టింగుకు అర్పించుకునే వాడిని చాలా తరచుగా ఇది తప్పింప బడేది. సునిశితత్వం పురోగమించిన వారి విషయంలో ఈ విషయం వృద్ధి చెందుతుంది."

16-08-1944:

<u>జీవితంలో మరణం</u>

పూర్వపు మహర్షులలో కూడా లేని ప్రత్యేకత ఒక దానిని నేను రామచంద్రకు ప్రసాదించి ఉన్నాను. అతనితో కూర్చుంటే ఒక విధమైన ఆనందముతో అనుసంధించబడతారు. అచ్చట విసుగు చెందరు మరియు పారిపోవాలని అనిపించదు. ఎవరైనా బ్రహ్మవిద్య తన అదృష్టంగా కలిగి యుండక నీ వద్దకు బలవంతంగానో లేక బెదిరింపు వలన వచ్చి ఆపై పారిపోవాలని అని అనుకునే వారి సంగతి వేరే విషయం. రామచంద్ర లో ఉన్నది నేను చెబుతున్నాను. అతని నుండి ప్రవహించే ఆ కృపా ధార ఎలా ఉంటుందంటే ఒక వ్యక్తి యొక్క ఇంద్రియాలు నిద్రావస్థలో ఉండి అనుకోకుండా స్వప్నంలో ఎవరి

వైపు అయినా కేంద్రీకరింపబడి ఉంటే ఎలా ఉంటుందో అలా! ఈ విషయం నాలో ఉన్నది. ఈ రకమైన ప్రాణాహుతి ప్రతీచోట లభ్యమయ్యేది కాదు. అలాంటి వారితో సత్సంగము చేయగలిగే వారు ధన్యులు. ఇంకా ఎక్కువగా నేను ఏమి చెప్పను ? అనుభవం కలిగి ఉండాలి. తనకు తానుగా అదియే చెబుతుంది. పథకము కనిపించింది. ఈ స్థితి జీవన్మరణ స్థితి. ఇది అందరి అదృష్టము కాదు. గొప్ప గొప్ప మహర్షులే దానికోసం పరితపించి వెళ్లిపోయారు!

16-08-1944:]

<u>నిరాకరణ</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "నిన్ను నీవు కోల్పోయవు. ఎంతగా అంటే నీ ప్రతి నర నరాన నీవు నాతో పరి పూర్ణ అస్థిత్వాన్ని పొందావు. నీకు అవమానం జరిగితే నేను అది ఎన్నడూ భరింపలేను."

14-07-1944:

<u>నిద్రాణమైన ఇంద్రియాల</u>

ఇప్పుడు చెప్పు అలాంటి స్థితి కలిగిన వ్యక్తి ఎందుకు ప్రకృతి సహాయం పొందలేడు ? నా ప్రయోజనం వ్యర్థమైన పొగడ్తలతో ఆనందించడానికి కాదు. అత్యున్నత సాంస్కృతిక సిద్ధి పొందిన అరుదైన వ్యక్తి యొక్క జ్ఞాన లక్షణాలతో అందరినీ మేలు పొందాలని చెబుతున్నాను. ఒక విషయం ఈ సందర్భంగా వదిలి వేసింది గమనించాల్సింది. అన్ని సాధనలు చేస్తూ కూడా రామచంద్ర తన ఇంద్రియాలను ఎంతగా నిద్రాణం చేశాడంటే అతడికి ముద్రలు ఏర్పడడం లేదు. ఈ ఇంద్రియ సంబంధమైనట్టి ఇది చాలా ప్రత్యేకమైన విషయం. నా ఉద్దేశ్యము ఇక్కడ అతడిని ప్రశంసించుట కాక అతడిని ప్రశంసించే సందర్భం లో ఎంతగా ప్రశంసించినా ఇంకా అది సరిపోదు. నా ఉద్దేశ్యము ప్రజలు అతడిలా అవ్వాలని. అందువలన పూజ్య గురుదేవులు గారి కృపను తమ వైపు ఆకర్షించి మరియు కేంద్రీకరించుకోగలరు !"

19-08-1944:

<u>వివక్షత: యొక్క శుద్ధి రూపం</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ఆయన్ని అనగా దైవాన్ని భక్తికి లక్ష్యంగానూ తనను తాను భక్తునిగానూ తలచుట మానవ మర్యాద! ప్రజలు ఇది మరచిపోయి దైవం తమ అవసరాలు తీర్చాలను కొంటారు, పరికరంగా తలంచి. ఇదే ఉదాహరణ దేవుళ్ళు, మార్గదర్శకుల విషయంలోనూ సరిపోతుంది. నేను నీకు ఇప్పటికే ఇది చెప్పి ఉన్నాను. ప్రజలు నా ఫోటోలు పూలతో పూజించడం దండలతో అలంకరించడం ప్రారంభించడం అది  గుమస్తా తన గురువుగారి చెక్క పాదుకలు పూజించడం ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈ ఉదాహరణలు  బానిస పశు పూజా వర్గము కిందకు వస్తాయి. నిజానికి అలాంటి విషయాల్లో ఎవరికి ఛాయ లేక గుర్తు తీసుకున్నారో వారికే అంటిపెట్టుకోరు. సత్-తత్వము కనుమరుగవుతుంది. కాలక్రమేణా స్థూల వస్తువులను పూజించడమే సర్వ సామాన్యము అయిపోతుంది. గురుదేవులను భక్తుని అనుసంధించే ప్రవాహమును గ్రహించుటకు ప్రయత్నించాలి మరియు అవగాహన చేసుకోవాలి. అది వివేక సామర్థ్యం. ఇది భౌతికతకు సారము. ఇది విచక్షణకు సూక్ష్మ రూపం గా నిర్వహించ బడుతుంది. ప్రతిదీ దీనికి దిగువస్థాయినే ఉంటుంది.

18-08-1944:

<u>అధికారాలు</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు నిర్దేశము:</u> "సృష్టి యొక్క ఆరంభమునకు ముందు అంతిమ తత్వంలో కొన్ని స్థితిలు ఒట్టి ఊహాత్మకంగా ఉండేవి. క్షోభప్రారంభంలో ఆ స్థితిలో ఒక నెమ్మదైన (కుదుపు) చలనం కలిగింది, ఆపధకము కనబడినది. చలనం యొక్క ఎక్కువ తనము ఉన్న పక్క, ఆస్థితులు చిక్కటి ప్రవాహముగా రూపొందినవే, లేక నీవు ఇలా చెప్ప వచ్చును విశ్వాన్ని నడిపించే విధానం అవసరం అయిన కణములు చిక్కగానూ దృఢంగానూ ఉన్నాయి, మాటలో చెప్పాలంటే ఇది ఇలా కూడా చెప్పవచ్చు శక్తిని నేను ఇప్పుడు వివరించాను. అవి వివిధ గుణశీలములను సత్ప్రవర్తనకు పునాదులు ప్రేరకములై ఉన్నవి. ఈ శక్తులు వివేక శక్తి అని పిలవబడ్డాయి ఇందులో కొన్ని శక్తులలో మేధాసంపత్తిలో సంపదలో ఎక్కువ భాగం కలిగి ఉన్నాయి. కొన్నింటిలో కుస్తీ పోటీలకు ఉపయోగపడే భౌతికత ఉన్నాయి కొన్నింటిలో అజ్ఞానపు అంధకార దశ వున్నది ఎప్పుడు

ఈ ప్రవాహములు కిందకు దిగి వచ్చిన అవి తేలిక అణువులను ఆకర్షించడం ప్రారంభించినా దానివలన సూక్ష్మత కన్నా కాస్త భారమైన దశ సంభవించినది. ఎప్పుడు మహర్షులుఈ తత్వాన్ని చదివారు వారి ఈఅసలైన మొదటి ప్రవాహాలకు విభిన్న నామములు ఇచ్చారు. మానవ శరీరం తో సంబంధము ఉన్నది ఇప్పుడు గణేష్, కార్తిక స్వామికి సంబంధిత కథలు గూర్చి చెబుతున్నాను ఇవన్నీ ఊహాత్మక నిర్మితాలే గణేష్ హోదాను స్థిరపరచడానికి కథ చెప్పబడింది. అది మూలాధార శక్తికి సంబంధించిన మరియు ఇది మెదడు వరకు చేరేటటువంటి ముఖ్య ప్రవాహము,హఠ యోగములో ఇది మొదటిమెట్టు. రాజ యోగములో ఇది చివరి మెట్టు ఈ బిందువు మురికి అయినప్పటికీ ఇది జాగృతమైన అన్ని ఇతర బిందువులు పద్మాలు తెరువబడతాయి మరియు శక్తులు సృష్టించబడతాయి. కాలము మార్పుచెందుతూ ఉన్నది అంధకారం నెలకొనడం కొనసాగింది. ఘనత్వంపెంపొందుతూ ఉన్నది మరియు సత్యం మరిచిపోవడం పెరుగుతూ ఉంది. అలల గూర్చి అన్వేషణ జరుగుతున్నది నీటి గూర్చి ఏమీ సంబంధము లేకుండా వివేకం రానురాను పొరలను సంతరించుకుంది. పర్యవసానంగా తన హోదా సామర్ధ్యములను స్థిరపరచుటకు వ్యక్తులు తాజా కథలు అల్లుతున్నారు చదివినవారికి వాటి సృష్టికర్తల యాత్రలగూర్చిఋజువుగా ఉంటాయి. ఫలితం కథలే మిగిలాయి ఇదియేమార్పుచెందిన దుస్తులతో అలంకారాలతో పూజింప బడడం ఆరంభమైనది. సత్యము తన అస్తిత్వాన్ని అలల్లో కోల్పోయింది....

10-10-1944:

<u>గురువుకు విధేయత:</u>

“రెండే ప్రభావితమైన విధానం విధానములు ఉన్నవి. వ్యక్తి తనకు తాను ఆధ్యాత్మిక మార్గదర్శికి శరణాగతుడు కావాలి. ఎలాగంటే స్నానము చేయించే వారి చేతిలో ఉన్న మరణించిన వ్యక్తి వలె! లేకుంటే వ్యక్తి తనకు తాను శ్రమిస్తూ ఆదేశాలను పాటిస్తూ గురుదేవులు యొక్క ప్రాణాహుతి ద్వారా తనను తాను అర్హత పొందే వానిగా లాభం పొందుటకై తీర్చి దిద్దు కోవాలి. రెండవ రకానికి చెందిన వారు లభ్యమవుతారు. మొదటి విధానము అనుసరించే వారు కూడా కనిపిస్తారు. కానీ చాలా కొద్ది మంది మాత్రమే. నిజం చెప్పాలంటే మొదటి విధానమును సరిగ్గా అనుసరించే వారి విషయంలో చేయడానికి ఏమీ మిగలదు. అయినప్పటికీ అతడు కూడా ఆదేశాలను పాటించడంలో అన్ని

పరిస్థితుల్లోనూ బాధ్యుడు గానే ఉంటాడు. మినహాయింపు లేకుండా నియంతృత్వం ఎప్పుడు ప్రభావితం గానే ఉంటుంది. ప్రత్యేకంగా ఆధ్యాత్మికత విషయంలో అలా చెప్పడం లో నా ఉద్దేశ్యం ఏ వ్యక్తికి అయితే దివ్య ఆదేశములు అవతరిస్తాయో అతడు ఆదేశములకు శిరసావహిచడం విషయం లో ఏవిధమైన మరోమాట లేదు అని చెప్పేది లేదు"

30-06-1947:

గురుదేవుల పై ఆధారపడటం:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: తనకు ఎవరైతే సమర్పితుడయ్యాడో పూర్తిగా అతని రక్షణ వహించడం ప్రకృతి ఆరంభిస్తుంది. ఆ 'మహా శక్తి' (ప్రకృతి) నేత్రము ఆ వ్యక్తి పై స్థిర పడటం ఆరంభమౌతుంది. స్విచ్ ఉదాహరణ గా పనిచేస్తుంది. పరంపర ఒక కుదుపు స్వీకరించిన వెంటనే పై నుండి వాణి దిగివస్తుంది. ఈ ప్రేమ స్థాయి గల వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. మరియు ఇది కష్టము కూడా. అందువల్ల మనం గురుదేవుల సహాయమకై ప్రయత్నిస్తాము. మరియు వెనుక వైపుగా కదులుతూ ఈ దశకు చివరికి వస్తాము. కొందరు వ్యక్తులు గురుదేవులపై అసలు ఆధార పడటం అసలు చేయనే చేయరు. వారు తప్పక ఈ లోపం మిగుల్చు కుంటారు. చివరి సమయం లో అనగా భౌతిక దేహ త్యాగ సమయంలో ఇద్దరూ ఎవరైతే పూర్తిగా ప్రకృతికి శరణాగతులవుతారో మరియు ఎవరైతే గురుదేవుల పై ఆధారపడి ఉంటారో చివర వరకూ ఒకే సమాన దశను చేరెదరు. నేను ఏది ఏమైనా ఇదే దృష్టిలో పెట్టుకున్నాను. అనగా గురుదేవులపై ఆధార పడటం చివరివరకూ. మరియూ నిన్ను కూడా అదియే చెయ్యమని సలహా ఇచ్చాను. ఎప్పుడు సంకల్ప బలము సుషుప్తి నివాసమును నింపుతుందో అప్పుడు ప్రకృతి ప్రవాహము ఆరంభిస్తుంది."

25-12-1947:

జీవితము సాంసారిక ఆధ్యాత్మికత -రెండు రెక్కలతో ఎగరండి

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "పూర్వపు గురువులు ధర్మము గురించి ఎన్నో వివరణలు ఇచ్చి ఉన్నారు. వారు ఏది వదల లేదని నేను తలుస్తున్నాను. అయినప్పటికీ నేను ఈ విధంగా చెపుతున్నాను. అర్థం చేసుకోవడానికి వినండి. ఒక వ్యక్తి వ్యవసాయదారునికి జన్మించాడు మరియు

దానికి తగినట్లుగా మార్గాన్ని అనుసరిస్తారు. అతడు నాగలి ఎద్దులతో పొలంకి వెళతాడు మరియు గోధుమ జొన్న మొదలగునవి ఎంతో కృషితో పండిస్తాడు. అతనికి ఈ మార్గమే ప్రియమైనది గా కనిపిస్తుంది. మరియు దానికి తన కాలాన్ని అర్పిస్తాడు. అతడు నిర్వహించి తన కర్తవ్యమని మరణం వచ్చే వరకు చేస్తాడు. ఆ పై అతడు జీవితము ప్రపంచము వదిలి వెళ్ళిపోతాడు. ఒక కర్తవ్యము అతను తప్పక నిర్వహించాడు. కానీ మరొక కర్తవ్యమును అతడు నిర్వహింప లేదు. ఈ ప్రాపంచిక విధితో పాటు అతడు ‘ఆ’ జీవిత ప్రయోజనమే అయిన ఆ విధిని కూడా అతడు నిర్వహించి ఉంటే అది సాంసారిక జీవితానికి శోభను చేకూర్చి ఉండేది. రెండు విషయాలు అవశరములు. రెండూ ప్రక్క ప్రక్కనే నడిచి ఉండేవి కదా లోపము ఏమిటి ? అతడు తన దృష్టికి కనబడిన బాహ్యమునకు హాజరైనాడు అతని దృష్టి దానికి ఆవల వెళ్ళలేదు. అయినా అతడు తన తల్లిదండ్రులు ఇద్దరూ అన్నివేళలా అదే లౌకిక జీవనాన్ని గడపడం చూసినప్పుడు ఎలా ‘దానికి’ అతీ తంగా పోతాడు ? అతనికి ఏ బిందువు నైతే నొక్కితే పైనుండి శక్తి దిగివచ్చి రూపొందుతుందో  అర్థం కాలేదు. దాని వికృత రూపాన్ని మాత్రమే చూసి ఉన్నాడు. వ్యక్తిగతంగా పెంచి పెద్ద చేయబడ్డ  జీవిత అవసరములు మానవ శ్రమతో సంపాదన ద్వారా తీర్చ బడుతున్నప్పుడు ‘ఏదో ఉన్నది ఆవల’ – ‘ఆపైన అతీతంగా’ అనే అనుభూతి అతనికి ఎలా కలుగుతుంది ? సమాధానం ఏమనగా అతడు ఆధ్యాత్మికత వైపుకు ఈ భౌతిక జీవనమును దృష్టిలో పెట్టుకొని కూడా వెళ్లి ఉండాల్సి ఉంది. మరియు ఎవరైతే ఆధ్యాత్మికత వైపు అతడిని నడిపించగలడో అతనితో  సంబంధము సత్సంగము కలిగి ఉండాల్సింది. ఆ విధంగా అతడు ప్రాపంచిక  ప్రమాదాల నుండి దూరంగా ఉండేవాడు మరియు తన జీవితము, ప్రపంచము మరింత అందంగా కనిపించేది.”

23-01-1946:

<u>సహజమైన గ్రహణశక్తి</u>

“వేదాల ప్రేరణాత్మక అవగాహన శృతి నీకు ఇప్పుడు వస్తున్నట్లుగానే సరిగ్గా అలాగే ఋషులకు దిగి వచ్చేవి. రూపుమాత్రమే కొంత భిన్నమైనది కాలానుగుణంగా! నీ అనుసంధానము ఆ పాత విధానానికి అన్వయించు కుంటే నీవు ఏదియు అర్థం చేసుకోలేవు. బ్రహ్మచర్యం అవలంబించుట ద్వారా తర తరాల వారు ఆ పథకము చాలా సహజంగా కలిగి ఉన్నారు. ఎందుకంటే అది ప్రకృతి

వానికి సమంగా ఉండి ఉండేది. అది స్పృశించినట్లయిన చాలును. దీనిని పరిగణనలోనికి తీసుకున్న కారణంగానే శృతి ఇప్పుడు ఒక విభిన్నమైన రూపు దాల్చినది. ఏదైతే నీకు వస్తున్నదో అది ఊర్ధ్వవాణి అయి ఉన్నది కూడా."

14-10-1944:

"విగ్రహారాధన

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "విగ్రహారాధన ఎలా ఆరం భమైంది ? ఎందుకోసం ? ఇవి రెండు ప్రజలకు ఎక్కువగా ఆందోళన కలిగిస్తున్నవి. కొందరు దానికి అనుకూ లముగా ఉంటారు. కొందరు దానిని వ్యతిరేకిస్తారు. ఇద్దరూ యదార్ధమును తెలియ కుండానే ఉంటారు. ఈ రెండింటి కీ మధ్య బిందువు, ఎవరి అనుభావానికైనా అరుదుగా అనుభావానికి రావడం చాలా కష్టము. కొందరు జాయిని తీసుకున్నారు.  మరికొందరు ఆరాధనకై మరేదో తీసుకున్నారు. దాని కనుగుణంగా విభిన్న తరహాలకు చెందినవి సామాన్యమైన పూజలకు వచ్చినవని చెప్పవచ్చును. కొందరు గ్రంధాలకు పుష్పాలను సమర్పించడము, మరి కొందరు ఇలాంటిపే చేయడం జరిగింది. (ఆరంభించారు)...నదీ నదాలు పుజించడం మొదలయినది. ఆయుధాలు కూడా పూజార్హ మైనవి.. సేవకులు పూజింపబడ్డారు. నిజం చెప్పాలంటే దైవ పుజకై లెక్కలేనన్ని పూజా రూపాలు కనిపెట్ట బడ్డాయి. ఫలితంగా అనేకత్వం నెలకొన్నది. ఏకత్వం ముసుగు వేయబడింది. తెరలపై తెరలు దానిపై ముసుగులు వేశాయి. పూజ కోసమై స్థిర పరచుటకై హృదయాన్ని ఏదైనా ఒక లక్ష్యము పై స్థిర పరచి ఉంచడం ఉత్తమం. మరి కొంత వినుము. ఒక వ్యక్తి ముందు ఎప్పుడైతే విగ్రహము స్థిర పడిందో, అది భగవంతుని పాత్ర ఎంతగా పొందినదంటే, ప్రార్ధనా దృష్టికి అదియే ఆకర్షించడం జరిగింది. ఎప్పుడైనా దైవ సహాయం కావాలి అనుకొన్నప్పుడు, దివ్య వైభవం రూపు దిద్దు కొనుటకు, మారుగా వ్యక్తి  ఏకాగ్రతకు అదియే కేంద్రము అయ్యింది.

నిజానికి ప్రజలు తమ కాంక్షను భగవంతుని వైపు మళ్ళించాలి. కాని వారి భావానలు విగ్రహానికి మాత్రమే బంధింపబడి ఉంటాయి.

ఒక వేళ వారు కాస్త ఉన్నతంగా వెళితే మరియు ఆ మార్గములో ఉద్దరింప బడితే ఆనందకర మయన విషయాలు ముందుగా వారికి పరీక్ష వలె వస్తాయి. కాని ఇక్కడ ప్రజలు తమ సంకుచిత భావనలు విగ్రహాల నుండి మరల్చుటకు ఇష్ట పడరు. విగ్రహారాధన గూర్చి ఎఱుక లో లేని కాలం కుడా ఉంది. ఆ తరువాత ఆలోచనలు తిరుగుట మొదలై, మరియు దేవతల వైపు వెళ్ళడం మొదలైనది.దేవతలు చెక్క బడటం, ధ్రువ పరచడం మేధోపరంగా మొదలయ్యింది. అయినా ఇవేవి ఆరాధనకుగాని పూజకు గాని ఉపయోగింపబడ లేదు. తరువాత వాటి ఎడల గౌరవం హృదయంలో ప్రారంభమయింది. మెల్లగా భగవంతుని భావన ఆ చెక్కడాలతో ముడి పెట్టడం మొదలయ్యింది. ఈ దిశ వైపు శిల్పి యొక్క ప్రావీణ్యత హృదయాన్ని ఆకర్షించడటం ఆరంభం అయ్యింది. పతనావస్థ కాలములు స్థూలత్వాన్ని పెంపొందిస్తూ-ఉన్నవి. అందువలన స్థూల వస్తువులదే పై చేయి అయినది. మరియు ఇష్టులైన వారు స్వార్ధ పరత్వము దృష్టి తో ఆకర్షణ ప్రవేశ పెట్ట బెడడము మొదలైంది. అది అలా చివరకు మనోధోరణి కేంద్రీకరింపబడి మరియు మొగ్గు దానికై చూపించబడినది. మరియు అత్యున్నతమైన దానికి హృదయాన్ని అర్పించే దాని యొక్క బంధాన్ని లాగివేసేంతగా ఉత్సాహము పెల్లుబికింది మరియు 'అధోలోకములు స్వార్ధ చింతనతో అల్లబడినవి'. ఇది ప్రమాదకరమూ మరియూ ప్రయోజనకరమున్నూ కుడా ! నేను మరలా నొక్కి చెప్పేదేమిటంటే ఈ విగ్రహారాధన వలన ఎవరైతే భగవానునికి మాత్రమే అను సంధానింపబడి, ఉండి, విగ్రహమనేది దృష్టి స్థిర పరచుకోనుటకు కేవలం ఒక స్థిర కఠిన సాధనమని గ్రహించే వానికే దీనివలన ప్రయోజనము ఉంటుంది. ఇది జీవితాంతమూ కాదని తెలుసుకోవాలి. కాని ఆ సమయము కొరకు నిరీక్షించాల్సి ఉంది. అప్పూడు ఇది - విగ్రహం పై ఆధార పడటం అనేది దానంతట అదే పడి పోతుంది. ఇది సాధనం మాత్రమే అని స్వీకరించినపుడు, సాధ్యమవు తుంది.

ఇది ఎక్కువగా ఆలయాల్లో జరుగుతుంటుంది. ఏదైతే జనులతో విస్తారంగా పెనవేసుకొని ఉంటుంది; వారు (తిరుగాడే ఋషులు) విగ్రహాలను మంత్ర ముగ్దులుగా చేసి దాని ముందు కుర్చుని ఉండే వారు. అక్కడకు వచ్చే వారు అందరు ప్రయోజనం పొందేట్లు చేసే వారు. ఇది విగ్రహాన్ని శక్తితో పూరించడం మరో విధానమైన కౌశల్యము. ఇది ఋషుల యొక్క పరిశోధనా సాఫల్యము. వారు అలాంటి వ్యవస్థ వచ్చినప్పుడు ఇది చేయడం ఆరంభించినారు.

24-10-1945:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: “ఎవరైనా ఈ ఆదేశాలకు వ్యతిరేకంగా దీక్షను ఇస్తే అది వ్యతిరిక్తదీక్ష అవుతుంది. నీవు ఆదేశాలు జారీ చేయనని గురుదేవులు యెడల నీ విశ్వాసాన్ని మహర్షి పెద్దలు ప్రశంసించారు అయినప్పటికీ నీ శైలి అమర్యాద పూర్వకంగా ఉన్నది. నేను నిన్ను హెచ్చరించి ఉండకపోతే ఆధ్యాత్మిక మార్గదర్శకత్వ నాయకత్వంపైసంఘర్షణ ఉండేది మరియు ప్రయోజనం సగమే చేకూరేది. కబీర్ పంత్ నుండి నీవు పొందిన అనుమతి దృఢంగా ఉంది. నేను కబీర్ పంథా, దాదాపంత్ మరియు ఇతర వర్గాల నుండి అనుమతి పొందావు. అనుమతులు దృఢంగా నిలిచి ఉంటాయి అన్నిదీక్షలూనా చేతి మీదుగా ప్రభావితమవుతాయి మరియు వాటి అనుసంధానము కృష్ణభగవానునితో ఉంటాయి.

దీక్షా సమయంలో ప్రతిజ్ఞచేయించాలి శ్రీ కృష్ణ భగవానునిచే ఆదేశింపబడిన నియమాలు దీక్ష పొందిన వ్యక్తి అనుసరించాలి. ఇది నేను భవిష్యత్తులోని వారికోసం నిర్దేశిస్తున్నాను అవకాశం వచ్చినప్పుడు నా నుండి సమాచారం పొందవచ్చును వంశ వృక్షము గూర్చి సరియైన దానినే వచించినావు..అది సరిగ్గా అలాగే ఉంటుంది కాస్త ముందుగా చెప్పడం జరిగింది.

పూజ్య శ్రీకృష్ణుడు భగవాడు: “ఈరోజు జరిగిన పరిణామాలకు నీవు విచారపడకూడదు. నేను మిమ్మల్ని నేరుగా నా విధానము యొక్క పరంపరలో ఉంచాలనుకుంటున్నాను, తద్వారా నా పరంపర నీతో కొత్తగా ప్రారంభమవుతుంది. నీవు నీ గురుదేవులును అందులో చేర్చావు. నాకు చాలా నచ్చింది. (నీ) శైలి మాత్రమే అభ్యంతరకరంగా ఉంది. అది, నేను క్షమించాను."

“నా అనుభవం ఏమంటే నా పూజ్య గురుదేవులు ఈ ప్రవాహంతో పాటు ఒక ప్రవాహం నన్ను కృష్ణభగవానుని తో అనుసంధింపచేస్తున్నది మరియు నా గురుదేవులు అందులో చేర్చబడి లేరు అందుచే నేను అది నా స్వీయ గురుదేవులు ద్వారా రావాలని కోరుకున్నాను. సమాధానం రావడం ఆలస్యం కావడంతో నేను ఆ సంబంధాన్ని త్రెంచ బోయాను. అప్పుడు నా పూజ్య గురుదేవులు నుండి ఆదేశం అవతరించినది అలా చేయకు. నేను కూడా చేర్చబడ్డాను అని]

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> “జవాబు రావడం లో కాస్త ఆలస్యం జరిగింది కారణం నీ సమర్పణ వలన ఆయన శ్రీ కృష్ణభగవానులు ఆ ప్రవాహాన్ని నా ద్వారా చేయించాలని ఆకాంక్షించారు.”

12-10-1944:

(శ్రీ కృష్ణా ష్టమి: శ్రీ కృష్ణ భగవానుని పుట్టిన రోజు)

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "ఇప్పటినుండి, ప్రతి సంవత్సరమూ, శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉత్సవములు, మొదటి రోజున ఉపవాస దీక్షతో జరుప బడుతుందని ప్రతీవారికీ లేఖలు, పంపించబడాలి. పగలు మాత్రం ఒక్కసారి తేలిక పాటి ఆహారము తీసుకొనవచ్చును; మరియు వ్యక్తి తన యొక్క ఆలోచనలు పవిత్ర మైనవిగా మరియు మంచివిగా ఉండేట్లు ప్రయత్నించాలి."

19-8-1945:

<u>విముక్తి పొందిన ఆత్మలు - ఇంద్రియ స్థితి</u>

"ఎప్పుడైతే ఒక పెద్ద ఋషి, భౌతిక దేహము నుండి స్వేఛ్ఛ పొందుతారో, శక్తులు ఏ వైతే భౌతిక దేహముతో సమన్వయముగా పని చేసియున్నవో అవి తమ మూలస్థానములో స్వీయ దశలలో లయమవుతాయి. మరియు ఆ వ్యక్తి యొక్క ఇంద్రియ గ్రంధులు నిద్రాణిత స్థితిలో వెళతాయి. మరో మాటల్లో చెప్పాలంటే ఇంద్రియ గ్రంధులు తమ మూల ఆధారముతో సమన్వయము పొందుతాయి. దీనిసే భూమ లో ఉన్న పరమాణువులు ఆ వ్యక్తి యొక్క ఆత్మలో ఎక్కువగా నిండిపోగలవు వని చెప్పవచ్చును. పరమాణువు (Atom) అనే మాట అవగాహనకై చెప్పడినది. దానిని భూమ యొక్క (అంతిమ తత్త్వం-పరమాత్మ) యొక్క లక్షము అని చెప్పడం ఇంకా ఉత్తమం. ఇలా వ్యక్తి జీవించి యున్నప్పుడు ఒక రకమైన విశాలతను (వ్యాప్తమును) సంతరించు కుంటాడు. జీవిత త్యాగము అయిన తరువాత కూడా సరిగ్గా అలాగే స్థిరంగా ఉంటుంది ఆవ్యాపకత. అది అనంత స్థితి అని పిలవబడవచ్చు. అందుకే అలాంటి వ్యక్తి యొక్క అస్థిత్వము (సాన్నిధ్యము). అన్నిమారుమూలలా, ఆకాశం, లేక వాయువు వలె విశ్వవ్యాపితమై ఉంటుంది. అలా ఒకవేళ ఎవరైనా వ్యక్తి శబ్దంలేక భావన ద్వారా చర్య చేస్తే ఆచర్య ఒక విధమైన నకలు సృష్టిస్తుంది ఆ స్పందనలో. ఉదాహరణకు ఎపుడైతే ఎవరైనా ఏదైనా వస్తువును చూస్తే, ధృగ్ శక్తి దానికి ఒక

కుదుపు ఇస్తుంది. మరియు తగినంతగా సునిశత్వం కలిగి యుండుటచే వ్యక్తి దాని గూర్చిన ఎఱుక కలిగి యుంటాడు. ఇలాగే విముక్త-జీవులు ప్రతి దాని గురించి ఎలా ఎఱుక కలిగి ఉంటారు అనేది ఉంటుంది."

17-02-1945:

ప్రేమ

నేను భగవంతుని ఏందుకు ప్రేమించుచున్నాను, దేనికొరకు ప్రేమించుచున్నానో తెలియనప్పుడు ప్రేమయనగా ఏమి? ఒక్కొక్కప్పుడు ప్రేమ స్థితిలో ఉన్నప్పుడు దానివెంబడి ఉద్వేగము వచ్చును. (Emotion ) ఒక్కొక్కప్పుడు మనిషి ఏడ్చును. మరొకప్పుడు ఏడ్పు స్థితిలో ఉండును. ఆవేశము(ఉద్వేగము) అనునది ఒక మానవ బలహీనత సందేహములేదు. కాని అది సహజముగ వచ్చును. కనుక నేను దానిఇ అనుమతించవచ్చు(Allow) దాని వలన కీడులేదు. కాని కొంత లాభమును కాడా చేకూర్చును. సాధారణముగ ఒక మనిషి ఒక విషయమును భరించలేనప్పుడు ఏడుపువచ్చును. మరొక మాటలో దానిని భరించుటకు అతనికి శక్తిలేదు అని అర్థము.

15-4-1928

నిజమైన ప్రేమ

“నిజమైన ప్రేమ ఏది అంటే తను గురుదేవులను ప్రేమిస్తున్నట్లు గానీ లేక గురుదేవులు తనను ప్రేమిస్తున్నట్లు గాని ఎఱుకలో లేకుండా ఉండటం. ఇది ఒకే ఒక వ్యక్తిలో వృద్ధి చెందుతుంది. మరియు ఆ వ్యక్తి ప్రజలు తనను ప్రేమిస్తున్నారా లేక తాను ప్రజలను ప్రేమిస్తున్నాడో అనే జ్ఞానము లేకుండా ఉంటాడు. ఎవరిలో అయితే ఇది వృద్ధి చెందుతుందో ఆ వ్యక్తి - అతడు ఒక్క దూకుతోనే ‘అంతిమ అస్థిత్వం’ తో సంబంధం స్థిర పరచు కుంటాడు. ప్రపంచంలో అట్టి ఉపమానము అరుదు మరియు ఇది అందరి నుండి ఆశింపతగ్గది కాదు.”

11-07-1944:

ప్రేమ దశలు

ప్రేమంటే ఏమిటి ? పరమాత్మ యొక్క ఛాయ మరియు మానవుని అసలు సారం! అంత దగ్గరలో ఉన్నది. వెలుగు లోనికి రాగానే నీడ వెలవెలబోతుంది. ప్రేమను అర్థం చేసుకోవడానికి మూడు దశలను స్థిరపరచుము. సామాన్యంగా లభ్యమయ్యేది ఉదాహరణ అవసరం లేదు. వ్యక్తి ప్రతి ప్రాపంచిక విషయంలోనూ అనవసరంగా జోక్యం చేసు కుంటాడు ఉపయోగం ఏమీ లేకపోయినా. లేక తన సంగతి పట్టించుకోకుండా వ్యక్తి ఆ చిన్న వ్యవహారాలలో ఏవైతే ముఖం మరియు గాఢమైన దిగ్భ్రాంతికి కారణ మవుతాయో వాటిల్లో నిమగ్నమవుతారు. కాస్త ఊరట పొందగానే దశలో మార్పు వస్తోంది వేరే దిశ వైపుగా. రెండవ దశ దీనిపై పైన ఉంటుంది. అలా చాలా పైన ఉంటుంది. అది ఇలా చెప్పబడ వచ్చును. ఇప్పుడు జాగ్రత్త ఉంటుంది నిస్సందేహంగా పనిలో చురుకుగా పాల్గొనడం కూడా ఉంటుంది. కష్టము బాగా అనుభూతి చెందుతాడు. కానీ భేదమేమంటే విచారము తీవ్రత ఆ పని ఉండదు. ఇంకా ముందుకు వెళ్తే మరియు మూడవ దశను ఎగబాకితే పనిలో పనితో బాటు భావన నిరంతరం ఉంటూనే ఉంటుంది. బాగా శ్రమించడం ఉంటుంది. ఆశించిన ఫలితం సాధించక పోయినా అది భగవానుని నుండి అలాగే ప్రాప్తించ బడిందని అని స్వీకరించడమే ఉంటుంది. ఈ దశకు చేరిన తరువాత దివ్య భావనలు ఆరంభమై మరియు బాంధవ్యము మొదలవుతుంది. కార్యమునకు పరికరంవలె సేద చేస్తుంది. అటువైపు నుండి అనగా ప్రాపంచిక వైపు నుండి మరలి ఇటువైపుకు అనగా ఆధ్యాత్మికత వైపుకు సాగుతుంది. అంటే చివరకు దీనిని తొలగించడం మరియు అవసరమునకు తగినట్లు మాత్రం ఉండటం మాత్రమే 'పరిశుద్ధ ప్రేమకు' తొలి బిందువు. ఇక్కడ 'మార్చడం' లేక 'మళ్లింపు ఇవ్వడం' అనే వ్యక్తీకరణ అర్థవంతమైనది. హిందీలో ఓ సామెత ఉన్నది ఎంత శిక్షణ మలుపులు ఇస్తారో అంత మేర పూర్వము ఆకర్షణీయంగా మరియు ఉపయోగకరంగా అవుతుంది. దీనిని క్లుప్తంగా నిర్దేశించాను. ఈ విషయమై నిదానంగా అభివృద్ధి చెంది వ్యక్తిని క్రమేణా 'సుదూర' గమ్యానికి చేరుస్తుంది.

07-04-1946:

## ప్రేమ మరియు జ్ఞానం

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: భక్తి మరియు జ్ఞానం గురించి ఎంతటి శ్రేష్ఠమైన ప్రశ్న. ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి ముత్యాల అన్వేషణలో సముద్రంలోనికి దిగినచో, అతనికి ఎటువంటి పరిస్థితి ఎదురగుననగా, ఏ ముత్యపు చిప్పను చూచినా శంఖునే పొందగలడు, అయినప్పటికి దాని నుండే ముత్యములు లభించును. అతని స్థితి ఏమైయుండును. ఎంత  నిరాశ చెందుననగా, అతను ఈ ఆచరణ (ముత్యముల కొరకు వేట)నే వదలివేయు అవకాశమున్నది మరియు అతనికి ముత్యములను పొందే భాగ్యమే ఎప్పుడూ లేకుండ పోవచ్చును. జ్ఞానమే స్వచ్ఛమైనది. మలినంతో నిండియున్న విషయము యొక్క ఆకర్షణ మాలిన్యముతో నిండియున్న విషయముతో యుండును మరియు శుద్ధమైన దాని యొక్క ఆకర్షణ శుద్ధమైన దానితో యుండును.ఎప్పుడైతే ఖాళీ ఉండునో, అప్పుడు వాయువు వ్యాప్తి చెందుటకు స్థలము లభించును. ఒకవేళ ఎవరినైనా మొదటి నుండియే ఆ రుచిహీనమైన విషయముపై ఉంచినచో, ఎక్కడైతే ఖాళీ కలదో మరియు అచ్చట ముత్యములు తయారుచేయబడే విషయము తప్పనిసరిగా యున్నదో, అతని కాంక్ష (ఆకర్షణ) ఎంతవరకు ఉండగలదు. జ్ఞానం ఎటువంటి విషయమనగా, దాని వ్యాకోచ మరియు సంకోచములచే ముత్యములు తయారగును, లేక ఎలా చెప్పవచ్చుననగా ముత్యములను వాస్తవ స్థితికి తీసుకువెళ్ళినచో ఆ వస్తువు ఏదైతే దాని యొక్క యదార్థమో, అదియే తయారగును. దానంత కదే ఏర్పడు భక్తిని దాని యొక్క యదార్థస్థితికి తెచ్చినచో అది జ్ఞానము కాగలదు, మరియు సోదరా, ఇంకా తెలియజేయనా? విజ్ఞానమును దాని యొక్క అసలు స్థితికి తీసుకొని వెళ్ళినచో, దేనినైతే అన్వేషించు చుండెదమో అదే విషయము మిగిలి యుండును. ఉద్దేశ్యమేమనగా వాస్తవంగా, యదార్థస్థితిని పరికిస్తూ మరియు దాని ఎట్టెదుట నిలిచినపుడు, జ్ఞానం మరియు భక్తి యదార్థము కాజాలదు. ఆ విషయము (గమ్యం) వీటి కంటే కూడా ఆవల ఉండగలదు. కాని భక్తి ద్వారా పయనించినచో జ్ఞానం పొందబడును. మరియు జ్ఞానము, దాని అసలు స్థితికి వచ్చినచో, ఏదైతే యదార్థమే కేవలము యదార్థమై ఉన్నదో, కేవలము అదే లభించగలదు. ఒకవేళ మనం మొదటనే జ్ఞానమును చేకొనినచో, భక్తి నుండి దూరమగుదుము. ఒకవేళ మనం భక్తిని చేకొనినచో, జ్ఞానము నుండి దూరం కాము. ఈ రెండు విషయాలు జిజ్ఞాసువు (అమర సేవకుని) కొరకు అత్యవసరమైనవి,

కాని ఈ రకమైన సేవకుడు భక్తిని చేపడుతాడు మరియు అతనికి చివరలో జ్ఞానం ప్రసాదించ బడుతుంది. భక్తిని చేపట్టడము సేవకుడి యొక్క చిహ్నము, జ్ఞానము ప్రసాదించడము భగవంతుని యొక్క చిహ్నము కాగలదు. ఒక విషయమును మనము చేపట్టితిమి. రెండవ విషయము బహుమానంగా స్వతహాగా సంక్రమించినది. ఎప్పుడైతే మనం దీనిలోనికి వచ్చి చేరితిమో, అప్పుడే దానికి చేరుపైతిమి. ఆ విషయము దాని యొక్క ఇంకా ముందుకు వెళ్ళినచో, యదార్ధము కేవలము సారమై యుంది. యదార్ధమే మిగిలి యుండెను. నా ఉద్దేశ మేమనగా భక్తిని చేకొనవలయును. జ్ఞానాన్ని స్వీకరించడములో కూడ ఎలాంటి హాని లేదు. కాని సోదరా, ఈ మార్గము కుంటిది కాగలదు.

02-04-1948:

<u>దృఢ నిశ్చయానికి సంబంధించిన అంశం:</u>

ఇది సాధారణ జీవితంలో నిమ్న ప్రవృత్తుల వలన కలిగే భారము నుండి విముక్తి కలుగగా వచ్చే స్థితి." ఎప్పుడూ "అధో-ఆత్మ ప్రక్షాళన కావించబడుతుందో" (Tazkia e-Nafsa) అప్పుడు విచక్షణాపూర్వక బుద్ధి యొక్క అభ్యాస సామర్ధ్యము ఉత్తేజ మవుతుంది. సామాన్యంగా హృదయం లేక అధో-ఆత్మ అనవసరంగా ప్రాపంచిక విషయాలలో మునిగి ఉంటుంది. ఆలోచనలకు మూలము రెండు కనుబొమల మధ్య పాలభాగము పైన - దానిని సాంకేతికపరంగా త్రికుటి లేక 2 దళాల పద్మము లేక ఆజ్ఞ చక్రము లేక దృఢ నిశ్చయ బిందువు అని కూడా పిలవబడుతున్నది.

<u>గమనిక</u>: ***నిమ్న ప్రవృత్తుల నుండి విముక్తి కలుగాలి అంటే బి-1 బిందువును శుభ్రపరచడం అభ్యసియొక్క విధి. (రాజయోగ ప్రభావంలో హృదభాగం చదవండి) మనం చూడండం వలననే మనకు ఎక్కువగా నిమ్న ప్రవుర్తులు ఏర్పడతాయి.***

01-07-1944:

<u>బిందువులు సమర్థత</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> ఈ బిందువు కనుగొన బడినది. ఈ బిందువు A మరియు B బిందువుల మధ్య దారిలో ఉంటుంది. దానికి బాగా దగ్గర లో సుషుప్తి నివాసం ఉంటుంది. అక్కడ

నుండి ఒక లైను హృదయపు పై సగ భాగము వరకు వెళ్తుంది. ఈ ప్లాను మ్యాపులో రాజయోగ ప్రభావంలో రెండు భాగాలుగా చూప బడింది.

"ఒక పర్షియన్ కవిత ఉన్నది. ఈ సుడిగుండం లో వెయ్యి పడవలు ధ్వంసం అయ్యాయి. ఒక్క చెక్క ముక్క కూడా ఒడ్డు పైన కనిపించలేదు. హిందూ ఋషులు చాలా తరచుగా ఈ బిందువును 'బన్వర్ గుఫ'/సుడి గుండపు గుహ యని పెరెడినారు. వారి ఆలోచన యాత్ర మెదడు లోని ఈ భాగమునకు వెళ్ళినది. మరియు అది సుడి గుండపు గుహ అని ఊహించారు. నిజానికి ఇది దాని ప్రతిబింబము.

25-12-1947:

<u>ప్రకృతి లో సూత్రములు (Asbat and Nafee)</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> ప్రకృతి లో రెండు సూత్రములు ఉన్నవి. ఒకటి ధనాత్మకం మరియు రెండవది ఋణాత్మకం. ఋణాత్మక మనేది బహిర్గతం లేక తొలగింపుకు గుర్తు. ఎప్పుడు చీము, పాపము, అధర్మము వృద్ధి చెందుతుందో., అది ఈ ‘శక్తి’ చేత తొలగింపబడుతుంది. ధనాత్మకం అనేది కోల్పోయిన దానిని పూరించడం. సృష్టి ఆరంభం నుండి ఈ రెండు సూత్రములు పని చేస్తూనే ఉన్నాయి. నిజంగా ఏదైతే లోటుగా ఉంటున్నదో అది భక్తులచే పూరింప బడుతున్నది. మరియు ఏదైతే అతిగా ఉన్నదో అది కూడా వారి చేతనే సమాన స్థాయికి తేబడుతున్నది. ప్రకృతికి కాళ్లు చేతులు లేవు. అది నిరంతరం కొనసాగే యంత్రము. నీవు అనగా ‘అంతిమ తత్త్వానికి’ అంకితమైన వాళ్ళు మాత్రమే దానిని ప్రకృతి యంత్రాన్ని బలహీన మొనర్చినా లేక థృఢ పరచినా చేసేది. ప్రకృతి యంత్రాంగం ఎప్పుడు థృఢంగా ఉంటుందో ఆ కాలాన్ని స్వర్ణయుగం అంటారు. ఈ యంత్రాంగము ఎంత మేర బలహీన మవుతుందో ఆ కాలములు అంతగా పతనం చెందుతాయి. సత్య, త్రేతా, ద్వాపర, కలి యుగములు అన్నియు కూడా ప్రకృతి యంత్రాంగము యొక్క థృఢ – బలహీనతలను అనుసరించి ధర్మాలను అనుసరించి చేసిన కాల విభజన లే! వర్తమానకాలంలో ఈ యంత్రము చాలా వదులుగా పనిచేస్తున్నది. దాని వివిధ అంగాలు చాలా బలహీనమైన పోయాయి. అందుచే ప్రకృతి దృష్టి ఈ వైపుకు కేంద్రీకృతమైనది. ఫలితము స్పష్టము. ప్రకృతిలో నిజానికి ఏది రహస్యము లేదు. అది చాలా సరళమైనది. పూజ్య గురుదేవులు పరిపూర్ణత యే దానికి ఋజువైనట్టిది. గురుదేవులు సేవకునిలో సంబంధిత అసలు స్థితి పరిశీలన చేసి గ్రహించే

సామర్థ్యము కలిగి ఉండడమే అవసరమైన షరతు. నీ సత్సంగములో ఏ ఇబ్బందులు ఉన్నా అవన్నీ ఇక్కడ నుండే అనగా రామచంద్ర ద్వారా పరిష్కరింప పడతాయని నీ క్రింద ఉన్న ధృవ అధిపతికి ఆదేశం పంపు. మరియు ఇచ్చిన ప్రతి ఆదేశము 'దైవ' ఆదేశముగా స్వీకరించి నిర్వర్తింప వలెను.

01-11-1944:

<u>నిజమైన మనిషి</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "పూజించే స్వామి వివేకానంద జీ నీగురించి చాలా రహస్యాలు బయటపెట్టారు. నా ప్రస్తావన నీ ప్రశంసల గురించి కాదు. సంఘటనల గురించి ఎవరికైనా ఏదైనా గ్రహించే హక్కు ఉంది. ప్రజలు అవతార్ స్థితి గురించి ఒక భావనను కలిగి ఉంటారు. వారి హృదయాలను దగ్గరగా కూర్చోవడం మరియు అతని నుండి ప్రసారం పొందడం ద్వారా, ఒక వ్యక్తి పాపాల నుండి విముక్తి పొందగలడు.రాముడు మరియు శ్రీకృష్ణుడి అవతారం విషయంలో ఖచ్చితంగా ఈ విషయం ఉంది. నిస్సందేహంగా వారి దగ్గరికి చేరుకున్నారు, నిస్సందేహంగా బాధల సాగరాన్ని దాటారు. ఇది ఏమైనప్పటికీ అలాగే కొనసాగుతుంది; మరియు ఈ విషయం ప్రతి అవతారానికి అనుబంధంగా ఉంటుంది. అయితే, ఇది విముక్తిని ఇవ్వడానికి ఒక హాస్యము కాదు; అది వేరే వ్యవహారం!ఈ విషయం కేవలం తన చేతుల్లోనే జరుగుతుందని ఎవరైనా గర్విస్తారా?నిజం చెప్పాలంటే, ఎవరినైనా దాటేలా చేయడం - సరైన పదం లేకపోవడం వల్ల నేనేం చెప్పను - పాఠశాలలో ఉద్యోగం. -అబ్బాయి ! నిజమైన మనిషి అతడే నిజమైన అర్థంలో ఎవరినైనా విముక్తి చేస్తాడు! ఒక వేళ మూసివేసిన తర్వాత పంపినట్లయితే, చుట్టబడిన చుట్ట (రీకాయిలింగ్) ప్రక్రియ పూర్తయినప్పుడు తిరిగి యధాస్థితికి రావాలి. అసలు విషయం, చెప్పాలంటే, విముక్తి! నేను చెప్పాలా చేయగలిగిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా! అవును, ప్రకృతి దీన్ని (వాయిద్యం) ఎవరి చేతిలో ఉంచిందో వారు ఒకరు ఉన్నారు: ఒకరు మాత్రమే అలా ఉంటారు! నేను ఇంకా ఒక విషయం చెప్పాలి, ఏమైనప్పటికీ: ఒకరిని బాధలకుగురి కాకుండా (లేదా ఆనందించకుండా) ముద్రల నుండి విముక్తి కల్పించడం కూడా ప్రకృతి ధర్మానికి విరుద్ధం! ఈ సామర్థ్యం (శక్తి) ఉండగలిగే వ్యక్తులు ఉన్నారు; కానీ ముద్రల నిర్మూలనకు సంబంధించి వారికి నైపుణ్యం లేదు. అలాగని వారు మౌనం వహించారు! ఈ విషయంలో ప్రకృతి నిజంగా మిమ్మల్ని పూర్తి స్థాయిలో ఉంచింది: ఇది మీకు రెండు

రకాల నైపుణ్యాలను ప్రసాదించింది. అయితే, నీవు ఈ విధనం చాలా అరుదుగా ఉపయోగించాలని నీకు నా సలహాతెలుసుకుంటారు మరియు అర్థం చేసుకుంటారు? అటువంటి సామర్థ్యం (గ్రహణశక్తి) ఎవరికి ఉంది? అయ్యో,! సరే, అయ్యో, ఈ స్థితిని అర్థం చేసుకోవడానికి ఎవరూ ఉండరు! నీవు ఈ వస్తువును నీహృదయంలో మోస్తూ వెళ్లిపోతారు. ఎవరైనా (కనీసం ఒక్కరైనా) నీ నుండి ఈ రహస్యాన్ని అవకాశం మేరకు తీసుకోవచ్చు. నేను నిర్మాణం చేసాను; కానీ ఒకటి మాత్రమే సాధ్యమవుతుంది. నా జీవిత లక్ష్యం ఇది మాత్రమే! నేను అలాంటి "శూన్య స్థతి" వ్యక్తిని సృష్టించగలనని దేవుడు ఇప్పుడే నిరూపించాడు! సోదరుడు, అటువంటి వ్యక్తికి, ఈ పదం మాత్రమే సముచితమైనది: సరిపోయేంత ఇతర పదం అందుబాటులో లేదు. అందరూ అలాగే ఉండేందుకు ప్రయత్నించాలి! నా (ఆధ్యాత్మిక) సంతానం అలా రావాలి, ఆమేన్!

ఒక మహాత్ముని కొరకు అనగా గొప్ప ఆత్మ కొరకు "ఏమిలేని" అనే ఇటువంటి పదము వాడబడినదని తరచుగా జనులు ఉలిక్కి పడవచ్చును. నా భాషా పదజాలములో మహాత్ముని కొరకై ఇంతకంటే మంచి పదం దొరకదు. దీని అర్థం " మహాత్మా " అని అర్థం! " (అత్యంత గ్రేట్ సోల్). ఇది అతని అర్హత మాత్రమే! ఈ గమనికలు చాలా గోప్యంగా (పెరుగుతూ) ఉంటాయి, ఎవరైనా వీటిని ఎగతాళి చేయవచ్చు మరియు అన్నింటినీ ఇలా తీసుకోండి. స్వయంగా (రామ చంద్ర) చెప్పిన ప్రశంసలు! నేను ఈ విషయాలను అటువంటి సమూహములో పరిమితం చేయాలనుకుంటున్నాను, దాని నుండి ప్రజలు పాఠాలు నేర్చుకోగలరు.

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "ప్రియమైన సోదరా, ఒక వ్యక్తిలో ఈ విషయాలు రావచ్చు, అతను ఒక విషయం తప్ప కోరిక లేనివాడు; మరియు అతని ప్రతి ప్రయత్నమూ ఆ విధంగానే చేయబడుతుంది! (పాజ్) దీనికి సమాధానం ప్రశ్న ఇలా ఉంటుంది: నీవు ఆ విధంగా చేసినా అంటే ముద్రలను నిర్మూలించినా, నీవు దేనికీ దోషిగా ఉండలేరు. ముద్రల నిర్మూలన నీ సామర్థ్యానికి మాత్రమే ఉంది. అయితే, నా సలహా కేవలం నేను పైన నిర్దేశించినది, అంటే సామర్థ్యం (శక్తి) ఉన్నప్పటికీ దానిని ఉపయోగించకూడదని. నీకు అనుజ్ఞ ఉంటే ఎప్పుడూ వెనుకంజవేయకు! ఎవరైతే ఈ విషయాలను వీలైనంతవరకు తీసుకొనేటటువంటివాడు లభించుగాక!."

08-02-1948:

## పూజ్యమైన అర్పణలు - సాంకేతికతలు

ఒకసారి నీవు మా నాన్నగారి తద్దినపు రోజున  ఫతేఘర్  చేరావు. నా ముందు చెంబులో నిండుగా నీరు ఉంచి నేను నా పితృదేవతలకు తర్పణం అర్పించడంలో నిమగ్నమయి ఉన్నాను. నీవు ఆ పద్ధతిని అప్పటికప్పుడే గ్రహించగలిగావు. ఇప్పుడు నేను అప్పుడు ఏమి వదిలి పెట్ట బడినది అదే చెబుతున్నాను. దైవము అనుకూలిస్తే ఎవరైనా సాధకుడు ప్రాణాహుతిని స్వీకరించేటప్పుడు మెదడులోని ఉష్ణాన్ని వృద్ధి చేసుకుంటే అప్పుడు ఈ పద్ధతి ఏదైతే నేను నీకు ప్రయోగ పూర్వకంగా ఇచ్చానో దానిని అనుసరించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆ పద్ధతి ఇలా ఉంటుంది: ఒక గ్లాసు లేక చెంబు ఏదైతే రాగి లేక ఇత్తడి మరియు ఒక విధమైన తెల్ల లోహం ఫూల్ అని పిలువబడేది ముందు ఉంచుకొని జలము  యొక్క తాజాదనమును స్థిరపరచుకొని చాలాసూక్ష్మ రూపంలో దానిని సాధకుని (మెదడు) మేధస్సుకి కేంద్రీకరించాలి. రెండు లేక మూడుసార్లు ఆ విధంగా అతడు నివారణ పొందగలడు. ఇదియే పిచ్చిని నివారించడానికి కూడా ఉపయోగపడుతుంది. కానీ దీని ఉపయోగాన్ని నిషేధించడం జరిగింది. బాహ్య ప్రయోగ రీత్యా పితృదేవతలకు ప్రయోజనం చేకూర్చడానికి మంచి పద్ధతి ఇది. కానీ ప్రతి వారు దీనిని ఉపయోగించలేరు."

16-08-1944:

## అభిరుచుల నిశ్శబ్దం:

"అనుసరించవలసిన జీవన నియమాల గురించి ఇంతకు ముందుగానే నిర్దేశిం చడమైనది. కేవలం ఒక్క పద్ధతి అన్నింటికన్నా మెరుగైనది. కాని అది చాలా కష్టం. ఆ పద్ధతి వ్యక్తి తన ఇంద్రియ లోలతలన్నింటినీ నిశ్శబ్ద పరచడం లో ఉంటుంది. అది ఎంత వరకూ అంటే ఇహ అతనికి దేనితోనూ, ఎవరితోనూ సంబంధం ఉండదు. ఈ స్థితి యొక్క రుచి ప్రియ రామ చంద్ర సాంగత్యం లో ఎవరైనా కొంత రుచి చూడవచ్చు.

19-08-1944:

నిశ్శబ్దం – స్వభావం

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "సంభాషణల్లో హృదయం పెట్టక ఉన్నట్లయితే అది నిశ్శబ్ధం అని పిలవబడుతుంది. అనగా అవసరమైనపుడు సంభాషణ కొనసాగుతున్నప్పటికీ వ్యక్తికి అందులో ఇష్టత లేక ఉన్నట్లైతే అది నిశ్శబ్దం.

04-09-1944:

ఆదర్శం

"గురుదేవులు అంటే ఆదర్శంగా తీసుకోబడినవాడు; మరియు గురుదేవుల సహచరుడు (అసోసియేట్) ఆ ఆదర్శాన్ని పక్కానికి తీసుకువచ్చే వ్యక్తి. ప్రాపంచిక బాధల నుండి నీ హృదయాన్ని కాపాడుకో. ఇది సాంగత్యం ద్వారా సాధించబడుతుంది. ధృవుని (ధృవ-స్థిర ధృవ నక్షత్రం లేదా ప్రాంతీయ వ్యక్తిత్వం) దశ వరకు ఉన్న వ్యక్తి యొక్క సహవాసం ప్రయోజనకరంగా ఉంటుంది మన గతించిన ప్రతినిధులు ధృవునితో సంబంధము పొంది ఉన్నవారు.

30-06-1944:

"ఆధ్యాత్మికతకు ఎన్నో నిర్వచనాలు

"ఆధ్యాత్మికతకు ఎన్నో నిర్వచనాలు ఉన్నాయి మరియు ప్రజలు వివిధ దశల వద్ద దానికి వివిధ నిర్వచనాలు ఇచ్చారు. ప్రతివారు తన స్థితికి అనుగుణంగా నిర్వచనాన్ని నిర్మించారు. కానీ అది ఎంత సరళమైన మార్గం అంటే దాని గుండా ప్రయాణము చేసిన తరువాత మనసుకు పట్టిన ఆ దుమ్ము, ధూళి, మొదలగునవి అన్ని యాత్ర చేసిన తర్వాత వదిలేస్తాయి. మరియు భావనలు ఎలా మలుపు తిరుగుతాయి అంటే అవి నిశ్చలమైనట్లుగా దేనిగూర్చి ఎఱుక లేనట్లుగా అవుతాయి. ఏదీ కూడా ఉండదు కనీసం సూక్ష్మ విషయం కూడా దృష్టిలో ఉండదు. స్వీయ ఎఱుకదనం కానీ కుటుంబం గూర్చి గాని కనీసం 'భూమ' గురించి తపన కాంక్ష గానీ ఉండదు. ఇది ఒక అత్యుత్తమమైనది. నిజమైన స్థితిలో ఇది చాలా అరుదుగా కాని లభ్యం కాదు. ఇది మాత్రమే నిజమైన ఆధ్యాత్మికత. దీనిని చేరిన తర్వాత పంచేంద్రియాల తమ తమ స్థానాలలో లయమై ఉంటాయి. సంబంధిత వ్యక్తి తనకి శవం వలె ఉన్నట్లు గమనిస్తాడు. అచట సర్వ భాగ్యము

ఉన్నప్పటికీ వ్యక్తి దాని గూర్చి ఎఱుక కలిగి ఉండడు. మరో మాటలో చెప్పాలంటే సృష్టి ఆరంభ సమయాన అప్పుడే తాజాగా అవతరించిన వానిగా ఉంటాడు ఆ వ్యక్తి !

24-11-1944:

స్థిరత్వం - అర్థం

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు: "నిశ్చల దశను ప్రజలు అవగాహన చేసుకోవడం లేదని నాకు అనిపిస్తున్నది. ఇప్పుడే ఈ సమస్య పైకి రావడం అనేది మంచిది. నిశ్చలత అనగా స్థిరత్వం అనగా గురుదేవులు ఏదైతే ప్రసాదించారో అది నిలిచి ఉండటం. ఆ పై దానికేమీ అర్థం లేదు. మదన్ మోహన్ లాల్ చెప్పాలనుకున్న దశ యొక్క యదార్థ అర్థమేమంటే 'సత్-తత్వాన్ని' అనుభవింపబడాలి. మదన్ మోహన్ లాల్ ఈ విషయం తనకు లభ్యం కాలేదని అనుకుంటున్నాడా ప్రజలు 'సత్-తత్వాన్ని' కూడా తప్పుగా అర్థం చేసుకున్నారు మరియు దానిని ఆకర్షణ చురుకుదనం మొదలు పదాలతో అనుసంధిస్తున్నారు. అది పూర్తిగా పొరబాటు. 'సత్-తత్వాన్ని' ఉన్నప్పుడు అనుభవింప బడేది ఎలాంటిది అనగా అది ఉదాహరణకు సూర్యుడు మరియు దాని ప్రతిబింబము లేక ఛాయవలె. స్థితి అనేది ఒక విషయంపై ఆధారపడి నట్టిది మరియు స్థిరత్వం ఉండదు. ఈ స్థితి వివరణకు అతీతమైనది. అనుభవం ద్వారానే అర్థం చేసుకోబడుతుంది. అది ప్రత్యేకమైన విషయము. అది 'సత్-తత్వాన్ని' యొక్క సంకేతం మాత్రమే ఇస్తుంది.

[05-09-1944: pg.208 (A.B.II - I)]

ఆత్మార్పణ

ధ్యాన సమయములో నేనొక విచిత్రమైన అనుభవమును పొందితిని, దానిని నా దినపట్టికలో యీ విధముగా వ్రాసితిని. దాని యీ దిగువ వ్రాసిన పద్యపాదము తెలుపును . " ప్రార్థనలో శిరస్సు వంచకుండా నమస్కారము(అభివాదము) చేసిన అది నమస్కారమెట్లగును?. అది అహంకారమే అగును. అది నమస్కారమను మాటయే పొరబాటగును. పరిమితమైన ఎరుక కరిగిన ఆత్మార్పణ లేక విధేయత, దైవ ధూషణయే కాని ఆత్మార్పణ కానేరదు.

ఆధ్యాత్మిక శిక్షణకు గురువు దగ్గరకు వెళ్ళనపుడు సామాన్యముగ ఆయన నీకు ఉపయోగపడగలడని నమ్ముదువు. గురువు యొక్క ఉపయోగమును నీవు అనుభవించునపుడు నీలో నమ్మకము పెంపొందును. అత్యంత శిఖరాగ్ర స్థితిలో గురువు కు విధేయత కలిగియుండుట ఆత్మార్పణయగును. సాక్షాత్కారము లక్ష్యముగ కలవారికి ఆత్మార్పణ ఏ విధముగ పొందగలము? అనునది సర్వ సామాన్యమైన ప్రశ్న. ఆత్మార్పణ అనగా "నేను" లేదు మరొక మాటలో నేను అను భావము తొలగింపుట భగవంతునియందు భక్తి శ్రద్ధలతో సర్వవేళలయందు అధారపడి యుండుటయే. దీనికి అత్యంత సులభమైన మార్గము. నీవు ఆత్మార్పణ కొరకు ప్రయత్నించినట్లయిన "నేను" అను భావముండును. అది క్రమముగ శక్తివంతమై దానిని వృద్ధి పొందునట్లు చేయును. ఈ విధముగా నీటిలో దుముకుటకు ప్రయత్నించుటకు బదులు అగ్నిలో దూకును. యిప్పుడు నా ఆధ్యాత్మిక దినపట్టిక నుండి విషయములను గ్రహించుము.

1928:

<u>అనుకూలము</u>

<u>పూజ్యగౌరవనీయులైన గురుదేవులు:</u> "వార్షిక బండారాకి ముందు నేను నీకు ఏదైనా అందజేస్తాను."

<u>సమర్పణ:</u> నా ప్రభువు నీ ఆనందానికి తగినట్లుగా చేయండి! నాది అంతయు నేను మీకు సమర్పించాను! పర్షియన్ గీతిక అర్ధం భాగం.

<u>జవాబు:</u> నేను కూడా దీనినే పలుకుతాను. నేను నా సర్వమూ నీకు అర్పించాను!

ఈ సూచన తయారు చేయుము. దీని వలన భావి తరాలవారు నీవు నాతో ఎంత మేర సమన్వయం స్థిరపరచుకొన్నావో పాటం నేర్చుకుంటారు.

19-07-1944:

<u>సమర్పణ:</u> నన్ను నేనే నీకు సమర్పించుకున్నప్పుడు ప్రతి పని కూడా నీకు సమర్పించినట్లు అవుతుంది ?

జవాబు: అలాగయితే పరిపూర్ణంగా హాయిగా ఉండు. అయినప్పటికీ నీ మనస్సులో పనిని గూర్చి చైతన్య భావన ఉండాలి ఎందుకంటే నీవు నా పరికరం కనుక!

23-06-1944:

ఆయన సంకల్పము పై ఆధార పడటం మరియు పరిపూర్ణ సమర్పణ అంతిమ దిశ గా ఉంటుంది. నిస్సందేహముగా అయినప్పటికీ అది ఆరంభమే ! మరియు ముగింపు శూన్యము, ఎక్కడా లేదు. అది ఎక్కడైనా పైకి రావచ్చును. పరిసీలింప బడిన దేమంటే పెద్దలు చాలా తరచుగా ఇక్కడి నుండియే (ఆయన సంకల్పమునకై పరిపూర్ణముగా) శరణాగతులై యుండుట ఆరంభామైనారు మరియు ఇది కూడా సంభవించినది. మరియు ఇదియే యాత్ర సమయంలో ప్రాప్త మైనది. చాలా తరచుగా ఇది వ్యక్తి యొక్క అదృష్టానికి కొన్ని దశలు దాటిన తరువాత కలిగినది. ఇదంతా వ్యక్తి యొక్క ధైర్యము పై ఆధార పడి ఉన్నది. అదీ గాక ఆయన సంకల్పమే ఈ అత్యుత్తమ దశను భక్తునికి ప్రసాదించాలి. పరిపూర్ణ పేదరికపు లక్షణమునకు సూచన. వినమ్రత, మృదుత్వము, తదేక దృష్టి మొదలగునవి.

24-10-1946:

ఆధ్యాత్మికతలో సాధారణంగా ఉపయోగించే పదాల వివరణలు:

పూజ్యగౌరవనీయులైన గురుదేవులు కొన్ని సామాన్యంగా వాడబడే ఆధ్యాత్మిక సిద్ధాంతము మరియు సాధనకు చెందిన కొన్ని నిర్దిష్ట సాంకేతిక పదాలకు వివరణ:

1.శాంతి (Peace): పరిపూర్ణ శాంతికి ఇతరుల నిందలు, దూషణలు పెల్లుబికి వచ్చి మీద పడినా బోర్లించిన కుండపై పడిన నీరు ఎలా ప్రభావం కల్గింపదో అలాంటి మనస్తత్వము అవసరము, తప్పని సరి, బలవంతపు పరిస్థితుల్లో ప్రదర్శించే సహనము ఈ నిర్వచనం క్రిందకు రాదు. ప్రాధమిక దశల్లో అలవాటు ఏర్పరచు కోవడానికై తప్పని సరియనేది అవసరము.

2. బాంధవ్యం:(Conjugation): ఎపుడు అన్ని కోర్కెలు మరియు తగవులు {ఒక్క సారిగా బద్దలై పోవడం} [Outbursts] అయిపోయిన తరువాత బాంధవ్యం ఉంటుంది. కలయికకై గాఢ వాంఛ గాని లేక వియోగం గూర్చి తపన గాని, లేకుండా ఉండాలి. అయినప్పటికీ ఎవరైనా ఇది ప్రారంభం

నుండి అనుసరిస్తే అది పూర్తిగా తప్పు అవుతుంది. మరియు పెడత్రోవ పట్టిస్తుంది. కాంక్ష అనేది లయత్వం కొరకై మాత్రమే ఉండాలి. అది జిజ్ఞాసువు అయిన భక్తుని విధి. మరియు అది దైవ కృపకు మిగిలి ఉంటుంది. భక్తుణ్ణి, కోర్కెలకు, తగవులకు, అతీతుణ్ణి చేయడం. ఆధ్యాత్మికత అనేది తేలిక దనపు నామం. దానిని క్లుప్తంగా ఒక్క మాటలో చెప్పాలంటే ; అది లేకుంటే నేను దాని పరిపూర్ణ నిర్వచనం నేను ఎక్కడో ఇచ్చియే ఉన్నాను. (ఇది వరకే)

3. కాంక్ష (Passion/Longing) :ఇది రెండు రకాలైనవి. అధమము, మరియు ఉన్నతము. అధో: స్థాయికి చెందిన కాంక్ష నిరంతరం మానసిక ప్రవృత్తిలో ఉద్రిక్తత (ఆవేశం) ఉంటుంది. ఇది ప్రాధమిక దశల్లో ఎక్కువ ప్రయోజనకారి. ఉన్నత కాంక్ష రూపం గురించి నిన్న స్వామి వివేకానందజీ వివరించారు. నీ ప్రేమ కలపలో దాగి ఉన్న అగ్ని వంటిది. అర్ధమేమనగా అంతర్గత ప్రేమాగ్ని జ్వలిస్తూనే ఉంటుంది, కొనసాగుతుంది. కాని హృదయంలో తిరుగు బాటుదనం(ఆవేశం), స్పృజింపబడదు. కాంక్ష యొక్క నిజమైన అర్ధం మోహం (అనుబంధము). మోహపు గణనీయత, బాంధవ్య, బంధపు గాఢత్వాన్ని బట్టి , వృద్ధి చెందుతుందని చెప్పవచ్చును.

4. భగవంతుని సాక్షాత్కారానికి (సులూక్) మార్గంలో సత్ప్రవర్తన అత్యున్నతమైన ప్రేమ రూపంలో నిది., సర్వమూ అని నా ఉద్దేశ్యం. వ్యక్తి యొక్క స్వీయ స్థితి, నిద్రాణిత దశలో ఉన్నట్లు, కనిపిస్తుంది. దాని యొక్క రెండవ స్థాయి రూపాలు ఉన్నాయి. ప్రధమ స్థాయికి చెందిన సత్ప్రవర్తన దైవ మార్గం లో కనుగొన బడటం అరుదు.

5. విశ్వాసం/నిశ్చయత: విశ్వాసం ఒక వ్యక్తి యొక్క బంధము ఆయనతో ఎంతగా స్థిరంగా నెలకొన బడాలంటే అది మరల్చు దామన్నా అఖరుకి అదుపు తప్పి అలా చేద్దామన్నా అంత మేరకు వచ్చినప్పుడు, కూడా స్థిరంగ ఉంటే అదీ విశ్వాసము. అలాంటి విశ్వాసాన్ని సాధించడానికి ప్రయత్నించాలి.

6.ఆధారపడటం/ఆలంబన/అర్పితం (Dependency/Faith):

క్లుప్తంగా చెప్పాలంటే ఏ సమయంలో నైనా సరే ఆయన పై తప్ప మరెవ్వరిపై ఆధారపడ కుండా ఉండటం. ఆయన సాయం తప్ప మరే ఇతరుల సాయంపై ఆధారపడ కుండా ఉండటం.

7. కృతజ్ఞతా భావము (Gratitude/Thankfulness) :

సర్వ పరిస్థితుల లోనూ ఆనందంగా ఉండటమే కృతజ్ఞతా భావన.

8. విధి (Gratitude/Obligation): ఎన్నడూ ఆయన స్మరణను మరచి పోకుండా ఉండుట. మరియు ఆయనను ప్రతి క్షణమూ తలచుటయే ! మన స్వంతదనం యనుకోవడం – ఈ దశయే విధి. ఆయన అంటే దైవము. ప్రాపంచిక విధి యనేది ఇక్కడ అర్థము కాదు.

9. తృప్తి (Contentment/Patience):

అన్ని పరిస్థితులలోనూ తృప్తిగా ఉండుట. తన మనస్సులో అంత కంటే మంచి గూర్చి (ఎక్కువ) జరుగవలెనని కోరుకోక పోవడం.

10. ఆవేదన/వాంఛ:

దైవం గూర్చి తప్ప మరే దాని గూర్చి ఆవేదన చెందరాదు.

11. (Longing/Pining):
అవిశ్రాంతముగా ఉండుటయే దీని అర్థము. మరియు ఇది ప్రేమ యొక్క అసలుదనానికి చేర్చుతుంది. ఇది అర్థముగానే (మాటల్లో) మిగిలిపోతుంది. ఇపుడు అసలు నిర్వచనము వినుము. నిజమైన పరితాపము హృదయములో ఆ ప్రవాహము తప్ప మరేదీ తలెత్తి నప్పుడే వస్తుంది.

12. ప్రపంచము (World):

ఎచ్చట ప్రతీవారు తన ప్రతిఫలము కోరుకుంటారో అదే ఇది.

13. ఊర్ధ్వ గమనం (Transcendence/Hereafter): ఇక్కడ ఎవరూ ఎవరితో ఏమీ చేయనక్కరలేదు. అంటే ఇతరుల ఎడల మోహం ఉండదు.

స్వామి వివెకానందజీ కూడా కొన్ని నిర్వచనాలు ఇచ్చారు. : ఒకరిపై ఒకరు ఆధారపడటం ప్రపంచ విషయంగా నా ప్రభువు యొక్క భావన. దీనికి వ్యతిరేకమైనది, పరలోకం.స్వర్గం ఈ రెండు లేనటువంటిది తప్ప ఏమీ కాదు. స్వర్గం అనగా నా అర్థం (ఉద్దేశం)

ప్రియ M1 ఇపుడు పర్షియను కవిత నానుండి వచ్చేనది రాసుకో ! ''ఎక్కడ ఏ కష్టమూ మిగలదో అదీ స్వర్గము. ఎపుడూ ఎవరూ ఎవ్వరి కోసం ఏమీ చేయనవసరం లేదో అదీ ! "

అది ఒక స్థితి మాత్రమే.

14. మాయ (Phenomenal-Reality):

అది భగవంతుని యొక్క అంధకార పక్షము.

15: పురుష (Purusha):

అది భగవంతుని యొక్క తేజోమయ పక్షము.

15-03-1945:

*****

**ఒక మాస్టర్, ఒక మిషన్, ఒక పద్ధతి, ఒక ప్రధాన కార్యాలయం. ఒక గుర్తింపు**

**ఒక గురు బాబూజీ మహారాజ్, ఒక సంస్థ శ్రీరామచంద్ర మిషన్, ఒక పద్ధతి సహజ్ మార్గ్, ఒక ప్రధాన కార్యాలయం షాజహాన్‌పూర్, ఒక గుర్తింపు అంటే చిహ్నం.**

<u>8 February1945:</u>

లాలాజీ గారి ప్రకృతి నుండి ఆజ్ఞ ఉంది. మరియు దానికి తగ్గట్లుగా అతడు తీర్చి దిద్ద బడ్డాడు. ఈ శక్తులు ఎవరికీ ప్రసాదింపబడవు. వీటి నుండి వారసత్వపు ప్రతినిధులు కూడా దూరంగా ఉంచ బడతారు. నిజం చెప్పాలంటే ఈ శక్తులు చాలా ఔన్నత్యం సాధించిన గురుదేవుల లో కూడా కనుగొనలేము. ఇప్పటి వరకూ సృష్టి ఆరంభం నుండి ఈ శక్తులు భద్రంగా ఉంచ బడినవి

19 July 1945

<u>ఒక మిషన్:</u> శ్రీ రామచంద్ర మిషను,

21-07-1945 న శ్రీ రామచంద్ర మిషను, షాజహానుపూరు, ఉత్తర్ ప్రదేశ్, సొసైటీ రిజిస్ట్రేషను యాక్టు క్రింద, బరైలీ వద్ద నున్న, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీసు, వద్ద రిజిష్టరు చేయ బడినది

23 July 1945

ఇలాంటి సంస్థ శాశ్వతంగా కొనసాగడం అనేది సర్వ రక్షకుని సంకల్పం. మానవ మేధస్సు యొక్క క్రీడా కాదు! నేను ఇచ్చిన ప్రణాళిక దివ్యమైనది. కొన్ని విషయాలపై వాదోపవాదాలు భిన్న అభిప్రాయాలు ఉండవచ్చు కానీ అది దానిపై ప్రభావము చూపదు. నేను చివరి వరకు మార్గదర్శకత్వం చూపుతాను

**ఒక పద్ధతి:** సహజ మార్గం.

25 July 1945

నేను అతనికి శక్తి సూటిగా ఇస్తాను. నీవు నాకై ప్రాతినిధ్యం వహిస్తున్నావు. మార్గము సహజ మార్గం. అతడు మన ప్రభువు స్థాపించబడిన సంస్థ నిర్వహించాలి. ఇది అలాగే కొనసాగుతుంది.

సహజ్ మార్గ్ పదాన్ని మరియు పద్ధతిని మార్చే హక్కు ఎవరికీ లేదు.

30 March 1946

**సహజ మార్గం పద్ధతి ఆధ్యాత్మిక శిక్షణ:**

ఇప్పుడు మన సహజ్ మార్గ వ్యవస్థలో, ప్రారంభ కాలాల నుండి శిక్షణా విధానం పునరుద్ధరించబడింది ఇది గతంలో ఉన్నదానికి చాలా విరుద్ధంగా ఉంది ఇక్కడ (సహజ్ మార్గ ఆధ్యాత్మిక శిక్షణ ప్రయోజనము కలుగుచున్నదని తలంచిరి. అంతిమ సత్యం (జాత్) చాలా ప్రారంభంలో (అభ్యాసం మరియు శిక్షణ) పరిచయం చేయబడింది

31-8-1945

**బాబూజీ ఇల్లు: -**

"ఏ గదిలో ఎక్కడైతే పూజ్య శ్రీ బాబూజీ ధ్యానం చేసుకుంటారో అది ఎంత అలా దివ్య శక్తి తో నింప బడింది అంటే గోడల నుండి కూడా శక్తి ఉబుకుతోంది. అందువలన ఇక్కడ మామూలు మనుషులు ఎవ్వరూ ఒంటరిగా ధ్యానం చేయడానికి అనుమతింప వలదు.

షాజహాన్పూర్ కేంద్రముగా ఉంటుంది ప్రతివారికి ప్రకాశము ఇక్కడినుండి నుండి వస్తుంది.

21October 1944

ఈ నూతన వ్యవస్థకు సహజ మార్గము అని పేరుపెట్టిన బాగుంటుందని నేను భావిస్తున్నాను. అందులో ఏ విధమైన (మాయావి భూతముల) మార్పులను నేను ఇచ్ఛగింపను. ఎందుకంటే అవి ప్రవృత్తులను తలక్రిందులు చేసి వర్గ భేదాన్ని వాదనలను తెస్తాయి.

5 March 1946

కేవలం ఆధ్యాత్మికతను అందుబాటులో ఉంచడం మరియు (మానవ) ప్రస్తుత స్థితిలో సంక్షేమాన్ని భద్రపరచడం, ఈ సహజ్ మార్గాన్ని మించిన వ్యవస్థను (పద్ధతి) ఇంకోకటి లేదు అని నా అభిప్రాయం. ప్రకృతి ఈ శక్తులన్నింటినీ నీలో నింపింది, నిజం చెప్పాలంటే, (ఈ వ్యవస్థ) పరంపర మీతోనే మొదలైంది

**ఒక ప్రధాన కార్యాలయం షాజహాన్పూర్.**

22 May1944

షాజహాన్పూర్ కేంద్రముగా ఉంటుంది ప్రతివారికి ప్రకాశము ఇక్కడినుండి నుండి వస్తుంది.

"ఏ గదిలో ఎక్కడైతే పూజ్య శ్రీ బాబూజీ ధ్యానం చేసుకుంటారో అది ఎంత అలా దివ్య శక్తి తో నింప బడింది అంటే గోడల నుండి కూడా శక్తి ఉబుకుతోంది. అందువలన ఇక్కడ మామూలు మనుషులు ఎవ్వరూ ఒంటరిగా ధ్యానం చేయడానికి అనుమతింప వలదు.

షాజహాన్పూర్ కేంద్రముగా ఉంటుంది ప్రతివారికి ప్రకాశము ఇక్కడినుండి నుండి వస్తుంది.

**మిషన్ అంటే అర్థం**

ఒక వ్యక్తి లేదా వ్యక్తుల సమూహానికి ఇవ్వబడిన అసైన్మెంట్ సాధారణంగా చెప్పబడిన విధంగా ఇచ్చిన పనిని కలిగి ఉంటుంది మరియు పూర్తి చేస్తుంది.

సహజ మార్గ్‌లో పద్ధతి అంటే అనంతంలో విలీనం చేయడం ఇది బాబూజీ గారు మనకు చెప్పినది

మనం ఆచరణలో పెట్టవలసినది

26-8-1945


"ప్రతి వారు నా వంటి తుల్యావస్థను వృద్ధి చేసుకొనుటకై యత్నించాలి. అప్పుడు ఏ రహస్యమూ మిగిలి ఉండదు. అందులో ఎంత లోటు ఉంటే అంత మేర ఈలోటు ఉంటుంది. ఇది మాత్రమే నిజమైన లయత్వం. దానిని సాధించుటకు ఎంతయో సాధన అవసరము."

**ఒక చిహ్నం:**

శ్రీరామచంద్ర మిషన్ సహజ్ మార్గ్ అభ్యసిగా గుర్తింపుకు ఈక్రింది చిహ్నం విధిగ ధరించాలి

26 - 8 -1945

"సంస్థ చిహ్నము గూర్చి మార్గము కొండల మధ్యనున్నభాగం స్పష్టంగా ఉండాలి. ప్రతి దాని నుండి విడిగా ఉండాలి. తేజము చిరు కాంతితో తక్కువగా ఉండే చివర్లో దాదాపు లేకుండా పోవాలి. మార్గమధ్యంలో సూర్యుడి గానీ చంద్రుడి గానీ ఉండరాదు. చిహ్నములు ఒక మూల ఉదయ భానుడు ఉండాలి. పీఠము పై ప్రకాశిస్తూ ఒక మూల ఒక స్వస్తిక్ (దిక్చక్రము) ఏర్పరచాలి. చిహ్నపు దిగువనున్న తరంగములో 'శ్రీ రామచంద్ర మిషన్' మొదలగు మాటలు ఆక్రమించుకొని ఉండాలి. అవి 'సహజ మార్గము'ను సూచిస్తూ ఉండాలి. ఎక్కడ నీవు శ్రీ రామచంద్ర అని వ్రాశావో అచట తెరచి యుంచిన ఖాళీ వదలాలి మధ్యలో !


Holy Lotus Feet